

ఆంధ్రసచిత్రవార
పత్రిక
26-10-62 25 నయాపైసలు




దీపావళి పండుగకు
మీకు
సిరిసంపదలు..
పద్మశ్రీ వారి
సిరిసంపదలు
దర్శకుడు.. పి. పుల్లయ్య. B.A
ఆంధ్ర.సీడెడ్... విజయ రిలీజ్ + నైజాం.మైసూరు.. ఈస్టిండియా రిలీజ్..
నిర్మాత.. వి. వెంకటేశ్వర్లు. B.A....
VANAJA

యూనిటీ సేఫ్టీ పిన్నులకు బదులు మరొకటి లేదు



- సాటిలేని నాణ్యత
- తిరుగా చేయబడ్డ పైభాగం
- సూది మొనలు
- దట్టమైన పూర్తి నికెల్ ప్లేటు
- ఒకటో రకపు ఫినిష్

'యూనిటీ' ట్రేడు మార్కుతో భారత దేశంలో తయారుచేయువారు:
గెస్ట్, కీన్, విలియమ్స్, లిమిటెడ్, పో. బాక్సు నెం. 575, [illegible].
"యూనిటీ" రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కు. గార్డ్ గుడ్‌మన్ లిమిటెడ్ వారిది రిజిష్టర్డు వాడకదారు:- గెస్ట్, కీన్, విలియమ్స్, లిమిటెడ్.

దీపావళి శుభసమయాన మా హృదయపూర్వక అభినందనలు


ప్రపంచ ప్రఖ్యాత రేడియో
"రాడార్"

(జర్మన్ డిజైన్)

రేడియో తరంగ ప్రతిధ్వనుల సహాయంతో, సముద్ర యాన, విమాన ప్రయాణ, ఖగోళ శాస్త్ర పరిశోధనలలో విస్తృతంగా తోడ్పడి ప్రపంచ ఖ్యాతిగాంచిన పరికరము "రాడార్".

రేడియో డిటెక్షన్ అండ్ రేంజింగ్‌లలో అగ్రస్థానంపొందిన 'రాడార్' రేడియోనే కొనండి.


మాసమునకు రూ. 15/- లకే సులభ పద్ధతిలో పొందుటకు సంప్రదించండి.



సంతృప్తికరంగా, ఆకర్షణీయంగా వినుటకు రమ్యంగా పేరొందినది. సున్నితమైనది — నమ్మకమైనది.

మార్స్ రేడియో సేల్స్ అండ్ సర్వీస్

రాష్ట్రపతి రోడ్ - సికింద్రాబాద్. ఫోన్ : 73340


ఆంధ్ర కాఫీ పౌడరు
ANDHRA
Coffee
ఆంధ్రా కాఫీ యిండస్ట్రీ, గుంటూరు.
ఆంధ్రా కాఫీ యిండస్ట్రీ
గుంటూరు
సమర్పించు
దీపావళి
శుభాకాంక్షలు

ఉత్తరాలు

ముఖచిత్రం

పత్రిక ముఖచిత్రము వివిధ రంగులతో కూడి, కార్టూను, కార్టూను పై వరుసలో సినీ నటుని ఫోటోతో కూడి, చూడ రెండు నేత్రములు చాలునా? అనునట్లుగ నున్నది.

సూర్యదేవర గిరిజాప్రసాద్ (తుమ్మపూడి)

* * *

సినీనటుడు హారనాథ్ తో పరిచయం చాలా బాగుంది. ప్రతివారం ఒక్కొక్క సినీనటుడు లేక నటి పరిచయంతో మీ వారపత్రిక మమ్మల్ని ఆకర్షిస్తోంది. శ్రీమతి హారనాథ్ ఫోటో కూడా ప్రచురిస్తే చాలా బాగుండేది.

పి. అంజనిదేవి (ఏలూరు)

కథలు

"అదృష్టవంతుడు" కథ చాలా బాగున్నది. ముఖ్యంగా రౌడీ రంగడు—రమాకాంతరావుగారి సంభాషణలు చాలా సహజత్వాన్ని చాటుతున్నాయి. మాధురిగార్కి ధన్యవాదములు.

పి. వి. వి. టి. సత్యనారాయణ (అచోహర్)

* * *

'ఆదివిష్ణు' గారు వ్రాసిన "నలుగురు" కథ బాగా ఉంది. విశ్వనాథం పాత్రపోషణ బావుంది. కాని విశ్వనాథంగారు తన మేనల్లుడు ఆనందరావు గురించి అతని ఎదుట నలుగురికి చెప్పటం ఏమంత బాగాలేదు. చివటం వీరరాఘవరావు (విశాఖపట్నం)

సీరియల్ కథ

బంగారు పంజరం సీరియల్ చాలా బాగుంటున్నది. ముఖ్యంగా ఈవారం (12—10—62) కథను చదువుతుంటే చివరలో అప్రయత్నముగా నా కళ్లవెంబడి రెండు కన్నీటి బిందువులు రాలినవి.

సరిదే ఆనందరావు (మొయ్యేరు)

చిత్రవ్యక్తులు

చిత్రవ్యక్తులు పరిచయములో రామకృష్ణ గూర్చి వ్రాసినందుకు మేము చాల సంతోషించినాము. ఈలాగే హిందీతారల గూర్చి కూడా వేస్తే బాగుంటుంది.

శీల్యాన రామకృష్ణారావు,
శీల్యాన సుధారాణి (పిప) (ఎలమంచిలి)

రాజధాని కబుర్లు

నాలుగు వారాలుగ వింటున్న 'రాజధాని కబుర్లు' ఎన్నిక బిగువుతో కథాగమనంలా సాగుతున్నాయి. పత్రికలో చదువుతున్నట్లు కాక, శ్రీ ఐ. ఎల్. ఎన్. గారు ఎదుట కూర్చుని గంభీరంగాను, చమత్కారంగాను అక్కడ విశేష వార్తలు వివరిస్తున్నట్లున్నాయి చదువుతుంటే. ఈయన ఎవరో ఆరితేరిన కథా రచయితేమో ననిపిస్తున్నది.

ఐ. వి. శివకుమార్ (మ్యాథిల్లి) ★

ఆంధ్రసచిత్రవార పత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 26—10—62
శుభకృత్ సం॥ ఆశ్వ॥ బ॥ త్రయోదశి
సంపుటము : 55 సంచిక : 8
స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

ఒక సంవత్సరం చందా
వివరాలు

ఇండియా : రూ. 13.00 ఇతర దేశాలు : ఓడమీద (Sea Mail రూ. 20.00. (విమానంద్వారా (Air Mail): (బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు— రూ. 114.00. అమెరికా రూ. 176.50. ఆస్ట్రేలియా: 135.00.)

*

విడిప్రతి : 25 న.పై.
సంవత్సర చందా : 13.0-0.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7. తంబుచెటివీథి, మద్రాసు-1



దీపాలంకరణ

మనలోమాట

ఈ వారంతో గ్రేస్ కెల్లీ కథ అయిపోయింది. మా ఇతర సీరియల్ కథల మాదిరిగానే, ఈ కథ కూడా పాఠకులను బాగా ఆకర్షించిందని మాకు వచ్చిన ఉత్తరాలవలన తెలుస్తున్నది.

* * *

ఈ వారం ముఖచిత్రాన్ని శ్రీ బాపూ వేశారు.

* * *

ఇది దీపావళి సంచిక కనుక మామూలు శీర్షికలలో కొన్ని వేయటానికి వీలు లేకపోయింది. వీలున్నంతలో మామూలు శీర్షికలు ప్రచురించాము.

దీపావళి కథలు, వ్యాసాల పోటీలో బహుమతి పొందిన కథా, వ్యాస-రచయితలను ప్రత్యేకంగా వేరే పేజీలో పరిచయం చేశాము. పోటీల్లో ఉత్సాహంతో పాల్గొన్న వారందరికి మా కృతజ్ఞతలు.

* * *


మా పాఠకులందరికీ ఆంధ్ర సచిత్ర వారపత్రిక "దీపావళి" శుభాకాంక్షలు.

లోకంపోకడ



"ఆ మహాత్ముణ్ణి మనం కోల్పోయినా గాని ఆయన చిత్తరువు మాత్రం ఉండటం మన లోపాలను కప్పిపుచ్చుకొనేటందుకు బాగా ఉపయోగిస్తోంది...మిత్రమా?"

విషయానుక్రమణిక



ప్రపంచశాంతినే
తుడుముట్టించా
లని చైనా
ప్రయత్నం
చైనా
చివరి సిపాయి కూలేంత వరకూ మనం పోరాడి తీరుతాం
అమెరికా నాయకులతో
చర్చలు సాగించిన
తలలో విజ్ఞాన
భారం అపారమైంది
సిలన్‌లో
ప్రతిపత్తి
లేనిసమస్య

దీపావళి పోటీలు

ఈ సారి కథలపోటీకి సుమారు ఎనిమిది వందలకు పైగా



హావిస్

కథలు వచ్చాయి. మొదటి బహుమతి శ్రీ "హావిస్" కు లభించింది. ఈ రచయిత అసలు పేరు వెలగలేటి విశ్వేశ్వరరావు. వీరు ఇటీవలే బి. కాం. పాసయ్యారు. విజయవాడలో ఉంటున్నారు. వీరు భావాలను ఎలా మలచగలరో, పాఠకులు మొదటి బహుమతి పొందిన "మమత" కథలో గమనిస్తారు.

* * *

రెండవ బహుమతి కథా రచయిత శ్రీ కె. ఆర్. కె. మోహన్ (బి. ఏ.) మచిలీపట్నంలో ఉంటున్నారు. వీరి కథ "అనుబంధం"లోని గాంభీర్యం పాఠకుల మనస్సులకు హత్తుకుంటుందని అనుకుంటున్నాము.

* * *

మూడవ బహుమతి పొందిన శ్రీమతి జె. సుబ్బలక్ష్మి హైదరాబాద్ చెందినవారు. శ్రీమతి సుబ్బలక్ష్మి గారి "కాబోయే భార్య నేర్పిన గుణపాఠం" లోని సరళమైన భావప్రకటన పాఠకులను ఆకర్షిస్తుంది. శ్రీమతి జె. సుబ్బలక్ష్మి గారు గత దీపావళికికూడా బహుమతి పొందిన సంగతి పాఠకులకు జ్ఞాపకం వుందనుకుంటాము.



శ్రీమతి జె. సుబ్బలక్ష్మి

వనితాలోకం పోటీకి వచ్చిన వ్యాసాల్లో "రాజకీయాల్లో స్త్రీల పాత్ర"ను గూర్చి సక్రమంగా చర్చించిన వారు చాలా తక్కువేనని చెప్పాలి.

ప్రథమ బహుమతి పొందిన శ్రీమతి ఎ. ఛాయాదేవి మధ్యే మార్గంగా చర్చించారు. శ్రీమతి ఛాయాదేవి యం. ఏ. పాసై లైబ్రరీ డిప్లమా పొందారు. లోగడ హైదరాబాద్ ఆంధ్ర యువతి మండలి కార్యదర్శినిగా, 'వనిత' 'కవిత' పత్రికల సంపాదకురాలు గానేగాక, 'ఆధునిక తెలుగు కవిత్వం' అనే ఆంగ్ల సంకలనానికి సంపాదకురాలుగా కూడా పనిచేశారు. ప్రస్తుతం న్యూఢిల్లీలో ఉద్యోగంలో ఉన్నారు.



శ్రీమతి ఛాయాదేవి

రెండవ బహుమతి పొందిన శ్రీమతి పవని నిర్మలప్రభావతి, తమ వ్యాసాన్ని మంచి శైలిలో నడిపారు. వీరు ప్రస్తుతం మొగలిచర్లలో ఉంటున్నారు.

* * *

మూడవ బహుమతి పొందిన కుమారి వై. భాగ్యలక్ష్మి ఒక రకమైన విప్లవాత్మక దృక్పథంతో తమ అభిప్రాయాలను వివరించారు. ఇలా వ్యాసాలు వ్రాయటం వీరిఅభిరుచి. ప్రస్తుతం రాజమండ్రిలో ఉంటున్నారు.



కుమారి వై. భాగ్యలక్ష్మి



మెట్రిక్

కొలతలలో మాత్రమే క్రయ విక్రయాలు జరుపండి

1962 అక్టోబరు 1వ తేదీ నుండి దేశమంతటా మెట్రిక్ కొలతలను విధిగా ప్రవేశపెట్టడముతో క్రయ, విక్రయాలు అప్పుడు మీటర్ల లెక్కనే జరుగుతాయి.

మనము నిత్యము వాడుకొనే కొన్ని దుస్తుల నిర్దిష్టమైన కొలతలు ఈ క్రింద నీయబడినవి. కొత్త యూనిట్లతో పరిచయం ఎక్కువైన కొలదీ, గజాల లెక్కలో ఆలోచించడం క్రమంగా మానివేయగలుగుతారు.

చొక్కా	: 2 మీటర్లు 75 సెంటిమీటర్లు (లేక 2.75 మీటర్లు)-3 గజాలకు బదులుగా	
కోటు	: 2.75 మీటర్లు	[illegible]
పంట్లాము	: 2.75 మీటర్లు	3 గజాలకు బదులుగా
రవిక	: 0.90 మీటరు	• 1 గజానికి బదులుగా

6 గజాల చీర 5½ మీటర్లు పొడవు వుంటుంది

1 మీటరు = 1 గజముపైన 3⅜ అంగుళాలు
1 గజం బట్ట ధర రూ. 1.00 న.పై అయితే అదే రకం 1 మీటరు బట్ట ధర రూ. 1.09 న.పై అవుతుంది.

మెట్రిక్

పద్ధతి అనగా

సౌలభ్యము, మరియు సారూప్యము

భారత ప్రభుత్వముచే జారీ చేయబడినది. DA 61/672

ఈ దీపావళి నాకోసం

జ్వలజల రాశే ఆకాశం
చిలికెను నాలో ఆవేశం
రుల తరులలో తళతళలాడే
ఈ దీపావళి నాకోసం
ఈ దీపావళి నాకోసం.

ముఖమున రోజా మొగ్గవలె
ముద్దుగ తిలకం దిద్దుకొని,
నడిచే రంగుల దీపంలా
పడతీ! రావే నాకోసం
ఈ దీపావళి నాకోసం.



నవ్వుల మేడలు కట్టావా?
దివ్వెల ముగ్గులు పెట్టావా?
ముగ్గుకు ముగ్గుకు నడుమ చక్కగా
బొటనవేలుతో తట్టావా?
ఈ దీపావళి నాకోసం.

బంగరు దివ్వెలు నాకోసం
రంగుల పువ్వులు నాకోసం
వెలుగు చీకటుల వింత సోయగం
విరిసే నీవే నాకోసం,
ఈ దీపావళి నాకోసం.

వెలుతురు మొగ్గలు విరిశాయి
వెన్నెల వానలు కురిశాయి
చీకటి తోటల్లో పూరాత్రి
నీ కన్నులు నను చూశాయి,
ఈ దీపావళి నాకోసం

రావే రవ్వల దీపంలా
రావే వెచ్చని కోపంలా
ఎల్లదిశలలో పరిమళమై
చల్లే కమ్మని ధూపంలా
ఈ దీపావళి నాకోసం.

మనసు తలుపులను తెరిచాను
వలపు తివాసీ పరిచాను
నిన్ను వెదుకుతూ రేబవలూ
కన్ను మూయుటే మరిచాను
ఈ దీపావళి నాకోసం.

చీకటియే ఆకాశముగా
చిన్ని దివ్వెలే తారలుగా
నింగీ నేలా ఏకముగా
లొంగిపోయినవి కౌగిలిలో
ఈ దీపావళి నాకోసం.

సొగసే సిగలా చుట్టుకొని
పువ్వులా జ్వాలను చెక్కుకొని
జవ్వని దివ్వెయ మురిసింది
నవ్వుల రవ్వలు కురిసింది,
ఈ దీపావళి నాకోసం.

దాశరథి



అనుబంధం



కె. ఆర్. కె. మోహన్

దీపావళి కథల పోటీలో

రెండవ బహుమతి పొందిన కథ

వేసవికాలం ఎండ జోరుగా బుర్ర మాడు స్తోంది. వీధుల్లో ఎక్కడా కుక్కలూ, పందులూ వంటి నిత్యమూ రోడ్లమీద దర్శనము ఇచ్చే జంతువులు కూడా ఆ రోజు కనిపించడములేదు. అవన్నీ దొరికినచోట నీడ చూసుకుని చెవులు మూసుకొని పడుకున్నాయి. రోడ్డు ప్రక్క సందులలో తూముల పరిమాణం చాలక సందులలోకి నెట్టుకు వచ్చిన మురికినీరు ధర్మమా అంటూ ఏర్పడ్డ గొచ్చులో పందులు తమ బంధుమిత్ర పరివారంగా పడుకుని అదే స్వర్గమేమో అన్నంత ఆనందాన్ని అనుభవిస్తున్నాయి. చెట్టు మీద కాకుల నోరు తెరుచుకుని చూస్తూ అప్పుడప్పుడు "కావు .... కావు" మని అరవబోయి, అరవలేక సగంలో ఆపేస్తున్నాయి. రోడ్లమీద జనసంచారం చాలా తక్కువగా ఉంది.

ఆ మండుటెండలో కాకీ—యూనిఫారంలో చెవులకు గుడ్డ కట్టుకుని, చేతిలో నిండు చూలాలు వంటి ఉత్తరాల కట్టను పెట్టుకుని, భుజాన్న సిమెంటుబస్తా అంతటి కాకీసంచిని వ్రేలాడేసుకుని వడివడిగా నడుస్తున్నాడు పోస్టుమేన్ రాజు. గత అయిదు సంవత్సరాలుగా అతనికి ఆ నికృష్ట జీవితం అలవాటయిన దయినా ఆరోజు ఎండకు అతను కూడా తట్టుకోలేక పోతున్నాడు. ఇంకొక్క ఫర్లాంగు దూరం నడుస్తే సుబ్బమ్మగారి ఇల్లు వస్తుంది. ఆ వీధి చివర ఉన్న సందు మొగలోనే ఉంది ఆవిడ ఇల్లు. అక్కడ ఆవిడ చేతిమీదుగా కొంచెం మజ్జిగతేట త్రాగి కాస్తంత విశ్రాంతి తీసుకోవచ్చు. ఈ ఫర్లాంగు దూరంలో ఇయ్యవలసిన ఉత్తరాలు కూడా ఆట్టే లేవు. అందుచేత వడివడిగా అడుగులు వేస్తూ నడుస్తున్నాడు రాజు. త్వరలోనే ఇల్లు చేరాడు. ఆమె ఇచ్చిన మజ్జిగ త్రాగి అరుగుమీద చతికిలబడ్డాడు. ఎండ అప్పుడే బయటకు కదలనిచ్చేట్టు లేదు. సుబ్బమ్మగారు ఏవో పిచ్చాపాటీ కబురు చెబుతూ, ఎండ

—౮౩ వ పేజీ చూడండి

రాజకీయాలలో స్త్రీలపాత్ర

భారత రాజ్యాంగరీత్యా స్త్రీలు పురుషులతో బాటు దేశపురోభివృద్ధికి పాటుబడే అవకాశాలు ఏర్పడినప్పటికీ, రాజకీయరంగంలో స్త్రీలు నేడు వహిస్తున్నపాత్ర బహు స్వల్పంగా ఉంటున్నది.

ఈనాడు శాసనసభల్లో స్త్రీకంఠం గంభీరంగా వినబడకపోవటానికి ముఖ్యకారణం రాజకీయాలపట్ల స్త్రీలుచూపే విముఖత. విద్యావంతులుగాని, అవిద్యావంతులుగాని ఏ వయస్సువారిని గమనించినా రాజకీయాలపట్ల స్త్రీల అయిష్టతే కొట్టవచ్చినట్లు కనిపిస్తున్నది. భారతస్త్రీ స్థానం అనాదినుంచీ గృహమే కావటంవల్లనూ—అందుక్కారణం శారీరకంగానూ, ఆర్థికంగానూ పురుషుడే అయినా—స్త్రీ కూడా అదే తన సముచితస్థానమనే అభిప్రాయాన్ని దృఢంగా నమ్మటంవల్లనూ స్త్రీ గృహ పరిధిని దాటి, ధైర్యంగా రాజకీయరంగంలో అడుగిడలేకపోతున్నది. అదికాక, ఉద్యోగాలుచేసే స్త్రీలను 'తెగించిన'వారిగా పరిగణిస్తున్న సమాజం—మనోధైర్యం శక్తి, సామర్థ్యాలూఉన్న స్త్రీలు ముందడుగువేసి, ప్రయోజనాన్ని, తమ శక్తి సామర్థ్యాలనూ అవగాహన చేసుకోలేకపోవటంవల్లనూ, సనాతన సాంఘిక వాతావరణ ప్రభావానికి కట్టుబడి ఉండటంవల్లనూ నేడు స్త్రీలు రాజకీయరంగంలో అధిక పాత్ర వహించలేకపోతున్నారు.

రాజకీయాలలో స్త్రీలపాత్ర ప్రస్తుతం వివిధ స్థాయిలలో కనిపిస్తున్నది. సాధారణంగా చాలామంది పాత్ర ఎన్నికలలో ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే హక్కును ఏదోవిధంగా వినియోగించటంతో పరిసమాప్తమవుతున్నది. రాజకీయాలలో స్త్రీల మనస్తత్త్వమూ, ప్రవర్తన గమనించినట్లయితే, ప్రజాస్వామ్య సిద్ధాంతాల కేవిధంగానూ అనుగుణంగా ఉన్నట్లు తోచదు. సంఖ్యకు చూచినట్లయితే, ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే స్త్రీలు, పురుషులకేమీ తీసిపోవటంలేదు. అయితే కుల మతాదిశక్తులు స్త్రీలపై చూపే ప్రభావంకన్న, ఎన్నికల సందర్భంలో పురుషులు స్త్రీలపై చూపే ప్రభావం బాహాటంగా కనిపిస్తున్నది. తండ్రి అభిప్రాయాను ఉన్న స్త్రీకి లభించే గౌరవం నేటి పరిస్థితుల్లో రాజకీయరంగంలో ప్రవేశించిన స్త్రీకి లభించటం దుర్లభమవుతున్నది. సమాజాభిప్రాయాన్ని లెక్కచేయక తమ లక్ష్యసిద్ధికోసం ముందుకువచ్చే సాహసం ఇంకా భారత వనితలందరికీ అలవడలేదు.

నేడు రాజకీయరంగంలో నాయకత్వం వహించే స్త్రీలు కూడా బహు స్వల్పం. ప్రజా ప్రాతినిధ్యం వహించిన స్త్రీలు తాము ఎన్నుకోబడి, శాసనసభల్లో సభ్యత్వాన్ని పొందిన తక్షణం తమ బాధ్యత తీరినదనుకునేవారు కొంతమంది ఈనాడు లేకపోలేదు. శాసన సభల్లో వెనుక ఆసనాల్లో కూర్చుని కాలక్షేపంచేసే కొందరు పురుషులవలెనే స్త్రీలు కూడా ప్రజా పరిపాలనా వ్యవహారాల్లో ఎట్టి జ్ఞానమూ కలుగజేసుకోకుండా చర్చ సమయంలో నోరు మెదపకుండా శాసన సభ్యత్వం కేవలం ధనార్జన మూలంగా పరిగణించేవారు కొందరున్నారు. రాజకీయాల్లో స్త్రీలు ప్రయోజకులై దేశపురోభివృద్ధి కోసం, స్వయం పురోభివృద్ధికోసం పాటుపడాలంటే

ఎ. ఛాయాదేవి

దీ పా వ ళి వ్యా సా ల పో టీ లో

మొదటి బహుమతి పొందిన వ్యాసం

రాజకీయరంగంలో ప్రవేశించినట్లయితే అట్టివారిని అసలే గౌరవించటంలేదు. నేడు రాజకీయాలు కలుషితమయినవనీ, ఆ రంగంలో ప్రవేశించటానికి మేధావులయిన పురుషులు కూడా అయిష్టపడుతూన్నప్పుడు స్త్రీలు ప్రవేశించటం వాంఛనీయం కాదని అనుకోవటంలో ఆశ్చర్యంలేదు. సమాజంలో సంస్కారం కలిగినప్పుడుగాని, స్త్రీలకు రాజకీయరంగం ప్రవేశార్హం కాదనుకున్న పక్షంలో, ఈ సంస్కార వాతావరణం ఏవిధంగా ఏర్పడుతుంది? దాని కొరకై స్త్రీలు ఎంతకాలం వేచి ఉండాలన్న సమస్య ఉత్పన్నమవుతుంది. అయితే, నలుగురు పురుషులు కూడినచోట ఒక స్త్రీ కూడా చేరినట్లయితే వారి సంభాషణ సరళంగానూ, మర్యాదగానూ సాగినట్లు గానే నేడు కలుషితమనుకుంటూన్న రాజకీయరంగంలో స్త్రీలు నిస్సంకోచంగా ప్రవేశించి అధికపాత్ర వహించటం ప్రారంభించిననాడు రాజకీయాలు మరింత సంస్కారయుతం అవుతాయనటంలో సందేహంలేదు. భారత సంయుక్త సత్యం. రాజకీయాలసారంగా కూతురు, భర్త అభిప్రాయానికి అనుగుణంగా భార్య తమ 'ఎన్నిక హక్కును' వినియోగించటం మామూలైపోయినది. 'ఈ ఎన్నిక హక్కు' సంఖ్యాబలంకోసం వినియోగపడటమేగాని, దాని మూల ప్రయోజనం సిద్ధించకుండా పోతున్నది. రాజకీయాలలో భార్యాభర్తలుగాని, తండ్రి కూతుళ్ళుగాని పరస్పర విరుద్ధంగా ప్రవర్తించాలని సిద్ధాంతంకాదు. కాని, స్త్రీలు పురుషుల అభిప్రాయానుసారమే తమ 'ఎన్నిక హక్కును' వినియోగించటంమూలంగా స్త్రీలలో రాజకీయ చైతన్యం, స్వయం నిర్ణయశక్తి లేకపోవటంమాత్రం సుస్పష్టమవుతున్నది. ప్రజాస్వామ్య యుగంలో ఇది శోచనీయమయిన పరిస్థితి.

ఎన్నికల ప్రచారంలో పాత్ర వహించే స్త్రీలు చాలా కొద్దిమంది మాత్రమే కనిపిస్తున్నారు. వీధులలో తిరగటానికీ, నానావిధ ప్రయాసలకోర్చి పురుషులతోబాటు ఊరూరా తిరిగి బహిరంగోపన్యాసాలివ్వటానికీ ముందుకువచ్చే స్త్రీలు అరుదు. దీనికి ముఖ్యకారణం మన సాంఘిక వ్యవస్థ. ఇంటికే కట్టుబడి ధనార్జనా మనస్తత్వం, పామరితనంవీడి రాజకీయ చైతన్యాన్ని పెంపొందించుకోవాలి. దేశ వ్యవహారాలన్నింటినీ క్షుణ్ణంగా అవగాహన చేసుకుని దేశాభివృద్ధికి దోహదం చేయాలి. శాసన సభ్యులైన కొందరు మహిళలు అన్ని రంగాలలోనూ చాకచక్యంతో, సమర్థతతో వ్యవహరించటం మనం చూస్తున్నాం. ప్రజారోగ్యం, స్త్రీ శిశు సంక్షేమం, విద్య మొదలైన శాఖలలోనేగాక, ఆర్థిక, దేశ రక్షణ, విదేశ వ్యవహారాల వంటి క్లిష్ట రంగాల్లో కూడా స్త్రీలు నేడు దక్షతతో వ్యవహరించటం గమనిస్తున్నాం. అట్టివారిని ఆదర్శంగా పెట్టుకుని రాజకీయరంగంలో నాయకత్వం వహించిన స్త్రీలు యథాశక్తి తమ బాధ్యతలను నిర్వర్తించవలసిన అవసరం ఈనాడు ఎంతైనా ఉన్నది.

రాజకీయాలలో స్త్రీలపాత్ర ప్రజాప్రతినిధులను ఎన్నుకోవటంతోనూ, ప్రభుత్వ యంత్రాంగంలో ప్రముఖ పదవులను నిర్వహించాలనుకోవడంతోనూ

57-వ పేజీ చూడండి

న్యూఢిల్లీ లేఖ :

పరపతి దుర్వినియోగించేసే రామలీలా ఉత్సవాలు : దేశవిభజనకు హిందీవాదుల యత్నం

శ్రీకృష్ణ

ఇప్పుడు ఢిల్లీనగరమంతా ఉత్సాహంగా, ఆట విడుపు కోలాహలంతోవుంది. రామలీలా వేడుకలు, దుర్గాపూజా ఉత్సవాలు, మెక్సికో అధ్యక్షుని రాక— ఈ వారంఇక్కడి విశేషాలు. వీటన్నిటికితోడు చైనా చేతి కీలుబొమ్మగా నేపాల్ తయారుకావడం— ఇండియా, చైనాలమధ్య పరస్పర అధిక్షేపణ పత్రాల వరదా— ఈ వారం జరిగిన ముఖ్యవిశేషాలలో చేరతాయి. ఇంగ్లీషుభాషను అనుబంధ భాషగా గుర్తించేందుకని పార్లమెంటు సమావేశమయ్యేందుకు ఏర్పాటు చేసుకున్నరోజు దగ్గరవుతున్నకొద్దీ, హిందీ వివాదాలు తీవ్రతర మవుతున్నాయి.

సరే, రామలీలా వేడుకలు విషయంచూద్దాం. ఈ ఉత్సవాలలో ఓ మధ్యాహ్నం ఉత్సవాలు జరిపే కార్యకర్తలు—రాష్ట్రపతిని, ప్రధాన మంత్రిని వివిధ దౌత్యసంబంధ ప్రముఖులను కలుసుకొని — సాధిస్తున్నదేమిటి, అన్న విషయాన్ని దేశీయ వ్యవహారాలమంత్రి కాస్త విచారిస్తే బాగుంటుంది. దేశంలోని అత్యున్నత అధికార వర్గంతో తమకుగల పలుకుబడిని— ఈ రామలీలా నిర్వాహకులు అవాంఛనీయ మార్గాలలో దుర్వినియోగ పరుస్తున్నారని అనుకుంటున్నారు. స్వాతంత్ర్యానికి ముందురోజుల్లో ఓ జిల్లా కలెక్టరు వాళ్ల ఉత్సవాలకువస్తే, ఉత్సవ నిర్వాహకులకు ఎంతో సంతృప్తి, సంబరం, పండుగ! మరి— ఈనాడు దౌత్యప్రముఖులేగాక, రాష్ట్రపతే స్వయంగా రాజరయినా— వాళ్ళముఖాన చిరునవ్వుకూడా కనిపించదట! రాష్ట్రపతిని, ప్రధానమంత్రిని— ఆ ఉత్సవాలలో జనసమ్మర్దంచుట్టూ త్రిప్పటంలో ఆంతర్యమేమిటో తెలియటంలేదు. ఇది జన సన్నిహితోద్యమంలో ఒకభాగంకాదుగదా! ప్రస్తుతం భారత—నేపాల్ మధ్యగల సంబంధాలు భారత వైదేశిక విధానానికి ఒకతీవ్ర పరాజయంగా నిరూపించాయి. దీనికి మూలమేమిటో కాస్త చారిత్రకంగా పరిశీలిద్దాం.

1816లో హేస్టింగ్సు నేపాల్‌పైన దాడి చేయాల్సివచ్చింది. ఆ యుద్ధబాధ తప్పించుకొని కొంతంగా బ్రతకడానికిగాను నేపాల్ ప్రభుత్వం ఘర్వాల్, కుమాన్యూన్ ప్రాంతాలను బ్రిటిష్ వారికి దత్తంచేసి, తన సైన్యాన్ని సిక్కింనుంచి వెనక్కి తరలించుకోటమేగాకుండా, ఖట్మాండూలో బ్రిటిషు ప్రతినిధి ఉండటానికి కూడా ఒప్పుకుంది. ఆ వైదేశిక సంబంధాలు బ్రిటిష్‌వారి అధీనంలోనే ఉండేవి. ఈ ఒడంబడికలోనే నేపాల్—భారత సంబంధాలను నిర్దేశించడం జరిగింది. ఉభయ ప్రభుత్వాలు తమ ప్రతినిధులను పంపుకున్నాయి. యుద్ధకాలంలో చేసిన సేవలకు చిహ్నంగా 1923 డిసెంబరు 21 వ తేదీన బ్రిటిష్ నేపాలీ ప్రభుత్వాల మధ్య మిత్రత్వపు ఒడంబడిక జరిగింది. నేపాల్ దేశంలో ప్రభుత్వాధిపత్యం మహారాణా అనబడే ఒక ప్రధానమంత్రి చేతుల్లో ఉండేది. రాజుదేశానికి మకుటంగా ఉండేవాడు. భారతీయులకు స్వాతంత్ర్యం సిద్ధించినతర్వాత—అక్కడి రాజ భవనంలోని తీవ్రపరిస్థితివల్ల ప్రస్తుత నేపాల్ ప్రభుత్వాధినేత తండ్రి రాజభవనంనుంచి పలాయనం చిత్తగించి భారత రాయబార కార్యాలయంలో తలదాచుకున్నారు. తరువాత న్యూఢిల్లీకి వచ్చేశారు. అదే అదనుగా నేపాలీరాణాలు మహారాజా మనవణ్ణి— (అంటే ప్రస్తుత రాజావారి కుమారుణ్ణి,) గద్దెపై కూర్చోపెట్టి, ఆయనే మహారాజా అన్నారు. ఈ కొత్త రాజును బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించగా భారత ప్రభుత్వం గుర్తించడానికి నిరాకరించింది. తరువాత జరిగిన రాజకీయ కల్లోలాల్లో మహారాణాల పలుకుబడి మాయంకావడం, తనకుతానుగా పరారీఅయిన రాజు తిరిగి సింహాసనం అధిష్ఠించడం జరిగాయి. ఆ రోజునుంచే, భారత నేపాలీలకు కొత్త సంబంధాలు ప్రారంభమయాయి. రాజకీయ పరిభాషలో చెప్పాలంటే— భారతదేశం నేపాల్‌పైన "ఛత్రాధిపత్యం" సంపాదించుకుందన్నమాట. అంటే— భారతదేశం గుర్తించిన నేపాలీ రాజు క్రిందనే దేశ పరిపాలన కొనసాగాలన్నమాట.

ప్రస్తుత నేపాల్ పరిస్థితులపట్ల తీవ్రంగా అసంతృప్తిచెందిన భారత ప్రధాని నేపాల్‌లో ప్రజాస్వామికవ్యవస్థ అవసరమని ఉద్యమం మొదలెట్టారు. ప్రజాప్రతినిధి మండలి లేనిసమయంలో అన్ని విషయాల్లోనూ తానే బాధ్యత వహించగల ఒకప్రధాన మంత్రిని నియమించడం జరిగింది. నేపాల్‌లో ప్రజాస్వామిక వ్యవస్థను యేర్పాటుచేశారు. ఈ ప్రజాస్వామ్య పాలన నేపాల్‌లో యెలాజరిగిందీ, యెలాంటి ఫలితాన్నిచ్చిందీ అందరికీతెలుసు. నేపాల్‌లో ప్రజాస్వామ్యాన్ని అణచివేయటం జరిగినప్పుడు, భారతప్రధాని నేపాల్ మహారాజాచేసిన చర్యను గర్హిస్తూ—ఆ చర్య ప్రజాస్వామిక పురోభివృద్ధి తీవ్రమైన ఆఘాతమని వర్ణించారు. రెండు ప్రక్కలా ఉన్న పెద్ద బుర్రలు ఈ సమయాన్ని చక్కగా వినియోగించుకున్నాయి. భారతదేశం నుంచి నేపాల్‌ను విడదీసే ప్రయత్నంలో విజయం సాధించాయి కూడా! ఈ అదనును బాగా ఉపయోగించుకున్న దేశం చైనా! తన సుహృద్భావ పూర్వకమైన చేయూతను ఇవ్వగా నేపాల్ మహారాజా వెంటనే నిస్సంకోచంగా అందుకోటం జరిగింది. నేపాల్ దృక్పథంలో గల మార్పేమిటో స్పష్టంగా తెలుస్తూనే ఉంది. నేపాల్‌పైన జరిగే ఎటువంటి దురాక్రమణ నైనా భారతదేశంపై జరిగినట్లుగానే భావిస్తామని, భారత ప్రధాని ప్రకటించినప్పుడు—నేపాల్ అభ్యంతరం తెలిపింది. సరిగా అలాంటి ప్రకటనే గతవారంలో చైనా విదేశాంగ మంత్రి చేయటం, దాన్ని నేపాల్ ఆమోదించటం జరిగింది. ప్రజాస్వామ్యమంటే ప్రతివాడూ కోసుకొచ్చుకునే గులాబీ పువ్వు కాదు. తుపాకీ దెబ్బతో పడగొట్టుకునే పండూ కాదు. అది ఒక కష్టసాధ్యమైన, క్లిష్టమైన పాలనా విధానం. తోటివారి హక్కుల పట్ల గౌరవం, ఆత్మ సంశిక్షణం అనేవి — అవసరం గనుకనే—అది కష్టమైన పాలనం. దీన్ని సాధించాలంటే చాలా సంవత్సరాల శిక్షణ అవసర మవుతుంది. అది స్థానిక సంస్థల ద్వారా ప్రారంభించాలి. ఆచరణ సాధ్యంకాని ఆశయాలతో ప్రజాస్వామ్య పాలనకు పూనుకోవడమే ఆ దేశంలో జరుగుతున్న కల్లోలాలకు, కష్టాలకు ముఖ్య కారణం. ఉదాహరణకు అమెరికా ఉందనుకోండి. ప్రజాస్వామిక దేశం కాదని ఎవరంటారు? అయినా — తన నిశ్చయాలను అమలు జరుపుకోనేందుకు, అది కూడా ఒకటి రెండు సార్లు సైనికశక్తి వినియోగించాల్సి వచ్చిందని మనందరికీ తెలుసు. ఒక పోలీసు రాజ్యం నడుపుతున్నావని ఎవరైనా నిందిస్తే — మన ప్రధాని మంత్రి వెంటనే ఏదైనా చేయగల సమర్థులు!

హిందీ వ్యాప్తి వాదంపై లేదా హిందీ సామ్రాజ్యవాదం పైన మన ప్రధాని చేసిన ప్రసంగాలను విమర్శిస్తూ శ్రీ జయప్రకాష్ నారాయణ్ అభ్యంతరం తెలిపారు. ఇంగ్లీషు బదులుగా హిందీని ఏర్పాటు చేసేందుకు ఒక నిర్దిష్టమైన వ్యవధి కావాలని ఆయన వాదం. అంటే — భారతదేశాన్ని ఇంకా ముక్కలూ, చెక్కలూ చేయడానికి ఒక ముహూర్తం నిర్ణయించమంటున్నా రన్నమాట. సరే జయప్రకాష్‌నారాయణ్ గారి అభిప్రాయాలిలా ఉన్నప్పటికీ, దక్షిణాదివారుగానీ, బెంగాల్ వాళ్ళుగానీ హిందీని తమ నెత్తిపై రుద్దటానికి ఒప్పుకోరు. అసలు, నిజానికి ఇప్పుడు దేశాన్ని పాలిస్తున్నదల్లా హిందీ మాట్లాడుతున్నవాళ్ళేగా! సోవియట్ యూనియన్, కమ్యూనిస్టు చైనా, సర్వతంత్ర స్వతంత్ర దేశం జపాన్—లాంటివి కూడా ఇంగ్లీషును నేర్చుకోవాలని బహిరంగంగా ప్రయత్నాలు చేస్తుంటే—శ్రీ జయప్రకాష్ నారాయణ్ భారతీయులు దాన్ని మరిచిపోతే బాగుండునను కుంటున్నారు. ముసల్మానులు, క్రైస్తవులు, పారశీకులు, సిక్కులు—వీళ్ళందరూ కాక బెంగాల్, ఆంధ్ర, తమిళనాడు, కేరళ, రాష్ట్రాలలోని అశేష ప్రజానీకం మన ప్రధానమంత్రి చేస్తున్న "బలవంతపు హిందీ వ్యాప్తి ఉద్యమ వ్యతిరేక ప్రచారానికి" అండగా నిలుస్తారు. ఏదైనా వినోభాజీ చెప్పినట్టు—కావాలని స్వేచ్ఛగా మనఃపూర్వకంగా హిందీ నేర్చుకొనే ఇతర భాషలవారి పైన ఈ హిందీ రుద్దితే బాగుంటుంది. మరి ఎంతయినా శ్రీ జయప్రకాష్‌నారాయణ్ ఆత్మనిర్ణయానుసరణ వాదానికే గొడుగు పడతారుగదా! ★

చలన చిత్రాలకు సంబంధించిన కొన్ని సమస్యలు

ప్రఖ్యాత దర్శకుడు శ్రీ బి. ఎన్. రెడ్డి అభిప్రాయాలు

ఈనాడు చలనచిత్ర పరిశ్రమ ఉండవలసినంత సంతృప్తికరంగా లేదన్నది అందరికీ తెలిసిన విషయమే. ప్రస్తుతం చలనచిత్రరంగం ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలనుగూర్చి మా ప్రత్యేక ప్రతినిధి, అనుభవజ్ఞులు ప్రఖ్యాత దర్శక- నిర్మాత శ్రీ బి. యన్. రెడ్డిగార్ని కలిసి ప్రశ్నించగా వారిచ్చిన సమాధానాలను ఈ క్రింద ప్రచురిస్తున్నాము.

ప్రశ్న :

తెలుగు ఫిలిం పరిశ్రమలో పెట్టుబడికి తగిన ప్రతిఫలం వస్తున్నదా ?(అంటే ఇతర పరిశ్రమలలో పరిగణించే ప్రతిఫలం.)

జవాబు :

ఫిలిం పరిశ్రమ అంటే చిత్రనిర్మాణం (Picture Production) మాత్రం అనే మీ ఉద్దేశ్య మనుకుంటాము. ప్రతి సంవత్సరం నిర్మించే చలనచిత్రాలపై పెట్టుబడితో ఆ చిత్రాలు తెచ్చే రాబడిని లెక్కించి చూస్తే తగిన ప్రతిఫలం రావటంలేదు, పరిగదా బాగా నష్టమే వస్తున్నదని చెప్పాలి. ఈ దురదృష్టం తెలుగు చిత్రాలకే కాదు, అఖిలభారత ఫిలిం పరిశ్రమకు కూడా వర్తిస్తుంది.

అయితే ఇంత స్పష్టంగా నష్టం వస్తున్నా కూడా ఏటా చిత్రాల సంఖ్య ఎలా పెరుగుతున్నదని మీరు అడుగవచ్చు. తెలుగులో సంవత్సరానికి 30 చిత్రాలు నిర్మాణం అవుతున్నా యనుకోండి. అందులో ఏ రెండు మూడు చిత్రాలకో వచ్చే అధిక లాభాలకంటె, మిగతా 27, చిత్రాలకు వచ్చే నష్టం చాలా ఎక్కువ. అయినా ప్రతి చిత్ర నిర్మాతా తన చిత్రం ఊహించలేని అధిక లాభాలు సంపాదించే ఆ రెండు మూడు చిత్రాలలో ఒకటి కాగలదని ఆశించడమే ఈ చిత్ర నిర్మాణ పరిశ్రమ కొనసాగడానికి కారణం.

గుర్రపు పందాలలో లాభం పొందేవారి కంటే నష్టపడేవారి సంఖ్య చాలా ఎక్కువ కదా! అయినా గుర్రపు పందాలు ఎంతో ఉత్సాహంగా సాగిపోతున్నవి. ఫిలిం పరిశ్రమలో చిత్రనిర్మాణం కూడా అంతే.

ప్రశ్న :

ఏ ఫిలింపేరు చెప్పినా, దానికి ఏడెనిమిది లక్షలకు తక్కువ ఖర్చు కాలేదంటారు ? ఇంత వ్యయ మవడానికి ప్రధాన కారణ మేమిటి ?

(ఎ) తారాగణమా? (బి) నిర్మాతలు, డైరెక్టర్లు నియమిత జీతాలు ఏర్పరచుకొనక పోవడమా ? నిర్మాణకాలంలో వీరు మాజీ—మహారాజుల్లాగ విహార విలాసాలకు ఖర్చుచేసి, అదంతా ప్రొడక్షన్ ఖర్చు కింద వ్రాయడం మూలానా ? (సి) ఫిలిమ్ పెట్టుబడి కింద అసాధారణ వడ్డీలతో అప్పులు తీసుకువస్తారని ప్రతీతి. అది నిజమైతే, మొత్తం వ్యయమైనదన్న దాంట్లో, దీని నిష్పత్తి ఎంత ? (డి) తగినంత పెట్టుబడి సొమ్ము చూపిస్తే గాని ఫిలిమ్ నిర్మాణానికి దిగకూడదంటూ లైసెన్సు పద్ధతిని ప్రవేశపెడితే ఎలా ఉంటుంది ?

జవాబు :

చిత్రనిర్మాణ వ్యయం విపరీతంగా పెరిగిన మాట నిజం. ఇందుకు కారణాలు అనేకం !—

తారాగణమా ? అని అడిగారు. ఈనాడు నిర్మించే చిత్రాల సంఖ్య బాగా పెరిగింది. కానీ మన ప్రముఖ తారాగణం పెరగలేదు. మనకున్న కొద్ది



మంది తారలే దాదాపు చిత్రాలన్నిటిలో నటించడం జరుగుతున్నది. ప్రముఖ తారాగణం ఉంటేనే తప్ప తమ చిత్రాలకు ఎక్కువ లాభాలు రావని నిర్మాతల నమ్మకం. ఆకాశాన్ని తలదన్నే ఆదాయమే ప్రధాన లక్ష్యంగా గల నిర్మాతలు, తారలు కోరిన ప్రతిఫలం, అడిగిన షరతులన్నీ అంగీకరించి చిత్ర నిర్మాణం ప్రారంభిస్తున్నారు. కొద్దిమంది తారలతో ఎక్కువ చిత్రాలు నిర్మించడంతో, నిర్మాణ కాలం పెరగడం—తారల ధర పెరగడం సహజం. ఈ కారణంగా నిర్మాణవ్యయం నానాటికి పెరిగిపోతున్నది. ఇందులో ప్రత్యేకంగా ఎవరు కారకులని చెప్పమంటారు?

నిర్మాతలు మాజీ మహారాజుల్లాగ విహార విలాసాలకు ఖర్చుచేసి అదంతా ప్రొడక్షన్ ఖర్చు క్రింద వేస్తున్నారా ? అని అడిగారు. ఈ రోజుల్లో ప్రతి వ్యాపారరంగంలోనూ ఉంది ఖర్చు. ఇతర వ్యాపార ప్రముఖులు, ముఖ్య పట్టణాలల్లో అతిధి గృహాలు, పెద్దపెద్ద కార్లు, పరిచర్యకు, పరామర్శకు చాకచక్యం గల నేర్పరులను నియమించి సాగిస్తున్న వైభవాలు లేకపోలేదు. అవన్నీ వ్యాపార అభివృద్ధికి అవసరమైన పలుకుబడికి కోసమంటారు. ఇతర వ్యాపార రంగంలో పెట్టే ఖర్చులు, చేసే విహార విలాసాలు అంతగా ప్రజలకు కనిపించవు. సినిమా ప్రధానంగా (Show Business) కావడంతో అందరికీ కనిపిస్తుంది. అంతే తేడా !

అసాధారణ వడ్డీలకు అప్పులు తెస్తుంటారని నేనూ విన్నాను. కానీ ఈ లావాదేవీల వివరాలు నాకు తెలియవు. ఇదంతా నిర్మాత అవసరాన్నిబట్టి, ఆర్థిక స్తోమతను అనుసరించి ఉంటుందని విన్నాను.

లైసెన్సు పద్ధతి అంటే, డబ్బున్నవారు తప్ప ఈ వ్యాపారం చేయకూడదని ఆంక్ష విధించడంగా భావిస్తారు. మనం ఎంత సదుద్దేశంతో ఈ సూచన చేసినా ఇది భారత పౌరుని ప్రాథమిక హక్కులకు భంగకరమని అలజడి బయలుదేరుతుంది. ముఖ్యంగా మనం కోరేది (Socialistic Pattern of Society) అందరికీ సమాన హక్కులు, అవకాశాలు ఉండాలి. అనవసరంగా మనల్ని అభివృద్ధి నిరోధకులముగా, ధూర్జ్వాతత్వవాదులముగా జమకడతారు.

ప్రశ్న :

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తమ రాష్ట్రంలో ఫిలిం పరిశ్రమ స్థితిని గురించి విచారించడానికి ఒక కమిటీని వేసినట్టుగా ఇక్కడ కూడా ఒక కమిటీ వేస్తే బాగుండదా ?

జవాబు :

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి ఉన్న బాధ మన ఆంధ్ర ప్రభుత్వానికి లేదు. చిత్రనిర్మాణ పరి

— 58వ పేజీ చూడండి



ఫొటో: రూప.

మాటకరకు మనసు మంచి సూరేకాంతం

సూర్యకాంతం కూడా సురేకారంలా సురసుర మంటూ — చిచింద్రీలా గగ్గోలెత్తిస్తూ ఎందుకుంటుందో చెప్పాలంటే ఓ చిన్న కారణం ఉంది. ఆవిడ సరిగ్గా ఈ దీపావళి మాసంలోనే పుట్టింది! మరి దీపావళి వచ్చే మాసంలో పుట్టేవాళ్లంతా సూర్యకాంతాలు ఎందుకని కాలేదంటే — అక్కడే ఉంది ఆవిడ గొప్పతనం!

1924 వ సంవత్సరంలో ఈ అక్టోబరు నెలలోనే ఆవిడ కాకినాడలో సంపన్నుల కుటుంబంలో జన్మించింది. చిన్నతనంనుంచీ సూర్యకాంతం సీమటపాకాయలా చిటపట మనటం, తారాజువ్వలా చురచుర మనటం సాగింది. పదిమంది ఆడపిల్లల మధ్యా ఈపిల్ల నించుంటే చాలు, గగ్గోలే! అసలే అల్లరిపిల్ల—పైగా రణపెంకె!

పెద్దా చిన్నా అని లేకుండా, అందరికీ ఒకటే సూటి సమాధానాలూ, ముక్కుసూటి మాటలూ ముట్టజెప్పేది ఆ అమ్మాయి. చిన్నతనంలోనే ఆ ఉషారూ, ఉత్సాహమూ అంతగా ఉండబట్టే నాకూ, ఈనాడు ఆవిడ మన 'సూర్యకాంతం' కాగల్గింది!

సూర్యకాంతాన్ని బడికి తీసుకు వెళ్లటానికి స్వయంగా వాళ్ల మేష్టరమ్మగారే రోజూ ఇంటికి వచ్చేది. ఆవిడ నెమ్మదిగా ఆమెను బుజ్జగించి కబుర్లు చెప్పి — బడికి తీసుకు వెళ్లేది. ఒకసారేం జరిగిందంటే—ఈ పిల్ల, 'మేస్త్రమ్మగారండీ—' అని పిలిచి, చిటికెనవేలు చూపించి, బయటకు ఉడాయించి—బడి అవతల ఉన్న 'చిన్న హోటేలు'కు దారితియ్యబోయి—అవకాశం దొరక్కపోగా పొట్టిగా ఉన్న బడి గోడ ఎక్కింది. సరిగ్గా గోడకు అటు ప్రక్కనే ఆ కొట్టు. "కొట్టబ్బీ—" అని పిలిచి ఆ అమ్మాయి, నాలుగు పొట్లాలు డబ్బులిచ్చి పుచ్చుకొంది. గోడ అటు ప్రక్కకు దిగితే, మళ్లీ ఎక్కించే పూచీ తనమీద పడుతుందని దుకాణదారుడు కూడా అడ్డు చెప్పకుండా పొట్లాలు తీసుకుని గోడ దగ్గరకే వచ్చి ఆ అమ్మాయికి అందించి, చిల్లర పుచ్చుకున్నాడు. ఆ గోడమీదే గుర్రంమీద కూచున్నట్టు ఇటో కాలూ అటో కాలూ వేసి, పొట్లం విప్పి—నెమ్మది నెమ్మదిగా 'విందు' సేవించ సాగింది. ఈ గోడమీద పిల్ల వాటాన్ని చూసి దుకాణదారుడు ఆరు నిమిషాలపాటు ఆశ్చర్యపోయి, తర్వాత బేరం చూసుకున్నాడు! ఆ నాలుగు పొట్లాలూ పూర్తిగా తినలేక, మూడు తిని, నాలుగోది గోనెలో చుట్టి—సూర్యకాంతం గోడమీద నుంచి నేలమీదకు ఉరికింది! కొళాయి దగ్గర కడుపునిండా నీళ్లు పట్టించి—ఏమీ ఎరుగనిదానల్లే, నెమ్మదిగా నక్కుతూ వెళ్లి క్లాసులో కూచుంది!

ఆమె అల్లరంతా స్పైలంటు అల్లరి. అది బయటకు కనిపించేది కాదు. అందుకని సూర్యకాంతాన్ని ఎవరూ గట్టిగా 'అల్లరి పిల్ల' అని అనలేదు!


సూర్యకాంతం కుటుంబంలో ఉన్న పెద్దవాళ్లలో కొంతమంది గయ్యాళివాళ్లు ఉండేవారు. ఈ గయ్యాళి వేషాలకు వాళ్లే పాఠాలు, గురువులూనూ. చుట్టుపక్కల ఉన్న ఆడవాళ్లను కూడా సూర్యకాంతం కనిపెట్టేది. వాళ్లు మనిషి ముందు ఒకమాటా, మనిషి వెనక ఒక మాటా అనేవారు. 'ఆహా!' అనుకునేది ఆ అమ్మాయి. వాళ్లందరినీ 'స్టడీ' చేస్తూ—మధ్య మధ్యలో చాటుగా ఒక్కతే కూచుని, వాళ్లను వెక్కిరించుకునేది!—ఇదే ఆమె సినిమా జీవితానికి గాని, నటనకు గాని నాంది!

సూర్యకాంతానికి తెలిసినవాళ్లు కొందరు నాటకాలు ఆడుతూ ఉండేవాళ్లు. ఆ అమ్మాయి కూడా వాళ్ల ప్రక్కన చేరి, చోద్యం చూసినట్టు—వాళ్ల రిహార్సల్సు చూసేది. అట్లాగే ఆ అమ్మాయి మొత్తం నాటకాన్నంతా కంఠతా పట్టేది. పైగా వాళ్లెవరన్నా సంభాషణ మరచిపోతే, తాను పక్కనుంచి అందించేది! ఒకసారి ఆ నాటకంలో వేషం వేసే అబ్బాయి, ఏదో కారణాన రాకపోతే, సూర్యకాంతానికి ఆ ఛాన్సు తగిలింది. ఆవిధంగా ఆమె నటజీవితం మగపాత్ర ధారణతో ప్రారంభమైంది. అప్పటికి ఆమెకు పందొమ్మిదేళ్లు!

ఈ దెబ్బతో సూర్యకాంతం నటిఅయి కూచుంది! ఐతే ఆమె మనస్సంతా హిందీ తారలవేపే మొగ్గి ఉండేది. హిందీ సినిమాలు ఆవిడకు అమృతం తాగినట్టుగా కనిపించసాగాయి. ఆ చిత్రాల్లో నటించే లీలాచిట్నీసూ వాళ్లూ అద్భుతంగా నటించేస్తున్నారని, తనూ ఏనాడైనా బొంబాయి వెళ్లి సినిమాలో నటించెయ్యాలని ఉబలాటం పడసాగింది.

ఇలా ఉండగా—సూర్యకాంతం బంధువులతో కలిసి ఓసారి మద్రాసు వచ్చింది. ఊరంతా తిరుగుతూ చూస్తూ ఉండగా, దారిలో ఆమెకు జెమినీ స్టూడియో తగిలింది. స్టూడియో లోపలకు వెళ్లి స్టూడియో చూదామని లోపల ఆమెకు అనిపించినా—'ఇది నా కెందుకు, ఏకంగా బొంబాయి స్టూడియోలో చూస్తా'మని అని అనుకున్నది. ఈలోపల సూర్యకాంతానికి లీలాకుమారి అనే అమ్మాయి అక్కడ

59వ పేజీ చూడండి



దేశదేశాల్లో వనస్పతి వాడబడుతోంది!

వనస్పతి మరియు అటువంటి జిడ్డుపదార్థములు ప్రపంచమంతటా — జీవన ప్రమాణములు ఉన్నత స్థాయిలోగల దేశములలోకూడా — వాడబడుతున్నాయి. డెన్మార్క్, హాలెండ్ మరియు అమెరికావంటి వెన్న సమృద్ధిగాగల దేశములలో కూడ ఈ జిడ్డు పదార్థములకు, పాలనుండి లభించే జిడ్డు పదార్థములకంటె ఎక్కువ గిరాకీ ఉంది.

వనస్పతి తయారు మొదలవక ముందు ప్రపంచమంతటా పాల జిడ్డు పదార్థములు, జంతు క్రొవ్వు మరియు శాక నూనెలు మాత్రమే వంటకు వాడబడే జిడ్డు పదార్థములుగ ఉండేవి. జంతు క్రొవ్వు మరియు పాల జిడ్డు పదార్థములు కావలసినన్ని లభించేవికావు. నూనెలు, ద్రవరూపములో ఉండుటచే ఇబ్బందిగ ఉండడమే కాకుండా వాటిలో ఎన్నో మలిన పదార్థములు ఉండేవి. మరియు విటమినులు ఉండేవికావు. అందువలన తక్కువ ధరదైన, పోషకమైన, పేరుకొన్న వంటకువాడే జిడ్డు పదార్థమునకై ప్రపంచమంతటా పరిశోధనలు జరుపబడ్డాయి. వాటి ఫలితముగా కనుగొనబడ్డదే వనస్పతి!

వనస్పతి మరియు అటువంటి జిడ్డు పదార్థములు ప్రపంచమంతటా వాడబడుతున్నాయి!

శాక నూనెను శుద్ధికరించి, వాసనతీసివేసి, హైడ్రోజెన్ చేర్చి మరియు దానికి విటమినులు చేర్చి, తయారు చేసినదే వనస్పతి. శుద్ధికరించుటవలన ముతక శాక నూనెలలో ఎల్లప్పుడూఉండే బంకమన్ను, దుమ్ము, 'ఫ్రీపేటీ ఆసిడ్స్' మరియు రంగు తీసివేయబడతాయి. వాసనను పోగొట్టు పద్ధతివలన చెడ్డ వాసన మరియు చెడ్డ రుచి తీసివేయబడతాయి. హైడ్రోజెన్‌ను చేర్చుటద్వారా ద్రవ రూపములోనున్న నూనె పేరొన్కుంటుంది. మరియు ఎక్కువ కాలము పాడవకుండా ఉంటుంది. విటమినులను కలుపుటవలన వనస్పతి శాక నూనెలకంటె పోషణలో ఎక్కువ శ్రేష్ఠమైనదిగా, అతి శుద్ధమైన పాల జిడ్డు పదార్థములతో సమానమైనదిగా అవుతుంది.

వనస్పతి తక్కువ ధరదైన, పేరుకొన్న వంటకు వాడే జిడ్డు పదార్థమేకాక,ఒక శ్రేష్ఠమైన ఆహార పదార్థము కూడా! సమ కొలతలలో తీసుకొంటె, గోధుమ లేక బియ్యముకంటె వనస్పతి 2½ రెట్లు ఎక్కువ పోషణను ఇస్తుంది. ఇంకా, అది కార్ఖానాలో తయారైనపుడువలె శుద్ధముగా, తాజాగా, పోషకవంతముగా మీకు లభిస్తుంది. వనస్పతి ప్రతి గ్రాములో పెరుగుదలను కలిగించే చర్మము మరియు కంటికి రక్షణ కలిగించే విటమిను 'ఏ' పుష్కలముగా ఉంది.

ఇంకా వివరములకు ఈ ఎడ్రసుకు వ్రాయండి:

ది వనస్పతి మ్యానుఫేక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా
ఇండియా హౌస్, ఫోర్ట్ స్ట్రీట్, బొంబాయి-1

రాజధాని కబుర్లు

సూత్రప్రాయమైన గాంధీజయంతి: మాటలు తప్ప చేతలు లేని నాయకులు

ఐ. ఎల్. ఎస్.

అక్టోబరు రెండవ తేది గాంధీజీ జన్మదినమని అందరూ జ్ఞాపకముంచుకుంటారు. కాని ఆయన చెప్పిందేమిటో, ఆచరణలోకి తెచ్చిందేమిటో మాత్రం చప్పగా విస్మరించి వూరుకుంటారు. ఇక జయంతి జరపటమంటే మాత్రం తయారు. సూత్రయజ్ఞం, గాంధీజీ సూక్తులన్నీ వల్లెవేసి పాఠాలులాగ అప్పచెప్పటం, ఆయన అడుగుజాడల్లో నడవాలని ఉద్బోధలు, జాతీయగీతం పాటడంతో సమావేశాలు, సభలు ముగుస్తాయి. ఆ తతంగం అంతటితో అయిపోతుంది లాంఛనప్రాయంగా ఏటేటా జరిగే కార్యక్రమం. వీటివలన ప్రజలమీద ఎలాంటి ప్రభావం కలుగుతుందో ఆలోచించే అవసరంలేదు. ప్రజలు కాని, 'నాయకులు' కాని ఎంతవరకు గాంధిజీ ఉద్బోధనలను ఆచరణలోకి తీసుకువస్తున్నారో ఆత్మపరీక్ష చేసుకోవటం అసలే లేదు. గాంధిజీ వారసులమని చెప్పుకునే పాలక వర్గంలోనే, ఆ సిద్ధాంతాల ఆచరణ పూజ్యమయినప్పుడు ఇక ప్రజల విషయంలో అనుకునేదేముంది!

గాంధిజీ బోధించిన బోధనలు, చూపించిన మార్గము, నిత్యమూ ప్రతివారూ అవలంబించవలసినవి. అదొక ధర్మపథం. అనేక రంగాల్లో భారతీయులకు, గాంధిజీ మార్గదర్శకు డయ్యాడు. ఆత్మవిశ్వాసం, త్యాగబుద్ధి ప్రజ్వలింప జేశాడు. దేశ ప్రజల్ని ఉత్తేజపరచి, దేశభక్తి చవిచూపించాడు. అశేష ప్రజానీకాన్ని, తన నాయకత్వాన, విదేశీయులను పారద్రోలటంలో ఉద్యుక్తులను జేశాడు. అయితే ఆనాటి కార్యదీక్ష, అచంచల విశ్వాసం, వ్యక్తిత్వం, ఈనాటి ప్రజల్లో ఏవి? అన్నీ దిగజారిపోతున్నాయి. స్వార్థం ఆవహించింది. దేశభక్తి స్థానే స్వామి—భక్తి వచ్చింది. ఆత్మవిశ్వాసం నశించింది. ప్రజలు వేరు, ప్రభుత్వం వేరు అనే ధోరణిలో ఆలోచనలు వస్తున్నాయి. ఇద్దరిమధ్య అగాధం ఏర్పడింది. ఒకరి మీద ఒకరికి విశ్వాసంలేదు. గాంధిజీ కలలుకన్న రామరాజ్యం బదులు ఇంకో రాజ్యం వచ్చింది. దీనికి కారకులెవరో, మూలకారణ మేమిటో పరిశీలించాలసి ఉంది. కేవలం, మన భక్తి విశ్వాసాలు గాంధిజీ జయంతులనాటి వరకే పరిమితం చేసుకుంటూ, ఆయన సిద్ధాంతాలకు స్వస్తి చెప్పితే అంతకంటె ఆత్మవంచన, ద్రోహబుద్ధి ఇంకోటుండదు.

ఈసారి గాంధిజీ జయంతితోపాటు సప్తాహాలు కూడా ప్రారంభ మయినాయి. పారిశుధ్య వారం—పట్నాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఏడాదికొకసారైనా అనుకున్నారు నయమే! ఇక రెండోది జాతీయ సమైక్యతా సప్తాహం. ఈ సప్తాహంలో ముఖ్యమైన కార్యక్రమం ప్రతిజ్ఞమీద సంతకాల సేకరణ. ఆ ప్రతిజ్ఞ ఏమిటంటే, దేశమంతా ఒక్కటే! భాష, మత, కుల, ప్రాంతీయ వైషమ్యాలను విడనాడాలి. ఏమైనా భేదాభిప్రాయాలు కనక పొడసూపితే అహింసా మార్గాన, వాటిని పరిష్కరించుకోవటానికి ప్రయత్నం చెయ్యాలి. హైదరాబాదులో ఈ సంతకాలు జోరుగా సాగిపోయినాయి. దీనిమీద సంతకాలు చేయటానికి ఎవ్వరికీ ఆక్షేపణ ఉండదు. అసలు ఈ జాతీయ సమైక్యభావం సాధించా లనటంలోనే, అది లేదనే భావం స్పష్టమవుతోంది. అది ఎందుకు లేకుండా పోయింది? ఎట్లా లేకుండా పోయింది? దేశాన్ని పదిహేనుఏళ్లబట్టి పరిపాలిస్తున్న పెద్దమనుష్యులకు దీంట్లో ఎంతవరకు బాధ్యత ఉంది? ఇలాంటి ప్రశ్నలన్నీ ఉదయిస్తాయి. సమాధానము చెప్పాలంటే మాత్రం ఎవరికి వారు తప్పించుకోవటానికి ప్రయత్నం చేస్తారు. పోనీ అసలు బాధ్యత ఎవరిదైనా, ఇలాంటి అనైక్యతను రూపుమాపాలసిన విధవుతే ప్రజలమీద, ప్రభుత్వంమీద ఉండనే ఉంది గదా! సంతకాలు చేసినవారూ, చెయ్యనివారూ కూడా ఐక్యతకోసం కాయశక్తులా పాటుపడటానికి ఈ సప్తాహ కార్యక్రమాలు ప్రోత్సాహన్నిస్తే మంచిదే!

ఈ సందర్భంగా, మోతీలాల్ నెహ్రూ నేషనల్ యూనిటీ కేంద్రానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు. ఈ కేంద్రానికి విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజాగారు అధ్యక్షులు. ఉర్దూ హాలులో జరిగిన ఈ సమావేశానికి పుర ప్రముఖులు చాలామంది విచ్చేశారు. ఇంకో విశేషం కూడా ఉంది. హైద్రాబాదు, సికింద్రాబాదు పట్టణాల్లో ఉన్న కాలేజిల్నుంచి విద్యార్థులు, విద్యార్థి యూనియన్ కార్య నిర్వాహకులు కూడా చాలామంది వచ్చారు. ఈ నవ యువకులే, రేపటి భారతదేశ భవిష్యత్తును తీర్చి దిద్దటంలో ప్రముఖపాత్ర వహించాలిసిన వాళ్లు! జాతీయ సమైక్యతా భావాన్ని పూర్తిగా ఆకళింపు చేసుకుని ఆచరణలోకి తీసుకురావలసినవాళ్లు. ఈ విద్యార్థి బృందమే ఈనాటి సమావేశానికి ముఖ్యమైన అతిథి వర్గం అని సమావేశకర్త అనటంలో కూడా ఎంతో ఔచిత్యం కనిపించింది. రేపో మాపో కాలేజీ ఆవరణల్లోంచి బైటపడి అసలు జీవితంలోకి ప్రవేశించపోతున్న తరుణంలో, ఈ వయస్కుల మనస్సులు నిర్మలములుగా ఉంటూ, ఏ వైషమ్యాలకు దాసులుకాక, విశాల భావాన్ని పెంపొందించుకోవటం ఎంతైనా అవసరం.

ప్రారంభోత్సవం చేస్తూ, ముఖ్యమంత్రిగారు ఓ నగ్నసత్యాన్ని ముందుకు తీసుకువచ్చారు. మనం ఏమి బోధిస్తుందీ ముఖ్యం కాదు. మనం ఏది ఆచరిస్తున్నదీ ముఖ్యము; మన ఆచరణే ఆదర్శవంతంగా ముందు తరంవారు అనుసరిస్తారు—ఇది ముమ్మాటికీ సత్యం. ఈ ముక్కలే తర్వాత ఉపన్యాసకులు కూడా వక్కాణించారు. ఇంత ధైర్యవంతమైన స్టేట్‌మెంట్ ఇవ్వటం సంతోషకరమైన విషయమే! ఎక్కడో అస్సాములో భాషా విషయంగా హత్యలు జరగటం, జబ్బల్‌పూర్‌లో మత కలహాలు చెలరేగి అనేకమంది చనిపోవటం, తన హృదయాన్ని కదిలించేసినాయని, ఇలాంటి అనుచితభావాలు తీవ్రరూపం దాలుస్తున్నందుకు తానెంతో కలవరపడిపోయానని ముఖ్యమంత్రి తన అనుభవాన్ని క్రోడీకరించారు. అవును నిజమే. ఇలాంటి హత్యలను ఎవరూ హర్షించరు. అయితే కులాల పేరిట మన రాష్ట్రంలో జరుగుతున్న ఆగడం మాటేమిటి? ప్రాంతీయ భావాలు రేకెత్తించటానికి అనుగుణంగా తెలంగాణా, ఆంధ్రా అంటూ నిత్యకృత్యంలో ఈ రెండు ప్రాంతాల పేర్లు ఉదహరించటం జరుగుతూనే ఉందే! కులాల ప్రాతిపదికగా, ఉద్యోగాల్లో ప్రమోషన్లు కూడా ఇవ్వటం అమలులోనే ఉందే! ఇవి మాత్రం అనైక్యతకు కారణాలు కావా! ఒకచోట మతం పేరట అత్యాచారాలు జరుగుతుంటే, మరొకచోట భాష పేరట. ఇంకో ప్రాంతంలో కులాల పేరట. అధికార వర్గంవారికి, ఇలాంటి హెచ్చు తగ్గులను సమావం చేయటానికి విలులేని కారణాలు అక్కడ కనిపిస్తాయి. కొన్ని సైకీ చెప్పతగ్గవి. కొన్ని లోపలే ఇముడ్చుకోవాలసినవి. అయితే సుప్రీం కోర్టుకు ఇలాంటి సంకెళ్లేవీ లేవు. నిర్భీతిగా, నిష్పక్షపాతంగా, తమ తీర్పును ఇస్తూనే ఉంటారు. మైసూరు ప్రభుత్వంవారు కళాశాలల్లో కులాల ప్రాతిపదికగా సీట్లు కేటాయించటం అధర్మమని, చట్ట విరుద్ధమని, సుప్రీమ్‌కోర్టువారు ఇచ్చిన తీర్పు, ఆంధ్రప్రదేశ్‌కు కూడా సమానంగానే వర్తిస్తుంది. మనం ఆచరించేదే ముఖ్యమని సగర్వంగా చెప్పుకుంటూ మరి యీ హెచ్చు తగ్గుల మాటే ప్రస్తావించకుండా ఉంటే ఎట్లా! ఈ సమైక్య తనేది, వినాదాలతోనూ, సెమినార్లతోనూ, సమావేశాలతోనూ సాధించేది కాదు. క్రమక్రమంగా చేసిన తప్పులను దిద్దుకుంటూ, ముందు ముందు పొరపాట్లు రాకుండా జాగ్రత్త వహిస్తూ, సమర్థవంతమైన నీతినిజాయితులతో కూడుకున్న పరిపాలన సాగినప్పుడే ఈ ఐక్యతా సాధన సాధ్యం. ★

కథ కాని కథల రచయితలకు

విజ్ఞప్తి

రచయితలీశీర్షికకు కేవలం 'హాస్య సంఘటనల'నే పంపుతున్నారు. నిత్యజీవితంలో చిత్రవిచిత్రాలైన సంఘటనలెన్నో తటస్థిస్తూ ఉంటాయి. వాటిని గురించి కూడా వ్రాస్తే బాగుంటుందని రచయితలకు మనవి చేస్తున్నాము.

హరివంశము

ఉజ్జయినీపర్వం-2

రాజాధిదేవి మిత్రవిందతో, నామాక్షితో మహాకాళనాథుని దేవాలయమునకు బయలుదేరినది. కంచుకి మాత్రము వారి వెంట నుండెను. మహారాణి తన శిబికమీదనే కూతును, నామాక్షిని ఎక్కించుకున్నది. అంతఃపురములు దాటి, రాజప్రాసాదములు దాటి, కోట దాటి, యా శిబిక రాజమార్గమున ప్రవేశించినది. మహారాణి తెరను తొలగించి రాచమార్గములను తిలకించినది. మార్గము లన్నియు విశదములు చేయబడినవి. మార్గము వెంబడి గృహములన్నియు నలంకరింపబడినవి. రచ్చలును, త్రికంతలును గూడ నిట్లే యలంకరింపబడినవో! మహారాణికి ఆశ్చర్యమైనది. దారుకుడు వచ్చిన ఈ రెండు దినములలో మహారాజు నగరము నేవంవిధముగ నలంకరింపగా నాజ్ఞాపించి యుండును. ఆచార్య సాందీపని యున్న యాయన కెంత గౌరవము! మరియును తను మేనయల్లుల యందు గౌరవము కాదుగద ఇది! రాజాధిదేవి మనసులో ఒక్కసారిగ కృష్ణదేవుని దివ్య మంగళ విగ్రహము ప్రకాశించెను. ఆయనను తాను మొదలు మధురలో ఉపనయన సమయమున చూచినది. తరువాత కాశిలో చూచినది. యాదవులలో అందరును అందగాండ్రే గాని, ఇంతటి యందగాడు ఆ కొలమున నెప్పుడును జన్మించి యుండలేదు. ఇతడు నిజముగా నందరును అనుచున్నట్లు భగవంతుని యవతారమా! ఐన తన బిడ్డలేల ఆతనిపై విరోధము చేయుచున్నారు? మహారాణి నేడు మహాకాళదేవుని దర్శించినప్పు డాయనను ఈ ప్రశ్నమును వేయవలయునని యనుకొన్నది.

మిత్రవిందయు, నామాక్షియు పల్లకిలో నట్టనే కూర్చుండిరి. నామాక్షి మిత్రవిందను చూచును. మెల్లన హసించును. మిత్రవింద నామాక్షిని చూచును. మందముగ ప్రేమముగ హసించును. ఒకరితో ఒకరు మాటాడుకొనరు. నామాక్షి మాటాడిన తాను మాటాడవలయునని మిత్రవింద యనుకొనును. మిత్రవింద మాటాడిన తాను మాటాడవలయునని నామాక్షి యనుకొనును. మిత్రవింద మాటాడదు. ఏలన! నామాక్షి తన ప్రతి మాటకును రెండర్థములు తీయును. ఆమె విచిత్రమైనది. ఆమాట యనుకొనగా మిత్రవిందకు నవ్వు వచ్చినది. మహారాణి తన ఆలోచనము నుండి మేల్కన్నదై కుమార్తె వంక విచిత్రముగ చూచినది.

"ఏమే! పసిదాన! నీలో నీవే నవ్వుకొను చున్నావు" అన్నది.

'అత్తగారు! తమకు అర్థము కాలేదా! మీ పసిది మరులుకొన్నదండీ! అందుచేత అట్లు తనలో తాను నవ్వుకొనుచున్నది." అన్నది నామాక్షి.

మిత్రవింద సిగ్గుపడినది. ఇట్లన్నది.

"అందుకు కాదండీ! వదినగారు! మేము నవ్వినది. తమరు ఇంతటి తెలివిగలవారా! మిమ్ము పెండ్లాడి వరుడు వైదికులు సుదాములవలె ట్లు వేగిదరో యని అనుకొని నవ్వుచున్నాము."

...."చున్నాము!....ఆహా! రాచరికము. మావద్ద గూడన!" అన్నది నామాక్షి.

రాజాధిదేవి కలకల నవ్వినది. నామాక్షి వచ్చిన దాదిగ మిత్రవింద అమితోత్సాహముతో నున్నది. పూర్వము విందానువిందులును చూచి ఏమి మాట్లాడుటకును భయపడునది ఇప్పుడు భయపడుటలేదు. కుఱ్ఱదాని మనస్సును శ్రీ కృష్ణునిపై నుండి విరచుటకు వా రెంతగా ప్రయత్నించిరి! నామాక్షి రాగా ఆ భయము పోయినది. మహారాణి మరల నగరమును తిలకించినది. నగరమంతయు నిట్లే మంగళతోరణములతో నలంకరింపబడినదా! స్వాగతతోరణము లిట్లే నగర మంతటను నిల్పబడినవా! శిప్రను దరియుచున్న కొలదియు నగరము మరియు మనోహరముగ నలంకరింపబడినది.

శిప్రను చూడగా మహారాణి కొడలు పులకరించినది. ఆ నదికిని తన జీవితమునకును నేదో సంబంధ మున్నది. తాను మొదట ఈ నదిని చూచినప్పుడా నది నవోఢయైన క్షత్రియకన్య యౌవ్వనమును పోలి కన్పించినది. ఇప్పుడును ఆ నదిలో వచ్చిన మార్పులేదు. వచ్చిన మార్పంతయు తన జీవితమున వచ్చినది. తన జీవిత మిప్పుడు సుఖదుఃఖ సంవలితమై యున్నది. ఆ మార్పు ఆ నదిలో కన్పించుటలేదు. ఎప్పటివలెనే నిండు జవ్వని యవ్వనమును పోలి అందముతో మహాకాళనాథుని ఆలయ వనముల కొరసి ప్రవహించుచున్నది. ఆ నదిని చూడగా తాను వృద్ధురాల నగుచున్నానన్న జ్ఞానమొక్క డామెలో భాసించినది.

మరి మిత్రవింద ఈ నదిని చూచి ఏమనుకొనుచున్నది. ఆమెకు అది అర్థము కాలేదు. ఆమె ఒక్కసారి కుమార్తె వంక చూచినది. మరి ఒక్కసారి శిప్రను చూచినది. శిబికను వాహకులు ఒడుదుడుకులు లేక నది యొక్క తీరముబట్టి తీసికొనిపోవుచున్నారు. మిత్రవింద నదిని చూచుచు ఆనందమునో, ఆనందముతోడి విషాదమునో అనుభవించుచున్నది. రాజాధిదేవి మరల యనుకొన్నది.

స్వయంవరాభిముఖీనయైన క్షత్రియకన్య ఎవ్వనినో వరుని మనస్సునం దుంచుకొని, ఏతన్మనోనాథుని అభిసరించుచున్నది వలె శిప్ర ప్రకాశించుచున్నది. మహాకాళనాథుడు, తన శరీరమును సగము అమ్మ వారికి అర్పించినవాడు తన ఆలోచనములకు నవ్వుచున్నాడా యన్న భ్రాంతి కల్గగా, ఆలయ ప్రాంగణ స్థితధ్వజ స్తంభాగ్రలంబమాన సువర్ణ ఘంటికలు గలగల లాడగా, ఆమె స్వామి ఆలయ శిఖరము వైపునకు దృష్టిని సారించినది. ఈ దేవాలయ మిచ్చట నెప్పుడు వెలసినది? పరమశివు డిచ్చట మహాకాళుడై ఎప్పుడు వెలసినాడు? కాశికకు ఎందువను తీసిపోని ఉజ్జయిని ఆయనకేల ఆవాసమైనది? పౌరాణికులు చెప్పగా రాజాధిదేవి ఏతద్వృత్తాంతము కొంత విన్నది.

దక్షుడు అల్లుని, పరమశివుని, అవమానితుని చేయగా, యజ్ఞమును తలపెట్టినాడు. దేవతలు, ఋషులు, మరియు నితరులు ఆహ్వానితులై యా యజ్ఞమునకు వచ్చిరి. శివుడు గూడ ఆహ్వానింపబడినాడని ఋషు లనుకొన్నారు. యజ్ఞము ప్రారంభమైనది. శివుడు లేడు. ఋషులు ప్రజాపతిని మందలించినారు. ఆయన మాటాడలేదు. అవహేళనావిద్ధముగా మందముగా హసించినాడు. అంతలో అమ్మవారు వచ్చినది. ఆమెతో భర్త గూడా వచ్చెనా! తల్లి అన్నది: 'ప్రజాపతి! శివుడు లేని యజ్ఞము యజ్ఞమా! ఓయి! దేవతలారా! ఈ యజ్ఞమునకు మీరే ముఖము పెట్టుకొని వచ్చిరి! ఓయి! ఋషులు! ప్రాణములేని కట్టెవలె నీని యజ్ఞము నిరర్థకము. ఇతడు నా తండ్రి గదా! నేను ఈ అవమానమును సహింపవలయునా! నేనే మొగము పెట్టుకొని శివు నర్ధాంగి నగుదును" అని యోగాగ్నిచేత తన్ను దగ్ధము చేసుకొన్నది. పరమశివుడు దుఃఖముతో ఘోరరూపుడైనాడు. సతీ శరీరమును మాంసలములైన తన భుజాస్కంధములపై నిడికొని లోక ప్రళయకారి తాండవారంభ సంరంభి యైనాడు. సతీవిరహజనితమైన దుఃఖ మాయనలో నున్మాదముగ మారినది. ఆయన ఆయమ శరీరమును విభజించి దిక్కులయందు చిమ్మినాడు. ఆమె మోచేతి భాగ మొకటి ఇక్కడ పడినది. ఆ శరీర మెన్ని విధముల చిద్రుపలై ఎచ్చటెచ్చట పడినది అచ్చటచ్చట పరమశివుడు తానై అవతరించినాడు. అవంతిలో మహాకాళుడైనాడు. మహాకాళ! నీ ప్రేమ ఇట్టిది. మరి నా తల్లి మిత్రవింద నీకును నాకును దైవమైన వానిని ప్రేమ చేయుచున్నది. అది నీకును, అమ్మవారికిని కూర్చిన భక్తురాలు. దానిని నీవు రక్షించవలయును అని రాజాధిదేవి యనుకొన్నది.

అంతలో శిబికను వాహకులు ఆలయ ప్రాంగణములో దింపినారు.

—హారీత శివశర్మ

సొంపుగ వ్రాయుటకు

కృష్ణవేణి సిరా





సోల్ ఏజంట్లు:
నేషనల్ ప్రోడక్ట్సు సిండికేట్,
మద్రాసు - 21

"రైఫా"

ఆల్ ట్రాన్సిస్టర్
రేడియో

వెల రు. 405/ టాక్సులతో సహా
రేడియోషాపులనుండి లభించును.

గుప్తా రేడియో హౌం,

ఫోన్ నెం: 57

బాపట్ల. (ఆంధ్రప్రదేశ్)



శ్రమ తీర్చుకోండి ఒక గ్లాసుతో

కిసాన్ స్క్వాష్

ఎంతో రుచికరము, ఎంతో ఆనందకరము, ఎంతో పుష్టికరము. ఎండబారి చెట్టున పండిన పండ్లతో తయారవటంచేత విటమినులు పుష్కలంగా ఉంటాయి.
అనుకోకుండావచ్చే చుట్టాలకోసం అదనంగా ఒకసీసా ఉంచుకోండి.

కిసాన్ ప్రోడక్ట్సు లిమిటెడ్, బెంగుళూరు



IWT/KP/1824

రాజకీయాలలో స్త్రీల పాత్ర

పవని నిర్మల ప్రభావతి

దీపావళి వ్యాసాల పోటీలో

రెండవ బహుమతి పొందిన వ్యాసం

"రాజకీయాలు" అనగానే ప్రస్తుతం చాలా మంది స్త్రీలకు, అవేవో చాలా భయంకరమైన విషయాలనీ, వాటిల్లో తలదూర్చటం తమకు శ్రేయస్కరంకాదనే అభిప్రాయంవుంది. అందుకనే ముందుగా "రాజకీయాలు" అంటే ఏమిటి? అనేది తెలుసుకోవాలి. ప్రజాసేవ, దేశసేవల, మారుపేరే రాజకీయాలు. అనాదినుంచీ మనభారత దేశంలో స్త్రీలు, కాలానుగుణ్యంగా, అప్పటి సామాజిక వ్యవస్థ ననుసరించి, వివిధరంగాలలో తమ ప్రజ్ఞను ప్రదర్శించారు. నారిలోకానికే ఆదర్శ ప్రాయులుగా నిల్చిపోయారు! కానీ ఈనాడు స్త్రీలలో రాజకీయాలంటే ఒక విధమైన ఉపేక్షా భావం ఎక్కువకావటంవల్ల, దేశాభివృద్ధితో తమకు గల సంబంధాన్ని తమంతతామే వారు వదులుకుంటున్నారు. అందుకు పదవీ వ్యామోహం స్త్రీలలో పెరగటంకూడా ఒకకారణమే!

స్వాతంత్ర్యం రాకముందు, స్వాతంత్ర్య పిపాసతో ఎంతోమంది స్త్రీలు రాజకీయాలలో పాల్గొన్నారు. ధైర్య సాహసాలకు మారుపేరుగా ఝాన్సీ లక్ష్మీబాయి శాశ్వతంగా నిలిచిపోయింది. తర్వాత మహాత్మాగాంధి నాయకత్వంలో చాలామంది స్త్రీలు ముందంజ వేయుటమే కాకుండా, ఎన్నోత్యాగాలు చేశారు. ఆ నాడు చాలాసాంఘిక దురాచారాలు వుండేవి. ముఖ్యంగా అస్పృశ్యతా నిర్మూలన, కుటీర పరిశ్రమల పునరుద్ధరణ లాటి సమస్యల పరిష్కారంకోసం, ఎన్నోయాతనలుపడి, పురుషులకంటే ఏ విషయంలోనూ తాము తీసిపోరని నిరూపించారు స్త్రీలు. వారిలో కొందరు ఈనాడూ దేశసేవలోనే కాలం గడుపుతున్నారు కూడా!

నేడు మనదేశ సమస్యలువేరు. స్వాతంత్ర్యానికి పూర్వంవున్న ఉద్రేకపూరిత వాతావరణంకానీ సమస్యలు ప్రస్తుతం మనకులేవు. ఈనాడు దేశాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేసుకోటమే, మనకున్నసమస్య. అందుకు స్త్రీలకృషి ఎంతైనా అవసరం. అణగారిపోయివున్న దేశాభిమానాన్ని పైకితీయటము, స్త్రీల అభివృద్ధికొరకై పాటుబడి, తిరిగి మన ప్రాచీన భారతీయ సంస్కృతిని ప్రజ్వలింపజేయటమూకూడా ఒక్క స్త్రీలవల్లనే సులభసాధ్య మవుతాయి. ఇందుకు స్త్రీలలో ఐకమత్యం అవసరం.

మనదేశంలో చాలా గ్రామాలు వెనుకబడి వున్నాయి. ఆ గ్రామాలలో స్త్రీలకు నిరక్షరాస్యతే కాకుండా, ఏలాటి సౌకర్యాలులేవు. ప్రసూతి కేంద్రాలూ, కుటుంబ నియంత్రణ కేంద్రాలూ, శిశు సంరక్షణ కేంద్రాలూ మొదలైన వేవీలేవు. సరైన వైద్యసౌకర్యాలులేక స్త్రీలూ, పిల్లలూ అలాటి గ్రామాలలో ఎన్నో కష్టాలకు గురిఅవుతున్నారు. ప్రతి గ్రామంలోనూ మన ప్రజాస్వామ్యపరిపాలనలోను పంచాయతీలు ఏర్పడ్డట్లుగానే, స్త్రీల సమస్య పరిష్కారంకోసం ప్రతి గ్రామంలోనూ మహిళా సంఘాలను ఏర్పరచాలి. చదువూ, ధనమూ అవకాశమూ గలిగిన స్త్రీలు 'ఈ గొడవలతో మాకెందుకు?' అన్నట్లు, ఏక్లబ్బులలోనో, స్త్రీల స్వాతంత్ర్యాన్నిగురించి, హక్కులనుగురించి వ్యర్థ చర్చలతో కాలాన్ని గడపటం పరిపాటయిపోయింది. కానీ ఇలాటివారు పూనుకుంటే, చాలావరకూ దేశంబాగుపడుతుంది. అవకాశమూ, ఆర్థికస్తోమతూలేక, అన్నివిషయాలూ తెలుసుకోటానికి తగినంత విజ్ఞానంలేని స్త్రీలు ఉత్సాహంచూపినా ప్రయోజనమేముంది? అందుకే అవకాశమున్న స్త్రీలు తోటివారిని ఉత్సాహపరచి తమవెంట నడిపించుక పోవాలి. కొన్ని గ్రామాలలో మహిళా సంఘాలన్నీ ఒకటిగా కలిసి, అప్పుడప్పుడూ సమావేశమై, ఆయా గ్రామాలలోని అసౌకర్యాలను ముఖ్యంగా స్త్రీల సమస్యలను గురించి, చర్చించి, ప్రభుత్వానికి తెలియజేయాలి. ఇలాటి పురోభివృద్ధి కార్యక్రమాలను గురించి తెలుసుకునే తెలివితేటలూ, చదువూకూడా పల్లెటూళ్లల్లో చాలామంది స్త్రీలకులేవు. మూఢాచారాలతో క్రుంగిపోతున్నవారికి ప్రోత్సాహమిచ్చి, ఆత్మవిశ్వాసాన్ని రేకెత్తించాలి. వారికి దేశపరిస్థితులను బోధపరచి వెలుగులోకి తీసుకురావటానికి ప్రయత్నించాలి. కానీ ఈ పనులన్నీ అనుకున్నంత సులభసాధ్యమయ్యేవికాదు. సమాజంలో మార్పు తీసుకురావటానికి ఎవరు ప్రయత్నించినా, ముందు ప్రతిఘటనలూ, అవహేళనలూ, అవమానాలూ ఎదుర్కొనవలసి వుంటుంది. కాబట్టి ఇలాటి కార్యభారం వహించే స్త్రీలు ఎంతో ఓర్పు, కార్యదీక్ష కలిగివుండాలి.

పదవులు సంపాదించటం, అసెంబ్లీలో సీట్లకోసం, పురుషులతో పోటీచేయటమే "రాజకీయాల"లో పాల్గొనడమనేభావన చాలామంది స్త్రీలకు వుంది. ఇదికేవలం పొరపాటు. పురాణకాలంనుంచీ కూడా స్త్రీలకు ప్రతి రంగంలోనూ, వారివారి ప్రజ్ఞను ప్రదర్శించుకునే అవకాశాలు వుండనే వున్నాయి.

ఇక పదవులకోసం పాకులాడవలసిన అవసరమేమున్నది? ఈనాడు మనచరిత్రలో ప్రజాసేవలో చిరస్మరణీయులుగా నిలిచిపోయిన ఏ వ్యక్తులకు కూడా, వారిసేవనుబట్టే పేరు ప్రతిష్ఠలూ, పదవులూ వచ్చాయేగానీ, ముందుగా వారు పదవులకోసం బాధపడలేదు. పరిసరాలలోని సమస్యలను తెలుసుకుని, మంచితనంతో, ఓర్పుగా, వాటిపరిష్కార మార్గంకోసం శక్తివంచనలేకుండా కృషిచేస్తే, పదవులూ, ప్రతిష్ఠలూ అర్థించకుండానే సిద్ధిస్తాయి. కేవలం పురుషులతో పోటీచేసి, పదవులు సంపాదించడమే రాజకీయాలలో పాల్గొనటమనీ, అదే దేశసేవఅని భ్రమించకుండా, స్త్రీలు, భగవంతుడు తమకు ప్రసాదించిన ఓర్పు, నేర్పులతో ముందు తమజాతి సమస్యలూ, సౌకర్యాలకొరకు సేవచేయాలి. అది సాహిత్యరూపంలోనయినా, మరేరూపంలో నయినా కావచ్చు. సాంఘిక వ్యవస్థలో చక్కనిమార్పును తేగలిగితే ఈ నాటి స్త్రీలు కూడా, వెనుకటివారివలెనే, ముమ్ముందు నారీలోకానికే గర్వకారణంకాగల శాశ్వతకీర్తిని సంపాదించ గలరు. ★

5

ఆకారయుతమైన ఉత్సవాలన్నింటా, రాణీ, రాజా ప్రవేశించగానే సభ అంతా వారివైపు మొగ ముంచి లేచి నిలబడాలి. బృందనృత్యమైతేనూ, బాల్ డ్యాన్సుల్లోనూ మొదట రాజ దంపతులు ప్రారంభించిన తరువాతనే తతిమ్మావారు మొదలు పెట్టాలి.

రైనీర్‌ను మొదటిసారి 'యువర్ హైనెస్' అని సంబోధించి ఏ విషయమైనా విన్నవించుకుంటారు. తర్వాత సంభాషణ కొనసాగిస్తున్నప్పుడు 'సర్' అంటే చాలును. అలాగే రాణి 'గ్రేస్'ను కూడా "యువర్ హైనెస్" అని పిలిచి, తర్వాత "మా'మ్" అని పిలవాలి. వాస్తవానికి 'మాడమ్' అన్న పిలుపు రాణికంత రుచించదుగాని "క్వీన్ ఎలిజబెత్‌ను" కూడా సంభాషణ కొనసాగిస్తున్నప్పుడు అలాగే పిలుస్తారుట.

తన గౌరవార్థం జరిగే పెద్ద పెద్ద విందులన్నీ రాణికి గొప్ప ఇబ్బందిని కలిగిస్తుంటాయి. ఆమె అందుకనే అన్నపానాదుల విషయంలో చాలా జాగ్రత్త వహిస్తూ ఉంటుంది.

గ్రేస్ యూరోపియను పద్ధతిలోనే భోజనం చేస్తుంది. ఆమె 'ఫోర్కు'ను ఎడమచేత్తో పట్టుకుంటుంది. ఆవిడకు చాల ఇష్టమైన యూరోపియను వంటకాలున్నాయి కాని స్థానికమైన "పిస్సాలాడిర్" అనే వంటకం కూడా చాలా ఇష్టమే. ఇందులో వెల్లుల్లి, ఉల్లి, టమేటో లాంటివన్నీ ముద్దగా వేస్తారు. "ఎక్కువగా మా భోజన పదార్థాలన్నీ ఫ్రెంచి కూరలూ, వంటకాలే గాని, ఒక్కోసారి ఇటలీవాళ్ళ 'వంటకాలు' కూడా తింటూంటాము" అని చెబుతుంది గ్రేస్.

ఒక ఏడాది స్విట్జర్లాండ్‌లో ఉన్నప్పుడు, రాణికి "ఫొండూ" అనే 'మీగడ తయారీ' చాలా నచ్చింది. ఇదో గమ్మత్తు. వేడివేడి మీగడను ఒక కళాయిలో తెస్తారు. అందులో అందరూ తలా ఒక ఫోర్కుతోను రొట్టెముక్కను పట్టుకుని ముంచుకుని తినుకోవాలి. ఆపక—తినాలి. రొట్టె ముక్క కనక విరిగి మీగడలో పడిందో .... రొట్టె విరిగి నేతిలో పడ్డదనే సామెతకు సరిగ్గా వ్యతిరేకమవుతుంది. పర్యవసానం—ఎవరి రొట్టెముక్కైతే అందులోకి జారిపోతుందో వాళ్ళు ఆరోజు 'వైను' పార్టీ ఒకటి తమ స్నేహ బృందానికి వేయాలి.

రాణి మాత్రం మొత్తానికి ఎవ్వరికీ 'వైన్" పరిహారం చెల్లించక్కర్లేకుండానే తప్పించుకుందిట. అలాంటి వంటకాన్నే ఆమె మరింత బాగా తన స్విట్జర్లాండు వంటవానిచేత చేయించుకుంది.

ఆమె ధరించే "అధికార ఉడుపులు" 'వాటిని వాచే పొరాగులూ' ప్రత్యేకంగా తయారవుతవి.

పారిస్‌లో తమ సొంత భవనంలో ఉండి రాజా, రాణి ప్రతీ అక్టోబరులోనూ వీటిని తయారు చేయించుతారు. 'బలెంసియాగా,' 'గిరెస్సీ' ముస్తగు చోట్లనుంచి వస్తాయి. రాణి స్థానికంగా కూడా చాలా ముద్రలు అవి కొంటూనే ఉంటుంది. ప్రయాణంలో ఉంటే ఆమె దారిలో తన దృష్టిని ఆకర్షించినవన్నీ కొంటూంటుంది. ఆమె తనకు వచ్చిన వస్త్రాలను కొనేస్తే అవి వేరుగా మొనాకో కోటకు వెళ్ళిపోతాయి. అక్కడ మంచి నిపుణులైన దర్జీలు, అలంకరణ పనివారూ వాటితో రాణికి, ఆమె భర్తకు, పిల్లలకు వారివారి అభిరుచులకు అనుగుణంగా దుస్తులు తయారుచేస్తారు. ఉదాహరణకి ఆమె ఐర్లండ్ వెళ్ళినప్పుడు చాలా ట్వీడు కొనేసింది. స్విట్జర్లాండులో ఒక చిన్న షాపులోనికి వెళ్ళి ఆమె ఒకసారి చాలా నేతగుడ్డ కొనేసి పిల్లలకి 'బట్టలు' కుట్టించింది.

రాణికి పసుపుపచ్చ రంగు అంటే చాలా ఇష్టం. ఆమెకు చేతుల్లేని 'బ్లౌజులు' వాడే అలవాటుంది. ప్రైవేట్ డిన్నర్లకు వాడుతుంది. ఎక్కువగా భారీ అలంకారాలతో గాక రాణి "స్లాక్" దుస్తులూ, స్వెట్టర్‌లు ధరించి మొనాకోలో అగుపిస్తుంది.

వాస్తవానికి లేనిపోని ఆడంబరాలకు ఆమె పోనే పోదు. మిగతా రాణులతో పోల్చి చూస్తే ఈమె చాలా కొంచెం నగలు ధరిస్తుంది. మొనాకోకు బ్రిటన్‌కు మల్లే కిరీట ఖచితమైన భూషణాదులు లేవు.

గ్రేస్‌కు రాజవంశంలో ఆనాదిగా వస్తున్న ఒక ముత్యాల హారాన్ని (రైనీర్ తండ్రి) ఆమె మామగారు బహూకరించారు.

వివాహ సమయాన భర్త ఇచ్చిన కిరీటాన్ని మొనాకో రాణి కొన్ని ప్రత్యేకమైన అధికార ఉత్సవాలలో మాత్రమే వాడుతుంది. జెనరల్ డిగాల్ "ఎర్రీ సాంవ్" వారికి చేసిన విందులో ఆమె ఇది వాడింది. ఆమె మెడలో వజ్రాల హారం కూడా రాజలాంఛనమే!

రాణి అయినా, సాధారణ స్త్రీ అయినా దైనందిన కార్యక్రమాలనేవి కొన్ని ఉండి తీరుతాయి.

ఉదయమే రాజాగారు "కచేరి"కి, పిల్లలు పాఠాలకూ, వెళ్ళిపోతారు. తానుకూడ కోటమీది తన కార్యాలయానికి వెళ్ళి "టపా" చూస్తుంది. ఆమె మిస్‌ట్లువ్స్ సాయంతో రోజుకి ఒక ఏభై ఉత్తరాలైనా చూసుకోవాలి.

ఆమెకు సొంతమైనవి, రాణిగారి పేరిట వచ్చేవి ఇలా చాలా ఉత్తరాలు వస్తాయి. పండుగులకు పిల్లలు పుట్టినప్పుడూ ఇక చెప్పక్కర్లేదు. మరీ మరీ వస్తాయి ఉత్తరాలు.

'కారలిన్' పుట్టినప్పుడు 7000 ఉత్తరాలు ఒక్కరోజున వచ్చాయిట!

అనేక రకాల ఉత్తరాలు!

కొందరు ఫోటో అడుగుతారు. కొందరు సాయం, కొందరు ఉద్యోగాలు, కొందరు సలహాలు ఇలా ఎన్నో ఉత్తరాలు వస్తాయి.

టపా చూసుకున్న తరువాత రాణి స్వయంగా తన "రోల్స్ రాయిస్" కారును డ్రైవ్ చేసుకుంటూ, "రెడ్‌క్రాస్ హెడ్‌క్వార్టర్స్"కి వెళ్తుంది.

రెడ్‌క్రాస్ సంస్థకు ఆమె చాలా శ్రద్ధగా పని చేస్తుంది. ఎంత శ్రద్ధగా పనిచేస్తుందీ అంటే భర్తను ఒప్పించి ఆమె రైనీర్—రాజ రక్తాన్ని ఒక పింట్ యీ సంస్థకు యిప్పించింది.

అనేకమైన ఇతర ప్రజాహిత కార్యకలాపాలను రాణి స్వయంగా చూస్తుంది.

అప్పుడప్పుడు ఆమె తన "హెయిర్ డ్రెస్సింగ్"కో, కావల్సిన వస్తువులు కొనుక్కుందికో వెళ్తూంటుంది.

ఆమె ఒకసారి ఒంటరిగా కారొలిన్‌ను తీసుకు 'షాపింగ్'కు వెళ్ళిపోతుంది. ఆమె సరా అయితే చాలా మంది పోల్చుకోలేరట.

హాలీవుడ్ తార గ్రేస్—మొనాకో రాణి గ్రేస్ ఎవరికంటా పడకుండా 'షాపింగ్'కి వెళ్ళడం, షైరులు వెళ్ళడం అంటే ఆశ్చర్యంగా ఉంటుంది. కాని ఆమె ఒకసారి 'కారీగ్రాంట్' దంపతులతో పారిస్ హోటల్ విందారగించింది. ఎవ్వరికీ తెలీదు!

వారి పాలెస్ చాలా పాతది. అంటే బహు ప్రాచీనమైనది. దానికి సంబంధించిన మరామ్మతులు అవీ. ఏటా రాజా చూపిస్తాడు. రాణి సలహాల నిస్తుందిన్నీ జరుగుతూ ఉంటాయి అవి.

'నర్సరి' ని కొత్తగా నిర్మించి, 'గారాజ్' ఆధునికంగా మార్పించింది రాణి. ఒక కొలను కూడా ఇంటి ప్రాంగణంలో కట్టించాడు రాజా రైనీర్! అది కూడా రాణి కోరిక

ఈ కొలనులో అన్నీ చేపలే ఉంటాయి. ఎందుకంటే చిన్న రాణి, యువరాజు ఇద్దరూ ఈత పాఠాలు నేర్చుకుంటూ రందులోనే.

రైనీర్ గట్టి ఈతగాడు. 147 అడుగుల లోతుకు సైతం పోగలడు. ఆయన రకరకాల ఫోటోలు, సముద్ర వింతలు తెచ్చి మ్యూజియంలో ఉంచుతాడు. ఈ మ్యూజియం వాళ్ళ తాతగారు ఆల్బర్ట్ స్థాపించారు. సముద్ర గర్భశాస్త్రం మీద పరిశోధన జరిగే చిన్న పరిశోధనాలయం కూడ ఉంది రైనీర్ రాజా దగ్గర.

రాణికూడా సముద్రమంటే బలే ఇష్టం. మాంట్‌కార్లో బీచ్‌కి ఆమె పిల్లల్ని తీసుకుని స్వయంగా కార్లో వెళ్ళిపోతూ ఉంటుంది. జూన్ మాసం ప్రాతఃకాలాలలో ఎక్కువ జనసమ్మర్దం లేని సమయాల్లో ఆమె ఇలా చేస్తూ ఉంటుంది.

ఎండాకాలం ఆఖరి రోజుల్లో రాణి, రాజా పిల్లలతో

79 వ పేజీ చూడండి

జరిగిన కథ

నిచుళాపురంలో శృంగారమంజరి రంగసాని కుమార్తె హేమసుందరిని అర్ధరాత్రి కలుసుకోవచ్చి రంగనాయకుడు, కావలివారిని గాయపరిచిపోతాడు. మాణిక్యవల్లి హేమసుందరీ రంగనాయకుల రహస్యం హేమసుందరిని వలచిన తన ప్రియుడు తిరుమలరెడ్డికి చెబుతుంది. రంగనాయకుడు, హేమసుందరికోసం ఆలయ గోపురంమీదకిపోయి రెడ్డి పంపిన సింహాచలాన్ని ఎదుర్కొని బలమైన గాయాలతో ఇంటికి చేరుకుంటాడు. తిరుమలరెడ్డి ద్రోహం తెలుసుకున్న మాణిక్యవల్లి హేమసుందరీ రంగనాయకులు కలుసుకునే ఏర్పాటు చేస్తుంది. నాంచారమ్మ సాయంతో రంగనాయకుడు హేమసుందరిని కలుసుకుంటాడు. తిరుమలరెడ్డి ఇంట్లో దొంగతనం జరుగుతుంది. రంగనాయకుడు, హేమసుందరి శ్రీరంగం పారిపోతారు. హేమసుందరి కన్యకాదని రంగనాయకుడు తెలుసుకుంటాడు. తనని గాయపరచవచ్చిన సింహాచలాన్ని చంపివేస్తాడు. విశాలనేత్రాల మొక్కు చెల్లించి వస్తుండగా హేమసుందరీ రంగనాయకులకు రామానుజ యతీంద్రుల దర్శనం కలిగి గాఢాభిమానంగా మారుతుంది.

20

ఇంటికి బయలుదేరిన తరువాత రంగనాయకుని కానాటి సంఘటన అంతా ఒక విచిత్ర స్వప్నంలా భాసించింది. తనవంటి మొరటుమీద రామానుజ యతీశ్వరుని వంటి పుణ్యమూర్తి ఆర్ద్ర వాత్సల్యదృష్టి ప్రసరించడాని కేమి కారణమో ఎంతగా ఆలోచించినా అతనికి రవంతయినా తెలియలేదు! రంగనాయకుని కిన్నాళ్లనుండి శ్రీరంగంలో 'నా' అనుకోదగ్గ ఆత్మీయు లెవ్వరు కనబడలేదు! ఇంత కాలం గడిచినా అతనితో ఆప్యాయంగా ప్రసంగించినవా రొక్కరు కనబడలేదు. ఇరుగు పొరుగువారందరు అతనిని చూచీ చూడనట్లుపేక్షించారు. ఎవరైనా కొంచెం పలకరించినా అంటీ అంటనట్లు మాట్లాడి తమ దారిని తాము తరలిపోయారు! మొట్టమొదట రామానుజుని సందర్శనానికి రంగనాయకుడెంతో సంకోచించాడు. ఆయన హేమసుందరి వ్యవహారం అంతటితో కట్టిపెట్టి తిరిగి నిచుళాపురం వెళ్లిపోవలసినదని ఆజ్ఞాపించగలడేమో అని చాలా భయపడ్డాడు. కాని మఠంలో ఉన్నంతసేపు ఆ ప్రస్తావనే రాదు. పైగా తాను సమర్పించిన పైడి కన్నుల జంట, బంగారు తిలకము స్వామి ముఖంమీద జాజ్జ్వల్యమానంగా వెలిగిపోతున్నాయని ప్రశంసించారు.


గుమ్మంలో అడుగు పెట్టగానే హేమసుందరి

67_వ పేజీ చూడండి



విశాలనేత్రాలు

పి. గణపతి శాస్త్రి



భారతస్త్రీ-స్వేచ్ఛ

వ్యాసం చాల బాగుందని అంతా—మగవాళ్ళతో సహా అంగీకరించారు మా ఇంట్లో. రచయిత్రి స్త్రీ స్వేచ్ఛను చక్కగా నిర్వచించారు. భారతస్త్రీ తల్లిగా సహోదరిగా, పత్నిగా వివిధ రూపాల్లో నిర్వహించే బాధ్యతలముందు పాశ్చాత్య దేశాల స్త్రీ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఏనాడో తలలు వంచాయి. మన దేశాన్ని ఓ స్త్రీ (భరతమాత) రూపంలో పూజించటంలోనే మన జాతి సంస్కృతి ఏమిటో తెలుస్తోంది. భారతదేశంలో స్త్రీకి స్వేచ్ఛ లేదనే వారికి 'స్వేచ్ఛ'కు సరియైన అర్థమేమిటో తెలీదనే చెప్పాలి.

శ్రీమతి ఎస్. కమలారామం (విజయనగరం)

* * *

"భారతస్త్రీ—స్వేచ్ఛ" అను వ్యాసము చదివిన తరువాత రచయిత్రి మన్నేపల్లి మహాలక్ష్మిగారిని అభినందించకుండా ఉండలేకపోయాను.

భారత సంప్రదాయమును మనస్సులో పెట్టుకొని భారతస్త్రీకి ఉన్నటువంటి స్వేచ్ఛ, స్వాతంత్ర్యము చాల చక్కగా వర్ణించారు. భారతదేశంలో ఆదికాలమునుండి స్త్రీదే ప్రథమస్థానంగా ఉచ్చరింపబడినది. (పార్వతీ పరమేశ్వరులు, సీతారాములు తల్లి తండ్రి మొదలగునవి) స్త్రీ స్వాతంత్ర్యమంటే బహుశా మగవారికి మల్లె బజార్ల వెంబడి (పనిఉన్నా లేకపోయినా) స్నేహితులతో విచ్చలవిడిగా తిరుగుట యని భావము గాబోలును. కాని, భారతస్త్రీకి—భారతీయ వాతావరణ, శీతోష్ణస్థితిని, మనస్సులో పెట్టుకొని, మన పూర్వులు చిత్రించిన బాటయే ఎప్పటికిని శ్రేయస్కరము. మహాలక్ష్మిగారికి ధన్యవాదములు.

శకుంతలాశర్మ (ఈరోడు)

* * *

భారతస్త్రీ—స్వేచ్ఛ వ్యాసం నన్ను చాలా ఆకర్షించింది. ఈ వ్యాసం ప్రతిఒక్క భారతస్త్రీని ఆకర్షించి, వారికిని హెచ్చరించినట్లుగా ఉన్నది.

హెచ్. ఉమారెడ్డి (బెంగుళూరు)

అందం నేర్చుకుంటే వస్తుందా?

ఈ వారం దసరా సంచికలో ప్రచురించిన కృష్ణప్రియగారి వ్యాసం 'అందం నేర్చుకుంటే వస్తుందా'లో ఎంతో సాధారణంగాను, సహజంగాను వివరించారు. నేటి సహజ అందం, మన సోదరీమణులు అనుసరిస్తున్న విధానాలు, వాటివలన సంఘంలో తలఎత్తే పరిణామాలు చక్కగా సమర్థించారు. ఇటువంటి సహజమైన వ్యాసాలు సంఘంలోని లోపాల సరిదిద్దుకొనుటకు ఎంతో తోడ్పడుతవని భావించుతూ, ఇటువంటి వ్యాసాలు తరచుగా సోదరీమణులకు అందిస్తారని ఆశించుతూ, వారికి నా ధన్యవాదాలు అర్పించుచున్నాను.

బిల్లా కమలాదేవి (హైదరాబాద్)

* * *

'అందం నేర్చుకుంటే వస్తుందా? వ్యాసం నన్నాకర్షించింది. వారి భావాలు, నా భావాలు ఒక్కటిగానే ఉండి, నా అభిప్రాయాలను నా రెరిగించారు. నిండైన హృదయం, చక్కని మాటల తీరు, నిర్మలమైన చిరునవ్వుకంటే వేషాలు, కుప్పిగంతులు ఎక్కువ కాదనుకుంటాను.

యస్. వి. యస్. మాలతి (కడప)

* * *

కృష్ణప్రియగారు వ్రాసిన ఈ వ్యాసం దసరా సంచికకు వెలలేని కానుకవంటిది.

ఈరోజుల్లో అమ్మాయిలు ! అబ్బాయిలు కూడ అందంగా ఉండటానికి ఎన్ని అనుకరణలు చేస్తున్నదీ మనకు విదితమే. ఫలాని సినిమాలో హీరోయిన్ నాలుగు జడలేసుకుందని, తురువాడే అమ్మాయిలు నాలుగు జడలు వేసుకోవటం (అందంగా లేకపోయినా సరే) పరిపాటయిపోయింది. అలాగే బట్టలు ధరించటంలోనూ కూడా 70% స్త్రీలు దట్టంగా స్నోరాసి, దానిపై అరంగుళము మందముగల పౌడరుకోటా కొట్టుకొని, ఎంతో అందముగా ఉన్నామని వారిలో వారు మురిసిపోతారు. కాని, అది ఇతర స్త్రీలుగాని, పురుషులుగాని చూచినప్పుడు అసహ్యించుకుంటారన్న ధ్యాసే కలుగదు. 'అందానికి కావలసింది హృదయ నైర్మల్యంకాని పైపై మెరుగులు కాదని ఇప్పటికైనా సోదరీమణులు తెలుసుకుంటారని ఆశిస్తున్నా.

వీరవల్లి సుశీల (వీరవాసరం)

మనమూ - మన మాటలతీరూ

కొంతమంది మాటలవలన మన మనస్సు చెడిపోయి, మానసిక వేదనకు గురిఅవుతాము. వీరిని గూర్చి రచయిత్రి భారతిగారు చాలా చక్కగా వ్రాశారు. కాని, కొంతమంది పైకి బాగా మాట్లాడినా (మనముందు), పరోక్షంలో మనమీద అపవాదులు వేస్తూనే ఉంటారు. ఈ పయోముఖ విషకుంభాలకంటే, పైకి చాలా మొరటుగా మాట్లాడినా లోలోపల ప్రేమను పెంపొందించుకుని, అవసర సమయాలలో ఆదుకునేవారే వెయ్యిరెట్లు నయమని నా అభిప్రాయము. 'కాలు తొక్కి 'సారీ' అంటే సరిపోదు' అని రచయిత్రి వ్రాశారు. కాని, అలా పూరుకుంటే 'కావాలని కాలుతొక్కి సారీ అనేవారు కూడా ఈ లోకంలో ఉన్నారని రచయిత్రి గమనించగోరుతాను. వారికి నా అభినందనలు.

ఇ. ఉషాహేమచందర్ (హనుమకొండ)

* * *

"మనము మన మాటల తీరు" వ్యాసం బాగా వ్రాశారు. ఎదుటవారు సున్నిత మనస్కులవారైతే ఏ మాట అంటామో ఆ మాటనే జ్ఞాపకం చేసుకొని బాధపడుతూ ఉంటారు. ఎదుటవారు మనకన్న ఎంత తక్కువవారైనా వాళ్ళను కించపరచకూడదు. కొంతమంది మాకు డబ్బుంది, చదువుంది, అందముంది. మాతో మీరు ఎంతటివారు అనే భావంతో ఎంతో అహంకారంతో, ఎంతో గర్వంగా మాట్లాడుతారు. అటువంటివారు వారి మాటలను హద్దులో ఉంచుకొని మాట్లాడుట మంచిది.

పి. సుజాత, (మోరి)

* * *

వ్యాసం బాగానేవుంది. కాని, కేవలం పరిచయాలు, స్నేహం వృద్ధిచేసుకోవాలి అనే దృష్టితో ఎదుటివారు తప్పుగ ప్రవర్తిస్తున్నా, వారిని సమర్థిస్తూ మాట్లాడడం కూడ సబబుకాదేమో! మన పరిచయస్థులు, స్నేహితులు తప్పుగ ప్రవర్తిస్తున్నప్పుడు మన మాటలు వారికి బాధను కలిగించినా, నిజాన్ని తెలియపరచడం మన విధి. మన పెద్దలు చెప్పినట్లు మంచి మాటలు చేదుగానే ఉంటాయి. నిజం నిష్ఠూరంగానే కనపడుతుంది. అంతమాత్రాన వాటిని దాచ ప్రయత్నిస్తే అది ఎదుటివారికి ద్రోహం చేసినట్లే అవుతుందని నా అభిప్రాయం.

ఎదుటివారు [illegible]

వించకముందు, మన మనస్సులు ఎలా ఉన్నవో నిర్ధారణ చేసుకోవడం మంచిది.

రెహాన రహమాన్ (ధర్మవరం)

బంధువులూ-ఇబ్బందులూ

జి. సత్యన్‌జయగారు వ్రాసిన 'బంధువులూ—ఇబ్బందులూ' యనే వ్యాసం చాలా బావుంది. వారు వారి యనుభవాలను చక్కగా వ్రాశారు. రచయిత్రికి నా అభివందనములు. నా అనుభవాలనుకూడా పాఠకులకి తెలియజేయవలయునని వ్రాస్తున్నా. మాకు తెలిసిన వారొకళ్ళున్నారులెండి. వారింటికి ఎవరైనా బంధువులెళ్తే (ఎంత అప్తులైనాసరే) వరండా లోనే జంపఖానా వేసి కూర్చోబెట్టేవారు. ఒకసారి నేను వెళ్ళాను. నన్ను కూడా అట్లాగే కూర్చోబెట్టారు. "ఏమండి లక్ష్మిగారూ, పిల్లలుఅంతా బావున్నారా? ఎన్నాళ్ళకి మీ దర్శనం" అని కుశల ప్రశ్నలు వేస్తారు. వారి దగ్గిర ఒక పనావిడుందిలెండి. ఆమె ఎప్పుడైనాసరే ఏ బంధువులువచ్చినా "ఏవమ్మా చాలా రోజులయింది మిమ్మల్ని చూడక, ఇప్పుడే వచ్చారా? వచ్చినవారు వచ్చారుగాని, ఎన్ని రోజులుంటారో చెప్పండమ్మా? వెచ్చాలుతేవాలి" అంటుంది. వెంటనే ఇంటావిడ, "బాలమ్మ! (పనావిడపేరులెండి) ఏమిటే! ఇంటికివచ్చినబంధువులనట్లా అడుగుతారా! తప్పుకదూ! వారెంతదూరంనుండి వచ్చారు! మనింట్లో ఉండటానికా? వాళ్ళకెన్ని పనులున్నాయో ఏమో" అనేది. నా కావిడ మనస్సులో మున్నదంతా తెలిసిపోయేది. ఇక ఇటువంటివారింట్లోనుండ బుద్ధేస్తుందా మీరే చెప్పండి.

యస్. లక్ష్మీ నరస్సు (సికింద్రాబాదు)

★

కుమారి కళ - 7. బొమ్మలకథ దేవిక



సరాగమాల

వి ఎ కె రంగారావు

కొన్ని దినముల క్రిందట జన్మజన్మలకైన మరువతగని, మరువలేని మధురానుభూతి ఒకటి నాకు కలిగినది. ఈ దివ్యానుభూతికి రెండే స్వర స్థానాలు స—స. పెండ్యాల—సి. నారాయణరెడ్డి. సంగీతం—సాహిత్యం.

మహామల్ల పల్లవునిచే నిర్మింపబడి, నరసింహ వర్మ పల్లవునిచే పోషింపబడి నాడు శిల్పశాస్త్ర ప్రయోగము పరాకాష్ఠ నందిన దానికి తార్కాణాగా నేడు మహాబలిపురము బహువిధ శిల్ప సంపదకు నెలవై నిలచియున్నది. ఆ చోటికి పది రోజుల క్రిందట ఒక బుధవారంనాడు వెళ్లాము. చేరేసరికి దరిదాపు పన్నెండు కావచ్చింది. అది మొదలు సాయంత్రం ఏడు గంటల వరకు మేమున్న గదిలోనుంచి బయటకు రాలేదు. సరస సంగీతం, కవితారస పానమును వదలలేదు.

శాస్త్రీయ సంగీతాన్ని పామర—జన రంజకంగా మలచుటలో వినూత్నమైనటువంటి ప్రయోగములు చేసి, మహోజ్జ్వలముగా పాటలకు ప్రాణ ప్రతిష్ఠ యొనర్చి, కళాస్రష్ట అనిపించుకొన్న శ్రీ పెండ్యాల నాగేశ్వరరావు, కావ్య శ్రవణంలో, కావ్య రచనలో లేని అందాలు వినిపించి, కనరాని ఆనందాలు చూపించి శ్రోతలను రసోన్మత్తుల గావించుటలో సిద్ధహస్తులైన శ్రీ సి. నారాయణరెడ్డి ఆనాటి మా ఆరాధ్య దేవతలు.

ఈ సంతోష సుధాలహరిలో మొదటి తరంగం పెండ్యాల వారిది. "తుమ్ బిన మోరే కౌన్ ఖబరిలే గోవర్ధన గిరిధారి" అను మీరా భజనను, మీరా భక్త్యనురాగాలను వీరు పీలూ రాగంలోకి అనువదించి పాడుతుండగా ఎదుట కూర్చొని ఆ గానామృత వాహినిలో సోలి తేలిపోవడం మాటలలో తెలియ జెప్పలేని అద్వితీయమైన అనుభవం. తరువాత ప్రేక్షకుల కోరికపై "శ్రీలాకృష్ణ" పాడారు. ఈ పాటను సినిమాలో మొదటిసారిగా విన్నాను. తరువాత ఎన్నోసార్లు రికార్డులో విన్నాను. కన్నుల పిరిడి, ఆ రసస్పష్టి చేసినందుకు మనస్సున మ్రొక్కిడినాను. కాని ఆరోజు పెండ్యాల పాడుతుండగా ఆ పాటలో ఒక క్రొత్త విరుపు, ఒక మెత్తని మెరుపు వినవచ్చినది. వరలక్ష్మి కంఠాన్ని పెండ్యాల కంఠంతో ఎవరూ సరిపోల్చ సాహసించరు. కాని తమ స్వంత సృష్టిని వారికన్న ఎవరు బాగా పాడగలరు ? ఆ తరువాత "రసిక రాజ తగువారము గామా", "నీలి మేఘాలలో" వినిపించి మమ్ము తన్మయుల్ని గావించారు.

కవులలో, తక్కిన గుణగణాలను వదిలేస్తే, రెండు తరగతులవారున్నారు. ఏదో ఒక రాగమని లేక, సంగీతానికి ప్రాధాన్యత ఇవ్వక, కేవలం భావానికే ముఖ్య భూమిక నిచ్చి కావ్యశ్రవణం చేసేవారు కొందరు. సినిమాలకని సంగీత దర్శకులు ఏ వరసలు పెట్టారో ఆ వరసలలోనే పాడగలిగేవారు కొందరు. సినిమా వరసలు కావ్యశ్రవణానికి బాగుండవు. సినిమాల కోసమని వ్రాయబడిన పాటలు కావ్యశ్రవణ పద్ధతిని వినిపించిన రక్తి కట్టవు. ఈ ద్వివిధావధానంలోను నేర్పరులు శ్రీ సి. నా. రె.

వారు హైదరాబాదు వాస్తవ్యులు. వారి కవనంలో ఉర్దూ, పారశీక కవిత్వ ధోరణుల ప్రభావాల పరిమళాల సొంపు ఎక్కువ. వారి రచనలలో కొన్ని ఖండికలను ముషాయిరా పద్ధతిని విన్పించారు. అందులో విన్న వెంటనే నన్ను వశపరచుకొన్నది ఈ ఈ కాంతి ఖండిక.

> "మదిరాక్షుల పెదవుల గల మధుశాలలలోన తిరిగి
> మత్తిల్లిన చూపుల కిసుమంత చేదు రుచి
> చూపగ నన్ను త్రాగనిండు విషము."

ఇందు "నన్ను త్రాగనిండు విష" మన్నది మకుటం. కవి భావం (ఆ ఖండిక సొంతం చదివితే సులభగ్రాహ్య మనుకోండి) "ఎనలేని సుఖాలతో మొద్దువారిన నేను విషము చవిచూసి ఆ గరళానల తప్పుడనై కవితాజ్యోతిని నాలో ప్రజ్వరిల్ల జేసికొందు" నని. దీనిని వారే హిందీలోకి క్రింది విధంగా అనువదించారు.

> "హసీనోంకీ లబోంపర్ జో మైఖాన్ హై
> ఉన్మే ఘూమ్ ఘూమ్ కర్ మేరీ యే నజరే
> మఖ్మూర్ హురూహై
> ఉస్కో కడవాహట్కా జరా మజా చఖానే
> కేలియే ముఝే జహర్ పీనే దో."

పిమ్మట తమ ప్రసిద్ధ కావ్యము "కర్పూర వసంతరాయలు" యందు కొన్ని రసవద్ఘట్టములు వినిపించినారు. లకుమ నృత్యవిన్యాసాల గురించి పాడుతుంటే కన్నులు వాటికవే మూతపడినవి. ఆ మనోరమ లాస్యవిలాసము మనోనేత్రము ముందు ప్రత్యక్ష మాయెనని తోచినది. అది భ్రమయో, వారి పఠనా ప్రభావమో !

ఆ కావ్యములోని హృదయవిదారక సన్నివేశము లన్ని ఒక ఎత్తు; నిష్కల్మషయు, నిర్మల ప్రేమ మూర్తియు, అనుపమ కళాస్వరూపిణియు అయిన లకుమ తన కళావల్లికా వల్లరిలో తగుల్కొని రాజ్యభారమును నిర్లక్ష్యించిన రాజుని (తన ప్రియుని) రాజ్యోన్ముఖుని చేయ నుద్దేశించి, దానికి ఒకే మార్గము తన ప్రాణత్యాగమని గ్రహించి ఆ ధర్మ నిర్వహణ కచంచల ధైర్యముతో నుద్యుక్తయై తనకు తనే భగవంతుని తలపోయుచు ప్రశ్నించిన సన్నివేశ మిది యొక ఎత్తు.

> "ఎందు కీ హృదయమ్ము నిచ్చితి
> ఈశ్వరా ! ఈ సానిదానికి ?"

సానివారిలో కొందరు షట్కళా వైభవాన్వితులే గాక, హృదయము కూడ కలిగినవారని ఇంతేటుగా, గుండెలను నగులగొట్టి కంట తడిపెట్టునంత మాటగా మరెవరైనా కవనము కట్టిరా శ్రీ మల్లాదివారు దక్క !

చివరకు ఈ విషాద గాథాశ్రవణ దష్టులమై, మ్లాన వదనములతో మౌనముగా ఉపవిష్టులమైయున్న మమ్ము ఉత్తేజితుల గావించుటకై రెండు జావళీలు వారే పాడినారు. ఒకటి "మదనా సుందర నా దొర"; మరొకటి రాబోయే ఒక చిత్రం కొరకు వ్రాసిన "నగుమోము చూపించరా" అన్నది. రెండవది తమ స్వంత వరుసతో బేగడ రాగంలో వినిపించారు. వారి జావళీలు చదువుతుంటేనే వాటి రసామృతం ఆస్వాదించగల అదృష్టం ఉన్నవారి మనసు స్వర, స్వన, సాహిత్యాలు నర్తకులుగా మూర్తీభవించిన ఏ దివ్య లోకాల లోనో విహరిస్తుంది. ఇక వారు ఆ జావళీలను పాడగా వింటే ? "నేనే స్త్రీ నైతే నా ప్రియుని ప్రేమ మణి నూపురములు, ధవళాంబరములు ధరించి, జ్యోత్స్నాభిసారికనై వెన్నెలవేళల, వెచ్చని కౌగిళ్లకు విరామసుమాలుగా ఈ పాటలనే పాడుదామని, ఈ మాటలకే అభినయించుదామని, ఈ వరసకే లయ కలిపి నృత్యం చేయుదామని, ఈ స్వన సంగీత సాహిత్యభవ్య సమ్మేళనంతో మల్లెల మాలాలంకృతుడైన మోహన మనోరమణమూర్తిని మనసార మరులుదీర, ముదముమీర రంజింపజేయా" లనే కోరిక కలుగని పురుషుడు రసికుడా, రసజ్ఞుడా !?

ఈ భువిని బడి, బుద్ధి తెలుసుకొని ఇన్నేళ్లయినది కాని, ఇంతటి ఆనందాన్ని నే నెప్పుడు అనుభవించి ఉండలేదు. ఇటువంటి ఆనందమే అనుక్షణం అందుబాటులో ఉన్న ఏ సుఖముపై మనసు పోవును ? మగువయా! లేదు. అది మూడు నిముషముల ముచ్చటయే. మదిరయా! అదియు మత్తెక్కి మనస్సు అస్వాధీన యగునంతవరకే. ఇది తెలిసి కొనియే గదా వారి స్వర సాహిత్య సుధాస్రవంతిలో పునీతమై కరగిన ఒక జడ—పాషాణము కూడ ఈవిధముగా పలికినది.

> "సుదతి యేల సురాపానమ్మేల సంగీత
> సాహిత్య స్నిగ్ధ సమ్మేళనము వ్రేల !"

ఈ మాట ఆ రుచి చూచినవారందరికీ తోపక మానదు.

ఇంతటి మధురానుభవం ప్రపంచములో ఉంటుందనీ, ఉందని నాకు తెలియజెప్పి, ఆ రుచిని చవిచూచుటకు కారకులైన శ్రీ గుమ్మడి గారికి ఏవిధంగా నా కృతజ్ఞత తెలుపుకోను? ఏమి చేసినా అది తగిన ప్రమాణంలో ఉండదు కనుక ప్రయత్నించను. ★

ఇంటిల్లిపాదికీ ఆనందం కలిగించే ఆంధ్రసచిత్ర వారపత్రికను తప్పక చదవండి.

రాజకీయాలలో స్త్రీల పాత్ర

కుమారి ఏలూరి భాగ్యలక్ష్మి

దీపావళి వ్యాసాల పోటీలో

మూడవ బహుమతి పొందిన వ్యాసం

చర్చలోకి దిగబోయేముందు మనమాలోచించాల్సిన విషయ మొకటుంది. "ప్రతిఒక్క స్త్రీ నిర్వహించాల్సిన, నిర్వహించగల్గిన పాత్ర ఎటువంటిది?" అన్నది చర్చనీయాంశం. అంతేకాని, కొందరు గొప్ప వారిని ఉదాహరణగా చెప్పి, అందరూ అలాగే నడచుకోవాలనటం సబబుగాదు.

'రాజకీయాలలో పాత్ర' అన్నంతమాత్రాన స్త్రీలు వేదికలెక్కి ఉపన్యసించాలని ఉన్నదా? భర్త రాజకీయ నాయకుడైతేమాత్రం భార్య కూడా రాజకీయాలలో ప్రముఖపాత్ర వహించాలని ఉన్నదా? లేక భర్తకు తిలకందిద్ది, ఎన్నికలలో నిలబడేందుకు పంపటమా?—ఇలాంటివేవీ రాజకీయాలలో పాత్రగా అనిపించుకోవు.

మనదేశచరిత్ర అందరకూ విదితం. సమాజంలో స్త్రీకి ఆదినుంచీ ఉన్నస్థానం అనల్పమయిన మాట నిజం. అప్పటి పరిస్థితులలో ప్రజా సంక్షేమాన్ని కోరి, దేశసేవ చేసేందుకు రాజకీయాలలో తలదూర్చటానికి స్త్రీలు వెనుకంజవేయలేదు. అప్పటి పరిస్థితులు అంటే ఎటువంటివి? దేశం ఆంగ్లేయుల దాసినత్వపు సంకెళ్లలో క్రుంగిపోతున్న రోజులవి. భరతమాత దాస్యశృంఖలాలను ఛేదించేందుకు మహాత్ముని అడుగుజాడలలో నడచి స్వాతంత్ర్యోద్యమములో పాల్గొన్నారు. ఎన్నో బాధలు సహించారు.

కాని—నేడో—? మనది సంపూర్ణ ప్రజా[illegible] ప్రభుత్వం. ఈ దేశానికి సంబంధించిన [illegible], బాధ్యతలు అందరి భుజస్కంధాలమీద మోప[illegible]ంది. స్త్రీ పురుష విచక్షణ లేకుండా అందరూ [illegible]ము కట్టారు. దేనికి?—దేశాభ్యుదయానికి. కాని [illegible]కు పదవులతో నిమిత్తంలేదు. స్త్రీ సహజంగా [illegible] స్వభావురాలు. అవయవ నిర్మాణంకూడా [illegible]తం. తనను తాను రక్షించుకోగలిగితే [illegible] ఇంకొకరిని రక్షించనక్కరలేదు. ఈనాడు [illegible]లు కాకూడదు. సబలలై దేశంకోసం పోరాడటానికి హమేషా తయారుగా ఉండాలి" అనే ఉద్దేశంతో సైనిక శిక్షణ కూడా ఇస్తూ ఉండి ఉండవచ్చు. పూర్వం రాణులు రాజ్యాలేలిఉండవచ్చు. పాశ్చాత్య సంపర్కంమూలాన ఈనాడు రాజకీయాలలో స్త్రీలు తల దూర్చటానికి ఎక్కువ అవకాశాలుండి ఉండవచ్చు. కాని, రక్షణమంత్రిపదవిలాంటిది స్త్రీ చేతిలో పెడితే ఎలా ఉంటుంది? ఆలోచించండి. ఏ పదవిఅయినా ఇంతే! పశ్చిమ బెంగాల్ గవర్నర్ 'కుమారి పద్మజానాయుడు' లాంటివారు అక్కడక్కడా ఉంటే ఉండవచ్చు. కాని, పదవులు అందరూ నిర్వహించగలిగినవికావు గనుక ఆ సంగతి వదిలేయండి.

ఇక ఎలాంటి పాత్ర ఉండాలో ఆలోచించుదాం! మొదటి విషయం. దేశంలో ఎక్కడ ఏమి జరుగుచున్నది? వివిధ రంగాలలో మనము సాధించిన అభ్యుదయం ఎటువంటిది? ఇంకా మనం సాధించవలసిన దేమిటి?—లాంటి విషయాలు మన స్త్రీలు ఎప్పటికప్పుడు తెలుసుకొంటున్నారా? తెలుసుకోవటం ఎంతైనా ముఖ్యం. మన ఇల్లు వదలి ప్రక్కయింటివి తెలుసుకుంటామా? మన దేశమయినా అంతే! అయినప్పటికీ "చెప్పడంసులువేగాని, ఆచరణలో పెట్టటం కష్టం!" అనేవారు లేకపోలేదు. ఎందుకనగా మనలో చాలమందికి పత్రికలు చదవటానికీ, రేడియోలో వార్తలు వినటానికి తీరిక ఎక్కడిది? ఒకవేళ మధ్యాహ్నంవేళ తీరిక కల్పించుకున్నా, వినోద కార్యక్రమాలు వింటానికి ఉపయోగిస్తారు ఆ కాలం. రాజకీయాలలో ఆసక్తి ఉన్న తరువాతనేగదా పాత్ర అంటూ ఉండటం.

విద్యావంతులు ప్రభుత్వ పద్ధతులు అర్థం చేసుకొని, అవి నచ్చనినాడు వాటిలో లోపాలున్ననాడు పత్రికలద్వారా సూచించవచ్చునే! అందుకని కారణం లేకుండా, మనకు తోచినది వ్రాయటానికి స్వాతంత్ర్యమున్నదని ప్రభుత్వాన్ని విమర్శించటంగాదు. నిష్పాక్షికదృష్టితో లోపాలున్నవా? వాటిని సరిదిద్దటానికి మార్గమేమిటి? అని ఆలోచించటం ఉత్తమం!

రెండవ విషయం స్త్రీలు తమ ఓటు హక్కును ఎంతవరకు సద్వినియోగపరచుకొంటున్నారు? ఈనాడు పాశ్చాత్య సంపర్కంవలన నాగరికత పెంపొంది ఉండవచ్చును. మన స్త్రీలలో పోలింగ్ బూత్‌కువెళ్ళి, ఓటు వేయుటం నామోషిగా తలచే యువతీమణులూ, అవిద్యతో, ఘోషామూలాన ఓటు వేయని స్త్రీలు ఎంతమంది? సరియైన నాయకుని ఎన్నుకొని అతడి అడుగుజాడలలో నడవడం మన కర్తవ్యం కదా?

ఈనాటి ఎన్నికల ఆశయాలేవేరు. అది ఒక వ్యాపారంక్రింద జమకట్టేవారు ఎందరో ఉన్నారు. ఎన్నికలకోసం పోటీ చేసినప్పటి ఖర్చుకు రెండు మూడింతలు సంపాదించటం, పరువు ప్రతిష్ఠలు పొందడం—ఇదే ముఖ్యం! సమర్థులకు అన్యాయం జరగకుండటానికైనా మన ఓటును సద్వినియోగపరచటం అవసరం.

మనకు రాజకీయాలలో ప్రత్యేకమైన పాత్ర అంటూ అక్కరలేదని నా ఉద్దేశంగాదు. దేశాన్ని బాగుచేసేవి రాజకీయాలనుకుంటే నలుగురు పిల్లలకి ఉచితంగా చదువులు చెప్పటం, నలుగురు బ్రతకటానికి జీవనోపాధికల్పించటం, పొదుపుచేయటం—ఇవి దేశానికి ఉపకరించవా? ఒక్కసారి కస్తూరిబాయిలాంటి ఆదర్శస్త్రీలను దృష్టిలో ఉంచుకోవటం మంచిది. జీవితంలో భర్తనే అంటిపెట్టుకొని, ఆయనతోడిదే లోకమని మహాత్మునంతటివాడికి అతిక్లిష్ట పరిస్థితులలో సలహా లిచ్చిన సతీమణి ఆమె! మన రాజకీయ పాత్ర కూడ ఇంతే కావటం ఎంతైనా ఉత్తమం! ఇలా అంటున్నానని ఒక ఛాందసురాలి వితండ వాదనగా కొట్టిపారవేయరుగదా!



భార్య నేర్పిన గుణపాఠం

దీపావళి కథల పోటీలో

మూడవ బహుమతి పొందిన కథ

"అమ్మాయ్, రాధా! ఏం చేస్తున్నావమ్మా? అతనొచ్చే వేళయింది దబ్బున తయారుకా."

తల్లిమాటలు స్పష్టంగా వినబడుతున్నా విన నట్టే ఊరుకుంది రాధ. ఆమె మనసులో రకరకాల ఆలోచనలు పరుగెడుతున్నాయి.

ప్రకాశం వస్తాడీరోజు. సాయంకాలం అయిదు గంటలకు అతనితో షికారు వెళ్ళడానికి నిశ్చయించుకుంది తను. తనతండ్రి అతన్ని ఆహ్వానించడానికోసం ముందుగదిలోనే కూర్చున్నారు. తల్లి కాఫీ—ఫలహారాలు తయారుచేస్తోంది. ఇంత హడావిడి దేనికంటే, ప్రకాశం వాళ్లకు కాబోయే అల్లుడుకదూ! పాపం! వాళ్లిద్దరికీ ఎంత సంతోషం! ఎంత ఉత్సాహం అతనువస్తే? చిత్రమేమిటోగాని తనకు మాత్రం ఎలాంటి ఆదుర్దాగాని ఉత్సాహంగాని లేదు. ఘటికబదులు ఏదో ఒకరకమైన ఆవేదన, భయం కలుగుతున్నాయి.

ప్రకాశం చాలా అందంగా వుంటాడు. ఎం. ఏ. ఫస్ట్‌క్లాసులో ప్యాసయ్యాడు. అలాంటివాడు తనను పెళ్లిచేసుకోవడానికి ఎలా ఒప్పుకున్నాడు? తన గురించి అతనికి ఏమీ తెలియదే....? తనను చూసి చూడడంతోటే పెళ్లిచేసుకోవడానికి ఒప్పుకున్నాడంటే?

ఏం తనుమాత్రం ఒప్పుకోలేదా? అతన్ని గురించి తనకేమీ తెలియదే!

ఒక విధంగాచూస్తే పూర్వకాలపు పద్ధతికీ దీనికీ తేడా ఏముంది గనుక? అయినా అతనింతవరకూ 'ప్రేమ' పిచ్చిలో పడలేదని నమ్మకమేమిటి? తను మాత్రం ఇంతవరకూ ఎవరి ప్రేమలోనూ పడలేదు. దాని గురించి తనకేమీ తెలియదు కూడాను. అలాంటప్పుడు, చదువుకున్నవాడూ, అందగాడూ, ముందుముందు అధికారపదవులలోకి వెళ్లేవాడూ అయిన వరుడుకాబట్టే ఒప్పుకోవడానికి అభ్యంతరమేమీ కనబడలేదు తనకు.


నిజమే! అతన్ని పెళ్లాడి, సుఖంగా జీవించడం కంటే కావల్సిందేమిటి? ... కాని .... తనను గురించి అతని ఊహలెలా వున్నాయో? సాయంకాలం అన్నీ తెలిసిపోతాయిగా! అయితే షికారు వెళ్లినప్పుడు అతనితో ఏం మాట్లాడాలి? ఎలా మాట్లాడాలి? ప్రేమగా, తియ్యగా నాలుగు మాటలాడితే చాలా? ....మిమ్మల్ని నిజంగా ప్రేమిస్తున్నానంటే! .... "ఇలాంటివి .... లేకపోతే అతను చెప్పినదల్లా విని మెదలకుండా ఊరుకోవాలా?.... అతను ఏవేవో మాట్లాడుతూ హద్దుమీరి ప్రవర్తిస్తేనో? అప్పుడేం చేయాలి? కాబోయే భర్తకాబట్టే అతనికా అధికారం వుందేమో! ఊహూ! ఏమైనాసరే. అతనికి అలాంటి అవకాశమే కలగనివ్వకూడదు. అతని స్వభావం ఎలాంటిదో పరీక్షచేసి చూడాలి. కాని ఆ అవకాశం తనకు లభిస్తుందా?...."

రాధ ఇంకా ఆలోచిస్తూనేవుంది. బయట ఎవరోవచ్చిన అలికిడైంది. చీర కుచ్చెళ్లు సర్దుకుందామని మరుసా అద్దం దగ్గరకువెళ్లి తన ప్రతిబింబం చూసుకోసాగింది.

తను అందవికారురాలేమీకాదు. కాస్తోకూస్తో అందంగానే వుందిగాని ఇంకా కాస్తనన్నగా నాజూకుగా వుంటే బాగుండేది. అయినా ఫరవాలేదు. ఉన్న

61-వ పేజీ చూడండి

డా. సుబ్బలక్ష్మి



జరిగిన కథ

రామచంద్ర పురవాస్తవ్యుడు ప్రసాదరావుగారి కుమార్తె నిర్మలకు అజంతా విహారాలు చూచేందుకు సహాధ్యాయులతో వెళ్తూండగా త్రోవలో కారు చెడిపోయి ప్రయాణం సాగక బాధపడుతున్న ఓ లెక్చరర్ దంపతులతో పరిచయం ఏర్పడుతుంది. ఆ లెక్చరర్ భార్య రుక్మిణమ్మగారు నిర్మలకు తన అక్కగారి కుమారుడు ప్రకాశ్‌తోను, వసంతకు వెట్లపాలెంలోని _బడిపంతులుతో వివాహం జరుగుతుంది. ప్రకాష్ మేనత్త కుమార్తె వసుధ సుధాకర్ అనే వ్యక్తిని వివాహం చేసుకున్నందువల్ల ప్రకాశ్ ఇంట్లో రేగిన కల్లోలం సమసిపోతుంది. నళినీ, కుసుమలకు కూడా ప్రసాదరావుగారు వివాహాలు చేస్తారు. కాడంటికం భరించలేని కుసుమను భర్త అనుమతిలో ప్రసాదరావుగారు ఇంటికి తీసుకువస్తారు. ప్రకాశ్‌ను మన స్థిమితం తప్పగా బొంబాయి పిచ్చి ఆస్పత్రిలో చేరుస్తారు.

7

ఉన్నట్లుండి ఒకరోజు నిర్మల హైదరాబాద్ వచ్చేసింది. ఆ గృహంలో అడుగుపెట్టిన వెంటనే ఎన్నో మధుర స్మృతులతో హృదయం బరువెక్కి మూగగానే ఏడ్చింది. ఆమెకు కన్నీరే కరువై పోయింది.

ఆమె నాహ్వానించటానికి మాలతి, వెంకాయమ్మ నించుని ఉన్నారు. నరసు పాప నెత్తుకుని మెట్లెక్కుతోంది.

నిర్మల రూపాన్ని చూచి, వారిద్దరు స్తంభించిపోయారు. ప్రపంచంలోని విచారాన్ని, దుఃఖాన్నంతా మోస్తున్నట్లుగా ఆమె భుజాలు స్వల్పంగా వంగినై. సామాన్యమైన, అతి సామాన్యమైన చీర కట్టుకుని ఉంది. తలలో నలిగీ—నలగని పూలు, కాళ్లకున్న పసుపు, నుదుటిమీద బొట్టు తప్ప ఆమెలో జీవకళ సూచించేవి మరేమీ లేకపోయాయి. మెల్లగా నడుస్తూ వచ్చింది.

"వదినా ...." అంటూ మాలతి చేతులెత్తి నిర్మలను గట్టిగా కావిలించుకుంది. ఆమె చంక క్రింది క్రచ్చెస్ టక్ మంటూ క్రింద పడ్డాయి. వారిద్దరలా ఎంతసేపున్నారో తెలియదు. వెంకాయమ్మ ఓదారుస్తూ వారిద్దర్నీ లోపలికి తీసుకుని వెళ్లింది. సావిత్రమ్మ మంచంమీద కూచుని కోడలి రాకకోసం నిరీక్షిస్తోంది. స్వర్ణపాప అప్పుడే బామ్మ ఒడిలో చేరి అల్లరి ప్రారంభించింది.

నిర్మల లోపలికి వచ్చి మంచంమీద కూచుంది. కోడలి దృష్టిని తప్పుకుంటూ అడిగిం దామె "మామయ్యగా రెప్పుడొస్తారమ్మా."

"సరిగ్గా చెప్పలే దత్తమ్మా—త్వరలోనే వస్తారట .... అంతా వీలైతే మీ అబ్బాయిని తీసుకొచ్చి ఇక్కడే మేడమీద తగిన ఏర్పాట్లు చేయాలని . . ."

సావిత్రమ్మ కుతూహలంగా వింటోంది. కొడుకును గూర్చి అడిగేంత మనస్థైర్యం ఆమెలో లేదు. నిర్మలకా విషయం తెలుసు. అందుకే అంతా చెప్పేస్తోంది. ఆమె స్వరం ఏదో అగాధంలోంచి వచ్చినట్లుగా ఉంది.

".... కానీ చిన్నత్తమ్మ, పినమామయ్య కొన్నాళ్లపాటు అక్కడే ఉంచితే మంచిదంటున్నారు. ఏమో మరి .... నే వెళ్లి ఆరు నెలలైపోయిందని వచ్చేశాను...అప్పుడప్పుడు వెళ్లవచ్చు." ఆమె మౌనంగా గుటకలు మింగింది.

"ని వక్కడే ఉన్నా వచ్చే నష్టమేముంది?

వి కిష్టంగా ఉంటే అక్కడే ఉండలేకపోయావా నిర్మలా ?''

నిర్మల అతి ప్రయాసతో కన్నీ రాపుకుంది. మాలతి వదిన జవాబు కోసం ఆశగా ఎదురు చూస్తోంది.

''మీకు తెలియందేముందత్తమ్మా ! ప్రతి విజిటర్సు డేన వారిని చూడాలన్న ఆరాటా న్నణచుకోలేక వెడితే నిరాశే ఎదురయ్యేది. కనీసం ఈసారి .... ఈసారి .... అనుకుంటూ ఈ ఆరు నెలలు గడిపాను గానీ వారి లెక్కలమీది దృష్టి కొంతైనా తగ్గలేదు. వెళ్లటం మానేసి కొద్దిగా బాధను మర్చిపోయి, ఉపశమనం పొందగానే, మళ్లీ విజిటర్సుడే రాగానే ఉండలేక వెళ్లేదాన్ని. మానుతున్న పుండును రేపుకున్నట్లయ్యేదం డత్తయ్యా... వరదలా దుఃఖం ముంచుకొచ్చేది .... ఇలా క్రొత్త బాధ ఎక్కువైపోతూ పాతబడి కాస్త తగ్గగానే .... మళ్లీ చూడటం .... అందుకనే వచ్చేశాను .... ''

నిర్మల చిన్నగా నిట్టూర్చింది.

''పోనీలే ... పాప, నువ్వు ఇక్కడుంటే మాకూ బావుంటుంది'' అంది.

ఎవరికి వారు ఆలోచనల్లో మునిగిపోయారు. వరసు వచ్చి నిర్మలను స్నానానికి పిల్చుకెళ్లగానే నిర్మల అప్పుడే బండి దిగి వచ్చిందన్న విషయం గుర్తొచ్చిందందరికి.

పక్షం రోజులు గడవగానే రాజారావుగా రొంటరిగా వచ్చేశారు. అందరూ వారివారి విధ్యుక్త ధర్మాల నేమరుపాటు లేకుండా జేసుకుపోతున్నారు. రాజారావుగార్కి ఈ వాతావరణం ఒక్కింత శాంతి చేకూర్చింది.

సావిత్రమ్మకు డయాబిటెస్ పుండు వచ్చి బాగవటానికి పదిహేను రోజులు పట్టింది. డాక్టరు శాంత 'హోమ్' లో రోజూ ఆమెను చూచేందుకు వెళ్లటంవల్ల నర్సింగ్ హోమ్‌లోని రోగుల బాధలను చూడగల్గింది నిర్మల. కాడెద్దుల్లా కష్టసుఖాలు రెండు ఉంటేనే సంసారమనే బండి నడుస్తుంది. సంతోష, దుఃఖాలు రెండు చక్రాల్లై బండిని సాగనిస్తాయి.

సావిత్రమ్మకు స్వస్థత లభించేసరికి నెల రోజులు తిరిగిపోయాయి.

ఎప్పుడూ లేంది, ఆవేళ రాజారావుగారు మాలతి ప్రక్కగది హాలులో కొచ్చారు. కాసేపుండి నిర్మల వెళ్లబోయింది.

''ఉండమ్మా. నీతో కొన్ని విషయాలు మాట్లాడాలి'' అన్నా రాయన.

నిర్మల గుండెలు ఝల్లుమన్నాయి. ఏం విషయాలు ? ఆమె హృదయాలోచనలకు హద్దు లేకుండా పోయింది. సముద్రానికి చెలియలికట్ట ఉంది గాని, హృదయ తలంపుల కొక హద్దు లేదు.

ఔను, తన కీ గృహంలో స్థానం ఏముంది ? తనను, బిడ్డను చూస్తుంటే వారి దుఃఖం ఇనుమడిస్తుంది. అంతే. తనతో అవసరం ఎవ్వరికీ లేదు. తనొక భారం వాళ్లకి. డబ్బురీత్యా కాకపోయినా మానసికావేదన రీత్యా తనొక అడ్డుబండ. బహుశః తనను పుట్టింటికి పంపుతారేమో .... ఇంత డబ్బు పంపుతామని చెబుతారేమో .... భగవాన్! అంతటి దుస్థితికి తీసుకుపోవద్దు నాయనా .... ఇప్పటికే కుసుమ భర్తఇంట్లో లేక, తల్లిగారింట్లోనే ఉంది. వస్తుతః సుబ్బారావు ఆమెను పరిత్యజించకపోయినా లోకం అంతకంటే నీచమ్మైన నేరా న్నితని కాపాదించింది. కొన్నాళ్లయ్యాక కుసుమను కూడ నోటికొచ్చిన ట్లనకుండా ఉంటారా ? .... ఇలాంటి పరిస్థితుల్లో తను కూడ అమ్మ—వాళ్ల దగ్గర కెళ్తే ఇంకేమన్నా ఉందా ? ఆడపిల్లల దౌర్భాగ్యపు స్థితిని రోజురోజూ చూస్తూ అమ్మ, నాన్న కృంగిపోరూ ? కని పెంచి, పెద్దజేసి, విద్యాబుద్ధులు గరిపి, ఒకరి చేతిలో పెట్టి ఏలుకొమ్మని ఇచ్చేశాక కాలుమీద కాలేసుకునే స్థితి, ఆ భాగ్యం అమ్మకు, నాన్నకు లేదు. ఒక్కొక్కరి దొక్క సమస్య. ఒకటి పోతే మరొకటి .... ఆమె హృదయం ఆందోళనతో కలవరపడిపోతోంది.

''చెప్పండి నాన్నా'' అంది మాలతి, తండ్రి జాగుసేయటం చూచి.

''చెబుతానమ్మా; డాక్టర్‌గారు రావాలి. ఆమె వస్తానని చెప్పారు. ఎనిమిదిన్నరకన్నారు.. వస్తారండాలి.'' అన్నారు గడియారం చూస్తూ.

''వా రెందుకు ?'' అన్నట్లుగా తండ్రివైపు ప్రశ్నార్థకంగా చూచింది.

''ఆమె ఉంటే—నాకు ధైర్యంగా ఉంటుంది.... 'మోరల్ సపోర్ట్' అంటారే—అలా అన్నమాట .... ఆమె డాక్టరు, మంచి అనుభవం, వ్యవహార దక్షత గలది .... అందుకే .... ''

ఇంతలో కారు వచ్చిన చప్పుడైంది. కొంతసేపటి కామె వచ్చింది. ఆమె రాకతో ప్రతివారి హృదయాలు తేలిక పడిన్నై.

''మిమ్మల్ని శ్రమ పెడుతున్నానని తెలుసు..... కానీ నే చెప్పబోయే విషయానికి నా మనో నిబ్బరం చాలదు ..... మీ సహాయం కావాలి. మీరు అనుభవజ్ఞులు .... బాగా అర్థంచేసుకోగలరు ..... నా మానసిక దౌర్బల్యాన్ని అర్థంచేసుకున్న తర్వాత నా ప్రవర్తనవల్ల గల్గిన లాభనష్టాల్ని న్యాయంగా విచారించండి ..... నేను చెప్పబోయేదంతా డాక్టరు దృష్టితో ఆలోచించండి. మీరు కూచుని వింటానంటే నాకు ధైర్యంగా ఉంటుంది.''

డాక్టరు అర్థవంతంగా చిరునవ్వు నవ్వింది, ''నాకే శ్రమా లేదు. ఎన్నేళ్ళగానో మనకున్న స్నేహాన్ని బట్టి మీకు సహాయపడగల్గుతున్నందుకెంతో సంతోషం నాకు. శారీరక బాధలను మాన్పి స్వస్థత చేకూర్చగల నేను, మీ మానసిక బాధను తీర్చగల్గితే నాకంతకంటే కావలసిం దేముంది ? .... మీరు చాల పెద్ద కబురే చెప్పేలా ఉన్నారు..... మీ ధోరణి చూస్తే అలా సందేహం గల్గుతోంది.''

ఔనన్నట్లుగా తలూపా రాయన. ఆమె లేచి పెద్దలైటు తీసేసి, చిన్న లైటేసి వచ్చి కూచుంటూ అంది: ''మీరు చెబుతూ ఉండండి .... మేమెవ్వరం మిమ్మల్ని అడ్డగించం .... ఇలా అయితే

—53 వ పేజీ చూడండి

దీపావళి

కె. కృష్ణవేణి

దీపావళి ! దీపావళి
దివ్య నవ్య కళికావళి
కాళరాత్రి రాకాసిని
కబళించే దీపావళి
దీపావళి ! దీపావళి !
దివ్య నవ్య కళికావళి !

చిన్న చిన్న సిసింద్రీలు
చిరచిరలాడు టపాసులు
మెరసిపోవు చిచ్చుబుడ్లు
వెలుగులిచ్చు దీపావళి !
దీపావళి ! దీపావళి !
దివ్య నవ్య కళికావళి !

పసిపిల్లలు, పెద్దవారు
రకరకాల ముతాబాలు
ముచ్చటపడి కాల్చివేయు
ముద్దులొలుకు దీపావళి !
దీపావళి ! దీపావళి!
దివ్య నవ్య కళికావళి !

లోక కంటకు నరకుని
లోక పీడ వదలించి
వేడుకపడి సత్రాజితి
వెలిగించిన దీపావళి !
దీపావళి ! దీపావళి !
దివ్య నవ్య కళికావళి !



దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

26-10-1962 శుక్రవారము మొదలు
1-11-1962 గురువారమువరకు

మేషం :

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

ప్రస్తుతం కొంత భారం పైన వేసుకొని ఈదవలసిన సమయం. విసుగుదల అధికమవుతుంది. ఆదాయాన్ని మించి ఖర్చులు పెరుగుతవి. బంధుమిత్రుల సమస్యలను గురించి మీ మనస్సుకు పని పెరిగే అవకాశా లున్నవి. స్వంత కార్య కలాపాలలో నిబ్బరంతో మీ కృషిని సాగించగలుగుతారు. అయితే ఫలితంకన్నా గౌరవం దక్కుతుంది. పిల్లల అనారోగ్య కారణాలు మీ ఉత్సాహానికి అడ్డు వస్తవి. అగ్ని, ఆయుధాలు మొదలయినవానితో గాని, వాహనాలను నడపటంలో గాని సాహసంగా ప్రవర్తించవద్దు. వృత్తిలో ఎప్పటికప్పుడు పని నిలువకుండా సాగించటానికి ప్రయత్నించండి. 28, 29 లలో శుభ సంతోష కార్యాలు, మనస్సులో ఆందోళన, శ్రమ.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

సాధారణంగా ఏ విషయంలోనూ లోపం కనిపించదు. మానసికంగా శాంతి, సుఖము లభిస్తవి. అయితే మీరు ఎదురుచూస్తున్న అధిక ధనాదాయ మార్గాలు వెంటనే అనుకూలించవు. కుటుంబంలో

> **గ్రహ స్థితి**
>
> కర్కాటకంలో అంగారక రాహువులు, కన్యలో బుధుడు, తులలో సూర్యుడు, వృశ్చికంలో శుక్రుడు, మకరంలో శని కేతువులు, కుంభంలో గురువు, కన్య తుల వృశ్చిక ధనుస్సులలో చంద్రుడు.

పుణ్యకార్యాలు, శుభకార్యాలు సులభంగా జరిగి మనస్సంతృప్తి లభిస్తుంది. సంఘంలో క్రొత్త సమస్యలు ఏమీ తలెత్తక పోయినా ప్రోత్సాహం అంతగా ఉండవకపోవచ్చును. డబ్బు విశేషంగా పెట్టుబడి పెట్టి చేయు కంట్రాక్టులు మొదలయినవి ముందు కొంచెం చిక్కుగా కనిపించి క్రమక్రమంగా అనుకూలిస్తవి. ఇతరులవద్ద నుంచి రావలసిన ధనం ఈ సమయంలో వస్తుంది. వినోద కార్యక్రమాలలో కాలం గడుస్తుంది. 26, 27 లలో మిత్రుల ప్రోత్సాహము, వృత్తిలో గౌరవ స్థితి.

* * *

మిధునం :

(మృగశిర 3, 4 పా., ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఈ సమయంలో ఏ విషయంలోనైనా ఒక అడుగు వెనుకకు తగ్గి ఉండటం అవసరం. వృత్తి ఉద్యోగాలలో శ్రమ అధికంగా ఉంటుంది. అధికారులవల్ల మాట రాకుండా చూచుకోనండి. అప్పుడప్పుడు అనుభవంలేని పనులలో ప్రవేశించి కష్టనష్టా లనుభవించవలసి వస్తుంది. విలువగల వస్తువులను కొంటారు. ఎప్పటికప్పుడు ధన విషయంలో ఆందోళనపడుతూ యధాప్రకారం మీ పనులను సాగిస్తూ ఉంటారు. కుటుంబ సమస్యలు కొంతవరకు తీరిపోగల అవకాశా లున్నవి. వ్యవహార పరిష్కార సందర్భాలలో మీరు ధైర్యంగా నిలబడదామనుకున్నా మధ్యవర్తుల మాటల ప్రభావానికి లోబడవలసి వస్తుంది. వారాంతంలో అనారోగ్యం.. చేస్తుంది. 27, 28 తేదులలో విందులు, వినోదాలు, కార్యాలస్యము.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష.)

పూర్తిగా స్వబుద్ధిని వినియోగించి వృత్తి వ్యాపారాలను సాగించటానికి పరిస్థితులు అనుకూలించవు. మధ్య మధ్య ఇతరుల సలహా సహాయాల నిమిత్తం ఎదురుచూడవలసివస్తుంది. మీ ధనాదాయం మామూలుగా ఉంటుంది. నౌకరులు మొదలయిన వారితో స్పర్థలు వచ్చి వెంటనే సమసిపోతవి. విలువగల వస్తువులు మీ అజాగ్రత్తవల్ల పోయే అవకాశా లున్నవి. కుటుంబంలోనివారి ఆరోగ్యం సరిగా ఉండదు. తలవని తలంపుగా ప్రయాణాలు చేయవలసివస్తుంది. చట్టా వ్యాపారం వంటి సాహస వృత్తులలో ప్రవేశించతగిన సమయం కాదు. మానసిక ఆందోళనవల్ల మీ మాటలలోను, పనులలోను తొందరపడగల అవకాశా లున్నవి. 30, 31 లలో అధిక ఖర్చులు, విసుగుదల.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తిర 1 పా.)

ఈ వారం మీ అధికారము, ధనాదాయము బాగుంటవి. ఏ విషయమైనా సులభంగా యోచించి ఒక నిర్ణయం చేయగలుగుతారు. వృత్తిలో అప్పుడప్పుడు పోటీపడుతూ ముందుకు సాగిపో గలుగుతారు. మురదు చాలా కష్టంగా కనుపించిన వ్యవహారాలు తీరిపోయి మనశ్శాంతి లభిస్తుంది. రాజకీయాలలో తొందర, సాహసము పనికిరాదు. వృత్తికి సంబంధించిన పనులలో అవసరమైన ▼

హంగులు అమరకపోవటంవల్ల అసంతృప్తి కలుగుతుంది. గత కాలంలో జరిగిన పొరపాట్లు ఈ సమయంలో సమస్యగా తయారు అవుతవి. అధికారుల సహాయంతో చిక్కులను తొలగించుకొంటారు. విలాస వినోద రంగాలలో ఖర్చులు ఎక్కువ అవుతవి. దూరమందున్న బంధుమిత్రులవద్ద నుంచి లాభవార్తలు తెలుస్తవి. 29, 30 లలో సుఖభంగము. స్వల్ప లాభము.

* * *

కన్య :

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

గతకాలంకన్నా మీ వృత్తి వ్యాపార రంగాలలో స్థిమితము, అనుకూల వాతావరణము కనుపిస్తవి. అయితే మీ ఆరోగ్య విషయంలో మాత్రం సంతృప్తి కనుపించదు. మీ ఆలోచనలన్నీ పెద్ద పెద్ద విషయాలపైన, క్రొత్త విషయాలపైనా జరుగుతూ ఉంటవి. మీకు తెలియకుండా కొన్ని దండుగ ఖర్చులు వచ్చిపడుతవి. ఈ సమయంలో ఆదాయం బాగుంటుంది. ప్రయాణాలు చక్కగా జరిగి కార్యానుకూలం పొందగలుగుతారు. వారం రెండవ భాగంలో మిమ్ములను స్తోత్రం చేస్తూ మోసగించటానికి ప్రయత్నించేవా రుంటారు. జాగ్రత్తగా ఉండండి. 27, 28 తేదులలో ధనలాభం, బంధువులవద్ద నుంచి శుభవార్తలు.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

మీ సంకల్పం కొంతవరకు సిద్ధించగల అవకాశాలున్నవి. ఆటంకాలను ఎదుర్కొంటూ నిదానంగా ముందుకు పోగలుగుతారు. ప్రయాణాలు జయప్రదంగా జరుగుతవి. రాజకీయాలలో మీరు నిర్వహించే పనులలో ఇతరుల జోక్యంవల్ల చిక్కులు ఏర్పడుతవి. వృత్తి వ్యాపారాలలో ఆదాయం పెరగక పోయినా మిమ్ములను గురించి ఇతరులు చెడుగా భావించటానికి అవకాశం ఏర్పడకుండా చూచుకొనండి. బంధువులు మీ మాటను విశ్వసించక పోవటంవల్ల కలతలు ఆరంభ మవుతవి. పరిస్థితులను ధైర్యంతో ఎదుర్కొని ప్రశాంతతను, సుఖాన్ని పొందటానికి ప్రయత్నించ గలుగుతారు. నౌకరులవల్ల కార్యభంగము, మనోవేదన కలుగవచ్చు. 30, 31 లలో కార్యసిద్ధి, దైవకార్యాలు.

* — * *

వృశ్చికం :

(విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

వృత్తిలోగాని, వ్యవహారరంగంలోగాని మీరు చేసే కృషికి ఆటంకాలు చెప్పేవా రుంటారు. ఈ సమయంలో ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా సలహా చెప్పి మిమ్ము అధైర్యపరుస్తారు. మొత్తంమీద డబ్బుకు కొదవ అనేది ఉండదు. కనుక కార్యభంగం ఉండదు. త్రిప్పటతో కూడిన పనులు ఎక్కువ. శుభ సంతోషాల నిమిత్తం ఖర్చులు పెరుగుతవి. వారం రెండవ భాగంలో మీ ఆత్మీయులే మిమ్ములను నిర్లక్ష్యంగా చూడవచ్చు. గుణగణాలు తెలుసుకోకుండా క్రొత్తవారితో స్నేహ సంబంధాలు పెంచుకోవద్దు. మాటలలో సాధ్యమైనంతవరకు తటస్థ విధానం అవసరం. ఆరోగ్య విషయంలో కూడా జాగ్రత్తగా ఉండండి. 26, 27 తేదులలో ఆదాయవృద్ధి, శుభ, లాభవార్తలు.

* * *

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ప్రత్యక్షంగా మిమ్ములను ఎవ్వరు ఏమీ అనక పోయినా మీరు ఏదో ఒక విధంగా కష్టపడవలసిన కారణాలను కల్పించేవా రుంటారు. సంతోష కార్యాల నిమిత్తం అంచనాకు మించిన ఖర్చు చేస్తారు. సంఘంలో పలుకుబడి బాగుంటుంది. ధనాదాయ మార్గాలలో చిన్నచిన్న చిక్కులు వస్తున్నా మొత్తం మీద చాలా హాయిగా జరుగుతుంది. ఉద్యోగ కార్యకలాపాలలో ఎవరిని ఏ విధంగా సంతోషపరచటమో తెలియక కొంచెం బాధ తోస్తుంది. కాని, నిదానం మీద పరిస్థితులు అన్నీ చక్కబడగలవు. పిల్లల ఆరోగ్యం గురించి ఆందోళన కలుగుతుంది. వారాంతంలో దక్షిణ దిక్కునుంచి కష్టవార్తలు తెలుస్తవి. 28, 29 లలో శ్రమకరమైన పనులు, కలహాలు.

* * *

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

ఈ సమయంలో సమయానుకూలంగా నడుచుకొని ఫలితం సాధించుకొంటారు. అధికారుల ఆదరణ లభిస్తుంది. ఇతరుల బెదరింపులను లెక్క పెట్టకుండా మీ అవకాశాలను వినియోగించుకోగలుగుతారు. పిల్లల మూలంగా సుఖసంతోషాలు లభిస్తవి. కుటుంబ విషయాలలో ఇంతకు ముందు ఉన్నటువంటి స్వల్ప లోపాలు సులభంగా సర్దుబాటు అయిపోవటంవల్ల మనశ్శాంతి లభిస్తుంది. విద్యార్థులకు మనోధైర్యము, బుద్ధి చురుకుదనము బాగుంటవి. వృత్తిలో ఇతరుల మాటలను నమ్మకుండా నమ్మినట్లు నటించవలసిన అవసరం కలుగుతుంది. బాహ్య విషయాలలో ఆటంకాలు తొలగిపోయి ఆదాయం బాగా పెరుగుతుంది. 29, 30 లలో శుభవార్తలు, వ్యవహార రంగంలో అనుకూలత.

* * *

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

ఈ వారం గ్రహబలం బాగున్నది. మీ ఆలోచనలకు సమయంలో ఒక్క రూపం ఏర్పడి ఆచరణలో పెట్టగల అవకాశాలు లభిస్తవి. తొందరపడి ఖర్చులను పెంచుకొనవద్దు. సంఘ కార్యాలు నెమ్మదిగా జరిగిపోతవి. వృత్తి ఉద్యోగాలలో తోటివారిని తృప్తిపరచగలరు. నిష్కర్షగా మాట్లాడవలసిన సమయం. సంచారము, దేహశ్రమ ఎక్కువగా ఉండవచ్చు. రకరకాల మనుష్యులతోను పరిచయం లభిస్తుంది. ఎదురుచూస్తున్న ధనం సమయంలో అందకపోవచ్చు. నీచులతో కలహ ప్రసంగాలు రాగల సమయం. కుటుంబ పరిస్థితులు చికాకును కలిగించేటట్లు కనుపించినా దైవికంగా అనుకూలమైన మార్పులు వస్తవి. 29, 30 లలో ఆకస్మాత్తుగా దేహబాధలు, స్వల్ప లాభం.

— ఈ వారము ధరలు —

బంగారు ధర మందిలో నిలకడగా ఉంటుంది. వెండి ధరకొద్దిగా పెరిగి తగ్గుతుంది. ప్రత్తి ధర క్రమంగా పెరుగుతుంది. నూలు ధర తేజీలో నిలుస్తుంది. వేరుశనగపప్పు, నూనె ధరలు వారం మొదటి భాగంలో తేజీ వచ్చి 29 నుంచి తగ్గగల అవకాశా లున్నవి. చింతపండుకు తాత్కాలికంగా గిరాకీవస్తుంది. మిర్చి ధర కూడా పెరుగుదలలోనే ఉంటుంది.

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి.)

బుద్ధిబలం బాగుంటుంది. ఏ పనిలో ప్రవేశించినా కాలం అనుకూలిస్తుంది. ఆదాయం గతవారం కన్నా పెరుగుతుంది. అనుకోకుండా నీచులతో కలహాలు రాగల అవకాశా లున్నవి. భారీ కార్యక్రమాలు ఆరంభించటానికి, ఆస్తి వృద్ధి ప్రయత్నాలకు ఈ సమయం చాలా అనుకూల మయినది. వ్యవహార రంగంలో ప్రత్యక్షంగా పోటీ కనుపిస్తుంది. పట్టుదలలు తగ్గించుకొనటం అవసరం. ప్రయాణాలు చేస్తారు. ఎదురుచూస్తున్న వార్తలు సమయానికి అందక బాధపడతారు. పిల్లల ఆరోగ్యం బాగుండదు. 30, 31 లలో దైవకార్యాలు, సంఘంలో గౌరవప్రాప్తి. ★


"బాబూ! తాజ్ మహాల్ గురించి నీ అభిప్రాయం చెప్పు" అన్నాడు ఒక గుమాస్తా తన పెద్దబ్బాయిని. "అయ్యా అదో సమాధి" అన్నాడు కుర్రాడు.

"నాయనా! తాజ్ మహాల్ ఏమిటిరా?" అని అడిగాడు చిన్నవాణ్ణి. "నాన్నా! అదో అమర ప్రేమకు అమూల్య చిహ్నం" అన్నాడు. వెంటనే ఆ తండ్రి పెద్దవాడికి పెళ్ళి చేశాడు. చిన్నవాణ్ని "నీ ప్రేయసిని వెతుక్కొని తీసుకురా." పెళ్ళి చేస్తానన్నాడు.

అప్పాజీ (విజయవాడ)



దీపావళికి
మా అభివందనలు
ప్రపంచంలో ఎక్కడైనా...
అందరికీ మొదటి ఎన్నిక.
కాంతిదీపము అంటే
ఫిలిప్సు....
మీరి మీకు కూడా !
మాస్త్రో - 8 వాల్వులు A.C.రేడియో ధర: 920/-
ధ్వనిలో క్రొత్త ప్రపంచము!
5 వాల్వులు 3 బాండ్సు ఎ.సి. డి.సి. ధర 265/-
నమ్మతగినవి
శ్రేష్ఠమైనవి
PHILIPS
ఎ.సి. కరెంటు 4 బాండ్సు ధర: 403/-
"ఆల్ ట్రాన్సిస్టర్" మోడల్ 4 బాండ్సు ధర: 405/-
"ఆల్ ట్రాన్సిస్టర్" టేబిల్ మోడల్ ధర: 690/-
20 వాట్సు 120 వాట్సు వరకు మీటింగులకు,
పాఠశాలలకు, పాటకచ్చేరీలకు.
ఫిలిప్స్ అధునాతన యాంప్లిఫయర్లు సౌండు సిస్టమ్ శ్రావ్యమైన ధ్వనికి నమ్మకముగా పని చేయుటకు ప్రపంచమంతా పేరు పొందినవి.
ఆథరైజ్డు డీలర్సు:
మోడరన్ ఆటో స్టోర్సు
కాన్వెంటువీధి..... విజయవాడ — 1.
(మారుతీ సినిమా ఎదురుగా)
బ్రాంచి. గాంధీనగరం. విజయవాడ-3.
ఫిలిప్సు
అత్యుత్తమ
బ్యాటరీచార్జర్లు
అనేక రకములు



దీపావళీ డైరీ

నరకచతుర్దశి: ఉదయం

నాన్నగారు చిటపట
లాడుతున్నారు చిర్రుబుర్రు మంటున్నారు.
అప్పు చేశారు టాబోలు
సురేకారం నూరుతున్నారు!

మధ్యాహ్నం కాకమునుపే

అమ్మ మాత్రం కళ కళ
లాడుతున్నాది: అవీ యివీ తెమ్మంటున్నాది.
అక్క వస్తానంది బావ వస్తాడంటఅంచు
పథకా లెన్నో అల్లుతున్నాది!


సాయంకాలం కాకుండానే


తమ్మాయి మొహం
బజారు చిచ్చుబుడ్డీలా ముడుచుకున్నాది
తల్లక్రిందాయి వాడు
చేసిన సిసింద్రీ తుస్సుమన్నాది!

మర్నాడు అమావాస్య ఘడియల్లో


జువ్వ చేతుల్లో చీదింది
టాబోలు అన్న 'సుర సుర' లాడుతున్నాడు.
దివ్వ కొట్టమంటు చెల్లాయి
ఆరాట పడుతోంది 'దీపావళొ'చ్చింది
దీపాలెట్టమంటూ
తాత తొందరెడుతున్నాడు.
పక్కింటివారు ఇరుగింటివారు
దీపాలు దీపాలు కూర్చారు పేర్చారు
ఆ యింటివారు యీ యింటివారు
బాణ సంచాలు/బాణసంచాలు
పేల్చారు కాల్చారు!

అప్పాజీ.★





గడియారం పది గ
ఆ అనువృత్తి కారిడ
వేసుకుని కళ్ళు మూసు
ఉన్న మనందుకు ఆ గ
చాయి. వాతావరణం
లంగా ఉన్నవి. కారిడా
విచిత్రాలయిన మొక్క



దీపావళి కథల పోటీలో

మొదటి బహుమతి పొందిన కథ

కొట్టింది.
...గోడ కివతలగా కుర్చీ
...సుక్కు వాలి కూచుని
...కలో వరి ...విపిం
విశృంఖలంగా, ప్రశాం
...ముందున్న ప్రదేశంలో
...యి సిగ్గుతో కుంచిం
...

తెరలు తెరలుగా వీస్తున్న గాలి మొక్కలను విర బూచిన పూల పరిమళాన్ని సున్నితంగా మోసుకు వస్తున్నది. పాలసముద్రంలా పరుచుకున్న పండు వెన్నెల కొమ్మలపై, రెమ్మలపై పడి మనోహరంగా ప్రతిఫలిస్తున్నది.

కాని,

సునందకు అదేమీ అనుభవం కావడంలేదు.

అచేతనురాలిని చేసివేసింది. ఆ వేదన అనుభవించటం ఆమెకు దుర్భరమవుతున్నది.

అది జరిగి పదిహేను రోజులు కావస్తున్నది.

ఆనాడు యధాప్రకారం డ్యూటీలోకి రాబోయిన సునంద తన ఇంటి గుమ్మంలో ఎదురైన వ్యక్తిని చూసి నవ్వుతూ పలుకరించబోయి అతడి వాలకం చూసి "లోపలకు రండి" అన్నది. దడదడ కొట్టు...

ఎదురుగా కనిపించిన కుర్చీలో కుప్పలా కూలిపోయాడు. ఒక్క క్షణం తరువాత అతను కుమిలి కుమిలి ఏడువసాగాడు. సునంద గుండెలు బేజారయిపోయినాయి. భయపడిన విపరీత పరిణామం ఎదురైందన్నమాట? కాని గత రెండు సంవత్సరాలుగా ఆమె గడిపిన జీవితం బాధలను, దుర్వార్తలను చిత్తస్థైర్యంతో ఎదురుకోగల ధైర్యాన్ని ఇచ్చింది. అందుచేత అతనికన్నా ముందే సంబాళించుకుని "ఏమయింది రాజారావుగారూ ?" అన్నది గాద్గదికతను సాధ్యమైనంతవరకూ అదుపులో ఉంచుకుని.

రాజారావు కుమిలి కుమిలి రోదించాడు. తానేం చేస్తున్నదీ తనకే తెలియని ఆ స్థితిలో సునంద రెండు చేతులూ పట్టుకుని అందులో తలదాచుకుని రోదించాడు. అతని దుఃఖోపశమనానికి మార్గం లేదు. కాని తన ధర్మం తట్టి లేపగా "మరీ అలా చిన్నపిల్లాడిలా బేజారయిపోతారేం ? ఏమిటో చెప్పండి ?" అన్నది. అన్నదే గాని ఆమెకూ ఆ వార్తను వినగలనన్న ధైర్యం లేదు. చిత్తస్థైర్యం ఎందుకూ కొరగాకుండా పోయే స్థితి అది. అయినా ఆ మాట అతని నోటివెంట వినితీరాలి. అలా కాకుండా, తాను చెప్పగల ఉపశమనపు మాటలు ఏమీ లేవు. తాను అనుకుంటున్నది కాకపోవచ్చును కూడా.

రాజారావు వొణుకుతూన్న చేతులతో జేబులో నుంచి ఓ కవరు తీసి ఆమె చేతిలో ఉంచాడు. మరుక్షణాన ముఖాన్ని దాచుకుని బావురుమన్నాడు. సునంద గుండె దిటవు చేసుకుని ఆ కవరు తెరిచింది. అది ఒక టెలిగ్రాం. అందులో—

'సుందరం పోయాడు. వెంటనే రా' అని ఉన్నది.

ఆ సంగతి జ్ఞాపకం రాగానే ఆ క్షణాన ఎంత వొణికిపోయిందో అంతకు మించి గజగజ లాడిపోయింది సునంద.

ఆ దారుణమైన సంఘటన జరిగి పదిహేను రోజులు కావస్తున్నది. ఇంతవరకూ ఆవార్త తనకూ, రాజారావుకూ, ఫస్ట్ సర్జన్ ఫెర్నాండెల్‌కూ తప్ప మరొకరికి తెలియదు—తెలియకూడదనే నిబంధన ఉన్నది గనుక. ముఖ్యంగా 'ఆమె' కు తెలియదు; తెలియరాదు.

ఒక రహస్యం, అది తెలుసుకోవలసిన అవసరమూ, హక్కూ, ఉన్నవారి నుంచి దాచటంకన్నా మనసును వేధించే సమస్యలు తక్కువగా ఉంటాయి. నవమాసాలు మోసి, కని, పెంచిన మాతృమూర్తికి ఆమె ప్రాణాధికంగా ప్రేమించే కుమారుడు మరణించాడన్న వార్త ఎంతటి బలీయమైన అఘాతం అవుతుంది ? అందుకు తోడుగా ఆ వార్త ఆమె వినటానికి వీలులేని పాపిష్టి పరిస్థితి ఏర్పడితే ఆ రహస్యం తెలిసినవారు పడే సంక్షోభానికి అంతు ఉండదు. విధ్యుక్తధర్మానికి సరిహద్దులు నిర్ణయించగల ఆ సన్నివేశంలో తానూ ఒక పాత్ర ఇప్పుడు.

అది—ఆమె—అతను ......

ఆమె జ్ఞాపకం తెచ్చుకోకుండా ఉండలేకపోయింది.

మమత

ఆమె పేరు పార్వతమ్మ.

నెల రోజుల క్రిందట ఆ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరింది. వారిది విజయవాడ. ఆమె ముత్తయిదువ. వయస్సు యాభై దాటకపోయినా ఆమె గుండె బలహీనమై పోయింది. అందుకు తోడుగా గర్భకోశంలో ఏదో వ్రణం సంభవించింది. ఆమెను చూసిన మొదటి క్షణాన సునందకు ఏ రకమయిన అనుభూతీ కలుగలేదు. ఆమె మాత్రం ఆప్యాయంగా "నీ పేరేమిటమ్మా ?" అన్నది.

సునంద చెప్పింది.

"బంగారపు బొమ్మలాగున్నావు. మీది ఈ ఊరేనా ?"

"కాకినాడ" అన్నది సునంద.

"అలాగా ?" అని ఆమె వంక పరీక్షగా చూసి "ఏం వర్ణం ?" అన్నది.

సునందకు ఆ ప్రశ్న అంత క్రితం వరకూ జవాబివ్వదగినదిగా కనపడలేదు. కాని ఆమెయందు తన భావాలు మారటం అప్పటికే ప్రారంభమైందో ఏమో "సమాధానం" చెప్పింది నిర్లిప్తంగా.

అదివరకు ఆమె నడుము కొలత ఇరవై ఆరు అంగుళాలు. ఏడుగజాల చీరె చాలేదికాదని ఫిర్యాదుచేస్తూండేది. దరిమిలాను ఆమె నడుముకొలత ముప్ఫై ఏడంగుళాలు. ఐనా నాలుగు గజాల చీరె పెద్దదైపోయిందని పేచీ పెడుతున్నది. దీని భావమేమి తిరుమలేశ?

జవాబు: అదివరకు సినిమాల్లో వేసేదికాదు. ఇప్పుడు స్టారు ఐపోయింది.

(ఎం. సుజాత)

"ఎవరమ్మాయివి ?" అన్నదామె ఆసక్తిగా.

"వి. రామనాథంగారని—వారి అమ్మాయిని."

"రామనాథంగారంటే—మునిసిపల్ కచేరీలో ఉండేవారు ఆయనేనా ?"

"వూం."

ఆమె వదనం సంభ్రమంతో వెలిగిపోయింది. "అయితే నువ్వు .... సావిత్రి కూతురువి కాదు గదా ?" అన్నది

"మా అమ్మ పేరు సావిత్రే" అన్నది సునంద తండ్రి చెప్పినది గుర్తు ఉన్నది గనుక.

"హాసి నీ ఇల్లు బంగారంగాను ! ఇలా దగ్గరకు రా" అని ఆమె సునందను దగ్గరకు తీసుకుని "ఎన్నాళ్ళకు చూశానే నిన్ను ?" అన్నది ఆర్ద్ర నయనాలతో, హృదయంతో.

సునందకు ఆమె వాత్సల్యంలో, మాటలలో ఏదో కొత్తదనం గోచరించింది. అది ఆమె ఏనాడూ పొందిఉండలేదు అంతవరకూ. ఆ అనుభూతి ఆమెలో కొత్త ఊహలను కలిగించి, ఆలోచనా రంగంలో కొత్త ద్వారాలను తెరిచింది. ఆమె హృదయం వూగిపోయి మంత్రముగ్ధురాలై పోయింది.

పార్వతమ్మగారు సునందను గుండెలకు హత్తుకున్నది. కన్నీటి ధారలతో ఆశీర్వదించింది. ఆవేశంతో పూడుకుపోయిన ఆమె కంఠం ఎంతసేపటికో గాని విడివడలేదు. విడివడిన తరువాత తనలో తాను అనుకుంటున్నట్లు "ఎన్నాళ్ల కెన్నాళ్లకి ?" అన్నది. సునంద ఏమీ ప్రశ్నించలేకపోయింది. ఆమెకీ సంఘటన ఆనందాన్నే ఇచ్చింది.

పార్వతమ్మగారు మెల్లిగా తన శరీరాన్ని, మనసును కూడదీసుకుని సునంద ఒళ్ళు వాత్సల్యంతో నిమురుతూ "సావిత్రీ నేనూ ఒక్కటే ప్రాణంగా ఉండేవాళ్ళం. ఆ రోజులే వేరనుకో. మీ తాతగారు, మా నాన్నగారు వియ్యంకుల వరసవాళ్ళు. పైగా మాది పల్లెటూరు—ఇంటిపక్కనే ఇల్లు. అందుచేత ఎవరింట్లో ఏది జరిగినా ఉమ్మడిగానే నిర్వహించేవారు. అంతేనా ? మీ అమ్మ పెళ్లికి మా ఇంట్లో నెలరోజులపాటు ఏంపని చేసుకున్నాం కాదు. అహర్నిశలూ పప్పులు దంచడం ఏమిటి అప్పడాలు, ఒడియాలు పెట్టడం ఏమిటి—అంతా కథల్లో చెప్పినట్లు ఆకాశమంత పందిరి వేసి భూదేవి అంత అరుగు వేసినట్లు చేశారు మీ అమ్మమ్మా, మా అమ్మానూ. అప్పటికి నాకూ, సావిత్రికి పది ఏళ్లు. గ్రామం అని చెప్పానుగా ? అందరి ఆడపిల్లలమూ వో జట్టుగా ఉండేవాళ్ళం. ఆ పెళ్లి పనులు ప్రారంభం అయేసరికి మిగతావారంతా ఒక జట్టూ, నేనూ సావిత్రీ ఒక జట్టూ కావలసి వొచ్చింది. వాళ్లంతా ఒకటే వేళాకోళాలు. మునసబుగారమ్మాయి సుందరి అని ఉండేది. ఉత్తరాలుగాయి దాని కిప్పుడు ఇద్దరు మనవలుట—అది వాళ్ళ జట్టుకి నాయకురాలు. నేనొక్కర్తినీ ఎదురునిల్చి పోట్లాడేదాన్ని. అదంతా ఒక మధురమైన కాలం. ఆరోజు లిక రావు" అన్నది.

నిజమే ననిపించింది సునందకు.

ఆర్ద్రమైన నయనాలను చెంగుతో అద్దుకుని సునంద వోళ్లో చేతులు పెట్టి "దాని పెళ్ళయిన ఏడాదికి నా పెళ్లి అయింది. కాపరానికి వెళ్ళే నాటికి ఇద్దరికీ పధ్నాలుగేళ్లు. ఆనాడు నన్ను గొడ్డ చావిట్లోకి లాక్కుపోయింది. నాకు ఈనాటికీ ఆరూపం గుర్తు. మొహం అంతా దుఃఖంతో ఉబ్బిపోయి నల్లె అయిపోయింది. వెర్రిపిల్ల. నాకూ మనసంతా గుబులు గుబులుగానే అయిపోయినా కాస్త రాతిగుండెదాన్ని గనక పళ్ళ బిగువున దుఃఖాన్ని ఆపుకున్నాను. నన్ను కావలించుకుని వెక్కి వెక్కి ఏడ్చింది. నాకూ కన్నీళ్ళు వచ్చినా ఆపుకుని "వూరుకోవే" అన్నాను ఇంకా గుండె చెరువు చేసుకుంటుందని. అది "మళ్లీ కలుస్తాముటే పార్వతీ! అన్నది డెక్కులు పట్టిన గొంతుతో. వెర్రిపిల్ల

ఎంత నోదార్చినా ధైర్యం తెచ్చుకుంది కాదు. చివరికి ఏమనుకుందో సంభాళించుకుని ఒక్కసారి నా రెండు చేతులూ పుచ్చుకుంది. "మన స్నేహానికి తుది ఉండదుగా ? ఆ మాటే అక్షయం కావాలి. నాకు మాటివ్వు పార్వతి! నాకు కూతురు పుడితే అది నీ కోడలు. నీకు పుడితే అది నా కోడలు. ఈమాట హరిహరాదులు అడ్డమొచ్చినా తప్పరాదు" అన్నది. ఆ మాటతో నాకూ దుఃఖం ఆగలేదు. ఒకళ్ల నొకళ్లు కావలించుకుని ఎంతసేపు ఏడ్చామో ? చివరికి తనచేత చేయి వేయించుకుని ఒదల్లేక ఒదల్లేక ఒదిలి వెళ్లిపోయింది" అన్నదామె.

సునంద కన్నులు చెమర్చాయి.

తండ్రి మాటల్లోనూ, గోడనున్న ఫోటోలోనూ తప్ప తనకు కనిపించని తల్లి ఆనాడు కనిపించినట్లయింది సునందకి. తల వొంచుకుని ఆమె సరసనే ఎంతోసేపు కూర్చుండిపోయింది. కొంతసేపటికి తిరిగి పార్వతమ్మగారు అన్నది : "ఆ తరువాత ఎన్నో సంవత్సరాలు గడిచిపోయాయి. నాకు రాజా పుట్టేసరికి కూడా దానికి పిల్లలు కలుగలేదు. వాడు పుట్టాడని ఉత్తరం రాస్తే "ఏడాది తిరిగేసరికి నీకు కోడల్ని కంటాను చూసుకో" అంటూ ఉత్తరం రాసింది. పెద్ద పండక్కి కలుసుకున్నప్పుడు వాణ్ణి చూసి "ముమ్మూర్తులా నీ పోలికే! నీ నోటి దురుసుతనం ఒచ్చిందా వొళ్లు వాయగొట్టేస్తాను" అన్నది. ఆ తరువాత ఆమె కంఠం గాద్గదికమై పోయింది. "ఆ తరువాత రెండేళ్లకి కాబోలు అది నిన్ను కని పురిట్లోనే పోయిందని తెలిసి కృంగిపోయాను .... ఆనాటికీనాడు నిన్ను చూశాను" అన్నది.

సునందకు మాట పెగల్లేదు.

ఆనాటినుంచీ సునందకు ఆమె ఆప్తురాలై పోయింది. ఫెర్నాండేల్ పర్మిషన్ తీసుకుని తన డ్యూటీ వేళల్లో ఆమెను ప్రత్యేకంగా చూసే అవకాశం కల్పించుకొన్నది. తాను పూర్తిగా కన్ను తెరవకముందే పోయిన తల్లి ఆమెలో అగుపించి ఆశీర్వదిస్తున్నట్లు ఉండేది ఆమెకు. ఒకనాడు ఆమె మాటల మధ్యలో "మీ నాన్న అప్పట్లో నల్లగా పొట్టిగా ఉండేవారు. ఉమ అని మా వూరి కరణం గారు కూతురు. అది 'పొట్టి విగ్రహం ఎప్పుడొస్తుందే ?' అని వేళాకోళం చేస్తే వూహూ ఉడుక్కునేది. ఒకతడవ నాతో రహస్యంగా "మా నాన్నకి బుద్ధి లేదే! లేకపోతే ఆయనకి ప్రపంచంలో అంతకన్నా అందమైన అల్లుడు దొరకలేదా ?" అంటే నాకూ పెద్దగా వయస్సు లేదేమో —అనుభవం కూడా తక్కువాయిరి—తెల్లబోయాను దాని రాలుగాయితనానికి. అలాంటిపిల్ల పెణ్లర్థం తిరిగేసరికి "ఆయనెంత మంచివా రను కున్నావు ? నా కాలు కదపనివ్వటంలేదు" అని ఉత్తరం రాస్తే వాళ్ల నాన్నగారూ, అమ్మగారూ అది చూసి ఒకటే నవ్వులు. ఆ తరువాత ఆ ఉత్తరం వాళ్లూ చూశారని తెలిసి నాతో అడాయి వేసుకుంది. ఉత్త బోళామనిషి .... ఎర్రగా, సన్నగా ఉండేది. మా అన్నయ్య సువర్ణశలాక అని పేరు పెట్టాడు. చక్రాలంతలేసి కళ్లు. అచ్చు నీ కళ్లలాగానే. మొహం కూడా నీలాగానే కోల మొహం" అన్నది. ఆ తరువాత ఇంకా ఏం చెప్పేదో గాని ఆమె పెద్ద కొడుకు పాలూ, పళ్లూ తీసుకుని లోపలకు రావటంతో వెళ్లటానికి ఉద్యుక్తురా లయింది సునంద. అనాటివరకూ తనను అతనికి ఎరుక పరచని ఆమె సునందను వారించింది. "అలా పారిపోతావేమే పరాయిదానిలాగ ?" అని అతనివంక చూసి "మా సావిత్రి కూతురురా రాజా!" అన్నది.

"అలాగా ?" అన్నా డతను పళ్లూ పాలూ బల్లమీద పెడుతూ.

అదే మొదటిసారి సునంద అతడివంక చూడటం. అతను పూర్తిగా తల్లిపోలిక — కోటేుక కళ్లూ, తమాషా అయిన నోరూను. మిగతా అంతా 'దొరబాబు' వ్యవహారం. పచ్చటి ఒళ్లు. ఒక పర పురుషుడిని, అందులోనూ అందగాడైన యువకుణ్ణి చూస్తున్నానన్న ఆలోచన రాంగానే తొట్రుపాటు కలిగి "ఒస్తాను అత్తయ్యగారూ" అంటూ బయటికి ఒచ్చేసింది. వెనకనుంచి ఆమె నవ్వూ 'వెర్రి పిల్ల' అన్న మాట పరిమళభరితంగా వినవచ్చాయి.

ఆ తరువాత ఒకరోజు రాత్రి మందు తీసుకుని ఆ గదిలోకి వెళ్లింది సునంద. రాజారావు అక్కడ లేడు. టెంపరేచరు రికార్డుచేసి మందు తాగిస్తుండగా సన్నగా, పొట్టిగా ఉన్న ఒక యువకుడు లోపలకు వచ్చాడు. నీరు కావిపట్టిపోయిన చొక్కా తొడుక్కుని, అలాంటిదే పంట్లాం తొడుక్కున్నాడు. ఎవరో బైతు, తెలియక ఒచ్చాడనుకుని "ఎవరయ్యా ?" అనబోయే టంతలోనే పార్వతమ్మగారు మందు గ్లాసు నోటినుంచి దూరంచేసి "వచ్చావా నాయనా ? ఇలారా" అన్నది సంభ్రమంగా. సునంద ఆశ్చర్యపోయింది ఎవరా అని. పార్వతమ్మగారు ఆ యువకుడ్ని గుండెలకు అదుముకుని వొళ్లంతా తడుముతూ "ఎంత చిక్కిపోయావు నాయనా ? అవున్లే! అన్నంపెట్టే దిక్కయినా లేదు. రోగం ఒంక పెట్టుకుని నేనిక్కడ తగులడ్డాను" అని వాపోయింది.

"ఊరుకోవమ్మా వూరుకో" అన్నా డతను.

'ఆమె రెండో కొడుకన్నమాట' అనుకున్నది సునంద. ఎంత తేడా ఇద్దరికీ ? ఒకరు సంపూర్ణ ఆరోగ్యంతో 'రాజెవడి కొడుకన్న' ధీమా గలవారు. మరి వీరో ? లోతుకు పోయిన కళ్లు, శుష్కించి పోయిన శరీరం, సంస్కారహీనమైన అవతారం. ఎందుకని ?

ఆ యువకుడు అలా తల్లి కౌగిట్లో ఉండగానే, రాజారావు లోపలకు వచ్చాడు. వెంటనే తెచ్చిన ఫ్లాస్కూ, పళ్లూ బల్లమీద పెట్టి "దొరగారెప్పుడో దిగారే ?" అన్నాడు సోదరుణ్ణి చూసి నవ్వుతూ.


"ఈ బండికే వచ్చా నన్నయ్యా" అన్నా డతను.

"తిండి తిన్నావ్రటా ?" అన్నది తల్లి.

అతను నవ్వి "తింటానమ్మా" అని అక్కడే నిలబడిపోయిన సునందవంక చూశాడు.

సునంద ఏదో గ్రహించి చటుక్కున "ఒస్తానండీ!" అని బయటకు వచ్చేసింది.

అతను ఒక్కరోజుకన్నా ఎక్కువ ఉండలేదు. వెళ్లిపోయేవేళ "ఒళ్లు జాగ్రత్త నాయనా. కాఫీ



ZALAK
Godrej

హోటల్లో వెధవ తిళ్లు తినకు" అని పసిపిల్ల వాడికి చెప్పినట్లు చెబుతోంటే అతనూ, అన్న గారూ కూడా నవ్వుకున్నారు. అతనిని గురించి సునందకి ఏమీ తెలిసే అవకాశం లేకపోయింది. రాజారావు మంచి ఉద్యోగంలోనే ఉన్నాడని అతని వాలకమే చెబుతున్నది. పార్వతమ్మగారు కూడా ఏదో మాటల సందర్భంలో అన్నది కూడా. మరి రెండో అతను ? అతని ఆరోగ్యం కూడా అంతంత మాత్రంగానే కనబడుతున్నది. అతని ఉద్యోగం అలాంటిదా ? ఈ సందేహా లన్నింటికీ సమాధా నాలు పార్వతమ్మగారిని అడుగగల ధైర్యంలేకపోయింది.

అయినా సునందకు ఆ ఆలోచనలు వీడిపోలేదు. రెండు మూడు రోజుల తర్వాత ఒకనాడు ఆమె రాత్రివేళ ఏమీ తోచక అనుపత్రి కారిడార్‌లో నిల బడి ఉండగా రాజారావు వచ్చి పలకరించాడు. పార్వ తమ్మగారు అన్ని విషయాలూ మాట్లాడి తన రెండో కొడుకు సంగతి మాట్లాడక పోవటం తనలోని ఆసక్తిని మరింత రేకెత్తించినది. సునంద అతనిని ఆ విషయాలు అడగా లనుకున్నది. కాని సభ్యత ? పైగా పార్వతమ్మగారు చెప్పకపోవటానికి ఏదయినా బాధాకరమైన రహస్యం ఉన్నదేమో నన్న అనుమానం ఒకటి. అందుచేత అతను "హలో" అని పలుకరించినపుడు "నిద్ర రాలేదా ?" అన్నది.

"ఉహూఁ ! మీరు — నిద్రపోగూడదని కాబోలు" అన్నా డతను నవ్వుతూ.

"ఊఁ"

"ఇందాక ఒకసారి బయటకు వచ్చాను. ఏదో దీర్ఘంగా ఆలోచిస్తూ కనిపించారు. ఏదయినా కొత్తరకం కేసు తగిలిందా ?"

సునంద కించిత్ సిగ్గుపడింది. "అబ్బే" అన్నది.

"ఫరవాలేదు చెప్పండి! కనీసం కాలక్షేపం."

సునంద మాట్లాడలేదు.

"స్వవిషయమైతే వద్దులెండి."

"ఇది మరీ బావుంది .... ఉండండి స్టౌ వెలిగి స్తాను. టీ తాగుదాం" అన్నదామె గదిలోకి దారి తీస్తూ.

రాజారావు ఆమె వెనకే గుమ్మందాకా వచ్చి నిలబడి "కొంపదీసి .... మా తమ్ముడి సంగతి కాదుగదా ?" అన్నాడు.

సునంద తొట్రుపాటును అణచుకుని "అలా ఎందు కనుకున్నారు ?" అన్నది స్టౌ వెలిగిస్తూ.

"ఈ రెండు మూడు రోజులబట్టి మీ వాలకం చూస్తుంటే అలా అనిపించింది. మీ ప్రశ్న అది బుజావు చేసింది." —

"అలాగా పాపం ?"

"అవును. కాదని గుండెలమీద చేయి వేసుకుని చెప్పండి."

సునంద అతని మాటలకి నవ్వుకున్నది. టీ కలపటం అయిపోయాక ఒక కప్పు అతనికి యిచ్చి "మీకు అభ్యంతరం లేకపోతే ఆ కుర్చీ అలా కారి డార్‌లోకి లాక్కోండి. అక్కడే అడుగుదురుగాని మీ యక్షప్రశ్నలు" అన్నది.

"ఓకే."

మమత

టీ తాగటం ముగిశాక రాజారావు మొఖంలో నవ్వు చూసి "ఏమిటి నవ్వుతున్నారు ?" అన్నది సునంద.

"ఏంలేదు గానీండి .... సిగరెట్ కాల్చుకో వచ్చునా ?" అన్నా డతను.

"బూడిద అవతలికి దులిపితే."

"రక్షించారు" అని సిగరెట్ వెలిగించుకుని ఘాటుగా ఒక పీల్పు పీల్చి "ఇప్పుడు చెప్పండి. మీరు ఆలోచిస్తున్నది మావాడి సంగతి అవునా కాదా ?" అన్నాడు.

"ముందు మీ రెందుకు నవ్వుతున్నారో చెప్పండి" అన్నది సునంద.

"చెప్పాల్సిందే నంటారా ?"

"అన్నది అదే."

"అయితే వినండి .... ఆమధ్య ఏదో పుస్తకంలో చదివాను. ప్రియురాలి కెంపు.వన్నె చెక్కిళ్లల్లో. నవ్వినప్పుడు పడే సొట్టలో పడి మరణించటం కన్నా ప్రేమికుడికి ఆనందం లేదని."

ఒక ఆసామి : ఏమయ్యా, పోలీసు! అల్లా గోడమూకి ఒస్తు న్నారు; ఏమిటి విశేషం?

పోలీసు: ఏంచెయ్యమంటారు! ఇంటి యజమాని అద్దె కోసం గుమ్మంలో కూర్చున్నాడు.

కె. రంగారావు (మద్రాసు)

సునంద మొహం ఎర్రబడింది. "అదెందుకు?" అన్నది.

"ఏమో ? రాసిన కవికే తెలియాలి."

సునందకి అతని భావం అర్థంకాకపోలేదు. మాట మార్చడానికని "అత్తయ్యగారు నిద్రపోతున్నారా?" అన్నది.

"ఆ పప్పులేం ఉడకవు. మీరు ఆలోచిస్తున్న దేమిటో చెప్పండి."

సునంద ఉక్రోషంతో ఒక్క నిముషం ఆగి తరువాత మంద్రస్వరంలో "మీరు అనుకున్నది రైటే" అన్నది.

రాజారావు సిగరెట్ చివరి దమ్ము లాగి అవతలికి విసిరేశాడు.

"ఆయన .... ఏం చేస్తుంటారు ?"

"సినిమా హాల్లో టికెట్లిస్తాడు."

తెల్లబోయింది సునంద.

"అవును. వాడికి చదువు అంటలేదు. ఫోర్త్ ఫారం తప్పి ఇహ చదవనని మానేశాడు. ఇంట్లోనే ఆపనీ, ఈపనీ చేస్తుండేవాడు. చివరికి అలాగయితే గడవదని అందులో చేరాడు."

"మరి ఆయన ఆరోగ్యం ...."

"సినిమాహాల్లో ఉద్యోగం సునందగారూ ! రాత్రి ఇంటికి చేరేసరికి రెండూ, మూడూ అవు తుంది. తెల్లవారి ఎనిమిదింటికి లేచినా నిద్ర చాలదు. పైగా వేళపట్టున తిండి తినే బుద్ధి లేదు. మనిషి పాడయిపోయాడంటే పోడు మరి ?"

"పోనీ మానిపించేయక పోయారా ?"

"మరో దారి ?"

సునందకి జవాబు తోచలేదు..

"ఆయనంటే మీ అమ్మగారికి చాలా ప్రేమ."

"అవును."

సునంద ఏదో జ్ఞాపకం వచ్చి "మీరూ ఉద్యోగం చేస్తున్నారుకదా ? ఇన్నాళ్లు ఎలా ఉండ గలుగుతున్నారు ?" అన్నది.

"లీవు ఉంది. అదీగాక ఎవరూ దగ్గరుండక పోతే ఎలాగ ? నాన్న పెద్దవాడయి పోయాడు."

"ఆయన వచ్చినట్లు లేదు."

"బాగా వయసయిపోయింది. ఇక్కడికొస్తే అవస్థ పడతాడని నేనే రావద్దన్నాను."

"అలాగా ?"

రాజారావు ఒక్క క్షణం ఊరుకుని "నాకు నర్సులంటే ఒక రకమయిన తమాషా అభిప్రాయం ఉండేది. అహర్నిశలూ రోగులమధ్య ఉంటారేమో —మందుల వాసన్లోనూ, నర్సింగ్‌లోనూ మామూలు మమతలూ, అనురాగాలూ విస్మరిస్తా రనుకునే వాణ్ణి. మిమ్మల్ని చూశాక అది పొరపాటనిపిం చింది" అన్నాడు.

"నర్సులు మాత్రం మనుషులు కారా ?"

"కారుగా ?"

"మరి ఏమిటో ?"

"దేవతలు."

సునంద తన మందహాసం అతని కంట పడ కుండా తల దించుకున్నది.

"నర్సింగ్‌లో చేరాలని ఎందు కనిపించింది మీకు ? సేవ చేద్దామనా ?"

"అంతంత పెద్ద మాట లెందుకుగాని, నాలో అంతర్గతంగా డాక్టరు కావాలన్న కోరిక ఉండేదను కుంటాను. అది కుదరదని తెలిశాక నర్సు నయ్యాను."

"అదీ మాకు మంచిదే అయింది."

సునంద నునుసిగ్గుతో తల పక్కకు తిప్పు కుని "అబ్బా పన్నెం డయిందే ?" అన్నది చేతివాచీ చూసుకుని.

రాజారావు గ్రహించినట్లుగా లేచి "పోయి పడు కుంటాను. తెల్లారాక కనుపిస్తారుగా ?" అన్నాడు.

"ఎక్కడికీ పోనివ్వరుగా ?"

"ఎవరు ?"

"ఏమో ?"

నవ్వి "వస్తాను" అని చరచర వెళ్లిపోయా డతను.

రాజారావు వెళ్లిపోయిన దిక్కే చూస్తూ కూర్చుండిపోయింది సునంద. చంద్ర కిరణాలు మార్గం మారాయి. గాలి వీచడం మాని అప్పు డప్పుడు పన్నీటిజల్లులా ఒకటి, రెండు తరగలను పంపుతున్నది. ఆమెకు అప్రయత్నంగా చిరునవ్వు

మమత

వచ్చింది. రాజారావు — అందగాడే కాదు, గడసరి కూడాను. అదే మరో మొగాడైతే అతి తెలివి ఎక్కువగా మాట్లాడి తన వేళాకోళానికి పాత్రుడయి ఉండేవాడు.

కుర్చీలో వెనక్కు వాలింది సునంద. ఆలోచనలు పార్వతమ్మగారి మీదకు పోసాగాయి. 'కలవాళ్లు' కాదు వాళ్లు. అయినా ఎంతటి ధీరోదాత్తత ? వయస్సు వెళ్లిపోతున్నా ఆమెలో ఎంతటి హుందాతనం ! జన్మసంస్కారమో, లేక పెరిగిన పరిస్థితుల ప్రభావమో అది మరి ? జీవితం యాంత్రికంగా, మనిషి మరగా తయారవుతున్న ఈ రోజుల్లో ఆమె కుటుంబం స్వభావసిద్ధంగా ఎంతో నిజంగా ఉండగలగడం అదృష్టమే.

తన ఆలోచనలు తెలివితక్కువే అని ఎవరయినా అంటే కాదని వాదించగల శక్తి సునందకు లేదు. ఆమె ఏం చూసింది ? బుద్ధెరిగిన నాటినుంచీ తండ్రి తనకు సర్వస్వమూ అయినాడు. చదువులో ప్రవేశించినప్పుడయినా తనకు తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని చూడగల అవకాశం లేకపోయింది. అంటీ అంటనట్లుగా ఉండే తన తండ్రి తత్వమే తనకూ వంటబట్టిందేమో ! నర్సింగ్‌లో చేరటం కూడా కాకతాళీయంగానే జరిగింది. వివాహ ప్రసక్తి రాకపోలేదు గాని తనకెందుకో దానియందు ఆసక్తి కలుగలేదు. అది అయిష్టత కాదు. నిర్లిప్తత. ఆ తరువాత ఇందులో చేరింది. అందుకు కోపగించుకుని తండ్రి విజయవాడలో ఉన్న తమ్ముడి కొడుకు దగ్గరికి వెళ్లిపోయాడు. రాజారావు అన్నట్లు ఈ బ్రతుకు ఒక రకంగా యాంత్రికమే. రోగులకు శుశ్రూష (అది ఆపేర పిలువదగినదే అయితే) చేసేవేళ తాము అనే మాటలూ, చేసే చేష్టలూ పూర్తిగా హృదయాంతరాళాలలో నుంచి వచ్చేవికావు. రోగులపై గల జాలి ఆవగింజంత ఉంటుందేమో అందులో ? ప్రతి క్షణమూ ఏ తెలివితక్కువ నర్సో చేసే తప్పు మూలంగా తాము చేస్తున్నది విధి అనీ, బాధ్యత అనీ తెలుపుతూనే ఉంటారు అధికారులు. కొన్ని వందల రోగులను పరామర్శించే నర్సులకు వారిపై మమత కలగటం అంటే హాస్యాస్పదమేమో ! ఇవన్నీ సునంద అభిప్రాయాలు.

కాని ఈనాడు తన పరిస్థితి అదికాదు. సునంద స్వార్థం కూడా ఒకటున్నదని తెలుసుకుంటున్నది. ఆ స్వార్థంతో ఎంతో మాధుర్యమూ మరెంతో ఆనందమూ ఉన్నాయనిపిస్తున్నది. కాని ఇది ఇదమిత్థమని తేలడంలేదు. తేలిననాడు ......

ఆ సందేహం కలుగగానేసునంద ఉలిక్కిపడింది. ఒక్క క్షణం ఆమె శరీరం జలదరించింది. అది భయమో ? ఆశ్చర్యమో ?

ఆ రాత్రి అలాగే గడిచిపోయింది. మరునాడు ఆసుపత్రికి వచ్చి కారిడార్‌లో నడుస్తూండగా తన గదిలోకి వెళుతూన్న ఫెర్నాండెజ్ ఎదురైనాడు. అతనూ యువకుడే. ఇరవై నాలుగు గంటలూ అతనికి ఆసుపత్రి తప్ప మరో ధ్యాస ఉండదు.

సదా హాసన్ముఖంతో రోగులను ఆకర్షిస్తాడతను. సునందను చూసి "వేళకాందే వొచ్చారే! రండి! లోపల కూర్చుందాం" అన్నాడు. సునంద అతని వెనకాలే అతని గదిలోకి వెళ్లింది. కూర్చున్నాక బల్లమీద ఉన్న టీ ఒక కప్పు ఆమె కిస్తూ "ఎలా ఉన్నది సిస్టర్ మీ బంధువులామె ?" అన్నాడతను.

"మీరు చూస్తూనే ఉన్నారుగా ?" అన్నదామె.

"అవును. చాలా కోలుకున్నది. త్వరలోనే త్వరలోనే ఆపరేషన్ చేసేయువచ్చు."

సునంద ఆ మాటతో కొంత ఆనందించింది. పార్వతమ్మగారి వ్యాధి అలాంటిది మరి. ఆమె టీ కప్పు బల్లమీద పెడుతుండగా గభాలున లోపలకు వచ్చిన మరో నర్సు "క్షమించాలి డాక్టర్! ఆ పదవ నెంబరు గదిలోని పేషెంట్ చాలా గాభరా పెట్టేస్తోంది" అన్నది.

ఫెర్నాండేల్ చివాల్న లేచి "పద!" అన్నాడు.

అతని వెనకే బయటికి వచ్చింది సునంద. పదో నెంబరు గది అంటే పార్వతమ్మగారు ఉండేది· సునంద అడుగులు కంగారుతో తడబడ్డాయి. ఆ గదిలోకి ప్రవేశిస్తుండగా లోపల్నుంచి ఏడుపు వినపడింది. ఫెర్నాండేల్ రాజారావును చూస్తూనే "ఏం జరిగింది మిస్టర్ ?" అన్నాడు.

రాజారావు ఖిన్నవదనంతో తలదాచుకొన్నాడు.

"నువ్వు చెప్పు సిస్టర్ ?" అన్నాడు చిరాకుగా ఫెర్నాండేల్.

ఆ రెండవ నర్సు రాజారావు వంకా, పార్వతమ్మగారి వంకా ఒక క్షణం చూసి "వారి రెండో అబ్బాయికి రక్తపు విరేచనాలు అవుతున్నట్లు ఉత్తరం వచ్చిందిట డాక్టర్" అన్నది.

ఫెర్నాండేల్ రాజారావు వంక కోపంగా చూసి "ఆ సంగతి ఆమెతో చెప్పారా ?" అన్నాడు.

రాజారావు సునంధ వంక చూశాడు. అతని ముఖంలోని దైన్యమూ బాధా గమనించిన సునంద "నేను సరిచేస్తానులే డాక్టర్" అన్నది.

ఫెర్నాండేల్ పార్వతమ్మగారి వంక తిరిగి "మీరేం బాధపడకండమ్మా. అన్ని విషయాలూ చూసుకునేందుకు మేము ఉన్నాం" అని, రాజారావుతో "ఇలా రండి" అన్నాడు బయటకు దారి తీస్తూ.

రాజారావు అతని వెనకే కారిడార్‌లోకి వచ్చాడు.

"ఇకముందయినా, ఆమె బ్రతకాలని ఉంటే బాధ కలిగించేదేమీ ఆమెకు చెప్పకండి. అది ముఖ్యం."

రాజారావు తల వూపాడు.

ఫెర్నాండేల్ సునందను పిలిచి "ఇహ ఇది నీ బాధ్యత. జాగ్రత్త" అన్నాడు.

"అలాగే డాక్టర్" అన్నది సునంద.

ఫెర్నాండేల్ చరచరా వెళ్లిపోయాడు. కొంత సేపు పోయాక సునంద "ఏమని వచ్చిందేమిటి ఉత్తరం ?" అన్నది.

డాక్టర్‌చేత తిన్న చివాట్ల ప్రభావం నుంచి మెల్లిగా కోలుకుంటున్న రాజారావు "సిస్టర్ చెప్పిందిగా ?" అన్నాడు.

"ఆ సంగతి పనివేళా ఆమె కెందుకు చెప్పారు ?"

"మరేం చెయ్యమంటారు ? ముసలావిడ రోజుకి అరవైసార్లయినా వాడి సంగతి అడుగుతుంది. చెప్పక చావనా మరి ? పైగా అందులో ఇంత ...." అన్నాడు రాజారావు.

"సరేలెండి. ఇహనయినా అలా చెయ్యకండి."

అలా అనేసి సునంద పార్వతమ్మగారి దగ్గరకు వచ్చింది. ఆమె సునందను చూడగానే బావురుమన్నది. సునంద మందలింపు ధోరణిలో "అలా బెంబేలుపడి పోకూడదు. డాక్టరుగారు ఏమనుకుంటారు. ?" అన్నది.

"వాది పాపిష్టి బ్రతుకమ్మా." అన్నదామె నిస్సత్తువగా వెనక్కి వాలిపోయి.

"అంత వెర్రిగా భయపడి పోతారేం ? బ్లడ్ మోషన్స్ ఎంతలో కడతాయి ?"

"నీకు తెలీదులే తల్లీ! వాడి గీత బాగుండకనే నాకీ మాయదారి రోగం సంప్రాప్తమైంది. ఆ మాయదారి ఉద్యోగం మానేసి వొచ్చెయ్యరా అంటే వాడు వినడు.

"ఫరవాలేదులెండి. డాక్టర్‌గారి నడిగి మంచి మందు పంపిస్తాను. అంతగా అయితే ఈయన ఒకసారి వెళ్లి చూసి వొస్తారు" అన్నది సునంద అప్పుడే లోపలకు వొచ్చిన రాజారావును చూస్తూ.

"వాడా ?" అన్నదామె నిస్పృహతో.

"ఏం ? .... ఏమండీ ? వెళ్లరూ ?" అన్నది సునంద.

రాజారావు నేలవంక చూస్తూ "ఎందుకు వెళ్లనూ వెళ్లమంటే ?" అన్నాడు.

సునందకి ఆమాట కాస్త చిరాకు కలిగించినా "ఇహ ఊరుకోండి. ఆయన వెళ్తారు" అన్నది పార్వతమ్మగారితో.

పార్వతమ్మగారు నిట్టూర్చి కళ్లు మూసుకున్నది. సునంద చేతిని తనమీద పెట్టుకుని రాస్తూ "వాడి గీత అలా చట్టుబండలయింది. చదువుకోరా నాయనా అని చిలక్కి చెప్పినట్లు చెబితే విన్నాడు కాదు. పైగా ఆయనకి అతి గారాబం. పెద్ద ఘటాలం ఉన్నంతవరకూ ఎలాగో బతుకుతాడు. ఆ తరువాత ?" అన్నది తనలో తాను అనుకుంటున్నట్లు.

"అలాంటిమాట లనకండి. మీరు నూరేళ్లూ ఉంటారు." అన్నది సునంద.

పార్వతమ్మగారు కళ్లు తెరచి, నవ్వి, సునంద చెక్కిళ్లు పుణికి "బతుకుతాన్లేవే పిల్లా! నిన్ను కోడంట్రికం పెట్టొద్దూ ?" అన్నది బోళాగా.

సునంద కేమనాలో తోచక ఒక్క క్షణం ఉక్కిరి బిక్కిరై రాజారావు వంక చూసింది. పెదవుల చివర వెలుగుతున్న చిరు దరహాసంతో అతను క్రీగంటి చూపులు చూస్తున్నాడు.

సునంద తల వంచేసుకుంది.

"ఆసి నీ సిగ్గు బంగారంగానూ! మగరాయుడల్లే ఉద్యోగం చేస్తుంటివి. నీకు సిగ్గేమిటే ?" అన్నది పార్వతమ్మగారు మనసారా నవ్వుతూ.

సునందకు ఇహ అక్కడ ఉండటం దుర్భరం అనిపించింది. మొహం చేతుల్లో దాచుకుని పారిపోయే బేలతనం ఆమెలో లేకపోవచ్చును. కాని ఒక యువకుడి ఎదుట తనను గురించిన ఇలాంటి ప్రసంగం వస్తే ఇహ అక్క ఉండడం ఎలాగోడ అర్థం కాలేదు. లేచి వెళ్లిపోవటానికి సభ్యత అడ్డు

మమత

వస్తున్నది. మెల్లిగా పార్వతమ్మగారి నుంచి విడివడి తొందర తెలియకుండా "మళ్లీ వస్తాను" అనేసి వడివడిగా బయటకు వచ్చేసింది.

బయటకు వచ్చాక ఆమె గుండెలు వేగంగా కొట్టుకోసాగాయి. ఆమెకు తెలియకుండానే, ఎక్కడి కయినా పోయి ఒంటరిగా కూర్చోవాలన్న ఆకాంక్ష ఆమెలో కలుగసాగింది. చీరెను సరిచేసుకుని కొన్ని అడుగులు వేసేసరికి ఫెర్నాండేల్ ఎదురై "ఆ కుర్రవా డేమయినా బాధపడ్డాడా ?" అన్నాడు.

సునంద "ఊఁ" అన్నది అయోమయంగా.

ఫెర్నాండేల్ "ఆ రాజారావు సంగతి ! .... నువ్వే మిటి ఇలా ఉన్నావు ?" అన్నాడు ఆశ్చర్యంగా.

సునందకు అప్పటికి కాస్త స్థిమితం కలిగింది మానసికంగా. "ఏంలేదు డాక్టర్" అన్నది.

"చూడు సిస్టర్ ! నువ్వు నర్సువి. నీకు డ్యూటీలో పొరపాటు రాకుండా చూసుకోవటం విధి. ఆ కుర్రవాడు కాస్త ఆవేశపరుడులా గున్నాడు. ఆమె టెంపరేచరూ, బ్లడ్ ప్రెషరూ ఎలాగో కంట్రోలయింది. అది తిరగబెడితే ?"

"మరి కాస్త శ్రద్ధ తీసుకుంటానులెండి."

"అంతేకాదు. ఇకనుంచీ ఆమెను సాధ్యమైనంత మవునంగా ఉంచాలి."

"అలాగే."

ఫెర్నాండేల్ వెళ్లిపోయాడు. సునంద ముందుకు కదిలింది. ఆసుపత్రి అంతా దాదాపు నిశ్శబ్దంగా ఉన్నది. వార్డుల్లోనించి నర్సుల కంఠాలు సన్నగా మెల్లగా వినిపిస్తున్నాయి. బైటనున్న పూల మొక్కలమీద, లాన్ మీద శీతకాలపు చిరు ఎండ అందంగా పరుచుకున్నది. చెదిరిన ముంగురులను సర్దుకుని కారిడార్ మలుపు తిరిగిన సునంద ఎదురైన రాజారావును చూసి ఆగి "హలో" అన్నది.

అతనూ ఆగి "క్షమించండి. మా అమ్మ ఉత్త పూర్వకాలపుది. ఆమె మాటలు .... " అన్నాడు ఆర్ద్రోక్తిగా.

సునందకు సన్నని నవ్వు రాగా అది పెదిమల సందున బిగించి "ఏమిటంటారు ?" అన్నది. ఆ క్షణాన ఆమెకు ఇందాక కలిగిన గాభరా గుర్తు రాలేదు. అతని ప్రశ్న తెప్పించిన నవ్వు ఆ తలంపును అణగదొక్కిందేమో ?

"ఏమీ అనుకోవద్దని" అన్నా డతను ప్రాధేయ పూర్వకంగా.

"అనుకునేందుకేం లేదు .... అది పోనీయండి గాని మీ తమ్ముడిగారి సంగతి ఏమాలోచించారు ?"

"అలా లాన్లోకి పదండి. చెబుతాను" అన్నా డతను.

సునంద 'ఏమిటో అంత విషయం' అనుకున్నది. కూర్చున్నాక, రాజారావు తనపై రాలిన పున్నాగ పువ్వును వేలితో తిప్పుతూ "వెళ్లమంటారా ?" అన్నాడు.

సునందకు చిత్రంగా తోచి "మరి ?" అన్నది.

"నాకు అభ్యంతరం లేదు. కాని అందువల్ల ప్రయోజనం ఉండదేమో ?"

"ఎందుకని ?"

"వాడు ఇంతకన్నా చెడిపోయేదేమీ ఉండదు,

నేను వెళ్లటం మూలాన మీకు మరింత శ్రమా నాకు కొంత డబ్బు వదలటమూ తప్ప మరేం జరుగదు."

"మరి ఆయన జబ్బు ?"

"అది నయమవుతుందని నాకేం నమ్మకం లేదు."

తెల్లబోయింది సునంద. రాజారావు ఉద్దేశ్యం ఆమెకు అర్థంకాలేదు. అది అంత గడ్డురోగం కాదే? కొన్నాళ్లపాటు సరైన తిండీ తిప్పలూ చూస్తే, మంచి మందు తింటే చాలు. ఎందుకి తను సందేహిస్తున్నాడు ?

"కడుపు చించుకుంటే కాళ్లమీద పడుతుంది. అయినా మీరు పరాయివారు కాదు గనక చెబుతున్నాను. వాడు నైతికంగా, పూర్తిగా దిగజారిపోయాడు. వాడు దర్శించని వెలయాలు కొంప లేదు. దానిమీద తెగ సిగరెట్లు కాలుస్తున్నాడు."

"మీ రవి మాన్పించండి."

"వాడేం పసిపిల్లవాడా ? కొట్టి చెప్పటానికి. అయినా ఆ ప్రయత్నం మేం చెయ్యలేదని మీరు ఎందు కనుకోవాలి ?"

సునంద జవాబు చెప్పలేకపోయింది.

"ఈ సంగతులన్నీ అమ్మకు తెలియవు. చెప్పేందుకు వీలూ లేదు. ఆవిడ మనసును ఎలాగైనా మీరే మరోవైపు మళ్లించాలి."

"అంతే చెయ్యాలి మరి ?" అన్నది సునంద గొణుక్కుంటున్నట్లు.

"మన ప్రయత్నం మనం చేద్దాం. డాక్టర్ గార్ని అడిగి మందు వ్రాయించండి. కొని పంపిస్తాను. ఆ తరువాత వాడి గీతా నా గీతా ఎలా ఉంటే అలా జరుగుతుంది ?"

"దానికేం ?"

రాజారావు లేచి "నేను అలా బజారువైపుకి వెళ్లొస్తాను." అన్నాడు.

"పదండి" అన్నది సునంద తానూ లేస్తూ.

క్వార్టర్సుకి చేరుకునేంతవరకూ సునందకి రాజారావు మాటలే రింగుమనసాగాయి. ఇదన్నమాట కథ. రాజారావు తల్లికీ ఈ విషయాలు తెలిసే ఉండాలి. ఆ మాతృహృదయం ఎంత క్షోభ పడిపోతుందో ? ఫెర్నాండేల్‌గారి నడిగి మంచి మందు పంపించాలి. తన పిచ్చి గాని, పంపించినా అతను పుచ్చుకోకపోతే ? ఒక్క క్షణం ఆమెకు రాజారావు స్వభావ మీమాంస కూడా కలిగింది. ఏ నిర్ణయానికి రాగల అవకాశంలేదు మరి.

సునందకు పార్వతమ్మగారి వేళాకోళం జ్ఞాపకం వొచ్చింది. గతరాత్రి తనకు సమస్య అయి 'స్వార్థం' యొక్క స్వరూపం అవగతమైనట్లయింది. తాను మరొకరి సాహచర్యం కోరుతున్నది. అంతర్గతంగా తనలో ఆ కోరికే లేకపోతే ఆమె మాటలకు అంతగా చలించి ఉండేది కాదేమో?

అంతేకాదు. సహచరుని విషయంలో కూడా తనకు తెలియకుండానే మనసు కొన్ని నిర్ణయాలు చేస్తున్నది. ఆ నిర్ణయాల పర్యవసానం ఏమయినా అందువలన తనకు ప్రస్తుతంలో కనబడుతున్న వెలితి తీరిపోవచ్చును. ఒక కొత్తరకం జీవితం తనకోసం ఆనంద ద్వారాలను తెరుస్తున్నది.

ఆ రాత్రి డ్యూటీకి రాగానే తోటి నర్సు కాత్యాయని సునందను పక్కకు పిలిచి రహస్యంగా "నే విన్నది నిజమేనా ?" అన్నది.

"ఏమిటి ?" అన్నది సునంద అమాయకంగా.

"జాణతనం చూపించకోయ్ !——.. మేరీ అంతా చెప్పిందిలే."

"దాని మొహం."

"ఎవరి మొహమయినా, నీది ఇక్క డుండాల్సిన మొహం కాదు సునందా."

"ఎందుకనో ?"

"నువ్వు ఆడదానివీ, ఇంకా ఆ మనసు చావని దానివీ గనక."

"అయితే ఆడనర్సులంతా వ్యక్తిత్వం చంపుకుంటున్నా రంటావా ?"

"అందరూ కాకపోవచ్చు. ఒప్పుకోవాలంటే అభిమానం గాని మనలో ఎందరికి ఈ జీవితంమీద గౌరవం, ప్రేమా ఉన్నాయి ? నర్సింగ్‌ని బ్రతుకు తెరువుగా చేసుకున్నందువలన కలిగిన దుష్ఫలితం అది. రోజులు గడిచేకొద్దీ మనం మరలయిపోతాం."

"ఫరవాలేదు. కొద్ది రోజుల్లో కథలు రాస్తావు."

"అదొక్కటే తక్కువ. పోనీగాని నిజం చెప్పు. ఏమయినా జరిగిందా ?"

"ఏమీ తేలడంలేదు కాత్యాయనీ ! అంతా అయోమయంగా కనబడుతోంది."

"ఇష్టంలేదా ?"

"అదీ తెలియదు. ఉన్నదని అనిపిస్తుంది. వెంటనే ఎందుకో గుండె ద్రవించిపోతుంది."

"అయితే నీకు ఇష్టమే నన్నమాట ?" అన్నది కాత్యాయని నవ్వి.

"ఎలా ?" అన్నది సునంద ఆశ్చర్యంగా.

"అంతేనోయ్ రాణీ ! కావాలనిపించినప్పుడే కంగారు కలుగుతుంది..... అయితే మాకు కొద్ది రోజుల్లో డిన్నర్ అన్నమాట. వొస్తా" అంటూ ఎవరో పిలువగా వెళ్లిపోయింది కాత్యాయని.

రామారావుకి చాలా మెడల్సు వచ్చాయ్. బాగా పరిగెత్తడని పేరున్నది. ఓసారి యింట్లో దొంగపడ్డాడు. అతను వాడి వెంటపడిగా వాడు పరిగెత్తాడు. కొంతసేపయ్యేసరికి రామారావు ఒక్కడేవచ్చాడు రొప్పుతూ. "అందుకోగలిగావా?" అనడిగారంతా. "అందుకోడమా! వెధవ పదిగజాలు వెనకపడ్డాడు తెలుసా!" అన్నాడు రామారావు గొప్పగా.

పి. జనార్దన్ (కడప)

సునంద మెల్లిగా పార్వతమ్మగారి గదిలోకి వెళ్లింది. ఆమె సునందను చూసి తన పక్కన కూర్చోమని కాసేపు ఏవేవో మాట్లాడింది. చివరికి "ఈ రాజాగాడు చిన్నాడికి ఉత్తరం రాయాలని సాయంకాలమనగా పోయాడు. ఇంతవరకూ లేడు" అన్నది.

సునంద ఆమె భావం గ్రహించి ఏమి మాట్లాడకుండా వూరుకున్నది.

"చిన్నాడిది గొప్ప బాధయిపోయిం దమ్మాయీ! ఏంచెయ్యాలో తోచడంలేదు."

"మీరు అలా దిగులు పడకండి. మేమంతా లేమూ ?" అన్నది సునంద.

పార్వతమ్మగారు గభాలున ఆమె చేతులు రెండూ పుచ్చుకుని దగ్గరగా లాక్కుని "ఏమన్నావే ? మళ్లీ అనూ ?" అన్నది.

సునందకు నాలిక కొరుక్కునే వ్యవధానం కూడా లేకుండా పోయింది. తల వొంచుకుని "ఒకసారి అంటే చాలదూ ?" అని.

"చాలునే రాణీ చాలును. ఆ మాటకోసమే ఇన్ని ప్రశ్నలూ వేశాను .... చూశావా ? ముసలిదాన్నయినా నీకన్నా నేనే తెలివైనదాన్ని. నీచేత నాక్కావలసిన ముక్క అనిపించాను.

సునంద ఆమె మాటలకి నవ్వుకున్నది.

"నవ్వు నవ్వు. ఎన్నాళ్లు నవ్వుతావో నేనూ చూస్తానుగా ? రేపొద్దున్న అత్తగారి నయ్యాక ......" అని ఆగి, సునంద ముఖాన్ని రెండు చేతుల్లోనూ పట్టుకుని "నా సావిత్రి కన్నీళ్లు పెట్టుకుంటే చూడగలనుటే ?" అన్నది ఆనందావేశంతో.

సునంద కరిగి ఆమెపై వాలిపోయింది.

ఆ తరువాత రెండు మూడు రోజులు గడిచాయి. ఆ రెండు మూడు రోజుల్లోనూ తన చిన్న కొడుకు విషయం కనీసం నాలుగు వందల సార్లయినా అడిగిఉంటుంది పార్వతమ్మగారు. సునందకి ఆమెమీద జాలి వేసింది. రాజారావుమీద కించిత్ కోపం వొచ్చింది కూడా. తల్లడిల్లిపోతున్న ఆ మాతృహృదయానికి ఎలాగ ఉపశమనం కలిగించటం అనే సమస్య ఆమెకు పరిష్కారసాధ్యం కాలేదు. పైగా రాజారావు ఎడల ఆమె కోపించుకున్నా అతని ప్రవర్తనలో అసాధారణమైనదేమీ కనిపించకపోవటం ఒకటి జరిగేది.

ఆ ఇద్దరికీ తల్లి అంటే విపరీతమైన ఆపేక్ష. అందులో విడ్డూరమైనదేమీ లేకపోవొచ్చును. కాని ఒక వయసు వొచ్చి, స్వశక్తిపై బ్రతుకుతున్నవాడు తల్లియెడల తనకు గల ప్రేమ ప్రకటించే పద్ధతి అలాగ ఉండదు. అనురాగానికి ఆయకట్టులు కట్టి జీవితంలోని మిగతా సన్నివేశాలలో వలెనే 'రిజర్వ్‌డ్‌నెస్' అనుసరించేవా రున్నారు. తల్లి సరసన కూర్చోవటం అనాగరికత.

అలాంటి వూహలు రాగానే సునందకు మరొక సందేహం కూడా కలిగేది. బద్ధానురాగులైన తల్లీబిడ్డల నడుమ కోడలుగా అడుగుపెట్టే వ్యక్తి పరి

స్థితి ఎలాగుంటుంది ? వారి అనురాగానికి భాగస్వామిని అవుతుంది. అంతేకాదు. ఒక మహా ప్రవాహాన్ని పాయలుగా చీల్చినట్లుగా, ఆ అనురాగాన్ని కూడా చీల్చవలసివొస్తుంది. దాని పరిణామాలలో ఒక మాధుర్యమూ, మరొక వేదనా రెండూ ఉంటాయేమో ? లేక సర్వ మానవత్వానికీ పూజనీయమయిన 'ప్రేమ' విశ్వరూపం ధరించి ఆమెకూ తన నీడను ఇస్తుందేమో ?

ఏమయినా సునంద ఆ జీవితాన్ని మనసారా కోరుకోసాగింది. రాజారావు కన్పించినప్పుడల్లా ఆమెకు శరీరంలో చిత్రమైన కంపన కలిగేది. ఆ కంపన ఎంత మధురంగా ఉండేదీ అంటే ఆమె నిరంతరమూ అది కలగాలని కోరుకోసాగింది. ఎల్లవేళలా అతని రూపం మనసులో నిలిచి మధుర భావనలను మోసులెత్తించసాగింది.

ఆనాడు ఆమె యథాప్రకారం పార్వతమ్మగారి దగ్గరకు వొచ్చింది. అధికంగా ఆమె మాట్లాడటం మంచిది కాదని డాక్టరు చెప్పినప్పటినుంచీ సునంద అందుకు తగిన జాగ్రత్త వహిస్తూనే వొచ్చింది. ఆనాడు పార్వతమ్మగారు సునందను చూసి చిరునవ్వు నవ్వి వూరుకుంది. ఆ చిరునవ్వులో మునుపటి కళా కాంతీ లేవు. సునంద కది అర్థంకాలేదు. రాజారావు కిటికీదగ్గర కూర్చుని బయటికి చూస్తున్నాడు. ఆ తల్లీ కొడుకు లిద్దరూ ఏదో విషయం మీద వాదులాడుకుని ఉండాలని గ్రహించిన సునంద ఏంచెయ్యాలో తోచక వూరుకున్నది. రెండు మూడు నిముషాలు గడిచాక పార్వతమ్మగారు ప్రస్తావన అంటూ లేకుండా "నా బాధ ఎవరికి తెలుస్తుంది ? అయినవాళ్ళు పట్టించుకోరు. కాని వాళ్ళకి తెలియదు" అన్నది.

"పట్టించుకుని ఏం చెయ్యాలంటావు ?" అన్నాడు రాజారావు ఆవేశాన్ని దిగమింగుతూ.

"నువ్వేంచేస్తావు నాయనా ? నువ్వేం చెయ్యలేవు. అంతా నా ఖర్మ."

"ఖర్మం కాదు. చాదస్తం."

"పోనీలే ! అయినా నాకు ఈ వైద్యం అక్కర్లేదు. ఇంటికొచ్చేస్తాను. తీసుకువెళ్ళు."

"అలాంటిదేం కుదరదు" అన్నాడు రాజారావు నిష్కర్షగా.

సునందకీ ఆ ధోరణి కాస్త విను గనిపించినా రాజారావు మాటల తీరు కూడా నచ్చక వూరుకున్నది. జీవితంలోని ప్రతి విలువకీ స్థానాలు మార్పిడి ఉంటుంది. అదే జరుగకపోతే బ్రతుకు కష్టమై అశాంతి ఏర్పడుతుంది. ఆ సంగతి అందరూ గ్రహించాలి. అందుకే కొంతసేపు తరవాత ఒంటరిగా రాజారావు కలిసినప్పుడు "నా మాట విని మీ తమ్ముడుగారిని పోయి తీసుకురండి" అన్నది.

"ఇహ నేను చెప్పేదేముంది ?" అన్నా డతను.

"ఏమీ చెప్పొద్దు. ఆపని చెయ్యండి. ఆవిడ ఆవేశం తగ్గించుకోవాలి. అందుకు ఇది ఒక్కటే మార్గం."

"అవును మరి ! అందరూ ఆ సంగతే చెబుతారు. ఒక్కరూ నా సంగతి ఆలోచించరు" అని రెండు చేతులూ జోడించి "క్షమించండి సునంద గారూ ! నే నిహ ఏమీ వినదల్చుకోలేదు." అంటూ చరచర వెళ్ళిపోయాడు రాజారావు.

సునంద అతని భావాన్ని అర్థం చేసుకుని ఖ్రమాన్నపడిపోయింది. అది నిజమేనా ? ఎంత కఠోరమైన సత్యం అది ? అది సహజమా ? అయితే ఎంత దారుణమైన సహజత్వం ? మంచి చెడుల మధ్య తేడా అంత సన్ననిదీ చిన్నదీనా ?

సునంద మనసు స్తబ్ధమై పోయింది. ఆలోచన అనేది మనిషి కెంత అవసరమో అంత అనవసరం కూడా మరి. ఆమెకు వొళ్ళంతా గలబరింత వొచ్చినట్లయింది. ఇంటికి పోయి నిస్సత్తువగా కూలబడిపోయింది. కొంతసేపటికి మెల్లిగా లేచి యాంత్రికంగా పనులు ముగించుకుని ఆసుపత్రికి బయలుదేరబోయిన సునంద ఎదురైన వ్యక్తిని చూసి నవ్వుతూ పలుకరించబోయి అతడి వాలకం చూసి "లోపలకు రండి" అన్నది దడదడ కొట్టుకుంటున్న గుండెలతో.

రాజారావు వొణుకుతున్న చేతులతో జేబులో నుంచి ఓ కవరు తీసి ఆమె చేతిలో ఉంచాడు. అది ఒక టెలిగ్రామ్. అందులో—

'సుందరం పోయాడు. వెంటనే రా' అని ఉన్నది.

* * *

ఆలోచనా తరంగాలు అక్కడితో ఆగిపోగా సునంద శరీరం ఒక్కసారి ఝల్లుమన్నది. ఈ వార్త ఆ వృద్ధురాలికి తెలియరాదని ఫెర్నాండేల్ ఆనతి. అవును మరి. అది తెలిసిన మరు క్షణానే ఆమె గుండె బద్దలవుతుంది. అందుకని . . . . .

సునంద గట్టిగా కళ్ళు మూసుకున్నది.

ఆ రాత్రి భారంగా, మగతగా గడిచిం దామెకు.

మర్నాడు మధ్యాహ్నం మూడు గంటలకు యథాప్రకారం ఆసుపత్రికని బయలుదేరింది సునంద. ఆకాశం మబ్బులు పట్టటాన వాతావరణం చల్లగా ఉన్నది. చల్లని చిరుగాలి కూడా వీస్తున్నది. వర్షం వొచ్చే సూచనలు అగుపడగానే సునంద మనసు అప్రయత్నంగా కొంత తేలిక పడింది. ఆసుపత్రికి వొచ్చినవారి తాలూకు పిల్లలు కాబోలు—ఇద్దరు ఆడపిల్లలు మెట్లమీద కూచుని రాబోయే వర్షాన్ని తలుచుకుంటూ ఆకాశంవంకా అక్కడ ఉన్న వివిధాలయిన మొక్కలవంకా చూస్తూ తమలో తామే మెల్లగా "వానా వానా వల్లప్పా" అని పాడుకుంటున్నారు. సునంద సన్నగా నవ్వుకున్నది. మధురమైన బాల్యస్మృతులు ఎదను కదిలిస్తుండగా మందగమనంతో పార్వతమ్మగారి గదికి వొచ్చింది. లోపలకు అడుగు పెడుతూనే పార్వతమ్మగారి ముఖంలోని గంభీరతను, కిటికీ వద్ద కూచుని బైటికి చూస్తున్న రాజారావునూ చూచి, మామూలు ప్రకారం ఏమీ అనకుండా, అక్కడ ఉన్న కుర్చీని మంచందగ్గరకు లాక్కుని కూర్చున్నది నిశ్శబ్దంగా, మౌనంగా.

కొద్ది క్షణాలు గడిచిన తరువాత "నాకొక సహాయం చేస్తావా అమ్మాయీ ?" అన్నది పార్వతమ్మగారు పొడిగా.

"చెప్పండి" అన్నది సునంద.

"మా వూరు పోదామనుకుంటున్నాను. రైలెక్కించు."

సునంద ఆ తల్లీ కొడుకు లెందుకో వాదులాడుకున్నారని తెలుసుకున్నది. అయినా ఆ సంగతి బైటపడటం ఇష్టంలేక "నామీద కోపం వొచ్చిందా ?" అన్నది లాలనగా.

"నువ్వు రైలెక్కిస్తావా లేదా ? ఆ సంగతి చెప్పు." అన్నదామె సూటిగా.

సునంద ఇక లాభంలేదని "చూడండి ! మీరు కూడా అలా పసిపిల్లల్లా మాట్లాడితే ఎలా.... అన్నీ మర్చిపోయి హాయిగా విశ్రాంతి తీసుకోండి" అన్నది.

"నన్నాయి నొక్కులు నొక్కకే పిల్లా ! ఆమాత్రం నాకూ తెలుసు."

"మరి ఎందుకంత తొందర ? రోగం పోనక్కర్లేదా ?"

"రోగం కాదు మిత్తువ ! ఇది నేను బతికుండగా పోదు."

సునంద రాజారావు వంక తిరిగి "అలా నిల్చుంటా రేమండీ ? పోయి డాక్టర్‌గార్ని పిలుచుకురండి" అన్నది కోపంగా.

రాజారావు తల్లివైపు తిరిగి కోపంగా "నువ్వు నోరుమూసుకుని పడుకొంటావా లేదా ?" అన్నాడు.

"ఎందుకు మూసుకోవాలిరా ? నువ్వేం పస్తు పోషిస్తున్నావా ?" అన్నది రెచ్చిపోయి.

"నేనే పోషిస్తున్నాను."

"ఛ ! ఏమిటండీ ఆ మాటలు ?" అన్నది సునంద.

"లేకపోతే ఏమిటండీ ? ఇరవైనాలుగు గంటలూ ఆ వెధవ మీద తప్ప మరేమీ లేదాయె" చిరాగ్గా అన్నాడు రాజారావు.

'వెధవ గనక వాడి బ్రతుకలా తెల్లవారింది."

ఆ మాటతో పార్వతమ్మగారి ఆవేశం కట్టలు తెంచుకున్నది. లేచి మంచంమీద కూచుని తార స్థాయిలో "వాడి బ్రతుకెక్కడంరా ? నీలాగా సూటూ బూటూ లేకపోతే సరా ? మనసు బంగారం. ఛీ ! నీలాంటివాడు .... " అన్నది.

"అందుకే .... " అన్నాడు రాజారావు రెచ్చిపోయి.

"ఏరా ? వాడికేం ?"

"ఏమా ? .... చచ్చి స్వర్గాన ఉన్నాడు." అన్నాడు రాజారావు పట్టరాని ఆవేశంతో.

పార్వతమ్మగారి శరీరం ఆ మాటతో విద్యుద్ఘాతం తగిలినదానిలా గజగజ వొణికిపోయింది. ఆ వెంటనే రాజారావు "కావాలంటే సునంద నడుగు" అన్నమాటతో ఆ వార్త నిజమేనని రుజువైపోయింది. కళ్ళు పెద్దవైపోయి, భయంకరమైన వెర్రికేకొకటి పెట్టి విరుచుకు పడిపోయింది.

సునంద !

తన కన్నుల ఎదుట కొద్ది క్షణాల వ్యవధిలో జరిగిపోయిన ఈ విపత్తు ఆమెను స్తంభితురాల్ని చేసి వేసింది. సర్వేంద్రియాలూ చైతన్యాన్ని కోలుపోగా ఆమెకు సర్వమూ అంధకారమయమే అయిపోయింది.

పార్వతమ్మగారి కేక వినిపించి ఆదరా బాదరా పరుగెత్తుకొచ్చిన ఫెర్నాండేల్ ఆమె విరుచుకు పడిపోవటం కళ్ళారా చూసి వెంట వచ్చినవారి సాయంతో ఆమెను స్పెషల్‌రూమ్‌కు తీసుకు వెళ్ళిపోయాడు. ఏం జరిగిందో అంతుపట్టక గుమ్మం దగ్గిర నిలబడి పోయిన పక్క గదుల రోగుల తాలూకు బంధువర్గం శిలాప్రతిమలా కూచుండి పోయిన సునందనూ, గదిలో ఓ మూలగా కుళ్ళి

మమత

కుళ్లి ఏడుస్తూ కూలబడిపోయిన రాజారావునూ చూసి, వూహాగానాలు చేస్తూ తప్పుకోసాగారు. ొద్ది నిముషాలకి సునంద తిరిగి చైతన్యంతురాలైంది. ఉస్సురుమని కుర్చీలో వెనక్కు లిపోయింది. శరీరమంతా చెమట పట్టేసింది. తరువాత కొద్ది క్షణాలకు ఎవరో తట్టినట్లయి ెల్లిగా కళ్లు తెరిచిందామె.

"పద సునందా ?" అన్నది మేరీ.

సునందకు ఆమె ఏమంటోందో అర్థంకాలేదు. ఆ సంగతి అనటానికి పెదిమెలు విడలేదు.

"లే పోదాం" అన్నది మేరీ తిరిగి.

సునంద కళ్ళు నీటితో నిండిపోయాయి. మనసు ఎరువెక్కిపోతుంటే మేరీని కౌగలించుకుని, వెక్కి వెక్కి ఏడ్చింది. మేరీ వాత్సల్యంగా ఆమెను నిమురుతూ "వూరుకో! వెర్రిపిల్లా" అన్నది.

సునంద మేరీ ఆసరాతోలేచి నిలువబడింది. ఆ సమయంలో ఆమె మనసులో క్రోధాలూ, రోషాలూ, ద్వేషాలూ ఏమీలేవు. ఉన్నది ఒకే ఒక అనుభూతి. అది దిగంతాలకు విస్తరించుకుని భయంకరమైన సన్నివేశాలలో అందరినీ ఆదుకునే ఏకైక శక్తి.

అది నిష్పృహ, స్తబ్ధత.

ఈ పరిసరాలు, ఈ లోకం ఇవేమీ ఆమెకు అవసరమనిపించలేదు. అన్నింటికీ దూరంగా ఎక్కడికో పోవాలి. తన కిప్పుడు కావలసింది ఏకాంతం.

సునంద ముందుకు అడుగు వేయబోయి, గదిలో మూలగా నిలుచునివున్న రాజారావును చూసి, ఆగిపోయింది. అతని ముఖం ఉబ్బిపోయి ఉన్నది. చెంపలు కన్నీటితో తడిసిపోయాయి. తనవంక సునంద చూడగానే అతను తలదించుకున్నాడు.

సునంద ఒక్కక్షణం ఏమీ మాట్లాడలేదు. ఆమెకు ఆక్షణాన అతనిమీద ఏలాంటి కోపమూ కలుగలేదు. అతనా క్షణాన చేసినది సహజమేనేమో ? ఏమో? ఏవిటి? సహజమే! ఈ లోకంలో అందరికీ కృతజ్ఞత కావాలి. అతనూ కావాలనుకున్నాడు. అందులో అతని తప్పేమున్నది?

సునంద తిరిగి అతనివంక చూసింది. ఈసారి అతను తలదించుకోలేదు. అతనిముఖంలో బాధ ఉన్నది. వేడికోలు ఉన్నది. పశ్చాత్తాపం ఉన్నది. సునందకు ఎందుకో చిరునవ్వువచ్చింది. అది దాచుకోలేదు. కొద్దిక్షణాలకి మేరీ భుజంమీది చేయి గట్టిగా నొక్కుతూ "వెళ్తున్నాను" అన్నది మెల్లిగా.

రాజారావుకు ఏమనాలో తోచలేదు. అతనికి కొంత ధైర్యం మాత్రం వచ్చింది. సునంద తనను అసహ్యించుకోలేదు. ఆ ధైర్యం శక్తినీయగా "మళ్ళీ వస్తారుగా?" అన్నాడు..

సునందకు మళ్ళీ ఇందాకటి నవ్వు వచ్చింది. అతని ముఖంలోకి సూటిగా చూసి, "ఇక రానుగా?" అన్నది ముందుకు కదులుతూ.

ఆ జవాబుకి రాజారావూ, మేరీ-ఇద్దరూ ఆశ్చర్యపోయారు. ఆ క్షణాన రాజారావుకు ఒక సత్యం తెలిసి వచ్చింది. ఆ సత్యం మేరీ కూడా తెలుసుకున్నది.

★

బంగారు పంజరం

35-వ పేజీ తరువాయి

మీరు స్వేచ్ఛగా మాట్లాడవచ్చు."

ఆ మసక వెల్తుర్లో వ్యక్తులు కన్పిస్తున్నా వారి ముఖాల్లో కనబడే మార్పులు మాత్రం అగుపించవు.

రాజారావుగారు కళ్ళుమూసుకుని చెప్పటం ప్రారంభించారు:

"మాది విజయనగరం దగ్గర స్వగ్రామం. భూములు, తోటలు అక్కడే ఉండేవి. పట్నం వెళ్లి చదువుకోవటం అంటే ఎంతో ఘనంగా అనుకునే రోజు లవి. నాన్నగారు నన్ను బి. ఎ. వరకు పట్నంలోనే చదివించారు. వేసవి సెలవులు; బి. ఏ. పూర్తయింది. ఇక పనేముంది ? తమ్ముడు, నేను నాన్నకు చేదోడు వాదోడుగా ఉండేవాళ్ళం. నాన్న మా ఇద్దర్నీ ఎంతో మెచ్చుకొనేవారు. బి. ఎ; ఇంటరు చదివిన కుర్రాళ్ళు వ్యవసాయపు పనులు, ఇంటి పనులు నిర్వర్తింపజేయటం—ఆయన కెంతో గర్వంగా ఉండేది.

"మాది పాతకాలపు ఇల్లు. చుట్టూ గదులు, మధ్యలో అంగణం ఉండేది. వీధి గుమ్మంలోంచి చూస్తే పెరట్లో బావి, అవతలి పెరటి గుమ్మం అగుపించేవి. నాన్న గ్రాడ్యుయేట్ కాకపోయినా, కనీసం ఇంటరూ కాదు—రాజుగారి సన్నిహితులతో స్నేహంవల్ల, ఆధునిక పద్ధతులు, అలవాట్లు వంటబట్టినై. అందుకే వారు స్వగ్రామం వదిలారు.

"అమ్మ చిన్నతనంలోనే పోయింది. ఆ ఊరంత ఇంట్లో మేం ముగ్గురం, చెల్లి తప్ప ఇంకెవరూ లేరు. పాత ఇల్లు కూడ. పెదనాన్న వేరుబోయాక భూముల విషయంలో ఇంకా వ్యాజ్యం జరుగుతూనే ఉంది. భూముల విభజన, తోటల పంపకం ఎలా ఉన్నా, నాన్నకు మాత్రం ఆ ఊళ్లో ఉండటం సుతరామూ ఇష్టంలేదు. అక్కడే పుట్టి పెరిగినట్లయితే బహుశః ఆ మమతానుబంధం త్రెంచుకోవటం అసాధ్యమయ్యేదేమో. కానీ నాన్న పెరగటమంతా విజయనగరంలోనే—వాళ్ల అమ్మమ్మగారింట్లో.

"ఇక ఈ ఇల్లు వదలాలి" అన్న ఆలోచన రాగానే, నేను, తమ్ముడు ఇల్లంతా గాలించటం మొదలుపెట్టాము. విజయనగరంలో కట్టించిన ఇంటికి బాగా ఉన్న సామాన్లు ఎత్తించాము. ఇక మిగిలినవన్నీ డొక్కువే, తాతలనాటివే. సామాన్ల కొట్టులో పెద్ద అటక ఉంది. దానిమీద బోలెడన్ని పనికిరాని సామానులు.

"ఒక పిల్లాడిని ఎక్కించి సామానంతా క్రింద పడేయించాము. ఈ కాలంలో ఎక్కడ చూచినా పుస్తకాలు, పేపర్లు ఉంటాయిగాని, ఆ కాలంలో చాల తక్కువ. అందులోను అటకమీద నుంచి క్రింద పడిన పాత చెక్క పెట్టెలోని పుస్తకాలు చూచి మరీ ఆశ్చర్యం వేసింది మాకు. ఏదో అద్భుతం జరగాలని, వింతలు కనుగొనాలని ఆ వయసులో సాధారణంగా అందరికీ ఉంటాయి. పుస్తకాలల్లో నోట్లుంటే ! లేక చిన్న కాగితంలో ఎంతో ధనం పూడ్చిన చోటు వ్రాసిఉంచితే .... లేక ఏదైన ప్రేమలేఖ అగుపించితే .... ఏదేదో ఊహిస్తూ ఆ పుస్తకాలను పరీక్షించాము. నోట్లు కాదు—చీ చిల్లి గవ్వ కూడా దొరకలేదు. పురాణ గ్రంథాలవి. ఇంతలో అడుగున చిన్న డైరీ లాంటిది కనబడింది. తమ్ముడు ఒక్క గెంతు గెంతాడు. డైరీ అయినా పరవాలేదు. ఎన్నో రహస్యాలుంటాయి.

"నిజమే మరి. అది డైరీ కాదు గానీ పద్దు పుస్తకం. గొలుసుకట్టులో వ్రాయబడి ఉంది. పుస్తకం తెరవగానే 'పగడాల రాజశేఖరరావుగారు' అని వ్రాసి ఉంది. పరీక్షగా రెండోమారు పుస్తకం త్రిప్పాను. ఏదో అనుమానం వేసింది.

"ఇద్దరం కలిసి నాన్నదగ్గరకెళ్లి ఆ పుస్తకం చూపించాము. నాన్న ముఖంలో కత్తి వాటుకు నెత్తురుచుక్క లేదు. ఎంతో దిగులుగా మావైపు చూచాడు. "తాతగారి పేరు కదూ" అన్నాడు తమ్ముడు. నాన్న ఔనన్నాడు. అంతే. ఆ పుస్తకాన్ని విపులంగా చదవాలని ఇద్దరం తోటలోకెళ్లాము. మా వెంట నాన్న వచ్చి, ఆ పుస్తకం ఇమ్మన్నారు. ఇద్దరం అయిష్టంగానే యిచ్చాము. కానీ నాన్న కొద్దిగా ఆలస్యంగా వచ్చాడు. ఆ రవ్వంత ఆలస్యం చేయడంవల్ల మా....నా జీవితంలో ఎన్నో మార్పు లొచ్చాయి.

ఒకసారి పారిస్ నగరంలో నాలుగురోడ్ల కూడలి దగ్గర, ఒక వనిత తన మోటార్ కారు ఎడమవైపుకు వెళ్లాలని చెయ్యి చూపబోయిందిట... వెంటనే ఒక దొంగ ఆమె చేతిగాజును దూసుకుని పారిపోయాడు. ఆనక ఆ ఒంటిచేతి గాజుతోనే ఆమె పార్టీకి వెళ్లింది. అదో ఫ్యాషనైపోయింది.

ఎస్. చిట్టిబాబు

"ఆఖరు పేజీలోని దస్తూరీ నాన్నది. సం. 1930 అని వేసుంది. అంటే నాకు పద్దెనిమిది సంవత్సరా లప్పుడు నాన్న వ్రాసిన పద్దన్నమాట. ఆ పుస్తకం పూర్తయిన నాల్గు సంవత్సరాల తర్వాత దాన్నీవేళ చూస్తున్నాము.

"నాన్న ఏదో చెప్పి తప్పించుకో జూచారు. కానీ అటువంటి కల్పనలను నమ్మేసే వయసు గాదది. ఇద్దరం పట్టుబట్టి చెప్పమన్నాము. నాన్నకు చెప్పక తప్పిందిగాదు.

"తాతగారు ఆరుగు రమ్మాయిలను, ఇద్ద రబ్బాయిలను కన్నాక పిచ్చాడై పోయారు ...." ఎవరికి వారు తలలెత్తి రాజారావుగారి వైపు చూస్తున్నారు. వారివారి ముఖాల్లో తేటతెల్లంగా అగుపిస్తున్న ఆశ్చర్య రేఖలు ఆ మసకవెల్తురుల్లో కూడ కన్పిస్తున్నాయి.

"నాన్నగారి మామగారు మహా జ్ఞాని. ఎంతటి కఠిన హృదయమో అంత నవనీతం కూడా. ఆ కాలంలో ఆసుపత్రులు గానీ, ఏవీ లేవు. ఒకవేళ ఉన్నా వాటిలో జేర్పించగల్గేంత ధైర్యం లేదు. అది గాక, వారు ఈ సంగతిని రహస్యంగా ఉంచాలను కున్నారు. నమ్మినబంటును, మధ్య వయస్కుని ముందుగా నెల్లూరవతల ఉన్న పల్లెకు పంపి, అన్ని ఏర్పాట్లు చేసి ఒక రాత్రికి రాత్రి తాతగారిని రహస్యంగా పంపించేశారు. లోకంలో కనుగప్పటం సులభంగానే జరిగింది. తాతగారు వైరాగ్యంతో దేశాలవెంట బోయాడని, ఒకవేళ సన్యాసుల్లో కలిసిపోయాడేమోనని, ఇలా చెప్పుకొచ్చాడు. ఆ నమ్మినబంటు అప్పుడప్పు డొస్తూ పోతుండేవాడట. అత నసలు కనిపించకపోతే ఏమయ్యాడని అమాకీ తీస్తారు మరి. అందుకే అతను పట్నంలో పనిచేస్తున్నట్లు అందరినీ నమ్మించారు.

"భార్య రెండేండ్ల వరకు ముత్తయిదువుగానే ఉండేదిట. ఆ తర్వాత ఆ సమస్య కూడ తీరిపోయింది. విషజ్వరంతో హఠాత్తుగా పోయిందట.

"తాతగారు వారి ఆస్తిని, నాన్నగారి ఆస్తిని ఎంతో నేర్పుగా చక్కబెడుతూ వచ్చారట. వయసు వచ్చి రాకముందే ఆడపిల్లల పెళ్ళిళ్ళు చేసి, మనవళ్ళ పెళ్లికూడ చేసేశారట.


"పెదనాన్నగారు బోళామనిషి. ఎప్పుడూ జీవితాన్ని హాయిగా ఏ బాధ్యతల్లేకుండ గడపాలని కోరికట. ఎంతసేపు, పొలాలు, పంటలు, పాడి, పణం, పప్పు, పరమాన్నం అంటూ ఉండటమే గాని మిగతా విషయాలు — ఇతర్లవి పట్టించుకునేవారు కాదట. స్వభావంలోనే మనిషి త్వరగా బైటపడే రకం. అందుకే వాళ్ల మామ ఈ రహస్యాన్ని మా నాన్నకే చెప్పాడట.


"అప్పటికి తాతయ్య బ్రతికే ఉన్నారు. నాన్నగారి మామయ్య చాల వృద్ధులైపోయారు. ఒకరోజు నాన్నను పిలిపించి వాళ్ల నాన్నగారి ఉనికిని తెలియజేసి నెలనెల ఫలానా అతనికి డబ్బు పంపమని చెప్పారట. ఆ తర్వాత ఇద్దరికీ ఆస్తిని పంచి పెట్టి, చెయ్యి కడుక్కున్నారు.

కొంత భూమి, కొంత తోట పెదనాన్నగారు తనకే చెందాలని వ్యాజ్యం మొదలెట్టారు. ఇంతలో మామయ్య మరణించటం — ఆ తగాదా అలాగే కొన్నేళ్ల వరకు నిల్చిపోయింది. నాన్నకీ భారంగా ఉందని ఆ తోటను, భూమినికూడ చెరిసగం చేశారట. దానికి చెందిన కాగితాలు సరిగా లేవని పెదనాన్న ...సరే .... అదంతా అనవసరం.

"తండ్రి జీవించి ఉన్నాడంటే ఏ కొడుక్కు చూడాలని ఉండదు ? వెంటనే బయలుదేరి వెళ్ళారట. ఏభై సంవత్సరాలకే పండు—ముసలివాడుగా ఉన్నారట. చిన్న చక్కని ఇంట్లో ఆయన, అతనికి సహాయం చేసే ఆయన ఉన్నారట. కొడుకని చెప్పినా తెలుసుకోలేని మనసది. కన్నతండ్రి ప్రేమ చవిచూడని హృదయం ఇది. ఆరాటం పట్టలేక నాన్నా అని పోతే ఛళ్ళున చెంప పగిలేలా కొట్టాడట .... పాపం ....

"నాన్న వచ్చేశాక ప్రతి నెల డబ్బు పంపేవారు. ఇంకో అతను కూడ వృద్ధుడే. అతనికి సంసార బాధ్యతల్లేవట. 1930లో తాతయ్య చనిపోతే నాన్న వెళ్లారట. అప్పు డతను, దాదాపు ముప్పై సంవత్సరాల నించి వారు పంపిన డబ్బును ఈ పద్దు పుస్తకంలో వ్రాస్తుండేవాడట. ఆ పుస్తకం





బంగారు పంజరం

నాన్నకిస్తూ 'బాబుగారూ! ఎన్నివేలు? చూడండి' అంటే నాన్న అంతా కూడివేసి, సంవత్సరం వేసి సంతకంచేసి నవ్వి 'నీ లెక్కలు సరిగానే ఉన్నా' యన్నారట.

"అతను తాతగారు చనిపోయిన పక్షం అయ్యాక చనిపోయాడు. నాన్న వెళ్ళి ఈ పుస్తకాల పెట్టె మాత్రం తెచ్చి ఆ పై అటకమీద పడేయించాడుట. ఈ పుస్తకాల్ని, చూస్తూ చూస్తూ కాల్చలేము; చింపలేము. ఇనుపచువ్వలు పట్టుకుని ఈ పుస్తకాలను చదివేవాడట తాతయ్య కాస్త తెలివి వచ్చినప్పుడు.

"ఇదంతా చెప్పి నాన్న మమ్మల్ని ఈ విషయం ఎవ్వరితోను అనొద్దని ఆజ్ఞాపించారు. తమ్ముడు 'తెలిస్తే ఏం' .... అన్నాడు.

"నాన్నకు కోపం వచ్చింది. "ఆ తెలివి లేకేనా మా మామయ్య అంత రహస్యంగా ఉంచింది! పిచ్చాడి కూతుళ్ళంటే ఎవరికి పెళ్ళవుతుంది? పిచ్చాడి కొడుకులంటే మాకు మాత్రం పిల్ల నెవ రిస్తారు? కొడుకుల సంగతి వేరుగానీ, పెళ్ళి కావల సిన ఆడపిల్లలు ఆరుగురుండగా మరి ప్రాణం విలవిల్లాడిపోదూ? అంతేకాదు. తాతయ్యకు దుర్వ్యసనా లుండేవి. పిచ్చిలో ఏమైనా చేస్తాడని భయం. బోలెడు సంతానం. ఆస్తి కాపాడకపోతే చాల కష్టం. తాతయ్య బ్రతికున్నట్లు వాళ్ళ వకీలుకు తెలుసట. ఏమైతే ఏం—ఏవిధంగాను నష్టపోలేదు మనం ...." అన్నాడు నాన్న.

"ఈ విషయం రహస్యంగా ఉంచి తనతో అది అంతమై పోవాలని కోరాడుట మామయ్య. కానీ విధి ఇలా నిర్ణయించింది. మా ఇద్దరికీ చెప్పవలసివచ్చింది. ఆ విషయం అక్కడి కక్కడ మాసిపోవాలి. ఆ పిచ్చి అక్కడే అంతం చేయాలి. తాతగారి చావుతో దాన్నికూడ దహించి వేయాలి. అంతేకాని దాన్ని గూర్చి ఇతరులతో చర్చించటం గాని, ఆలోచించటం కాని జరుగ కూడదని కట్టడి చేశారు.

"ఆ విషయం దాదాపుగా మర్చిపోయాను కూడ.

"ప్రకాశ్‌కు పెళ్ళి చేయవలసివచ్చింది. వసుధ ఉంది. వారిద్దరికీ పెళ్ళిచేయాలని ప్రతివారి మనస్సులోఉంది. నేమా దృఢసంకల్పం చేసుకున్నాను." రాజారావుగారు లేచి మంచువి అందర్నీ ఒక్కసారి చూచి పచార్లు చేస్తూ చెప్పటం ప్రారంభించారు.

"ఇంతలో ఒక చిన్న సంఘటన జరగాలని, మన జీవిత విధానా లీవిధంగా మారాలని ఉంది కాబోలు ....

ఒకరోజు సాయంత్రం, మన ఇంటిముందు నున్న తోటలో స్నేహితులం కలిశాము. ఇద్దరు ప్లీడర్లు, ఒక డాక్టరు, ఇద్దరు ప్రొఫెసర్లు, ఒక వ్యాపారి కూడాను. ఒక ప్రొఫెసర్ బెర్నార్డ్ షా వ్రాసిన 'సీజర్ అండ్ క్లియోపాత్ర' ను చేతబట్టు కొచ్చేశాడు. ఆ పుస్తకం అలా టీపాయ్ మీద ఉంచే శాడు. అది నేను చదవలేదు. పుస్తకాన్ని అలా ఉట్టినే తిరగేస్తున్నా. ఇంతలో మా సంభాషణ

పెళ్లిళ్లపైకి మళ్లింది. ప్రకాశ్ సంగతడిగారు. చెప్పాను వసుధ ఉందని. అలాగే ప్రతివారు వారి వారి పిల్లల కే మేనరికమో, ఏ దగ్గర సంబంధమో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. డాక్టరు మాత్రం తన పిల్లకు మేనరికం ఉన్నా దాన్ని చేసుకోబోటం లేదని చెప్పాడు. ఎందుకని ? అని అందరం అడిగాము. అలా దగ్గర సంబంధంవల్ల సంతానం మరీ బలహీనమవుతుందని, అది మంచిది కాదని, చిన్నతనంలోనే వెంట్రుక లూడిపోవటం తన భార్య వైపువారి కుందని, పరాయి సంబంధం చేసుకుంటే ఈ అవలక్షణమును దూరంచేసే మార్గం ఉందంటూ చెప్పాడు. మామూలుగా చూస్తాం టాము—తలిదండ్రుల జబ్బులు గాని, అవలక్షణాలు గాని పిల్లల పిల్లలకు వంశ పారంపర్యంగా రావటం.

ఒక ప్రొఫెసర్ అడిగాడు "ఈ సందర్భంలో ఇది సవ్యంగానే ఉంది. మరి మంచి లక్షణాలు, బుద్ధి గల కుటుంబాల్లో నుంచి వచ్చిన పిల్లలు దగ్గర సంబంధాలు జేసుకున్నా ఫరవాలేదు. వారు బుద్ధిమంతులు, వారి భార్యలుకూడ మంచి లక్షణాలు గలవారు కాబట్టి వారి బిడ్డలుకూడ మంచిని కూర్చుకుని పుడతారన్నమాట...."

"అని ఇజిప్షియన్స్ అనుకునేవారు. బహుశః సీజర్ అండ్ క్లియోపాత్ర చదివి అడుగుతున్నారులా ఉంది మీరు. ఆ రాజులు—అంటే ఫరోలు కొడుకుకు కూతుర్నిచ్చి పెళ్లి చేసేవారు. అలా చేస్తే రాజగుణాలు, లక్షణాలు పిల్లల్లోకూడ ఉన్నత స్థాయిలో ఉంటాయని. చెడు అవలక్షణాలు దగ్గర సంబంధాలవల్ల ఎలా కూడుతాయో అలాగే మంచివి కూడ కూడుతాయి. ఆ పద్ధతి వారికి మంచిదనిపించింది. తప్పులేదు. కానీ మన కది ఘోరాతి ఘోరమైన పాపం."

"కొడుకులకు కూతుర్ల నిచ్చి ఎలా చేస్తారు?" అని అడిగాము. దానికి డాక్టరు 'తమ రాజ లక్షణాలు, శౌఖ, కల్తీలేని స్వచ్ఛమైన ఇజిప్షియన్ రక్తం ఉండాలని వా రెంత ప్రాకులాడేవారో తెలుస్తుంది. వారికి కావలసిం దదే. తమలో తాము పెళ్లి చేసుకుంటే పుట్టిన బిడ్డలు సిస్సలైన రాజ బిడ్డలవి అలా చేసుకునేవారు. వారి నీతి, వారి మతం అలాంటివి మరి' అన్నారు.

"ఏవేవో విషయాలు మాట్లాడుకున్నాక అందరూ వెళ్లిపోయారు. కూర్చున్న స్థానం గంట వరకు వదల్లేక పోయాను. నా మార్గాన్నవరోధిస్తూ ఎవరో పెద్ద రాయి వేసినట్లయింది. నా హృదయంలో పెను తుఫాను రేగింది. ఏదో భయం వన్నావరించింది. అప్పుడు డాక్టరన్నమాటలన్నీ ఇనుపగొలుసులై నన్ను బంధించివేసినై. నా తలంపుల్లో ఆ మాటలకు తప్ప వేరేవాటికే స్థానం లేకపోయింది. నా మనో నిబ్బరం ఎటు బోయిందో కాని, నన్ను మాత్రం అత్యంత దుర్బల స్థితిలో వదిలేసి పోయింది. ఏదైన తెలియనంతవరకు బాగానే ఉంటుంది. దాని విషయం దీక్షగా ఆలోచించనంత వరకు మనస్సు స్థిమితంగా ఉంటుంది కానీ తెలిశాక. దాని ప్రభావం అతి దారుణంగా పనిచేస్తుంది. తలంచేకొలది మతి భ్రమించిపోయేది.

"నాలో నే నెంతో కుమిలిపోయాను. ఆ సంఘర్షణను తలంచుకోటాని కెంతో అయిష్టం నాకు. ఇలా ఉండగా రుక్మిణి నిర్మలను కోడలిగా జేసుకోవలసిందని పట్టుబట్టింది...... ఇలా జరిగింది".

రాజారావుగా రింకా అటూ ఇటూ తిరుగుతూనే ఉన్నారు. అంతా అయ్యాక కాస్త నిర్మలకు సమీపంగా నిల్చి అన్నారు "నిర్మలమ్మా—నాన్నగారు రుక్మిణితో 'మీకంతా తెలిసుండి నా బిడ్డను పిచ్చివానికి తీసుకున్నారు.' అని తూలనాడారట. కానీ భగవంతునికి తెలుసు.... ఈ విషయం ఎవ్వరికీ ఇంత వరకు తెలియదు. ఇవ్వాళ నా హృదయంలోని బడబాగ్నిని చల్లార్చే నిమిత్తం మీ కందరికి చెప్పాను .. నిన్ను అన్యాయం చేసి నా కొడుకుకు పెళ్లిచేసిన పాపం ఏదన్నా ఉంటే ఆ పాపమంతా నాదే. స్వార్థం కొద్దీ మౌనం దాల్చాను..... ఈ ధనం, ఈ భోగం నా బిడ్డలు, నా రక్తం అనుభవించాలన్న స్వార్థమే కాని, మరేం కాదు .... కానీ .... నిర్మలా .... ఒక్కటి మాత్రం నిజం. ప్రకాశ్ కిలా అవుతుందని ఎప్పుడూ అనుకోలేదు నేను .... నా చెల్లెలు త్వరగా ఆవేశపడుతుంది; కోపం ఎక్కువ. అన్నిట్లోను తొందరపాటు .... అలాంటి తల్లికి కూతురు వసుధ ఉద్రేకంలో, కోపంలో, అనాలోచితంగా ఏపనైనా చేయటంలో తల్లిని తీసిపెట్టిన పిల్ల విషయంలో కొంతవరకు జంకాను ...... నా అనుమానాల్ని నిరూపించినట్లుగా అలాంటి పని చేసింది ..... అందుకే ఇలా ప్రవర్తించాను. నీవు చిన్నదానివి .... నా కోడలివైనా నీ క్షమాపణ కోరుతున్నాను తల్లీ ..." అంటూ కుర్చీలో కూచుని ముఖం కప్పుకున్నారు.

రాజు : అప్పారావ్ సుబ్బారావ్ కి 30 రూపాయిలివ్వాలి. నెలకు 10 రూపాయి లిస్తానన్నాడు. మూణ్నెల్ల తర్వాత ఎవరి కెవరు ఎంత బాకీ?

మూర్తి : అప్పారావ్ సుబ్బారావ్ కి ముప్ఫై ఐదురూపాయిలు బాకీవుంటాడు. రాజు: —అదేం లెక్కరా? బాబూ! మూర్తి: అది అప్పులరావు లెక్కలే!

బుణశేఖరం (నంద్యాల)

ఇంతసేపు మౌనంగా వింటున్న నిర్మల తనను సంబోధించి మామగారు క్షమ నర్థిస్తుంటే ఓర్చుకోలేక వెక్కివెక్కి ఏడ్చింది. ఆమె జవాబు కోసం నిరీక్షిస్తున్నట్లుగా ఉన్నారంతా. బొంగురుపోయిన కంఠంలోంచి అస్పష్టంగా విన్పించినై నిర్మల మాటలు: "ఇదంతా—ఆ భగవంతుని లీల—మీ రలా బాధపడకండి—మిమ్మల్ని క్షమించగల్గే టంత శక్తి నాలో లేదు.. నాన్న అలా అన్నందుకు నా తరఫున మిమ్మల్ని క్షమాపణ కోరుతున్నాను."

రాజారావుగారు కోడలివైపు జాలి, కృతజ్ఞత మిళితమైన చూపులు సారించారు. డాక్టరు లేచి లైటు వేసింది. అంధకార మయమై, మార్గం కానరాని జీవితాలలో వెన్నెల కురిసినట్లుగా లైట్లు వెలిగాయి.

"డాక్టర్! మీరు చెప్పండి. నా ప్రవర్తనలో లోటుపాట్లు .... మానసిక దౌర్బల్యంతో నేను చెప్పకుండా ఉండటం సమర్థించదగ్గ విషయమేనా ? లేక ఈ విషయంలో నేను చేసినది గొప్ప నేరమా ?"

డాక్టర్ కొంత గంభీరంగా అన్నది. "ఎప్పుడూ ఇతరుల సుఖా న్నపేక్షిస్తూ ప్రవర్తించటానికి మనమేమైనా దేవతలమా ? సామాన్య మానవులం. సమస్త విధాలైన బలహీనతల్లో తన సుఖాన్ని, తనను గురించి ఆలోచించుకోవడం ఒకటి. అలా కానివాడు మానవాతీతుడే. ఆ సమయంలో మీ స్థానంలో ఉండే ఎవరైనా సరే అలాగే ప్రవర్తిస్తారు. కానీ మీరు ఆ రహస్యాన్ని ఈవేళ బైట పెట్టారు కాని, వారైతే అది కూడా చేసేవారు కారేమో. మానవుడు తన త్రుటికాలపు జీవితంలో తన సుఖం కోసం, తనవాటి కోసం ఎంతో ప్రాకులాడుతాడు. మీ ప్రవృత్తిలో వింత లేదు .... కానీ మీరు చేసిందల్లా సమర్థించలేను. ఒక్క తప్పటడుగు వేశారు. అబ్బాయి విషయం అనుమానం కలగ్గానే కనీసం నిర్మలకైనా ఈ విషయం చెప్పాల్సింది. అప్పుడైతే, ఇంత షాక్‌తో మనిషి కుమిలిపోయి, ఇంత తీసిపోయేది కాదు ...."

రాజారావుగారు కానన్నట్లు తల పంకించారు.

సావిత్రమ్మ మనస్సు ఆలోచించటానికే ఎదురు తిరుగుతోంది. తన భర్త పిచ్చి ఉన్న కుటుంబంలోంచి వచ్చినా—అతనిమీద ద్వేషం కల్గలే దామెకు. ముప్ఫైవీళ్ల దాంపత్యంలో ఆమె కెప్పుడూ మనఃక్లేశం కల్గలేదు. భర్తనుంచి స్త్రీ కోరుకునే ప్రేమ, వాత్సల్యం, జాలి, దయ—ఇవన్నీ ఆమెకు లభించాయి. ఇంతటి బంధాన్ని చులకనగా తలంచి తన్ను మోసగించా డనుకుని ఇప్పుడు బాధపడటం తెలివితక్కువ తనమే. ఆమె విపరీతాలోచనల్లోకి దారితీస్తున్న హృదయాన్ని గట్టిగా పట్టుకుంది.

మాలతికి తనపై తనకే కోపం, ద్వేషం, జుగుప్స కల్గాయి. తన కీ స్థితిలో ఒకవేళ, వేపకాయంత లేక ఇంకా కొద్దిగ 'అది' పట్టవచ్చునేమో ? ఆమె నిలువెల్లా కంపించిపోయింది. ఏదో బాధ—ఆలోచించనివ్వని ఉన్మత్తత ఆమె నావేశించింది .... కానీ క్షణంలో తెప్పరిల్లింది .... "భగవంతు డంతటి పక్షపాతా ? తన కప్పుడే అంగవైకల్యం కల్పించి ఒకటి లోటు చేశాడు ! ఇంతటితో తృప్తిపడక ఆ ఊబిలోకి కూడా పడదోస్తాడా ? .... లేదు .... లేదు ...."

నిర్మల హృదయంలో తుఫాను రేగింది. ఆమె కెందుకో అందరిమీద కోపం వచ్చింది. మామగార్ని క్షమించినట్లు పైకి అన్నా, ఆమె హృదయం


చురుకైన గృహిణులకు
టినోపాల్
మాత్రమే
దుస్తులను
మరింత తెల్లగా
చేస్తుందని తెలియును
Tinopal BVN

బంగారు పంజరం

తేలికపడిపోలేదు. మనస్ఫూర్తిగా క్షమించలేక పోయి నందుకు హృదయంలో కోపం రేగుతోంది. కాని వాన్ని అరికట్టలేక పోయింది. ఆమె ఇప్పు డకట్టు రాలు. న్యాయాన్యాయాలను పరీక్షించే స్థితిలో లేదు. ఆమెలో ఒక గుణం మూర్తీభవించింది. అది కోపంతో కూడిన అసహ్యం. తనలో ఈ భావన ఎందుకు శిఖరాల నందుకుంటుందో తనకే గోచరం కాలేదు. ఏదో నిర్లిప్తత, బాధ ఆమె నావ రించినై.

గాలివానానంతరం వచ్చే ప్రశాంతతలాటి ప్రశాంతత రాజారావుగారికి కల్గింది. మనసు కుదుటబడి, తేటబడింది. (సశేషం)

రాజకీయాలలో స్త్రీల పాత్ర

14-వ పేజీ తరువాయి

పరిపోదు. దేశంలో నలుమూలలా రాజకీయ చైతన్యం పెంపొందాలంటే, స్త్రీలు వివిధ సంఘాలలోనూ, వ్యవస్థలలోనూ, పక్షాలలోనూచేరి, ప్రాథమిక రాజకీయ శిక్షణను పొందాలి. ఇట్టి సంస్థలూ, పక్షాల ద్వారా ప్రభుత్వ పరిపాలనను ప్రజాభిప్రాయానికి అనుగుణంగాను, దేశపురోభివృద్ధికి తోడ్పడేటట్లుగాను మలుచుకోవాలి. అయితే, జాతీయ విచ్ఛిన్నానికి దారితీసే కులమత భేదాలు ప్రాతిపదికలుగాగల సంకుచిత సమూహాలకుమాత్రం స్త్రీలు అతీతులుగాఉండి, రాజకీయ పక్షాలలో చేరినా తెలివిగా ప్రవర్తించాలి. గృహాన్ని చక్కదిద్దే బాధ్యతను సహజంగా స్త్రీ ఎలా స్వీకరించిందో అలాగే దేశాన్ని చక్కదిద్దే బాధ్యతను కూడా వహించాలి. ఎన్నికల సమయంలో వివిధ రాజకీయపక్షాలు స్త్రీలను తమ వైపుకి తిప్పుకోవటానికి ప్రయత్నిస్తూ ఉంటాయి. ఆవిధంగా రాజకీయాలకు స్త్రీలు కీలుబొమ్మలు గాకుండా మెలకువతో ప్రవర్తించటం నేర్చుకోవాలి. అన్ని వర్గాల స్త్రీలు క్రమ క్రమంగా విద్య నభ్యసించి, రాజకీయ చైతన్యాన్ని, రాజకీయ శిక్షణనుపొంది తమ పౌరసత్వాన్ని సద్వినియోగం చేసుకుని తమ పౌర బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించగలిగిననాడు కానవ సభల్లో స్త్రీ కంఠానికి విలువ హెచ్చుతుంది.

సంఘంలో లోతుగా నాటుకున్న సనాతనాచారలను, సంకుచితాభిప్రాయాలనూ రూపుమాపి ప్రస్తుతం రాజకీయాలపట్ల స్త్రీ పురుషుల మనః ప్రవర్తనలో పరిణతి కలిగించగలిగినప్పుడే రాజకీయ సంస్కరణలకు ప్రయోజనం ఉంటుంది. కొత్త హక్కులకోసం, కొత్త పదవులకోసం స్త్రీలు పోరాటం సలిపేటందుకు ముందుగా తమలో లోతుగా పాతుకున్న అల్పత్వాన్నీ, మానసిక దౌర్బల్యాన్నీ వేళ్ళతో సహా పెకలించటానికి ప్రయత్నించినప్పుడే పరిపూర్ణ రాజకీయ చైతన్యం, తద్వారా పురోభివృద్ధి సంభవ మవుతుంది. ★

క్రమంతో ఇంతవరకూ మన ప్రభుత్వానికి ఏ చిక్కూ లేదు. ఇప్పుడిప్పుడే హైదరాబాదులో చిత్రనిర్మాణం ప్రారంభమైనది. ముందు ముందు ఆంధ్ర ప్రభుత్వానికి కమిటీలు వేసి విచారించే అవసరం కలుగవచ్చు.

ప్రశ్న :

కొత్త ఫిలిమ్‌లు ఎన్ని వచ్చినా ఒకే నటీనటుల జట్లు కనిపిస్తున్నాయి గాని, కొత్త ముఖాలు కనపడడంలేదు. ఈ లోటుకు కారణ మేమిటి ?

(ఎ) ప్రతిభావంతుల లోపమా ? (బి) నిర్మాతల ప్రోత్సాహం కొరతా ?

జవాబు :

ఆర్థికస్తోమత, ఇతర అనుకూలాలు ఉన్న నిర్మాతలను కొత్త ముఖాలను ప్రవేశపెట్టమంటే "పాత వాళ్ళు రామంటేగదా ? కొత్తవాళ్ళ విషయం ఆలోచించాలి. కొత్తవాళ్లను తీసుకొని, వారికి ప్రోత్సాహం కలిగించడానికి చిత్రనిర్మాణం చేస్తున్నది కళోద్ధారణకు కాదు బాబూ" అంటారు.

కొత్తగా వచ్చిన నిర్మాతలు వారి చిత్రాలకు ఆర్థిక సహాయం కావాలంటే ప్రముఖులైన పాత తారాగణం పాల్గొంటేనే లభిస్తుంది. కొత్తవాళ్లను పెడితే నష్టం వస్తుందన్న భయం చూపెడుతారు.

ఈ పరిస్థితుల్లో కొత్త మొహాలు వచ్చే అవకాశం లేదనే చెప్పాలి.

ప్రశ్న :

సినిమా కథ కూడా సాహిత్యంతో సమానమైనదే కదా. సాహిత్యదృష్ట్యా చూస్తే, తెలుగు సినిమాలలో వచ్చే కథలు ఎలా ఉంటున్నాయంటారు.? (కథా విధానం, సన్నివేశాలు, పరిసరాలు, చివరకు పాత్రలు ధరించే దుస్తులు స్వాభావికంగాను, వాస్తవికంగాను ఉంటున్నాయా అని.)

జవాబు :

సాహిత్యదృష్ట్యా అంటే, సినిమా కథల విశిష్టతను గురించి అడుగుతున్నారనుకుంటాను.

ఈనాడు సినిమా కథలో, జనరంజకం కలిగించడానికి, నవీన పోకడలు, పద్ధతులు, పాటల్లో, మాటల్లో, సంగీతంలో, నృత్యంలో చూస్తున్నారు. ప్రేక్షకులకు వినోదం కోసం వారికి గిలిగింతలు పెట్టి ఉద్రేకపరిచే కొత్త విధానాలెన్నో నిర్మాతలు ప్రవేశ పెడుతున్నారు. చూచిన ప్రేక్షకుడే పదిసార్లు చూడగోరేలాగ ఎన్నో రకాలు సృష్టించడానికి నిర్మాతలు విశ్వప్రయత్నం చేస్తున్నారు.

మామూలుగా సాహితీపరులు ఉత్తమ సంస్కారికై ప్రాకులాడేవారు కోరే—ధీరోదాత్త నాయకుడు, ఉత్తమమైన ఇతివృత్తము, వగైరా వగైరా లన్నీ పాత భావాలని, ప్రజలు హర్షించరని ఈ నూతనత్వం కోసం కృషి సాగిపోతున్నది. డబ్బిచ్చి చూచే ప్రజలు "ఇక చాలు" అనే దాకా ఈ ప్రజాసేవ జరుగుతూనే ఉంటుంది.

ప్రశ్న :

ఫిలిమ్ నిడివిని గురించి అప్పటికీ ఇప్పటికీ ఏకీభావం లేదు. ఏ ఫిలిమ్ అయినా గంటన్నర—రెండు గంటలు పడితే చాలదా ?

చలనచిత్ర సమస్యలు

16—వ పేజీ తరువాయి

(ఎ) ప్రేక్షకునికి తృప్తి నిచ్చేది, ఇన్ని గంటలు కూర్చున్నామనా, లేక కొద్దికాలంలోనే చిత్రం అతనిని తన్మయింపజేయ గల్గడమా ? (బి) నాటకాలకు సంబంధించినంతవరకు ప్రేక్షకులలో (Class, Mass) భేదం లేదు. మరి సినిమాలకు మాత్రం ఎందుకు రావాలి ?

జవాబు :

చిత్రాల నిడివిని నిర్ణయించేది ముఖ్యంగా ప్రేక్షకుల తీరుబడి. పాశ్చాత్యదేశంలో నిరుద్యోగ సమస్య తక్కువ. వారు వినోద కాలక్షేపానికి వినియోగించగల తీరుబడి తక్కువ. మన దేశంలో కూడా పెద్ద పెద్ద పట్టణాల్లో ఉద్యోగులు, పలుకుబడి గల పెద్దలు తక్కువ నిడివిగల చిత్రాలు కావాలంటున్నారు.

మన చిత్రాలు వాటి పెట్టుబడి గడించాలంటే ఏ కోటిమంది ప్రేక్షకులో చూడాలి. చూచినవారే పదేపదే చూచినప్పుడే చిత్రం ఆర్థికంగా విజయం పొందుతుంది. ఇంతమంది ప్రేక్షకులను ఆకర్షించాలంటే చిత్రంలో అన్ని అభిరుచులవారికీ ఆకర్షణ కలిగించాలి. నవరసాలు చొప్పించాలని ప్రయత్నం జరుగుతుంది. ఈ కారణంగా కూడా చిత్రాల నిడివి పెరుగుతుంది. ఇతర దేశాలలో చలనచిత్రాలు ఏదో ఒకరకం ప్రధానంగా తీసుకుని చిత్రం నిర్మిస్తారు.

(బి) 'క్లాసు', 'మాసు'అనే భేదంలేకుండా నాటకాలను చూచి ఆనందించే ప్రేక్షకు లున్నారు. కాని వారి సంఖ్య గమనించండి. తెలుగు దేశంలో ఎంతో విజయవంతంగా నడచిన నాటకం ఒక పట్టణంలో పట్టుమని 10 ప్రదర్శనాలైనా సాగించలేదు. ఈ 10 ప్రదర్శనాలకు 10 వేల ప్రేక్షకులుంటే ఎక్కువ. ఒక నాటకానికి 1 లక్ష ప్రేక్షకులు చూస్తే గొప్ప విజయం సాధించిం దనాలి. కానీ ఒక సినిమాను కనీసం 1 కోటి ప్రేక్షకులు చూస్తే విజయవంత మవుతుంది. అసంఖ్యాక ప్రేక్షకులను ఆకర్షించాలంటే చదువు సంస్కారం రెండూ లేని జనాభాను మెప్పించే రకాలు చిత్రంలో కావాలి. వీటినే మాస్ అప్పీలంటారు.

ప్రశ్న :

1930 నుంచి పది పదిహే న్నేళ్లలో వచ్చిన సాంఘిక చిత్రాలు ఇప్పుడు వస్తున్న సాంఘిక చిత్రాల కంటె మెరుగ్గా ఉండేవన్న అభిప్రాయం ఒకటి ఉంది. దానికి మీరేమంటారు ? (కథా విధానం సన్నివేశాలు, పరిసరాలు వగైరాలు.)

జవాబు :

ఆ రోజుల్లో చిత్ర నిర్మాతలకు వ్యాపారదృష్టితో బాటు, కొంత కళాదృష్టి, ప్రయోజనాత్మకమైన వినోదం ఇవ్వాలన్న తపన ఉండేది. ఆ రోజుల్లో ఒక చిత్రం లక్ష రూపాయల కంటె ఖరీదు మించేది కాదు. మధ్య తరగతికి చెందిన ప్రజలు కుటుంబంగా వచ్చి చిత్రాలు చూచి విద్యావంతులను ఆదరించేవారు. నిర్మాణ వ్యయం తక్కువ కావడంవల్ల ఆనాడు మధ్య తరగతికి చెందిన ప్రజల ఆర్థిక పరిస్థితి సుముఖంగా ఉన్నందున, ఉత్తమ కళాసృష్టిగా పరిగణించే చిత్రాలన్నీ ఖ్యాతితోబాటు ఆర్థిక విజయం కూడా పొందాయి. నేడు పరిస్థితులు వేరు. చిత్రాల వ్యయం బాగా పెరిగిపోయింది. 1 కి ఎనిమిదింతలు పెరిగింది. ఆనాడు చిత్రాలు చూచి ఆదరించిన సహృదయులు, సంస్కారప్రియులు అయిన మధ్య తరగతి ప్రజలు ఈనాడు తిండి గడవడానికే దారిలేక ఏలా నలిగిపోతున్నారో మీకు తెలియంది కాదు. ఇక వారు చిత్రాలను ఏలా ఆదరించగలరు? ఆదరించినా వా రిచ్చే డబ్బు చిత్రం వ్యయంలో 15 వ వంతు కూడా రాదు. ఈ కారణంగా ఈనాడు వచ్చే చిత్రాల ఇతివృత్తాలలో ప్రేక్షకునికి గిలిగింతలు పెట్టి, నవ్వించి, కవ్వించే సంఘటనలకు, సంగీతానికి, నటనకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు.

ప్రశ్న:

అమూల్యమైన మీ కాలాన్ని చాలా తీసుకున్నాను. మా ప్రశ్న లన్నిటికీ ఓపికగా సమాధానా లిచ్చినందుకు వందనాలు. అయితే మీరేమైనా ప్రత్యేకంగా చెప్పదలుచుకుంటే చెప్పండి. అది అందరికీ ఉపయోగకరంగా ఉండవచ్చు.

జవాబు :

ఒక విషయం చెబుతాము. నటీనటులు కొత్తవారు రావటంలేదంటారు. బాగానే ఉన్నది. కాని రావటానికి అవకాశాలు కూడా కనిపించాలి గదా ? కేవలం కొత్తవారిని ఒకరిని అమాంతంగా పట్టుకువచ్చి వేషం వేయించటానికి వీలుకాదు. పనికి వస్తారనుకున్నవారికి కొంతకాలం శిక్షణ ఇవ్వాలి. రిహార్సల్సు చేయించాలి. రిహార్సల్సు చేయాలంటే ఆ ఫిలింలో వేషంవేసేవారంతా ఒకసారి కాకపోయినా ఒకసారి అయినా కలిసిరావాలి. అది సాధ్యపడేది కాదు. ఏ పెద్ద నటుడు, ఏ పెద్ద నటీ అందుకు అంగీకరిస్తారు ? అంతేకాదు. వారికి తీరికా ఉండదు. కాబట్టి నటన అంటే ఎరుగని కొత్తవారిని నటీనటులుగా తీసుకోటం కష్టం. కాకపోతే కొత్త నటులు రావడానికి నాటకాలు చాలావరకు తోడ్పడుతాయి. ఇదివరకూ తోడ్పడినాయి. నాటకానుభవం సినిమాలో చేరడానికి తోడ్పడుతుంది. కాబట్టి నాటకరంగంనుంచే కొత్త నటీనటులను ఏరి తెచ్చుకోవాలి. ఐతే ప్రస్తుతం నాటక ప్రదర్శనానికి ప్రథమంగా కావలసినది థియేటర్లు, అవి లేవు. ఏ వూరిలో చూచినా సినిమాహాలు తప్పితే నాటకం వేసుకోవా లంటే హాలుండదు. ఇదొక పెద్ద లోటుగా ఉన్నది. ముందు ఈ లోటును తీర్చాలి. ప్రతి మునిసిపాలిటీలోనూ ఒక నాటకం హాలు నిర్మించటానికి పూనుకోవాలి. అందుకు ప్రభుత్వం సహాయం చేయాలి. కేవలం సినిమాలకు నటులను సరఫరా చేయుటానికి గాను నాటక హాల్సు నిర్మించాలని నా భావం కాదు. నాటకకళ ఒక ప్రత్యేకత, విశిష్టత కలిగిన కళ. దాన్ని ప్రోత్సహించటం అవసరం. దానివల్ల సినిమాకి పరోక్షంగా వచ్చే ప్రయోజనాన్ని మాత్రమే నేను సూచించాను. సినిమాల్లా కూడా నాటక కళకు ప్రయోజనం కాగలమన్నాను. ఈ రెండూ పరస్పరాశ్రితాలు.

★

సూర్యకాంతం

17-వ పేజీ తరువాయి

అనిపించింది. ఆ అమ్మాయిని సూర్యకాంతం ఎరుగును. ఆమె సూర్యకాంతాన్ని చూసి, లోపలకు రమ్మని పిలిచింది. వెళదామనుకుంటూ ఉంటే గూర్ఖా ఏదో అన్నాడు. సూర్యకాంతం చఱ్ఱున లేచింది—"ఏమన్నావ్—హిందీలో అంటావేం, తెలుగులో అను. ఇది స్టూడియో ఐతే నాకేం" అన్నది దురుసుగా, తాను అంతకన్నా గొప్పదాన్ని అన్నట్టుగా. ఈ వ్యవహారం, ఈ అమ్మాయి చురుకుదనమూ చూసి, స్టూడియో అయన ఎవరో లోపలకు తీసుకువెళ్లాడు.

"అమ్మాయీ, నువ్వు సినిమాలో వేస్తావా ?" అని అడిగాడు అతను.

"ఇక్కడెందుకు వేస్తానూ—నాకోసం బొంబాయి డైరెక్టర్లూ వాళ్లూ ఎదురుచూస్తూ ఉంటేనూ" అన్నది.

"అట్లాగేనమ్మా—సమయం వచ్చినప్పుడు తప్పకుండా వెళ్లు. ఐతే అంతవరకూ మా చిత్రంలో నటించు. మాకూ ఇప్పుడు నీవంటి అమ్మాయిలు కావాలి" అన్నా రాయన.



ఇద్దరు మిత్రులు చిత్రంలో

సూర్యకాంతం ఏమనుకున్నదో ఏమో మరి, "ఏమిస్తారు ?" అంది కళ్లెగరేస్తూ.

"నెలకు అరవైఐదు రూపాయలు ఇస్తాం."

సూర్యకాంతం ఒప్పుకోలేదు. కాని కొంతసేపు వాదించాక, నెలకు డెబ్భైఐదు రూపాయల జీతం పుచ్చుకోటానికి అంగీకరించింది!

ఇట్లా—సినిమా ఛాన్సు సూర్యకాంతాన్ని ఇలా పుచ్చుకుని లాగింది! నాలుగు నెలలపాటు ఆమె అక్కడ జీతం తీసుకున్నది గాని—వేషం వెయ్యనే లేదు!

(మిగతా వైవారం)

లాభదాయకమైన లఘు పరిశ్రమ ప్రారంభించండి

"అధునాతన కుటీర పరిశ్రమలు" (తెలుగు) పుస్తకంలో లాభదాయకమైన వివిధ పరిశ్రమలు వున్నాయి. ఈ పరిశ్రమలలో వున్నవారు చక్కటి లాభాలను ఆర్జిస్తున్నారు. ప్రతి పరిశ్రమను గూర్చి సంక్షిప్తమైన వివరాలు, ముడి పదార్థాలు లభించే చోట్లు, ముడి పదార్థాల కొనుగోలుకు, వాయిదాల పద్ధతిన యంత్రాల కొనుగోలుకు ప్రభుత్వం యిచ్చే సహాయం - యిందులో వున్నాయి. లఘు పరిశ్రమలు ప్రారంభించ దలచుకున్న వ్యక్తుల సమస్యలకు తగిన పరిష్కార మార్గాలు యిందులో వున్నాయి. పుటలు 878, సుమారు 300 బొమ్మలు, ధర రూ. 13/- తపాలుఖర్చు రూ. 1.61. Phone: 229835.

COTTAGE INDUSTRY, (WN-44),
P.B. 1262, Jamuna Road, Delhi-6.

ఫోన్ నం. 2251.

శానిటరి సెంటర్

ఏలూరు రోడ్డు : : కాంగ్రెస్ ఆఫీసువద్ద
గవర్నరుపేట — విజయవాడ-2.

డీలర్సు:- ప్యారి అండ్ కో లిమిటెడ్ (శానిటరి సామానులు)
"చార్ మినార్" యాస్ బెస్టాస్ సిమెంటు డోరియా, సాదా రేకులు.

మావద్ద ప్రసిద్ధి పొందిన "ప్యారి" శానిటరీ సామానులు, "చార్ మినార్" సిమెంటు రేకులు, పైపులు, స్టోన్ వేర్ పైపులు, మొదలైన అన్ని కంపెనీల శానిటరీ సామానులు సరసమైన ధరలకు విక్రయించబడును.

వాజీప్రభ (బంగారు చేరినది)

శుక్లనష్టము, అత్యుష్ణము, మూత్రదోషము, నరములబలహీనత, శరీరకృశత్వము, గుండెదడ, అంగవరములు బలహీనత చెంది సన్నగిల్లుట, హరించి వీర్యవృద్ధి కలిగించును. సీసా రు. 5/-

శ్వేతారి (బొల్లి మాత్రలు)

బొల్లి (శ్విత్రము) మేహామచ్చలు, తెలుపు పొడ, తెల్లమచ్చలు, మొదలగు చర్మవ్యాధులను హరించును. పత్యం లేదు - 20 రోజుల మందు రు. 15/-. పోస్టు వేరు.

చరకాశ్రమం ఫార్మశీ
(ఫోన్: 2240)
తాలూకాఫీసు ఎదుట - విజయవాడ-3.



ఏన్విల్




ఓ క్రిమి సంహారక ఆయింట్మెంట్

కోతలను, దెబ్బలను, ఒరుపులను మాన్పండి. 'ఏన్విల్' పొక్కులను, పుండ్లను, కీటక కాట్లను కూడా మాన్పును.

అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్ (ఇంగ్లండులో స్థాపితం)

JWT-ANV-3312 R TE AN 2



MANUFACTURERS: SEENU & CO MADRAS-21. | SELLING AGENTS: DEVI AGENCIES, MADRAS-21.

స్టాకిస్టులు M/s దాదా & కంపెనీ (మహబూబ్ గంజ్,) హైదరాబాద్-1.

RATNAM'S N-OIL
(వైపూతకుమాత్రమే)

అంగవరములు బలహీనత చెంది, చిన్నదవుతో తిరిగి యథాప్రకారం ఆరోగ్య సౌఖ్యము ననుభవించుటకు 60 ఏళ్ల ప్రఖ్యాతి కలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అంటుకొనుటకు రూ. 25-0-0 లు.

డాక్టర్. రత్నం సన్సు, (Estd 1904)
ముఖర్ పేటబిల్డింగ్సు, అజంపూరారాయ్ రోడ్ వద్ద, హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

నెర్వోటాల్

నరముల బలహీనతకును, రక్తపోటుకును రామ బాణము. అనుభవయుక్తముగా చేయబడినది.

8 ఔ. సీసా 5-75, పోస్టేజి 1-75

ఇండియన్ మెడిసన్ హౌస్,
విజయవాడ-2.

అందమేచాలు. అత్యాశకు పోగూడదు. ఎలాగూ వరుడు లభించాడు. ఇకదేనికీ చింత?......

"రాధా! ప్రకాశంవచ్చాడు." తల్లి గదిలోకి వచ్చిఅంది, "పద బయటికివెళ్ళి అతన్ని పలకరించు. నీకు నేర్పాలా ఏమిటి? నువ్వు మాట్లాడుతూ వుంటె నేను కాఫీలూ అవీ పట్టుకొస్తాను.... అది సరేగాని మొన్న చేయించిన నెక్లెస్ ఎందుకు పెట్టుకోలేదు? పోనీ ఆ చంద్రహారమన్నా వేసుకోలేకపోయావా?"

"అవేమీ ఇప్పుడు అక్కర్లేదమ్మా!"

"అవునులే. ఎంతయినా చదువుకున్నదానివి కదూ? నా మాటలు నీకు రుచిస్తాయి?.. ఊఁ.... త్వరగాపద, కాస్త ఇదిగా మాట్లాడు, తెలిసిందా?"

"అదంతా నాకు తెలుసులేమ్మా! నాగురించి నువ్వేమీ బెంగపడకు." అని నవ్వుతూ గదిలోంచి బయటికి నడచింది రాధ.

కూతురివైపు ప్రేమపూర్వకంగా చూస్తూ వంటింట్లోకి వెళ్ళింది తల్లి.

రాధ, ప్రకాశంకూర్చున్న గదిలోకి ఒకసారి తొంగి చూసి, మళ్ళీ ఎందుకో గుమ్మందగ్గరే నిలబడి పోయింది. తండ్రి అతనితో ప్రపంచరాజకీయాలగురించి మాట్లాడుతున్నాడు.

ప్రకాశానికి ఆ మాటలు ఇష్టం లేనట్టుంది విధిలేక వింటున్నట్టు నటిస్తూ కుర్చీలో అటూ ఇటూ కదుల్తున్నాడు. అతని అవస్థచూసి రాధకు నవ్వాగలేదు.

'ఎంతచక్కగా డ్రెస్ చేసుకువచ్చాడో!' అనుకుంది మనసులో.

ఇప్పుడు తనేంచేయాలి? 'నమస్తే' అనేసి కూర్చోవాలా? లేక చొరవగా ఇతర విషయాలను గురించి మాట్లాడడం మొదలెట్టాలా?

ఆలోచనలోపడిన రాధకు తండ్రి మాటలు ఇక తను గదిలోకిరాక తప్పదన్నట్లు హెచ్చరించాయి.

గాజుల చప్పుడువిని గుమ్మంవేపు తిరిగిన రామయ్యగారు అక్కడ కూతురు నిలబడివుండడం చూశారు. వెంటనే ప్రకాశంతో.

"అదుగో, అమ్మాయి వచ్చేసింది!" అన్నారు నవ్వుతూ.

మెల్లిగా అడుగుపెట్టింది గదిలోకి. ప్రకాశం వెంటనే లేచి నమస్కారం చేశాడు. అతనిమొహం కొద్దిగా ఎర్రబారింది. చిరునవ్వుతో చిరుసిగ్గు తొంగిచూసింది.

రాధ ధైర్యం తెచ్చుకుని తనుకూడా ప్రతినమస్కారంచేసి, దగ్గరలోవున్న కుర్చీలో కూర్చుంది.

ప్రకాశం ఒకటి రెండుసార్లు ఆమెను చూడటానికి ప్రయత్నించాడు. కొన్నిక్షణాలు నిశ్శబ్దంగా గడచిపోయాయి. రాధకు ఏం చేయాలో తోచలేదు ఒక్కక్షణం. అందుకని తండ్రితో, "టిఫిన్ పట్రావా నాన్నగారూ?" అని అడిగింది. లేచి, ప్రకాశంవైపు కంటిచివరినుంచి ఒక్కచూపు విసిరి లోపలికి వెళ్ళింది.

"అమ్మా, టిఫిన్ ప్లేట్లు ఇటియ్యి. నేను పట్టుకెళ్తాను." అంది.

"మళ్ళీ నువ్వెందుకు వచ్చావమ్మా? నేను పట్టు

కాబోయే భార్యనేర్పిన గుణపాఠం

33-వ పేజీ తరువాయి

కొస్తాగాని నువ్వుపద."

పాపం! తల్లికెంత ఆతురతో! తనకులేదే ఆ ఆతురత? లేకపున్నా దానిని బలవంతంగా అణచి పెట్టుకుందేమో తను!

మళ్ళీ గదిలోకి వచ్చి తన స్థానంలో కూర్చుంది రాధ.

కాఫీ—ఫలహారాలు సేవించిన తరువాత ప్రకాశం ఎలాగో ధైర్యంతెచ్చుకుని అన్నాడు:

"ఇక బయులుదేరదామా?"

"ఊఁ!"

తల్లితో చెప్పిరావడానికని లోపలకు వెళ్ళింది రాధ.

"వీలయినంత త్వరగా వచ్చేయండి!" అంది తల్లి.

పాపాయి వాళ్ళ యిల్లు రైలు గేటు ప్రక్కనే ఉంది. రోజూ వచ్చే రైలుకీ, వెళ్ళే రైలుకీ ఎన్నిపెట్టెలుంటాయో లెక్కెడుతూ ఉంటుంది పాపాయి. ఒకనాడు రైలెడుతోంది. పాపాయి లెక్కమానేసింది. "ఏం పాపా! ఇవాళ లెక్క పెట్టవా ?" అన్నాడు బాబాయి. "ఊహూఁ! ఆదివారం నీకు శలవు అన్నావ్ గా! నాకూ శలవే."

(కృష్ణాజీ)

చెప్పులు తొడుక్కుని ప్రకాశంతో బయులుదేరింది రాధ. తల్లి—తండ్రుల చూపులు తమను వెన్నంటి వస్తున్నాయని ఆమెకు బాగాతెలుసు.

"ఎటు వెళదాం?" రాధను ప్రశ్నించాడు ప్రకాశం.

"మీరు ఎటు వెళదామంటె అటే." అంది.

"అయితే పార్కుకేసి వెళదామా?"

"అలాగే......"

ఇద్దరూ పార్కుకేసి బయులుదేరారు.

"రాధా!" అన్నాడు ప్రకాశం.

"ఊఁ!" అంది రాధ.

"రాధ! ఎంత అందమయిన పేరు?"

రాధ మాట్లాడలేదు. లోలోపల నవ్వుకుంది.

"మీరు కాలేజీ ఎందుకు మానేశారు?" అని అడిగాడు మళ్ళీ.

"బి. ఏ. తప్పాను. ఇంత చదువుకునిమాత్రం

చేసేదేముందని మానేశాను. అంతే."

ప్రకాశానికి ఈ మాటలు నచ్చలేదని వెంటనే గ్రహించగలిగింది. రాధ. అయితేనేం? ఉన్నదున్నట్టు చెప్పేయడం మంచిదికదూ!

"మీకు సంగీతం వచ్చునటగా? శాస్త్రీయ సంగీతమా?"

"కాదు. నాకు శాస్త్రీయ సంగీతమంటే ఇష్టం లేదు. లలితసంగీతమే నాకు చాలా ఇష్టం."

ఈ మాటకూడా అతనికి నచ్చలేదని తోచింది అతని మౌనంచూసి. ఇక సంభాషణ మార్చాలనుకుని, "మిమ్మల్ని ఒక ప్రశ్న అడగవచ్చా?" అని అడిగింది.

ప్రకాశం తికమకపడడంచూసి ఆమెకు ఆనందం కలిగింది.

"ఏమిటది? అడగండి కావాలంటె." అన్నాడు తిప్పరిల్లి.

"మరేంలేదు, నాతో ఏముందని మీరునన్ను పెళ్ళిచేసుకోడానికి ఒప్పుకున్నారు?" నెమ్మదిగా అడిగింది రాధ.

"కారణాలన్నింటినీ చెప్పమంటారా?"

"మీకు చెప్పాలనిపిస్తే......"

"మిమ్మల్ని మొట్టమొదట చూసిన క్షణంలోనే మీరే నా భాగ్యదేవత అనుకున్నాను మనసులో."

'అబ్బో! అప్పుడే కవిత్వంలోకి దిగాడే! గట్టివాడే!' అనుకుంది మనసులో రాధ.

"అదెలాగ?"

"మొదటిది మీ సుకోమలమైన సౌందర్యం." అంటూ రాధవైపుకు తిరిగాడు ప్రకాశం, ఆమె చిరునవ్వు నవ్వింది.

"ఊఁ...... రెండవది?"

"రెండవదా? మిమ్మల్నిచూసిన మరుక్షణంలోనే నాలో మధుర భావాలు ఉప్పొంగాయి. దాన్నే ప్రేమ అంటారేమో!"

'ఓహో! నెమ్మదిగా ప్రేమాయణంలోకి దిగుతున్నాడే!' అని మనసులో అనుకుని "లవ్ అట్ ఫస్ట్ సైట్, అనుకుంటా...." అంది.

ఆమె మాటలో కొంచెం కరుకుదనం వున్నట్టు తోచి అతనిమొహం ఎర్రబారింది. కాని పైకేమీ అనలేక బిగ్గరగా నవ్వేశాడు.

తరువాత, "మీరెందుకు నన్ను పెళ్ళిచేసుకోవడానికి ఒప్పుకున్నారు?" అని అడిగాడు.

రాధ కొంచెం జంకింది. అయినా వెంటనేధైర్యం తెచ్చుకుని.

"మీ కారణాలింకా పూర్తవలేదు. ముందు మీరు పూర్తిచేయండి. తరువాత నేను చెబుతాను." అని నవ్వింది.

"ఇప్పుడేగా చెప్పాను, మిమ్మల్ని చూసినప్పటి నుంచి "ఐ హావ్ బీన్ లవింగ్ యూ!" అని? మాతృభాషలో వివరించాలంటె కాస్త ఇబ్బందే. ఏ మంటారు?" అన్నాడు.

"అట్లాయితే మా నాన్నగారి ఆస్తినిచూసి ఒప్పుకున్నమాట నిజంకాదు. కౌనా?"

ఈ మాట ప్రకాశం హృదయానికి సూటిగా గుచ్చుకుంటుందని రాధకుబాగా తెలుసు. అతను తికమకపడడంచూసి ఆమెకొక విధమైన సంతృప్తి

కాబోయే భార్యనేర్పిన గుణపాఠం

కలిగింది. ఇప్పుడు నిజం కాస్తా బయటపడక పోతుందా?

"మీకు అలా తోచివుంటె నన్ను వివాహం చేసుకోడానికి ఎందుకు ఒప్పుకున్నారు?" అతని మాటలో కోపం ధ్వనించింది.

"దయచేసి కోపం తెచ్చుకోకండి. ఆస్తికి ఆశపడి ఒప్పుకున్నట్లయితే అందులో తప్పేమీలేదు"

రాధ మృదువుగా నవ్వింది. ప్రకాశం మౌనంగా తలవంచుకుని నడుస్తూండడం చూసి, సంభాషణను కొనసాగించేభారం తనమీదే వున్నట్టు తోచిందామెకు.

"నే నెందుకు ఒప్పుకున్నానో చెప్పమంటారా? నిజం చెప్పాలంటె మిమ్మల్ని పెళ్ళిచేసుకోక పోవడానికి కారణమేమీ కనుపించలేదు. మీరు చూడడానికి అందంగానే వున్నారు. అదీగాక ముసుముందు గొప్ప హోదాలోకి వెళ్ళనున్నారు. సంఘంలో మీకు మంచి పలుకుబడి, గౌరవం అన్నీవున్నాయి. ఇవన్నీ వున్నప్పుడు......"

ఆమె మాటలకు అంతలోనే అడ్డువస్తూ అన్నాడు ప్రకాశం.

"ఆ సంగతలా వదిలేయండి. అసలు నాగురించి మీకు ఎలాంటి భావాలున్నాయో తెలియజేస్తే చాలు.

భావాలా? తనకు తెలియదే! అసలు ప్రేమంటే ఏమిటో తనకు బొత్తిగా తెలీదు. కవులూ, నవలా కారులు వర్ణించే ఆ దివ్యప్రేమను ఎన్నడూ ఎరుగదు తను. తనలందాన్ని వెర్రిగా చూసేవాళ్ళపట్ల ఒకరకమైన ఏహ్యభావం జనించేదేతప్ప ఎవరిపట్లనూ తనకు ప్రకాశం చెప్పినటువంటి మధుర భావాలు కలగలేదు.

"మీపట్ల ఆత్మీయత ఏర్పడింది నాకు."

"అంతేనా?"

"ఒకవిధమైన ఆదరణకూడాను."

"ప్రేమ?"

"ప్రేమా? అంటె? అదెలా వుంటుంది?"

చిరునవ్వు నవ్వుతూ మామూలుగానే అడిగింది రాధ. కాని ప్రకాశానికి తాను ఆశించిన జవాబు రాకపోవడంతో కాస్త నిరాశ కలిగిందనే చెప్పాలి. అయినా బయట పడిపోకూడదని కాబోలు చటుక్కున అన్నాడు :

"అయితే పద. ప్రేమంటే ఏమిటో చూపిస్తాను నీకు."

ఇంతలో పార్కులోకొచ్చేశారిద్దారూ. ఒక మూలగా చెట్లమధ్యనున్న సిమెంటు బెంచీమీద కూర్చున్నారు.

రాధ ప్రకాశంవేపు కళ్ళు పెద్దవిచేసి చూసింది. అతను కొంటెగా చిరునవ్వు నవ్వుతున్నాడు. రాధ చేతిని గబుక్కున అంది పుచ్చుకుని పైకెత్తి ఆ చేతిమీద ముద్దుపెట్టుకున్నాడు. రాధకు నవ్వాగలేదు. తమాషా అనిపించిందామెకు.

"ఇదేమిటి?" అని పకపకా నవ్వేసింది. తరువాత "ఇదేనా ప్రేమంటె?" అని మళ్ళీ నవ్వసాగింది.

ప్రకాశం తమ చుట్టుప్రక్కల ఎవరూ లేక

పోవడంచూసి ఆమెను కౌగలించుకోబోయాడు.

ఈ హఠాత్సంఘటనకు బెదరిపోయింది రాధ. అతని చొరవకు ఆశ్చర్యం కలిగిందామెకు. వెంటనే ఆమె మొహం గంభీరమైంది. ఈ అనుకోని సంఘటనను ఎలా ఎదుర్కోవాలో తెలిసిందికాదు. అతని అసభ్యకరమైన ప్రవర్తనకు బుద్ధిచెప్పాలనుకుంది.

"మీరు చూపించే ప్రేమ ఇదేఅయితే నాకక్కర్లేదు." అంది కాస్త కటువుగా.

"అయితే మరి నాప్రేమను ఎలా వ్యక్తం చేయమంటావ్?"

"ప్రేమట! ప్రేమ! ఎక్కడినుంచి పుట్టుకొచ్చిందండీ ప్రేమ? ఈ సినిమాప్రేమ నాకు గిట్టదు."

"అట్లయితే నీకెలాంటి ప్రేమ కావాలో చెప్పు రాధా? నీమీద నిజంగా ప్రేమవుంది నాకు. నా సర్వస్వం నీకోసం ధారపోయడానికి సిద్ధంగావున్నాను."

ప్రకాశం 'మీరు' నుంచి 'నువ్వు'లోకి దిగిన విషయం మాటల సందడిలో గమనించని రాధకు ఇప్పుడా విషయం స్ఫురించి, "ఇప్పుడేఇంత అధికారమా?" అనుకుంది.

"ఇంతసేపూ 'మీరు' అని సంబోధించి, ఇప్పుడు 'నువ్వు'లోకి దిగారే?" అని ప్రశ్నించింది.

"మంచి ప్రశ్న! నా కాబోయే భార్యను 'మీరు' అని పిలవడం ఏం బాగుంటుంది?"

"అహా...... అదికాదు, ఇంతటి అధికారం" అప్పుడే ఎలా వచ్చింది?" అని అడుగుతున్నాను.

"అది నీమీదున్న ప్రేమవల్ల వచ్చిన అధికారం."

"అయినా మీరింత రోమాంటిక్‌గా వుంటారని నే ననుకోలేదులెండి. అదీకాక, ముక్కూమొహం ఎరగని అమ్మాయితో ఇంత చొరవగానూ, స్వతంత్రంగానూ ప్రవర్తించడం చూస్తూంటె మీకిది మొదటి రొమాన్స్ కాదని స్పష్టంగా తెలుస్తూనేవుంది."

తనమాటలకు తనే సంతోషించింది రాధ. అతన్ని రెచ్చగొట్టడంలో ఒకవిధమైన ఆనందం వున్నదన్న విషయం ఆమెకు తట్టింది. ఈ చిత్రమైన ఆనందంతోబాటు ఆమె ఆత్మవిశ్వాసం, ధైర్యంకూడా ఎక్కువ కాసాగాయి. ప్రకాశం మౌనం వహించడం చూసి.

"ఎందుకు మౌనం వహించారు?" అని కొంటెగా ప్రశ్నించింది.

"మన కథంతా ఇప్పుడే ఎందుకు తెలియాలి అని ఊరుకున్నా......"

"పెళ్లి చేసుకునే అమ్మాయికి తన కాబోయే భర్తనుగురించి అంతా తెలిసివుండడం మంచిది కదూ?"

"అదంతా తెలుసుకోవడానికి ప్రయత్నిస్తే పెళ్లి ఆగిపోయే ప్రమాదంకూడా లేకపోలేదు."

అతని మాటలవెనక దాగివున్న గూఢార్థాన్ని తెలుసుకోవాలనే కుతూహలం కలిగిందామెకు.

"అయినా వెనకటి రహస్యాలన్నీ దాచిపెట్టి ఏమీ ఎరగనట్టు కృత్రిమంగా జీవించడంలో ఏ అర్థంవుంది.?"

"అయితే నిజంగా చెప్పాలా?"

"చెప్పొద్దా?"

"సరే. అట్లయితే, నాగురించి నీకంతా చెప్పేస్తాను. మరి ఆ తరువాత నీ విషయాలు నువ్వు చెప్పాలి. సరేనా?"

"అలాగే!"

ప్రకాశం చెప్పసాగాడు : మొదటిది, నువ్వనుకున్నంత అందగాడినికాను. ఏదోకాస్త ఎర్రగా బుర్రగా వున్నానంతే. పైగా మంచిబట్టలు తొడుక్కుంటాను కాబట్టి కాస్త అందంగా కనుపిస్తానేమో! నా ఆరోగ్యంకూడా ఏమంత బాగుండదు. చిన్నప్పుడు నాలుగైదేళ్ళ ఉబ్బసంతో బాధ పడ్డానుకూడా. రెండవది, నువ్వనుకున్నంత తెలివి గలవాణ్నికూడా కాను. ఏదో నాలుగుపరీక్షలు ప్యాసయినంతమాత్రాన నేనే తెలివిగలవాణ్నని చెప్పుకోను. అసలు నా తెలివితేటలమీద నాకే నమ్మకంలేదు. మూడవది, నా ఇదివరకటి జీవితం. దాన్ని ఎలా చెప్పాలో తెలియటంలేదు. మానవజీవితమన్న తరువాత యువ్వనారంభదశలో అలాంటి సంఘటనలు జరుగకమానవు. నేను కాలేజీలో చదువుకునేటప్పుడు ఒక అమ్మాయిని ప్రేమించాను. ఆమెకూడా ప్రేమించింది. కాని బి.ఏ. పరీక్షఅయిన తరువాత ఆమె తన వూరు వెళ్లిపోయింది. మళ్లీ మేము కలుసుకోలేదు....నేను ముందే చెప్పినట్టు వయసు అలాంటిది.... ఇందులో ఏమన్నా తప్పుంటే క్షమించాలి రాధా! ప్రేమవున్నచోట క్షమాగుణంకూడా వుంటుంది. గతాన్ని విస్మరించి, కొత్త జీవితం సృష్టించుకోవడంలోనే వుంది ఆనందమంతా."

తన మాటలు ఆమెలో ఎలాంటి పరిణామం కలగజేశాయో తెలుసుకోవడానికి ఆమె మొహంలోకి చూశాడు ప్రకాశం.

"ఫరవాలేదు. కథ అల్లడంలో మంచి నేర్పు చూపించారు. ఇదంతా మీరు ముందే ఆలోచించి పెట్టుకున్నారన్నమాట!"

"పోని అలాగే అనుకో....ఇహ నీ కథ ప్రారంభించు."

"నాదా? నాకు కథేలేదు...." రాధకు కాస్త చిన్నతనమనిపించింది. తనదికూడా ఓకథుంటె ఎంత బాగుండేది? అతనిలో కుతూహలాన్ని రేకెత్తించే సంఘటనలేవీ తన పద్ధెనిమిదేళ్ల జీవితంలో తటస్థపడలేదు. ఇప్పుడెలా? పోని ఒక కట్టుకథ కల్పించి చెబుతేనో?.... 'నేను చిన్నప్పుడు పక్కింటి రాముతో చాలాస్నేహంగా వుండేదాన్ని. పెద్దదాన్నయినతరువాత అతన్నే వివాహం చేసుకోవాలనుకున్నానుకూడా....' ఛీ! వద్దుబాబూ! అంతా వచ్చి అబద్ధం.

పోనీ ఇంకోలా చెబితె? 'మా క్లాస్‌మేటు ఒకతను నాకొక ప్రేమలేఖ వ్రాశాడు. దానికి నేను బాగా చివాట్లుపెడుతూ జవాబు వ్రాశాను. అతను వ్రాసిన లేఖను ప్రిన్స్‌పాల్‌గారికి చూపించాను. దాంతో అతనికి కోపంవచ్చి ఒకరోజు దారిలోనన్ను...' ఛీ! ఇది మరీ ప్రమాదానికి దారితీయవచ్చు.

"ఇంతవరకూ నా జీవితంలో చెప్పుకోతగ్గ

కాబోయే భార్యనేర్పిన గుణపాఠం

సంఘటనలేదీ జరగలేదు. అలా జరగాలని నేను కోరుకోలేదు కూడాను. ఇప్పుడు పెళ్లిచేసుకున్నా అదొక చెప్పుకోతగ్గ సంఘటనగా నాకు తోచడం లేదు. మీరు వచ్చి నన్ను చూశారు. మా తల్లి—తండ్రులకు మీరు నచ్చారు. నన్ను ఒప్పించారు. అంతే. అయినా ఏమీ ఎరుగని నన్ను మీరెలా ఒప్పుకున్నారో భగవంతుడికే తెలియాలి....."

"నువ్వు ఏమీ ఎరుగనిదానివే అయినా నాతో ఇంత ధైర్యంగా మాట్లాడుతున్నావుకదూ! పెళ్లికి ముందే ఒకరి భావాలొకరు తెలుసుకోవడం మంచిది. అప్పుడే జీవితం సుఖప్రదమవుతుంది."

"అయినా మనమధ్య 'ప్రేమ' ఎలా వచ్చిందో నాకర్థం కావడంలేదు." అంది రాధ మళ్లీ.

ప్రకాశం మాటిమాటికీ ఉపయోగించే ఆ 'ప్రేమ' ఏమిటో రాధకు చచ్చినా బోధపడడంలేదు. 'ప్రేమ' అనేది అతని ఊహాగానమో, లేక అది ఒక భ్రమో తెలియదు. పెళ్ళికి ప్రేమ చాలా ముఖ్యం అనే తత్వంగల అతను తనిప్పుడు పెళ్ళిచేసుకోబోతున్నాడు కనుక కాబోయే భార్యమీద తనకు ప్రేమ ఉండితీరాలి అన్న భావం పెంపొందించుకున్నాడేమో? అలా గనుక అతను భావిస్తే అది అతని భ్రమే అనుకోవాలి. నిజస్థితిని ఎదుర్కోలేక దానికి 'ప్రేమ' అనే బురఖా తొడుగుతున్నాడు. రాధకు ఇదంతా స్పష్టంగా తెలిసిపోయింది. ఎలాగయినా అతని అభిప్రాయాన్ని మార్చాలనే ఉద్దేశంతో, "నిజం చెప్పాలంటె మీమీద నాకు రవంతయినా ప్రేమలేదు" అని ప్రకాశంవైపు పరీక్షగా చూసింది.

అతని మొహంలో రంగులు మారాయి. కోపం, ఉక్రోషం పొంగివచ్చాయి. కాస్త బిగ్గరగా చెప్పసాగాడు.

"అయితే మరి నన్ను పెళ్ళిచేసుకోవడానికి ఎందుకొప్పుకున్నావ్? మీ తల్లి తండ్రులు కూడా నిన్నేమీ బలవంతపెట్టలేదే? నీ అంతట నువ్వే ఒప్పుకున్నావుగా! నీకు ఇష్టం లేకపోతే ముందే చెప్పి ఉండాల్సింది. మొదట ఒప్పుకుని ఇప్పుడు నన్నిలా అవమానపరచడం ఏం న్యాయం? పోనీ ఇప్పటికైనా స్పష్టంగా చెప్పేసెయ్యి. వెంటనే పెళ్ళి ఏర్పాట్లన్నీ ఆపు చేయిస్తాను......"

ఈ మాటలు కూడా ఆమెమీద పనిచేయలేకపోయాయి. అతను ఇష్టం వచ్చినంతసేపు మాట్లాడనీ అని వూరుకుంది రాధ.

"ఊ......నీ మనసులోని మాట స్పష్టంగా చెప్పేసెయ్యి"

"నీ కాదు, 'మీ' అనండి"

"హు! మీ మనసులోని మాట స్పష్టంగాచెప్పండి" కోపం పట్టలేక అరిచాడు ప్రకాశం.

"మిమ్మల్ని పెళ్ళిచేసుకోవడానికి ఇష్టంలేదని ఎవరన్నారు? ఇప్పటికీ మిమ్మల్ని పెళ్లాడడం నాకిష్టమే.. మీ రంత కోపం తెచ్చుకోవాల్సిన అవసరం లేదు. మిమ్మల్ని ప్రేమించటం లేదంటే మీకెందుకంత

...కోసం? మిమ్మల్ని చూడగానే మీతో కాస్సేపు మాట్లాడగానే ప్రేమించాలనే రూల్సు ఏమైనా వుందనా?"

ప్రకాశం పొంగివస్తున్న కోపాన్ని అణచిపెట్టుకుని మౌనంగా కూర్చున్నాడు. అతను మాట్లాడకపోవడం చూసి రాధకు ఏమిటోలా అనిపించింది. 'పాపం! తన మాటలు అవమానకరంగా తోచాయేమో అతనికి. అతని స్వాభిమానం దెబ్బతిన్నదేమో! ఏది ఎలాగయినా అతన్నిప్పుడు సమాధానపరచవలసిన బాధ్యత తన మీదుంది' అనుకుంది రాధ.

"మీరేదో ఒకరినొకరు అర్థం చేసుకోవడం అన్నారే, అందులోనుంచి ప్రేమ ఉద్భవించవచ్చు నంటారా?......"

అతనేదో చెప్పడానికి ప్రయత్నిస్తున్నాడని పసి గట్టిన రాధ తన మాటనంతటతో ఆపేసింది.

ప్రకాశం చెప్పసాగాడు:

"ఇదుగో చూడండీ, మీ గురించి నేను ఊహించుకున్నదే వేరు. మనం వివాహం చేసుకోవడాని కొప్పుకోవడం పొరపాటేమోననిపిస్తోంది ఇప్పుడు. అయినా తప్పంతా నాదే. తొందరపడి పిచ్చిగా ప్రవర్తించాను. క్షమించాలి......ఉత్తి పుణ్యానికి మిమ్మల్ని ఇబ్బంది పెట్టాను. ఇహ మీ తల్లి—తండ్రులకూ, మా వాళ్లకూ, స్నేహితులకూ ఏమి చెప్పాలో, ఎలా చెప్పాలో తెలియటంలేదు. సరే, అయిందేదో అయి పోయింది. ఇహ పదండి పోదాం. నేను మీపట్ల పిచ్చిగా ప్రవర్తించినందుకు దయచేసి క్షమించండి......మనం ఒకరి కొకరు తగము" అంటూ లేచాడు.

రాధకు జాలేసింది. "అనవసరంగా మీరంత బాధ పడకండి" అంటూ తను కూడా లేచింది.

ఇద్దరూ బయలుదేరారు. చాలాసేపు మౌనం గానే గడచిపోయింది. రాధ మనసులో అతనిపట్ల సానుభూతి జనించనారంభించింది. అతని బాధను ఊహించడానికి ప్రయత్నించింది. తను కొన్ని రోజుల క్రితం చూసిన సినిమాలోని కథానాయకుడు గుర్తు కొచ్చాడు ఆమెకు. తన ప్రేమ భగ్నమయినందుకు విలపిస్తూ, విషాదగీతం ఆలాపిస్తున్న ఆ నాయకుడి స్థానంలో ప్రకాశాన్ని ఊహించుకునేసరికి ఆమెకు నవ్వు వచ్చింది.

"మీ రిహ ఇంటికెళ్ళి మీ ప్రేమ భగ్నమయిపోయిందని విలపిస్తూ కూర్చుంటారు కాబోలు" అంది నవ్వుతూ.

"ఛ! నేనేం అంత పిచ్చివాణ్ణి కాను"

"ఏం? మీరే అన్నారుగా, నన్ను చూసినక్షణానే నామీద ప్రేమ ఏర్పడిందని? అయితే అదంతా అబద్ధమన్నమాట!"

ప్రకాశం కాస్త ఇరకాటంలో పడ్డాడు. అయినా వెంటనే సర్దుకుని, "అవును. ఒకవిధంగా చూస్తే అబద్ధమనే చెప్పాలి"

"అవునా? ఎలా?"

"ఉన్నమాట చెప్పేయనా? ఆవిధంగా చెబితే మీరు ఇష్టపడతారని నేనలా అన్నాను. ప్రేమ అనగానే అమ్మాయిలు పడిచస్తారని అనుకున్నాను. కాని, మీరు నా ఊహను తల్లక్రిందులు చేసేశారు"

"అట్లయితే మా నాన్నగారి డబ్బుచూసికదా మీరు నన్ను పెళ్ళాడడానికి అంగీకరించారు?"

"ఒకవిధంగా అది నిజమే. మీ గురించి ఏమీ తెలియనప్పుడు మీతో పెళ్ళికి ఒప్పుకోవడానికి కారణం అంటూ ఉండొద్దూ? బహుశా మీ నాన్నగారికి అంత ఆస్తి లేకపోయిఉంటే, నేను అంతగా ఇష్టపడి ఉండేవాణ్ణి కానేమో! అప్పుడు ఈ పరిస్థితి కూడా ఏర్పడేదికాదు"

"అసల్కు ఈ గొడవకంతటికీ మూలకారణం నేను కదూ?"

"అబ్బే అలా అనకండి. దీనికంతా నా తొందరపాటే కారణం......"

అంతలో తమ పక్కగా నడచివెళ్తున్న స్త్రీమీద పడింది రాధ దృష్టి. ఆ స్త్రీ ఒక పసిబాలుణ్ణి చెయి పట్టుకుని నడిపిస్తోంది. ఆ దృశ్యంచూసిన రాధకు మనసులో ఒక వూహ తట్టి, "అదుగో అటుచూడండి ఆ అబ్బాయి పడుతున్న అవస్థ. పాపం! ఏడాదయినా పూర్తిగా నిండని ఆ అబ్బాయి నడవడానికి ఎంత ఇబ్బంది పడుతున్నాడో? అయినా ఆ తల్లి వాడిని ఉత్సాహంగా నడిపించుకెళ్తోంది" అంది ప్రకాశంతో.

ఆ దృశ్యాన్ని, ఇప్పటి అతనిస్థితినీ పోల్చిచూసుకుందామె. ప్రకాశం మాట్లాడకుండా నడుస్తున్నాడు. ఉన్నట్టుండి, "నా కళ్ళు తెరిపించినందుకు మీకు ధన్యవాదాలు. ఈ విషయం మీ తల్లి—తండ్రులతో మీరే చెప్పండి. అక్కడి కొచ్చేందుకు నాకు ధైర్యం చాలటంలేదు. కావాలంటే ఉత్తరంద్వారా నా అసమ్మతిని తెలియజేస్తాను...... మీ పరిచయం కలిగినందుకు చాలా సంతోషం."

అతని మాటల్లో పశ్చాత్తాపం ధ్వనించింది.

"నిజంగానా? కాని నా పరిచయం మీ కింకా పూర్తిగా కలగలేదు" రాధ చిరునవ్వునవ్వి, కొంటెగా చూస్తూ అంది.

"మనిద్దరి పరిచయం ఇప్పు డిప్పుడే ప్రారంభమవుతోంది......రేపు ఇదేవేళకు మా ఇంటికి రాగలరా?" అంది మళ్లీ.

"అంటే?" తెల్లబోయి అడిగాడు ప్రకాశం.

"అది అంతే. తప్పకుండా వస్తారుకదూ?"

"మీరంటున్నదేమిటో నా కర్థం కావటంలేదు"

"ఇందులో అర్థం చేసుకోవలసినదేమీలేదు...... నేను మీకోసం ఎదురు చూస్తుంటాను. తప్పకుండా రావాలి......ఇహ మీరు వెళ్లొచ్చు."

"మీ ఇంటిదాకా రమ్మంటారా?"

"అవసరంలేదు. ఇక్కడినుంచి ఐదు నిమిషాల్లో వెళ్ళిపోవచ్చు. మా వాళ్లకు చెప్పవలసినదంతా నేను చెప్పగలనులెండి" అని నవ్వుతూ మళ్లీ అంది రాధ.

"రేపు తప్పకుండా వస్తారుకదూ?"

దిమ్మెరపోయి చూస్తున్న ప్రకాశం చేతిని తన చేతిలోకి తీసుకుని, మెల్లిగా నొక్కి చిరునవ్వు నవ్వుతూ, అతని కళ్ళల్లోకిచూసి, "బై......బై!" అనేసి ఇంటికేసి గబగబా నడవసాగింది రాధ. కాని, వెళుతూ వెళుతూ వెనక్కి తిరిగిచూడకుండా ఉండలేకపోయింది.

లైటు స్తంభందగ్గర ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవి చేసుకుని చూస్తున్న ప్రకాశం ఆమెకు అతి మనోహరంగా కనుపించాడు. ★

ఏమి జరిగిందని ఎంతో ఆత్రంగా అడిగింది. ఆనాటి వ్యవహారం అంతా పూసగుచ్చినట్టు వివరువు పెట్టాడు రంగనాయకుడు. హేమసుందరి మొట్టమొదట తాను విన్నది నిజమేనా, వట్టి వేళాకోళం కాదుగదా, అని అనుమానించింది. అదే సందేహం పైకి వెల్లడించింది. కాని అతని ప్రతి సమాధానం విన్న తరవాత మరి నమ్మక తప్పలేదు. అందుచేత లోలోపల ఎంతో సంతోషించింది. అటువంటి మహనీయుని ప్రాపకం దొరికినప్పుడు తమ కేదయినా ఉపాధి ఏర్పడకపోదని ధైర్యంచెప్పి ధర్మకర్త నింకొకమారు తప్పక సందర్శించవలసినదని ప్రోత్సహించింది.

నాలుగయిదు రోజులు గడిచిన తరువాత రంగనాయకు డొకనాటి అపరాహ్ణవేళ రామానుజుని సందర్శనం కోసం బయలుదేరాడు. పడకగదిలో ఒకమూల నిలబెట్టిన బాణాకర్ర చేతబట్టి వీధి గుమ్మంలో అడుగు పెట్టాడు. హేమసుందరి కతని ధోరణి బొత్తిగా బోధపడలేదు. ద్వారాని కానుకుని నిలబడి విస్ఫారిత విశాల నేత్రాలలో తరళిస్తున్న దరహసితంతో విపరీతాశ్చర్యంతో తలమునకలయి అడిగింది :

'ఇదేమిటి ? బాణాకర్రతో బయలుదేరుతున్నారు? ఎక్కడికి? ఎవరిమీదయినా పగబట్టారా!'

'అబ్బే ! అందుకోసం కాదులే ! మఠానికి !'

'అయితే మధ్యన ఈ బాణా ఎందుకు ?'

'ఆయన నా విద్య పరీక్షిస్తామన్నారని చెప్పానుగా ! అప్పుడే మరిచిపోయావా ?'

'పరీక్ష చేశాక ఆ ధర్మకర్తతో గాని చెబుతారా ?'

'ఏమో మరి ! ఆయన నాతో ఆమాట అనలేదు. కాని ఒకవేళ చెప్పాలని అనుకుంటున్నారేమో !'

హేమసుందరి మరి ప్రశ్నించలేదు. సరే అన్నట్టు మాట్లాడకూరుకొన్నది. తిరిగి రంగనాయకుడు బయలుదేరిన తరవాత త్వరగా ఇంటికి రావలసినదనీ, ఆలస్యం చెయ్యవద్దనీ బతిమాలుకొన్నది. రామానుజుని సందర్శించిన మరునాడే రంగనాయకుడు ఇంకొకమారు శ్రీవైష్ణవ మఠానికి పోవాలని ఉబలాట పడ్డాడు. కాని అంత త్వరగా అక్కడికి వెళ్లడం బాగుండదేమో అని మళ్లీ కొంచెం సంకోచించాడు. అదీగాక దేవాలయ ధర్మకర్త నింకొకమారు సందర్శించవలసినదన్న రామానుజుని ఆదేశం కూడా పాటించవలసిన అక్కర కలిగింది. ఆ వ్యవహారం ముగిసినంతవరకు రెండు మూడు రోజులపాటు మఠానికి పోవలెనన్న తహతహ అతి కష్టంమీద నిగ్రహించుకొన్నాడు.

రంగనాయకుడు మఠంలో ప్రవేశించేసరికి మూడు జాముల పొద్దు తిరిగింది. అతని చేతనున్న పొడుగాటి బాణాకర్ర చూచి బ్రహ్మచారులు, సన్యాసులు కొందరెంతో ఆశ్చర్యపడి కొంచెం దూరంగా తొలిగిపోయారు ! అతనికి వారి చురుకుచూపుల లోతుల అంతరార్థం బోధపడకపోలేదు. అయినా ఓరిమి వహించి అలాగే గోడ కానుకుని నిలుచున్నాడు. అంతలోనే ఒక వృద్ధ యతి చిత్రాసనం తెచ్చి వీధి అరుగుమీద పరిచి కూర్చొనుటకు

విశాల నేత్రాలు

28 వ పేజీ తరువాయి

దని వేడుకొన్నాడు.

'అక్కరలేదు బాబూ ! ఇలాగ నిలబడితేనే ఎంతో సుఖంగా ఉంది !' అన్నాడు రంగనాయకుడెంతో అడకువతో చిరునవ్వు చిందించి.

'రామానుజ లీవేళ శ్రీ భాష్యం వ్యాఖ్యానిస్తున్నారు. మరి ఈవేళ వారి దర్శనం సాధ్యపడదేమో ! అయినా కొంచెంసేపుండి వారికి విన్నవిస్తాను. అంతవరకు మీ రిక్కడ విశ్రమించండి' అన్నాడా వృద్ధ యతి.

'అయ్యో! పుట్టెడాశతో వచ్చానే !' అనుకుని ఉసూరుమని నిశ్వసించాడు రంగనాయకుడు. అతని కెదురుగా మఠావరణంలో మామిళ్ల కొమ్మలకు వేలాడగట్టిన కాషాయ వస్త్రాలు చిరుగాలిలో అటు ఇటు కదలాడుతున్నాయి. అప్పుడప్పుడు లేత ఎండ పొడపడి అవి తళతళ మెరుస్తున్నాయి. పారిజాతాలు, బొగడపూలు ఉండి ఉండి ఒకటొకటే నేలమీద రాలుతున్నాయి. నీలి నీడలలో వేర్వేరు తీరుల మంచి ముత్యాలలా వెలుగుతున్నాయి. వేరొకవైపున మిగుల మగ్గిన నారింజపండ్లమీద వాలిన చిలకలు రెండు రెక్కలల్లలాడించి కీచు కీచుమని అరుస్తున్నాయి. బాదంచెట్టు కొమ్మమీద ఎర్రగా పండిన ఆకుల వెనక పసుపుపచ్చని తొండలు రెండు తలలు పైకెత్తి ఆహారం కోసం ఎంతో ఆత్రంగా పరిశీలిస్తున్నాయి. అతని కభిముఖంగా ఏపుగా పెరిగిన కొబ్బరితోపులో ఏతం సవ్వడి మంద్రమృదంగా వినిపిస్తున్నది. ఆ తోట మధ్య కొంత వీటవాలుగా తిరిగిన ఒక పోక చుట్టూ అల్లిబిల్లిగా అల్లుకొన్న తాంబూల వల్లికల చిగురుటాకులమీద చీమల బారులు లేత ఎండలో తమ ఎడతెగని ప్రయాణాలు కొనసాగిస్తున్నాయి.

అప్పైన రంగనాయకుని దృష్టి రామానుజ డున్న గదివైపు తరలింది. ఎంతగా ప్రయత్నించినా ఆ యతీశ్వరుని చెక్కిలి మాత్రమే గోచరించింది. అంతలోనే వృద్ధ యతి లోపలికి వెళ్లి సవినయంగా అతని రాక నివేదించాడు. మరుక్షణంలోనే రామానుజుని ముఖం తరళ దరహాసంతో వికసించింది.

'అలాగా ? ఎంతసేపయింది వచ్చి ?'

'చాలాసేపయింది. మీ భాష్య ప్రవచనానికి అడ్డంకి ఏర్పడగలదేమోనని ..... '

'దీనికి అంతరాయ మేమిటి ? వెంటనే లోపలికి తోడుకొని రాలేకపోయినారా ! అయ్యో పాపం! ఎంతసేపటినించి వేచిఉన్నాడో !'

ఆ వృద్ధ యతి కా సమాధానంతో రవంత పశ్చాత్తాపం కలిగింది. తొందర తొందరగా ఇవతలికి వచ్చి రంగనాయకుని కా వార్త వెల్లడించాడు. ఆచార్యుని ముఖంలో ఆత్రత గుర్తించి దాశరధి, యజ్ఞమూర్తి మొదలైన అంతేవాసు లంతటితో తమ శ్రీ భాష్యాధ్యయనానికి స్వస్తిచెప్పి సవినయంగా నమస్కరించి వీడ్కొన్నారు. రంగనాయకుని వంటివా డక్కడికి వచ్చినట్టు విని వినగానే ఆచార్యుడు విశిష్టాద్వైత వేదాంతపరమయిన శ్రీ భాష్య

వ్యాఖ్యానం ఆటాలున మధ్యలోనే ముగించినందుకు వా రందరికీ లోలోపల కొంచెం కింత బయలుదేరింది. యజ్ఞమూర్తి కది మరింత మథన కలిగించింది. అయినా వా రెవ్వరు అది అణువంతయినా పైకి వ్యక్తంకానీయలేదు.

రంగనాయకుని కప్పటికే బాగా వేళ మించి పోయినదని అనిపించింది. అందుచేత లోపలికి వెళ్లిన పిమ్మట రామానుజుని అనుమతితో అతి త్వరితంగా తన మల్ల విద్యా పాండితీ వైభవం వ్యక్తీకరించవలెనని సంకల్పించుకొన్నాడు. కాని అతని అభిలాష అనుకొన్నంత త్వరితంగా నెరవేరలేదు. కుశలప్రశ్నతో ప్రసంగం ప్రారంభించి ఆత్యంతాత్మీయతతో రామానుజయతి అతని సంసార పరిస్థితుల విశేషా లడిగి తెలుసుకొన్నాడు. మరికొంతకాలం వరకు తన సంసారయాత్ర సుఖంగా కొనసాగించడానికి ఏవిధమయిన లోటు రాదని రంగనాయ డన్నాడు. కాని రామానుజయతి కా ప్రత్యుత్తరం రవంతయినా సంతృప్తి కలిగించలేదు. అతడు యదార్థస్థితి వెల్లడించలేదని గ్రహించుకొన్నాడు. కొంచెంసే పాలోచించి ప్రశాంత స్వరంతో ప్రశ్నించాడు:

'అయితే నాయనా ! ఆ ధర్మకర్త వ్యవహారం ఏమయింది ?'

'మొన్న వారి దర్శనం చేసుకొన్నాను. ఒక వారం లోగా ఏదో ఒక మాట నిశ్చయించి చెబుతా మన్నారు!'

'ఓహో ! అలాగా ! అయితే అది శుభ శకునమే !'

'అయినా తమ రొకసారి వారితో .... '

రంగనాయకు డస్పష్టంగా తన లోలోపలి కోరిక వ్యక్తీకరించాడు.

'అక్కరలేదు ! ఆయన అనుకూలంగా ఉన్నారన్న మాటే ! ఏదో ఒక చిన్న ఉపాధి దొరకకపోదులే ! తప్పక తిరిగి ఇంకొకసారి వెళ్లి చూసి రా ! సరే దీనికేమిగాని సాములో, గరిడీలో శ్రీరంగంలో అంతటి పెద్ద పేరు సంపాదించినట్టున్నావే ! నిన్ననే నే నీ విషయం విన్నాను. నీ మెళకువ లెటువంటివో కొంచెం పరిశీలించాలని అనుకుంటున్నాను. ఇప్పుడు వీలుపడుతుందా ?'

ఆ ప్రశ్న వినగానే రంగనాయకుడు పట్టరాని మహోత్సాహంతో ఉప్పొంగిపోయాడు : తన సాము సంగతి ముమ్మందుగా తానే ప్రస్తావించవలెనని ఉబలాట పడ్డాడు. కాని ఆచార్యుడే మొట్టమొదట ఆ విషయం ప్రశ్నించగానే పెల్లుబికిన ఉల్లాసావేశంతో అతని శరీరం గగుర్పొడిచింది! ఒక్క అంగలో వీధిలో గోడ మూల ఆనించిన బాణాకర్ర చేజిక్కించుకొని రామానుజుడున్న గది కుడివైపున గున్నమామిళ్ల మధ్య విశాలావరణంలో నిలబడ్డాడు. అత్యంత వినయంతో నేలమీద వాలి సాష్టాంగ నమస్కృతి సమర్పించి కుడి ఎడమ చేతులతో అవలీలగా బాణా అంది పుచ్చుకుని నిరంతరం శరవేగంతో సాము కొనసాగించాడు!

బాణా క్రమక్రమంగా వాయువేగంతో గిరగిర తిరిగిన ధ్వని ఆ పరిసరంలో అంతట రివ్వుమని మారు మ్రోగింది ! ఆ సవ్వడి విని మామిళ్లమీద గూళ్లలో ఉన్న పిట్టలన్నివైపుల చెదరి



విశాల నేత్రాలు

పోయాయి! ఆకల కలం విన్న దాశరథి, యజ్ఞమూర్తి, అనంతసూరి మొదలయిన రామానుజుని శిష్యు లనేకు లక్కడికి వచ్చి నిశ్చల నేత్రాలతో రంగనాయకుని విద్యా నైపుణి పరిశీలించారు. మరి కొంతసేపటికి విపరీత వేగంతో బాణా తిరిగిన ధ్వని సన్నని ఈలలా వినిపించింది. రామానుజ యతి ఆ ప్రచండ వేగం గమనించి ఎంతో ఆశ్చర్య పడి తటాలున లేచి ఒకటి రెండడుగులు వేసి ద్వారం సమీపంలో నిలుచున్నాడు. దాశరథి అంతలోనే మిక్కిలి అడకువతో సమీపించి తన భుజం అవలంబనంగా సమర్పించాడు. రామానుజయతి అతనిమీద అలవోకగా అనుకొన్నాడు:

'నాయనా! దాశరథీ! నిశ్చలమై నిలిచిన ఆతని అరమోడ్పు కన్నుగవ పరిశీలిస్తున్నావా! ఆహా! ఎంతటి ఏకాగ్రత!'

ఆ పరమాద్భుత నైపుణి పరిశీలించిన పిమ్మట దాశరథి నోట మాటే వెలువడలేదు! మరికొంత సేపటికి బాణా తిరిగిన తీరే కనబడలేదు! క్రమక్రమంగా అది అదృశ్యమయిపోతున్నట్లు తోచ గట్టింది! రంగనాయకుడు క్రమక్రమంగ బాగా అలిసిన విషయం గమనించి అంతటితో సాము విరమించవలసినదని రామానుజయతి రవంత చేయెత్తి హెచ్చరించాడు. అల్లనల్లన బాణా వేగం మందగించింది. మరికొంత సేపటివరకు మల్ల విద్యలో మరికొన్ని మెళకువలతో తన అద్భుత పాండితి వెల్లడించవలెనని రంగనాయకుడు సంకల్పించుకొన్నాడు. కాని రామానుజుడిక ఆవశ్యకత లేదన్నట్లొక చిరునవ్వుతో సూచించాడు.

తిరిగి వా రుభయులు గదిలో ప్రవేశించి ఒకరొకరి కెదురుగా సమాసీను లయినారు. రామానుజుని వంటి మల్లవిద్యావేత్త తన పరిశ్రమ ఔ ఔనని మెచ్చుకొన్న తీరు పరికించి రంగనాయకుడు లోలోపల ఎంతయినా ఉప్పొంగిపోయాడు. రహస్యా లేవయినా తెలియజేయవలసినదని దోలిసి కట్టి ఎంతో అడకువతో వేడుకొన్నాడు. ఆ ప్రార్థన విన్నపిమ్మట రామానుజుని ముఖతో మంద్రమధురమయిన కలకల హాసం వెలువడింది:

'నాయనా! మల్లవిద్యలో నాకన్న నీవే ఎన్నో రహస్యా లెక్కువగా నేర్చుకొన్నావు. వాస్తవానికి నాకా విద్య లోతులేవి తెలియనే తెలియవు! ఇక్కడ ఉన్న మల్లు లందరిలోను ఇంతకుమునుపే గట్టిదిట్ట అన్న కీర్తి గడించుకొన్నావుగదా! ఇదే విధంగా ఏకాగ్రనిష్ఠతో మరి కొంతకాలంపాటు సాధన కొనసాగిస్తే ఇక దక్షిణాపథంలో అంతటి గొప్ప ప్రతిష్ఠ గడించుకోగలవు! సందేహంలేదు!'

'తమ అమోఘాశీర్వచనం!' అని రవంత శిరస్సు వంచుకొన్నాడు రంగనాయకుడు. తిరిగి వా రిద్దరి ప్రసంగము వేర్వేరు చిత్ర విచిత్ర మల్ల బంధాలమీదికి తిరిగింది. రామానుజ రంగనాయక ఉభయులు చిరకాలానికి కలుసుకున్న మల్ల మిత్రులవలె ఎంతో ఆప్యాయంగా ఎడతెగని సంభాషణ కొనసాగించారు. ద్వారంలో ఆజ్ఞకోసం నిరీక్షిస్తున్న దాశరథికే గాక మిగిలిన అంతేవాసుల కందరికీ ఆ అన్యోన్యత ఎంతో అపూర్వంగా భాసించింది. రంగనాయకుని ఎడల రవంతఅసూయరేకెత్తించింది.

—ఇంకా వుంది

అనుబంధం

13 వ పేజీతరువాయి

గోడమీకి గోడ ఆనుకుని కునికిపాట్లు పడుతోంది. ఆమెను చూస్తూంటే రాజా మదిలో అనేకమయిన గత స్మృతులు మెదిలాయి. ఆమెకు ఏభై ఏళ్ళు పైబడ్డాయి. కాని డెబ్బదిఏళ్ల మనిషి అన్నట్లుగా కృశించిపోయింది. ఆమె శరీరంలో ప్రతి ముడత వెనకా అనేక బాధల మడతలు దాగి ఉన్నాయి. ఆమె హృదయం వెన్న వంటిది. ఆమెకీ తనకీ మధ్య ఉన్న అనుబంధం తలుచుకుంటే విచిత్రంగా ఉంటుంది. ఆమె ఎవరు! తాను ఎవరు? ఇద్దరికీ ఏమిటీ సంబంధం? ఆమె ఎందుకు ప్రతి రోజూ తన రాకకోసం ఎదురుచూస్తూ ఉంటుంది? ఎందుకు తనకు కూడా ఆమెతో మాట్లాడితే అంత తృప్తి! ఇది ఏ జన్మాంతర సంబంధమో! రాజా మెదడులో ఆమె దీన చరిత్ర ఒక్కసారి గిర్రున తిరిగింది.

2

సుబ్బమ్మగారు బ్రతికిచెడ్డ వ్యక్తి. ఆమె భర్త ఉండగా వాళ్ళు కొంచెం ఆస్తిపరులే. ఓ రెండెకరాల భూమి, ఆ చిన్న పెంకుటిల్లూ మాత్రమే వారి స్థిరాస్తి. చరాస్తి అసలు లేకపోలేదు కాని ఉన్నది మటుకు ప్రత్యేకించి చెప్పుకోదగ్గది కాదు. భర్త ఆనందరావుగారు షావుకారి కొట్లో గుమాస్తాగా ఉండేవారు. పొలంమీద వచ్చే రాబడితో పొట్ట నింపుకుని, భర్త సంపాదనతో పై ఖర్చులు చూసుకుని, మొత్తంమీద గుట్టుగా సంసారం నడుపుకు వస్తుండేది సుబ్బమ్మగారు. భర్త ఎప్పుడో ప్రొద్దుననగా ఉద్యోగానికి పోయి, మళ్లీ రాత్రి ప్రొద్దుపోయి తిరిగి వచ్చేవాడు. మధ్యలో మధ్యాహ్నం ఒకసారి వచ్చి మూతికి రెండు మెతుకులు రాసుకుని మళ్లీ వెళ్లిపోయేవాడు. ఈలోగా సుబ్బమ్మగారు ఇంటిపనులు చేసుకుని, తీరిక చూసుకుని చుట్టుప్రక్కల ఇండ్లకు వెళ్లి, భారత, భాగవత రామాయణాదులు చదివి అందరికీ అర్థం అయ్యేటట్లు చెప్పేది. ఎవరికి ఏ అవసరం వచ్చినా సాధ్యమయినంతవరకూ అడక్కుండానే సహాయం చేసేది. ఆవిధంగా ఆ వాడకట్టులో అందరికీ తలలో నాలుకలాగా ఉండి "మహాతల్లి సుబ్బమ్మగారు" అని అనిపించుకుంది.

అప్పటికి సుబ్బమ్మగారికి పాతిక సంవత్సరాలుంటాయి. ఆమెకు 18 వ ఏటనే వివాహం అయింది. ఈలోగా ఆమె మూడుసార్లు గర్భం దాల్చి శిశువులను కనడం, వాళ్ళు రోజులూ, నెలలోనే వాళ్ల రోజులు పూర్తి చేసుకుని పోవడం జరిగింది. ఈ కడుపు శోకం భరించలేకపోయారు ఆ దంపతులు. పిల్లలు లేకపోయినా పరవాలేదు కాని ఈవిధంగా పుట్టి గిట్టడమనేది వారికి దుస్సహమనిపించింది. అందరికీ మంచి చేసే సుబ్బమ్మగారికి భగవంతుడు ఎందుకు అన్యాయం చేస్తున్నాడా అని ఆ వాడకట్టంతా బాధపడేది. ఆ విచారాన్ని మరచిపోవడానికే సుబ్బమ్మగారు ఎక్కువకాలం పురాణ పఠనంలో గడిపేది.

సుబ్బమ్మగారు తిరిగి గర్భం దాల్చింది. గర్భం దాల్చినందుకు సంతోషంగా ఉన్నా ఇదైనా దక్కుతుందో దక్కదో అనే నిత్యశంకతో బాధపడుతూ ఉండేవారు ఆ దంపతులు. రోజులు గడుస్తున్న కొద్దీ, పురిటిరోజులు దగ్గర పడుతూన్న కొద్దీ ఆ దంపతుల ఆరాటం హెచ్చసాగింది. ఎన్ని దేవుళ్లకు మొక్కుకుంటున్నారో అంతేలేదు.

మళ్లీ వసంతకాలం వచ్చింది. చెట్లన్నీ క్రొత్త చిగుళ్లతో రంగు రంగుల వేషాలు వేసుకుని, గండుకోయిలలకు కడుపారా తిండి పెడుతూ, వాటిచేత గానకచేరీలు చేస్తున్నాయి. అమావాస్య చీకట్లు పోయి శుక్లపక్ష చంద్రుడు దినదిన ప్రవర్ధమానమవుతున్నాడు. చివరకు ఆరోజు రానే వచ్చింది. సుబ్బమ్మగారు సునాయాసంగా మగ శిశువును కన్నది. ఆ దంపతుల ఆనందానికి అవధే లేదు. పిల్లవాడు బాగా ఆరోగ్యంగానే పుట్టాడు. ఆ దంపతులు వాడేమీ క్రొత్త విచారాన్ని తీసుకురాడనే భావించారు. వారు అనుకున్నట్లు ఆ బాలుడు దిన దిన ప్రవర్ధమాన మవుతున్నాడు. అపురూపంగా పుట్టిన ఆ పిల్లవానికి దంపతులు ముప్పదిమూడు కోట్ల దేవతలలో ముఖ్యమైన పేర్లు అన్నీ కలిపి పేరుపెట్టి, చివరని పిలవడానికి మాత్రం, వారి ఆరాధ్య దైవమయిన "రఘు" నామం ఉంచారు. ఆ శిశువుతో ఆ దంపతులు రోజు నొక క్షణంగా గడుపుతున్నారు.

రఘూ ఏడాది పిల్లవాడు అయ్యాడు. ఆరోజు రఘూ పుట్టినరోజు. ఆనందరావు ఆరోజు సెలవు పెట్టి బజారునుండి అనేకమయిన బొమ్మలూ, ఆటవస్తువులూ తెస్తున్నాడు. అవన్నీ సంచీలో వేసుకుని రిక్షాకోసం చూస్తున్నాడు. ఆ మధ్యాహ్నం కూడా ఎండ బాగా ఉంది. ఒక్క రిక్షా కూడా రావడంలేదు. ఆయన ఉత్సాహం ఆపుకోలేకపోయారు. ఎప్పుడు ఇంట్లోకి వచ్చి వ్రాలుదామా, ఎప్పుడు రఘూని ఎత్తుకుని ముద్దాడుదామా అని తత్తరపడిపోతున్నా'రాయన. ఆ సామానులు తీసుకుని హడావుడిగా ముందూ వెనకా చూడకుండా వస్తున్నాడు. రోడ్డుమీద జనసంచారం తక్కువగా ఉందేమో. లారీ ఒకటి మంచి వేగాన్న వస్తోంది. అది రావట మేమిటి, వెనకాల నుంచి ఆనందరావును గ్రుద్దట మేమిటి, రెప్పపాటు కాలంలో జరిగిపోయాయి. సందువైపుకు వెళ్లడానికి రోడ్డు దాటుతున్న ఆనందరావుగారి చేతి సంచీ ఎగిరి అంత దూరాన పడింది. అంతే .... ఆనందరావుగారి బదులు ఒక నెత్తురుముడుగూ, అందులో ఉండల్లే ఆయన శరీరం, వాటిని వెక్కిరిస్తున్నట్లు దూరాన పగిలిపోయిన బొమ్మలూ మిగిలాయి. అంతే .... సుబ్బమ్మగారి నుదుటి కుంకుమ రాలిపోయింది. ఎంతో సంతోషంతో గడపవలసిన ఆరోజు అలా శాశ్వత విచారాన్నిచ్చి ముగిసింది.

3

సుబ్బమ్మగారికి వరుసగా కలిగిన దుఃఖాల మూలంగా ఆమె హృదయం మోడువారిపోయింది. ఆ మోడుపై ఎక్కడన్నా, ఎప్పుడన్నా కొంచెం చిగురు కన్పించేది "రఘు" మాత్రమే. అపురూపంగా పుట్టి, పుట్టిన ఏడాదికే తండ్రిని దిగమ్రింగిన ఆ నిర్భాగ్యుని సాకడానికి ఆమె ద్విగుణీకృత బాధ్యత స్వీకరించింది. రఘుని ఆమె అల్లారు ముద్దుగా పెంచింది. వాడిమీద ఈగను కూడా వాలనిచ్చేదికాదు. ఉన్న ఆ కాస్త ఆస్తినే జాగ్రత్తగా నిర్వహించుకుంటూ వాడికి ఏ లోటూ రానీకుండా మహారాజా బిడ్డలా చూసుకొంటోంది ఆమె. రఘు స్వతహాగా చురుకైన పిల్లవాడు. అందమైనవాడు. వాడి ఆటపాటలు అందరికీ ముద్దు కల్పించేవి. అందులో సుబ్బమ్మగారిమీద ఉండే గౌరవాభిమానాలవల్ల ఆ వాడలో ఉన్నవాళ్లందరూ ఆ పిల్లవాడిని అతి గారాబంగా చూసేవారు. ఆవిధంగా రఘు అమిత గారాబంతో ఏడు సంవత్సరముల వరకూ పెరిగాడు.

ఏడవ సంవత్సరంలో రఘూని బళ్లో చేర్పించారు. నిత్యమూ అమిత గారాబంలో పెరిగిన రఘుకి ఈ బడి వాతావరణం ఏమీ నచ్చలేదు. మేస్టరుగారు అక్షరాలు దిద్దమనడం, ఏమిటేమిటో అనమనడం, వినమనడం, ఇవన్నీ తలనొప్పి పుట్టించేవి. కాని రఘూకి బడికి రావడానికి ఒకవిధంగా ఉత్సాహంగా ఉండేది. ఎందుకంటే రఘు తెచ్చే తాయిలాలకోసం అనేకమంది కుర్రవాళ్ళు వాడి చుట్టూ చేరేవాళ్లు. వాళ్లందరికీ రఘు నాయకుడు. పంతులుగారు ఉన్నంతసేపూ ఏదోవిధంగా ప్రాణాలు బిగపట్టుకుని కూర్చునేవారు. బడి వదిలిపెట్టగానే "హాయ్" అని అరుచుకుంటూ

ప్రసాదించు!

క్రిను కొలుకుల వార
దాగు నిత్యతిమిరాల
దోచు దీపాలు వెలిగించు
భగవాన్! కాంతిప్రసరించు.

ఎదఎదనుతాకు మెత్తని
చీకట్లు చీల్చునురక్తి
కిరణాలు ప్రసరించు
భగవాన్! ఆశప్రసాదించు.

మాలోని నరకుణ్ణి
చెండాడ చైతన్యబాణాలు వెయ్యి
భగవాన్! సత్యభామ నిల దించు
దీపావళి ప్రసాదించు!

మరోసారి అవతారమెత్తు
భగవాన్! మరొకసారి
అవతారమెత్తు
దీపావళి ప్రసాదించు!

——వీరాజీ.

అనుబంధం

పరిగెత్తుకుంటూ వెళ్ళి దగ్గర్లో ఉన్న పాడుబడ్డ శివాలయంలో చేరేవారు. అక్కడ వాళ్ళకి ఆటుకోడానికి కావలసినంత అవకాశం ఉండేది. ఆవిధంగా పెరుగుతున్న రఘుకి రోజురోజుకూ ఆటలంటే శ్రద్ధ, పాఠాలంటే అశ్రద్ధ పెరిగిపోతుండేవి. వాడికి చెప్పి చెప్పి పంతులుగారి ప్రాణం విసిగి పోయింది. సుబ్బమ్మగారితో వాడి చదువు విషయం చెప్పినా ఆవిడ పట్టించుకునేది కాదు. "ఆ .... ఏదో కుర్రతనం .... నాలుగు రోజులు పోతే వాడే చదువుకుంటాడు. వాడి కేమైనా తెలివితక్కువ కనుకనా ?" అనేది. పంతులుగారు వచ్చిన దారినే వెళ్ళేవారు. మరీ ఎక్కువగా చెబితే, ఆవిడ ప్రాణం విసిగి "చూడండి పంతులుగారూ .... వాడిని గురించి ఎక్కువ బెంగ పడకండి. వాడు చదివి ఉద్ధరించవలసింది మాత్రం ఎవరిని .... చదువుకోకపోయినా ఉన్నదేదో వాడికి సరిపోతుంది .... వాడికి వచ్చే గీత ఉంటే అదే వస్తుంది. ఏదో వాడికి కాలక్షేపం అవుతుందని బళ్ళో వేయించాం కానీ వాడు చదువుకోకపోతే మాత్రం నష్టమేమి ఉంది" అనేది. వచ్చిన పంతులుగార్లు బుర్ర గోక్కుంటూ, మనస్సులో లెంపలు వేసుకుని వెళ్ళిపోయేవారు. వాళ్ళ ప్రాణం విసిగి వాడి విషయం మళ్ళీ ఎప్పుడూ పట్టించుకోలేదు. వాడిని ఒకే క్లాసులో ఉంచడానికి వాళ్ళకి ప్రాణం విసిగి ఏ రెండేళ్ళకో, మూడేళ్ళకో పై క్లాసులోకి నెట్టేవారు.

ఆవిధంగా ఐదవ ఫారం వరకూ నెట్టుకు వచ్చాడు రఘు. అదిలించేవారు లేకపోవడంతో రఘూ విచ్చలవిడిగా తిరగడం మొదలుపెట్టాడు.

సిగరెట్లు త్రాగడం, పేకాటాడడం మొదలైనవి బహు చురుకుగా నేర్చుకొన్నాడు. బడికి ఎప్పుడో బుద్ధిపుట్టినప్పుడు వెళ్ళడం, లేకపోతే పాడుపడ్డ శివాలయంలో, మండపంలో కూర్చుని ఈలవేసుకుంటూ పేకాట ఆడడం. వీడి వరస సుబ్బమ్మగారికి ఏమీ నచ్చలేదు. కాని వాడిని మందలించే ధైర్యం ఆమెకు లేదు. తండ్రిలేని బిడ్డడు, మనస్సు ఏమి చిన్నబుచ్చుకుంటాడోనని బాధ పడేది. ఇరవయ్యోవడిలో పడ్డా, అతను ఆమెకు పసివాడిలాగానే కన్పించాడు. కొంచెం వయస్సు వస్తే వాడే దారికి వస్తాడు అనుకునేది ఆమె. కాని ఆ ఆశ నిరాశ అయింది. ఎప్పుడైనా మరీ చిరాకెత్తి కొంచెం మందలిస్తే రఘూ ఒక వెర్రినవ్వు నవ్వి వెళ్ళిపోయేవాడు. వాడికి కావలసినంత డబ్బు అమ్మ ఇయ్యవలసిందే. లేదా తనే అమ్మ పెట్టెలోంచి తీసుకునేవాడు. ఆమె అడ్డు చెప్పలేకపోయేది.

ఆరోజు ఏ కళ నున్నాడో రఘూ బడికి వెళ్ళాడు. ఇంగ్లీషుకి క్రొత్త మాస్టారు వచ్చారు. ఆయన ఆ స్కూలులోనే పనిచేస్తున్నా ఆ క్లాసుకి రావడం అదే క్రొత్త. ఆయనంటేనే బడిపిల్లలకు హడల్. ఆయన క్లాసులోకి రాగానే పిల్లలంతా ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని కూర్చున్నారు. ఆయన

కీళం చెప్పి అందులోని ప్రశ్నలు వరుసగా పిల్ల లను అడుగుతూ వస్తున్నాడు. రఘుని రెండు మూడు ప్రశ్నలు అడిగినా అతను సమాధానం చెప్పలేకపోయాడు.

"మనిషిని చూడబోతే ఎద్దల్లే ఉన్నావు. చదువు చూడబోతే మొద్దల్లే ఉంది .... బెంచెక్కు" అన్నారు మాష్టరు. క్లాసంతా గొల్లున నవ్వారు. "స్టెండప్పు" అని మాష్టరు బల్లమీద గట్టిగా కొట్టారు. రఘుకి తల తీసేసినంత అవమానం అయింది. ముఖం ఎర్రబడిపోయింది. అలాగే నిల్చుండిపోయాడు. "ఎక్కవేం" అన్న మేష్టరు కేకతో ఉలిక్కిపడి అప్రయత్నంగా బల్ల ఎక్కి నిలబడ్డాడు. కళ్లనీళ్లు మినహా ఏడుపు వచ్చేస్తోంది. ప్రయత్నంమీద ఆపుకుంటున్నాడు. అతని అవస్థ కొంచెంసేపు గమనించి మాష్టరు, ఓ పావు గంట అయ్యాక మళ్లీ కూర్చోమన్నారు.

రఘు కూర్చున్నాడే కాని అతని హృదయం ఉడికిపోతోంది. అవమాన భారంతో కృంగిపోతు న్నాడు. మాష్టరుపైన ఏవిధంగానైనా కసితీర్చు కోవాలనుకుంటున్నాడు. ఆ కసి పట్టలేక నోటు బుక్కు తీసుకుని అందులో మొరుగుతున్న కుక్క బొమ్మ వేసి దానిక్రింద మేష్టరుగారి పేరు వ్రాశాడు. అంతలో పూరుకోక ఆ బొమ్మని ప్రక్క కుర్రాడికి చూపించాడు. అది చూసి వాడు ఇకిలించాడు. అక్కడ ఏదో వింత ఉందని మరి రెండు వెనక తలకాయలు ముందుకు సాగాయి. ఇక్కడ ఏదో కుంభకోణం జరుగుతోందని పసి కట్టారు మేష్టరుగారు. అకస్మాత్తుగా వచ్చి నోటుబుక్కు లాక్కుని చూశారు. అనుకోకుండా జరిగిన ఈ సంఘటనకి రఘు తెల్లబోయాడు. మిగతా కుర్రవాళ్లు ఎవరి సీట్లలో వాళ్లు బుద్ధి మంతులులా కూర్చొన్నారు. క్లాసంతా అటు పైపే చూస్తోంది. మాష్టరుగారు కోపం పట్ట లేక పోయారు. ఫెడీ ఫెడీ రఘుని రెండు చెంప కాయలు వాయించి బయటకు గెంటేశారు. రఘు పుస్తకాలు తీసుకుని ఉడికిపోతున్న రక్తంతో [illegible] చేరాడు. అక్కడ మిత్రబృందం ఆటకు రమ్మనమని పిలిచింది కాని వెళ్లలేదు. జరిగిన అవమానాన్ని తల్చుకుని ఎలా ప్రతీకారం తీర్చుకోవాలా అని ఆలోచిస్తూ మెట్లమీద కూర్చుండిపోయాడు. అంతే .... ఆరోజునుంచి మళ్లీ రఘు బడికి వెళ్లలేదు. సుబ్బమ్మగారు గోల పెట్టింది. బ్రతిమాలింది. ఫలితం లేక పోయింది. చివరికి బాధ పట్టలేక గట్టిగా కేకలు వేసింది. దాంతో రఘు రెచ్చిపోయి రెండు రోజులు ఇంటికి రావడం మానేశాడు. సుబ్బమ్మ గారు ఒకరోజు ఓరుసుంకొద్దీ పూరుకున్నా, రెండవ రోజు మమత చంపుకోలేక స్వయంగా గుళ్లోకి వెళ్లి కొడుకుని బ్రతిమాలి ఇంటికి తీసుకువచ్చింది. బళ్లో జరిగిన సంఘటనకు, కొడుకు ప్రవర్తనకు ఆమె హృదయం ఎంతగానో క్షోభించింది. కాని చేసేది ఏముంది ? మొక్కగా వంగనిది మ్రానై వంగుతుందా !

తల్లి అలుసు చూసుకుని రఘు మరీ పేట్రేగి పోయాడు. బడికి వెళ్లే అవసరం కూడా తీరి పోవడంతో అతను మరీ విశృంఖలంగా తిరగడం ప్రారంభించాడు. దుర్వ్యసనా లన్నిటికీ పాల్పడ్డాడు. డబ్బును మంచినీళ్లలాగా ఖర్చుపెడుతున్నాడు. రోడ్డుమీద పోయే ఆడ వాళ్లను చూసి ఈలలు వేయడం, వెకిలి వేషాలు వేయడం, [illegible] మొదలైన తప్పుడు పనులన్నీ చేసేవాడు. రోజు రోజుకీ రఘుని గూర్చి సుబ్బమ్మగారికి ఫిర్యాదులు ఎక్కు వగా రావడం మొదలుపెట్టాయి. ఆవిడ నోటి మంచితనంవల్ల, అందరికీ ఏదోవిధంగా సర్దిచెప్పి పంపేస్తూ ఉండేది. ఆవిడమీది గౌరవం కొద్దీ అందరూ కూడా ఎక్కువగా గోల చేసేవారు కాదు. కాని రఘు అత్యాచారాలు రోజురోజుకీ మితిమీరి పోతుంటే ఎవరు మాత్రం పూరుకుంటారు.... ఎన్నాళ్లని పూరుకుంటారు.? అయినింటి ఆడ బడుచులను వాగా అల్లరి పెడుతుంటే ఎవరు మాత్రం సహిస్తారు ? ఇవన్నీ విని సుబ్బమ్మగారి [illegible] కట్టింది. అందరూ "ఎటువంటి ఇల్లాలికి ఎటువంటి కొడుకు పుట్టాడు" అని బాధపడేవారు. ఇవన్నీ చూసి సుబ్బమ్మగారు తనకి చావైనా రాదేమి భగవంతుడా అని బాధపడేది.

ఆరోజు సాయంత్రం మసక చీకటి పడు తోంది. సుబ్బమ్మగారు వంటపని పూర్తి చేసుకుని అప్పుడే సావిట్లోకి వచ్చింది. వీధిలో ఏమిటో గోలగా ఉంటే ఏమిటా అని వీధిలోకి వచ్చింది. పది మంది పోగయి ఆమె ఇంటివైపే వస్తున్నారు. వారి మధ్యలో రఘుని నలుగురు పట్టుకుని తన్ను కుంటూ తీసుకువస్తున్నారు. ఇంకా ముందు ముగ్గురు నలుగురు ఆడవాళ్లు ఉన్నారు. ఈ గుంపు వెనకాల పది పదిహేను మంది పిల్లగాంగు— అంతా కోలాహలంగా ఉంది. ఆ గుంపంతా సుబ్బమ్మ గారి ఇంటిముందు నిలిచింది. ఆ దృశ్యం చూసే సరికి ఆమె గుండె గతుక్కుమంది.

ఆ జనంలోంచి ఒకడు "ఏమమ్మా, మమ్మల్ని ఈ వాడలో ఉండమంటావా. లేక పొమ్మంటావా ?" అని అరిచాడు.

మరొక గొంతు "ఏమమ్మోయి. నీ కొడుకుని దారిలోకి తెచ్చుకుంటావా—వాడి ముక్కలు విరగ కొట్టి మూల పారేయమంటావా ?" అని అరి చింది.

ఇంకొకడు "అసలేం చేస్తుంది. ఆ తల్లి పెంపకమే పిల్లలా చేసింది" అన్నాడు.

ఇవన్నీ చూసి సుబ్బమ్మగారికి ఒళ్లు కంపిం చింది. అందులో జనం మాటలు వింటుంటే మతి పోసాగింది ఆమెకు.

ఆమె కంపితస్వరంతో "ఆగండి నాయనా .... ఆగండి .... అసలు ఏం జరిగింది ? .... వాడిని విడిచిపెట్టండి" అంది.

అందులో ఒకడు "ఇంకా ఏం జరగాలమ్మా. ప్రక్కవీధిలో రామయ్యగారమ్మాయి పంపుదగ్గర నీళ్లు పట్టుకోడానికి వచ్చింది. సందు చీకటి చీక టిగా ఉంది. జనం సరిగ్గా లేరు. ఈడు అటే ఒస్తుండాడు గామోసు. ఎవరూ లేరని ఎనకాల నుంచి పైట లాగాడు. ఆ అమ్మాయి భయపడి అరవబోతే [illegible]. ఆ అమ్మాయి కేకలు పెట్టింది. ఆ సందు మొగలో కిళ్లీకొట్టు దగ్గర వాళ్లప్పయ్య ఉన్నాడు. ఆ కేకలు విని యునా, మరి నలుగురూ పరిగెత్తుకు వచ్చారు. వీణ్ణి పట్టుకు నాలుగు తన్నారు. ఈలోపల మేమంతా వచ్చాం. ఈ ఇదంగా అయితే ఈవాడ కట్టున కాపురం చేయగలమా ?" అన్నాడు.

ఇది వినేసరికి సుబ్బమ్మగారికి పట్టరాని కోపం వచ్చింది. ఆవేశం పట్టలేక చకచకా వెళ్లి రఘు జుట్టు చేతితో గట్టిగా పుచ్చుకుని తల గుంజుతూ "ఛీ, వెధవా. నా కడుపున చెడ బుట్టావు. నువ్వూ నీ అన్నలతోబాటు చచ్చిఉంటే నా కింత బాధ ఉండకపోను....ఛీ, నీ ముఖం నాకు చూపించకు.... ఛూ .... " అని చెడామడా లెంపలు వాయించి, ముఖాన ఉమ్మేసి, జనంతో "నాయనలారా .... మీ ఇష్టం .... వాడిని ఏమైనా చేసుకోండి ...." అని ఏడుస్తూ ఇంట్లోకి పోయి తలుపు వేసు కుంది.

ఆవిడ దుఃఖం చూసేసరికి ఎవరి మటుకు వారు బాధపడి చల్లగా జారుకున్నారు, రఘుని అక్కడ వదిలేసి. రఘు పదిమందిలో తనకు జరి గిన అవమానం, అందులో తల్లి మూలంగా జరిగి నది భరించలేకపోయాడు. అంతే ఆ రాత్రికి రాత్రే పూర్లోంచి పరారీ అయ్యాడు. పోతూ పోతూ ఎప్పుడు దాచాడో ఏమో ఇంట్లో ఉన్న డబ్బూ దస్కం కూడా తీసుకుని మరీ వెళ్లిపోయాడు.

సుబ్బమ్మగారు ఏడ్చింది .... ఏడ్చింది .... కళ్లలో నీరు ఇగిరేవరకూ ఏడ్చింది. అయినా మరి అయిదేళ్ల వరకూ రఘు జాడ లేదు.

4

రెండవ ప్రపంచ యుద్ధం ప్రచండంగా జరుగు తోంది. ఆరు నెలల క్రితం సుబ్బమ్మగారికి రఘు దగ్గర నుంచి ఉత్తరం వచ్చింది. తను గత రెండే ళ్లుగా సైన్యంలో పనిచేస్తున్నట్లు, త్వరలోనే యుద్ధం అయిపోయాక తల్లిని కలుసుకోబోతు న్నట్లు వ్రాశాడు. ఆ ఉత్తరంలో తాను పూర్వం చేసిన తప్పులకు పశ్చాత్తాపం, తన తల్లిని కలుసుకోవాలనే ఆరాటం, తాను గౌరవనీయమైన ఉద్యోగం చేస్తున్నాడు గనుక, వచ్చిన వెంటనే తల్లిని సుఖంలో పెట్టి పూజించాలనే కాంక్ష అన్నీ హృదయపూర్వకంగా వెళ్లగక్కాడు. ఆ ఉత్తరం వచ్చిన రోజున సుబ్బమ్మగారి ఆనందం [illegible]. ఆమె అంతటి ఆనందాన్ని అనుభవించలేదు. ఆ ఉత్తరాన్ని చూసి ఆమె కొడుకు వచ్చినట్టు మురిసిపోయింది. కొడుకు ఇన్నాళ్లకైనా ప్రయో జకు డైనందుకు ఉప్పొంగిపోయింది. కాని సైన్యంలో ఉన్నందుకు బెంగపడింది. అంతటి చల్లని కబు రును తీసుకువచ్చిన పోస్టుమేన్ రాజాను వేనోళ్ల పొగడింది. అతనికి ఐదు రూపాయలు బహుమానం ఇచ్చింది. పని గట్టుకు వెళ్లి ఆ వార్త ఆ వాడ కట్టంతా చెప్పుకువచ్చింది.

ఆరోజునుంచీ ఆమెకు రాజా ఎంతో ఆప్త బంధువు అయ్యాడు. రోజూ అతను వచ్చేటప్పుడు వీధిలో నిలబడి "అబ్బాయి దగ్గరనుంచి ఉత్తరాలు

అనుబంధం

ఏమైనా వచ్చాయా" అని అడిగేది. రాజుని పిలిచి మరీ, మజ్జిగతేట ఇచ్చేది. అతను అది త్రాగి అక్కడ ఒక్క పావుగంటసేపు విశ్రాంతి తీసుకుని తిరిగి బీటుకి వెళ్ళేవాడు. ఆమె నిష్కల్మష హృదయాన్ని అతను ఎంతో అభిమానించేవాడు. అతనికి తెలియకుండానే అతనికి ఆమెపై మాతృభావం ఏర్పడింది. ఆమెతో మాట్లాడుతుంటే అతనికి ఎంతో తృప్తిగా ఉండేది. చనిపోయిన అతని తల్లి జ్ఞాపకానికి వచ్చేది. రాజుకి ఎవరూ లేరు. ఒక్క చెల్లెలు మాత్రం ఉంది. ఆమెకు పెళ్ళిచేసి పంపించేశాడు. పాతికేళ్ళున్నా తను ఇంకా అవివాహితుడే.

రఘూ తరుచు తల్లికి ఉత్తరాలు వ్రాస్తుండే వాడు. ఆ ఉత్తరాలు రాగానే రాజు ఎంతో సంబర పడేవాడు. ప్రత్యేకంగా త్వరగా తీసికెళ్ళి సుబ్బమ్మ గారికి ఇచ్చేవాడు. ఆమెకు వయస్సు ముదరటంతో, విచారంతో చూపు ఆనేది కాదు. మనిషి ఆకారం కనిపించినా ముఖం స్పష్టంగా కనిపించేది కాదు. ఇంట్లో పని మాత్రం అలవాటు చొప్పున చేసుకుపోయేది. అందుచేత ఉత్తరం రాగానే రాజుచేతే చదివించుకొనేది. అది చదువుతూ రాజుకూడా సాక్షాత్తూ తన అన్నే వ్రాసినట్లు సంబరపడేవాడు. ఆమె కొడుకు ఎదురుగా ఉన్నట్లే మురిసిపోయేది. అలా ఇద్దరూ ఎంతో సంతోషంగా గడిపేవారు ఉత్తరం వచ్చిన రోజున. సమాధానాలు కూడా రాజు చేతనే వ్రాయించేది. అతను వద్దన్నా వినక పట్టుబట్టి రాజు గురించి కూడా వ్రాసేది.

ఈ ఆరు నెలలలో సుబ్బమ్మగారికి రాజు అతి సన్నిహితు డయ్యాడు. పని పూర్తి అవగానే ఏమీ తోచకపోతే రాజు కూడా వచ్చి అక్కడ అరుగు మీద కూర్చునేవాడు. సుబ్బమ్మగారు రఘును గూర్చిన విషయాలు అన్నీ ఏమీ దాపరికం లేకుండా చెప్తూండేది. చిన్ననాటి ముచ్చట్ల దగ్గర నుంచీ అన్నీ ఎంతో వివరంగా చెప్పేది. అవన్నీ ఎంతో ఆసక్తితో వినేవాడు రాజు. ఏమైనా రఘు ఈనాటికి ప్రయోజకు డైనాడుకదా అని ఇద్దరూ సంతోషించేవారు.

యుద్ధం జరుగుతున్నంతకాలం రఘూ క్షేమం గురించి సుబ్బమ్మగారూ, రాజూ చాలా ఆందోళన చెందేవారు. అతని క్షేమానికై వారు నిత్యమూ భగవంతుని ప్రార్థించేవారు. అతని రాకకై వేయి కన్నులతో ఎదురు చూసేవారు. రఘూ కూడా సాధ్యమయినంత తరచుగా ఉత్తరాలు వ్రాస్తుండేవా వాడు. ప్రతినెలా తల్లికి ఒక ఇరవై రూపాయలు పంపుతుండేవాడు. ఆమె తన కష్టాలు ఇంక గట్టెక్కాయనే భావించేది. కృష్ణా, రామా అనుకొంటూ కొడుకు చేతిమీదుగా వెళ్ళిపోవాలని కోరుకునేది.

యుద్ధం ముగిసింది. ప్రపంచంలో శాంతి తిరిగి నెలకొంది. సైన్యాన్ని ఇళ్ళకి పంపించేస్తున్నారు. ఆరోజు రఘూవద్ద నుంచి తల్లికి ఉత్తరం

చ్చింది; మరొక్క నెలలో తాను తిరిగి వస్తు న్నట్టు. ఆ ఉత్తరాన్ని చదివి ఎంతగానో ఆనందించారు రాజూ, సుబ్బమ్మగారూను. ఆ ఉత్తరాన్ని పదేపదే చదివించుకుంది. వారి సంతోషం వర్ణనాతీతం.

రోజు ఒక్క యుగంగా గడుపుతున్నారు. సుబ్బమ్మగారూ, రాజూను. రఘూ ఎప్పుడు వస్తాడా అని వేయి కళ్లతో ఎదురు చూస్తు న్నారు. రోజూ, రాజా ఇంటివైపు రాగానే ఆమె "అబ్బాయి ఏమైనా వ్రాశాడా" అనేది. "లేదమ్మా .... ఉంటే ఇంత సేపా" అనేవాడు రాజా నవ్వుతూ. అలా ఎదురుచూడగా చూడగా ఒక ఇరవై రోజుల తర్వాత రఘు దగ్గర నుంచి ఉత్తరం వచ్చింది; తాను వచ్చేనెల 15వ తారీఖున బందర వస్తున్నట్టు. "అబ్బ! వచ్చేనెల పదిహేనవ తారీఖా! ఇంకా ఇరవై రోజులు ఉంది. ఈ ఇరవై రోజులూ గడవటం ఎలా ? ఆ ఆలోచన వచ్చేసరికి వారి హృదయాలు భారంతో క్రుంగిపోయేవి. రఘు మళ్లీ ఉత్తరం వ్రాస్తానని వ్రాశాడు. "పోనీలే. ఉత్తరమైనా ఈలోగా వస్తుందికదా." అని కొంచెం తృప్తిపడ్డారు.

వారం రోజులు గడిచాయి. పది రోజులు గడిచాయి .... పదిహేను రోజులు గడిచాయి. రఘూ వద్ద నుంచి ఉత్తరం లేదు. సుబ్బమ్మగారూ, రాజూల ఆరాటం ఇంతింతని చెప్ప నలవికాదు. రఘు ఎలా ఉన్నాడో ఏమో ! ఎప్పుడూ ఉత్తరాలు వ్రాయడంలో ఇంతటి ఆలస్యం చేయలేదు. కారణం ఏమిటయి ఉంటుందో వారిద్దరికీ అంతు పట్టలేదు.

ఆరోజు మధ్యాహ్నం మామూలు ఉత్తరాలు పంచుతూ రాజా సుబ్బమ్మగా రింటికి వచ్చాడు. ఆరోజు ఎండ కూడా తీక్షణంగానే ఉంది. మామూలుగానే సుబ్బమ్మగారు అతనిని పిలిచి మజ్జిగ ఇచ్చింది.

ఆమె "మా బాయన ఈపాటికి బయలుదేరే ఉంటాడు... ఇంకెంతలే. ఇంకో వారం రోజులలో కాదూ !" అంది.

రాజా "రాకేమమ్మా .... తప్పక వస్తాడు" అన్నాడు.

ఆమె "మా బాబుకి పులిహోరా, పేమ్యా, వగ్గుబియ్యం కలిపిన పరమాన్నం ఎంతో ఇష్టం. రాగానే అవి చేసిపెడతా. ఆ రోజంతా నీవు కూడా ఇక్కడే ఉండిపోవాలి" అంది.

ఆమె ఇంకా ఏమేమో చెప్పుకుపోతోంది. ఆ మాతృవాత్సల్యం చూస్తుంటే రాజుకి ఒళ్లు పులకరించింది. తనకు ఆ అదృష్టం లేనందుకు కించిత్తు మనస్సు ఖేదించింది. కాని తల్లిని మరిపించే సుబ్బమ్మగారి ఆదరణ జ్ఞాపకానికి వచ్చి తనూ అదృష్టవంతుడనే అనుకున్నాడు.

ఇంక వేళ అవబోతోందని రాజా లేవబోతున్నాడు. ఇంతలో టెలిగ్రాఫ్ మెసెంజర్ ఎర్ర సైకిల్ వేసుకుని వచ్చి ఇంటిముందు ఆగాడు. లోపలికి వస్తూనే "సుబ్బమ్మగారు ఎవరమ్మా" అంటూ వచ్చాడు. రాజా "ఆ .... ఇక్కడే .... ఏం" అని అడిగాడు.

అతను "ఆమెకు టెలిగ్రాం ఉంది" అంటూ టెలిగ్రాం రాజాచేతి కిచ్చి సంతకం పెట్టించుకుని వెళ్లిపోయాడు.

టెలిగ్రాం అన్నమాట వినగానే సుబ్బమ్మగారి గుండె ఝల్లుమంది. "ఎక్కడినుంచి బాబూ" అంది.

రాజా కూడా ఆతృత పడ్డాడు. "ఇంకెక్కడి నుంచి అయివుంటుందమ్మా .... మన రఘూనే తాను వస్తున్నట్టు టెలిగ్రాం ఇచ్చి ఉంటాడు." అన్నాడు కవరు చింపుతూ.

"నిజంగానే" అంది సుబ్బమ్మగారు ఆనందం పట్టలేక.

కవరు చింపి టెలిగ్రాం తీసి చదువుకోసాగాడు రాజా. అతని కళ్ళు గిర్రున తిరిగి పోవడం మొదలు పెట్టాయి. క్రింద నేలంతా తిరిగిపోతున్న ట్లనిపించింది. ఆ టెలిగ్రాం ఆర్మీ ఆఫీసుల వద్ద నుంచి వచ్చింది. స్వగ్రామానికి తిరిగి వస్తున్న రఘు అస్సాం అడవులగుండా ప్రయాణం చేస్తుండగా మలేరియాకి గురయ్యాడని, క్రితంరోజు బేస్ హాస్పిటల్లో మృతి చెందాడని కబురును మోసుకువచ్చింది ఆ టెలిగ్రాం.

అప్రయత్నంగా ఒక వెర్రి కేక వేశాడు రాజా. "ఏమిటేమిటి" అని కంపిత స్వరంతో అడిగింది సుబ్బమ్మగారు.

ఆమె ప్రశ్నతో ఈ లోకంలోకి వచ్చిన రాజా ఆమెవంక చూస్తూండిపోయాడు అశ్రు పూరిత నయనాలతో.

ఆమె తిరిగి "ఏమిటి బాబూ అంత కేక వేశావు" అని ఆదుర్దాగా అడిగింది.

అతను "ఏమి లేదమ్మా. కండచీమ కుట్టింది కాలివ్రేలిని. అందుచేత అరిచాను. పోయిందిలే" అన్నాడు.

ఆమె "అయ్యో ఎంత పనయింది. నెత్తురు వస్తోందా. తడిగుడ్డ తెస్తా ముండు" అంటూ లోనికి వెళ్లింది.

ఆమె తిరిగి వచ్చేలోగా రాజా మస్తిష్కంలో అనేక ఆలోచనలు పెను తుఫాను రేకెత్తించాయి. ఆ నిష్కల్మష మాతృమూర్తికి, వేయి కన్నులతో కొడుకు కోసం ఎదురు చూస్తున్న ఆ వృద్ధమాత జన్మించినదాదిగా కష్టాలే కాని సుఖాలు ఎరగదు. ఆ అభాగ్యజీవికి, పదిమందికీ మంచి చేసినా తాను సుఖపడ నోచుకోని ఆ నిర్భాగ్య జీవికి ఈ వయస్సులో ఈ దుఃఖవార్త చెప్పడం ఎలాగో తెలియలేదు. ఆ వార్త విని ఆమె తట్టుకోగలదా? ఆమె పంచ ప్రాణాలూ పంచభూతైక్యం చెందవా? నిత్యమూ తన నుంచి మంచి వార్తలను మాత్రమే ఎదురుచూసే ఆమెకు ఈ దుఃఖవార్త చెప్పి ఆమెను క్షోభపెట్టడ మెలా ? ఈ ఆలోచనలతో అతను సతమత మవుతున్నాడు.

ఇంతలో సుబ్బమ్మగారు లోపలినుంచి తడి గుడ్డ తీసుకువచ్చింది. "కా లేది నాయనా" అంటూ తడుముకుంటూ అతని దగ్గరకు వచ్చింది.

అప్రయత్నంగా రాజా కాలు ముందుకు సాచాడు. ఆమె కాలివ్రేళ్లని తడిమి వాటికి తడిగుడ్డ చుడుతూ "గాయం ఎక్కడ నాయనా,

అనుబంధం

రక్తం వచ్చినట్లు లేదే" అంటూ గుడ్డను చుట్టడం పూర్తి చేసింది.

అందుకు సమాధానంగా ఆమె ముంజేతిమీద రెండు కన్నీటి చుక్కలు పడ్డాయి. రాజుకు పెళ్ళుబికి వస్తున్న కన్నీటికి ఆనకట్ట కట్టగలిగినా, ఆ రెండు చుక్కలూ మాత్రం, అతని ప్రయత్నం నుంచి తప్పించుకుని క్రిందకు జారగలిగాయి.

"ఏమిటి నాయనా" అంది సుబ్బమ్మగారు ఆదుర్దాగా.

"కుట్టినది కందిరీగైనా తేలు కుట్టినంత బాధగా ఉందమ్మా. మరేం దిగులు పడకు. అదే తగ్గిపోతుంది" అన్నాడు గద్గదస్వరంతో.

"ఓర్చుకో నాయనా. తడిగుడ్డ చుట్టగా కొద్ది సేపట్లోనే తగ్గిపోతుంది .... ఆఁ మరిచాను .... ఇంతకీ ఆ టెలిగ్రాం ఏమిటి నాయనా ?" అంది. ఈ హడావుడిలో దాని సంగతే మరిచిపోయింది. ఆమె.

ఆ ప్రశ్న రాజుని వేయి శూలాలతో గ్రుచ్చింది. ఏమి బదులు చెప్పాలో తెలియక కొట్టుమిట్టాడుతూ అప్రయత్నంగా "మన రఘువర్ధనుంచే నమ్మా. అన్న ప్రకారం 15 వ తారీఖుకి వస్తున్నాడుట" అనేశాడు.

"ఆఁ .... నిజంగా .... ఎంతటి చల్లని మాట చెప్పావు నాయనా. వెయ్యేళ్ళు చల్లగా వర్ధిల్లు. నీ నోటితో ఎప్పుడూ శుభాన్నే చెబుతావు. ఉండు. నీ నోరు తీయజేస్తాను" అంటూ లోపలికి వెళ్ళింది.

తాను ఏమి చెప్పాడో గ్రహించుకున్న రాజు దాని పర్యవసానం . ఏమవుతుందో తెలియక కొట్టుమిట్టాడుతున్నాడు. తెలియని భయంతో తల పట్టుకుని కూర్చుండిపోయాడు.

ఇంతలో సుబ్బమ్మగారు లోపలనుంచి కొంచెం పటికబెల్లం తీసుకువచ్చింది. "ఏది నాయనా. నోరు తెరు. నా చేతితో నీ నోటికి అందిస్తా." అంటూ దగ్గరికి వచ్చింది.

అవంతమయమూర్తిని చూస్తుంటే, ఆమెకు కలిగిన దుఃఖాన్ని తలుచుకుంటుంటే రాజు దుఃఖం ఆగలేదు. పట్టు బలవంతంమీద అపుకున్న దుఃఖం ఒక్కసారి కట్టలు తెంచుకుంది. "పద్దమ్మా" అంటూ ఆమెను కౌగలించుకుని వెక్కివెక్కి ఏడ్చాడు.

"ఏమిటిది నాయనా .... ఏ. ఏ. ఏమి జరిగింది." అంటూ కంగారుగా అడిగింది సుబ్బమ్మగారు.

"ఏమీ లేదమ్మా .... ఈ ఆనంద సమయంలో నీవు పడ్డ కష్టాలన్నీ జ్ఞాపకానికి వచ్చాయి. నీ కష్టాలన్నీ ఈనాటికైనా గట్టెక్కుతున్నాయి. కదా అని ఆనందం వేసింది. ఆ ఆనందాతిశయం పట్టలేక ఏడుపు వచ్చిందమ్మా" అన్నాడు. గట్టి ప్రయత్నంమీద దుఃఖాన్ని దిగమింగుకుని.

"నిజమే నాయనా. కష్టాలు కలకాలం ఉంటాయా. ఆ రామచంద్రుడు ఇన్నాళ్ళకి నన్ను చల్లని చూపు చూశాడు. ఇంకముందు మీరిద్దరే నాయనా ఈ గ్రుడ్డిదానికి రెండు కళ్ళూను

అంది కన్నీళ్లు వత్తుకుంటూ.

రాజా ఇంక "నేను వెళ్లి వస్తానమ్మా. చాలా పొద్దుపోయింది" అంటూ సంచి భుజాన వేసుకుని భారంగా నడక ముందుకు సాగించాడు.

అతను వెళ్లిన వైపే ఆర్ద్ర నయనాలతో చూస్తూ ఉండిపోయింది ఆమె. ఆమె భౌతిక నేత్రాలకు చూపు తక్కువ కావచ్చు. కాని ఆమె మనోనేత్రాలముందు రాజా దివ్యజ్యోతిలా వెలిగి పోతున్నాడు.

5

ఆరోజు రాజా సరిగ్గా పనిచేయలేక పోయాడు. ఏదోవిధంగా పని పూర్తిచేసి ఆ సాయంత్రం మనస్సుకి ప్రశాంతత కొరకు సముద్రంవైపు వెళ్లాడు. మంగినపూడి బీచిలో ఇసుకతిన్నెలమీద కూర్చుని ఎగిరెగిరి పడుతున్న కెరటాలను చూస్తుంటే అతని హృదయంలోంచి అనేక భావనా తరంగాలు వెలువడినాయి. ఏమిటీ సముద్రం! దీనికి ప్రశాంతత అంటూ ఉండదా? దూరంనుంచి ఎంతటి గంభీరంగా, ప్రశాంతంగా కన్పిస్తుంది అవిరళంగా వచ్చే ఈ అలలతో నిత్యమూ అల్లకల్లోలంగా ఉండే ఈ సముద్ర గర్భము! చిన్న అలలను పెద్ద అలలు వచ్చి ముంచివేస్తున్నాయి. కొందరి జీవితాలూ అంతే కాబోలు. కొందరిదాకా ఎందుకు. సుబ్బమ్మగారి జీవితం అంతే కదా! ఆ సముద్రాన్ని చూస్తుంటే రాజా మనస్సు పరిపరి విధాల పోతోంది.

తానెవరు? సుబ్బమ్మగారెవరు? ఏమిటీ ఋణానుబంధం. ఆమె కొడుకు మరణవార్త దాచి పెట్టడానికి తనకు ఏమి హక్కు ఉంది? ఆ వార్త వింటే ఆమెకి మతి భ్రమించవచ్చు. లేదా గుండె పగులవచ్చు. ఏమైనా కావచ్చు. కాని అందుకు తాను ఏవిధంగా బాధ్యుడు? అనాలోచితంగా తాను ఆమెవద్ద రఘూ 15 వ తారీఖున వస్తున్నానని అబద్ధమాడేడే! ఆరోజు రఘూ రాలేదేమని ఆమె అడిగితే తానేమి సమాధానం చెప్పగలడు? ఏవిధంగా మాటలు మారుస్తాడు.... ఎన్నాళ్ళు ఆడతాడు.... దాని పర్యవసానం ఏమిటి? పోనీ ఇప్పటికైనా చేసిన తప్పులు ఒప్పుకుని నిజం చెప్పేస్తే? ఎలా జరుగవలసి ఉంటే అలా జరుగుతుంది. అమ్మో! ఆ దుర్వార్త ఆమె చెవిని పడడానికి వీలు లేదు. అంతుకు ఆమె తట్టుకోలేదు. తనకు తల్లి లేని లోటు తీర్చిన ఆమెకు ఏ కష్టం రానీయకూడదు. ఎన్ని కష్టాలకైనా ఓర్చి ఆమెను సుఖపెట్టాలి. ఆమెకు మాత్రం ఈ దుర్వార్త తెలియనీయకూడదు. అందుకు అవసరమైన నాటకాలు ఎన్ని ఆడడానికైనా తాను సిద్ధపడవలసిందే.

రాజా ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకున్నాడు. తనకు ఎవరు ఉన్నారు! ఎవ్వరూ లేరు. ఒక్క చెల్లెలు తప్ప నా అన్నవాళ్లెవరూ లేరు. ఆమె కూడా ఎక్కడో దూరాన భర్తతో కాపురం చేస్తోంది. తనమీద ఆధారపడినవాళ్ళుకాని, తాను లేకపోతే దిగులుపడేవారుకానీ ఎవరూ లేరు. సత్ర భోజనం, మఠం నిద్రగా కాలం గడుపుతున్నాడు. తన జీవితం ఏమయిపోతేనేం? తన శేష జీవితాన్ని ఆ వృద్ధమాత సౌఖ్యం కోసం ఎందుకు ధారపోయకూడదు? అందుకు తాను రాజుగా నిర్గమించాలి. రఘుగా అవతరించాలి. జాగ్రత్తగా మసులుకుంటూ సుబ్బమ్మగారికి ఏవిధమైన అనుమానమూ రాకుండా రఘుగా ప్రవర్తించాలి.

రాజా కృతనిశ్చయుడయ్యాడు తాను రఘుగా సుబ్బమ్మగారి జీవితంలో ప్రవేశించడానికి. ఈ ఆలోచన వచ్చేసరికి అతని హృదయం నుంచి వెయ్యి ఏనుగుల బరువు దించివేసినట్లయింది. మనస్సు ఎంతో తేలిక పడింది. హృదయం ఆనందంలో నిండి కళ్ళు చెమ్మగిల్లాయి. కళ్ళు తుడుచుకుంటూ రాజా తలెత్తి ఆకాశంలోకి చూశాడు. పూర్ణిమ చంద్రుడు చిరునవ్వుతో సముద్రంనుండి పైకి వస్తున్నాడు. సముద్రపు టలలు చంద్ర కిరణాలు పైబడి కరగించిన వెండల్లె మెరుస్తున్నాయి. దూరాన సరుకుతోటలు సంగీతం పాడుతున్నాయి.

రాజా పథకం బాగా ఆలోచించుకున్నాడు. తాను రఘుగా 15 వ తారీఖునాటికి సుబ్బమ్మగారింట అడుగు పెట్టాలి. ఆనాటితో రాజా మరణిస్తాడు. రఘు పునర్జన్మ ఎత్తుతాడు. ఊళ్లో ఉంటే ఈ రహస్యం త్వరలోనే వెల్లడవుతుంది కనుక ఆలస్యం లేకుండా వేరే ఊరికి బదిలీ చేయించుకుని, అక్కడికి సుబ్బమ్మగారితో తరలి పోవాలి. ఆ తర్వాత భగవత్కృప ఎలా ఉంటే అలా జరుగుతుంది.

తేలికపడ్డ హృదయంతో రాజా లేచాడు. ఒంటి మీద దుమ్ము దులుపుకుని ఇంటిదారి పట్టాడు. ఆ రాత్రి హొటలుకి వెళ్లి భోజనం కూడా చేయ లేదు. ఇంటికి వచ్చి దీపమైనా వెలిగించుకోకుండా పడక వేశాడు. ఎంత ప్రయత్నించినా ఎడతెగని ఆలోచనంతో నిద్ర పట్టలేదు. తెల్లవారుఝామున మాత్రం కలత నిద్ర పట్టింది.

6

సంతోషం పట్టలేక సుబ్బమ్మగారు ఆ వాడ వాడంతా రఘూ ఆగమనం సంగతి చెప్పివేసింది. ఆమె అభిమానులు అందుకు చాల సంతోషించారు. 14 వ తారీఖున రాజా మామూలుగా సుబ్బమ్మగారింటికి వచ్చాడు. కాసేపు పిచ్చాపాటీ మాట్లాడి నాక "అమ్మా ఒక సంగతి చెబుతాను. మరేమీ కంగారుపడకు" అన్నాడు.

"ఏమిటి నాయనా అది? రఘు రావడం లేదని ఏమైనా వ్రాశాడా?" అంది కొంచెం నిరాశగా.

"కాదమ్మా. రేపు రఘు తప్పక వస్తాడు. కాని అతను వచ్చేసరికి నేను ఉండను. నాకు అత్యవసరంగా నూజివీడుకు బదిలీ అయింది. ఈ రాత్రే వెళ్లిపోవాలి. త్వరలో వీలుచూసుకుని వచ్చి మళ్లీ మిమ్మల్ని కలుస్తాను" అన్నాడు.

ఈ వార్త అశనిపాతంలాగా సుబ్బమ్మగారి చెవులను సోకింది. "అదేమిటో నాయనా రఘు రావడం నీవు వెళ్లడమూనా .... పోనీ పదిరోజులు పోయాకైనా వెళ్లకూడదా? మీ అయ్యగారింటికి నన్ను తీసుకువెళ్లు. ఈ ముసలిది బ్రతిమాలుకుంటేనైనా ఏమైనా కనికరిస్తారేమో" అంది.

"బలేదానివే అమ్మా .... గవర్నమెంటు పనులు మన వీలు ప్రకారం జరుగుతాయా? ఈ కాస్త దానికి బెంగపడిపోతే ఎలా. వీలు చూసుకుని సిద్ధమయినంత త్వరలో మళ్లీ వచ్చి మీ ఇద్దర్నీ చూస్తాగా" అన్నాడు రాజా.

"ఏమోలే నాయనా .... కానీ .... భగవంతుడు నా మొఖాన్న ఇంతే రాశాడు .... వెళ్లిరా .... ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకో" అంది.

"వస్తానమ్మా .... రఘు వచ్చాక అడిగానని చెప్పు" అంటూ బయటకు వెళ్లబోయాడు రాజా.

"నాయనా .... రాజా .... ఉండు" అంటూ వెనకాలే వచ్చింది ఆమె.

"అయోమయం మనిషిని .... వెళ్లేది పరాయి ఊరు .... అసలే హొటలు భోజనం పడుతుందో పడదో .... కొంచెం ఊరగాయలు ఇస్తాను తీసికెళ్లు" అంది ఆప్యాయంగా.

రాజాకి కళ్లలో నీరు గిర్రున తిరిగింది. "వద్దమ్మా .... నీ అభిమానమే నాకు పదివేలు. మళ్లీ త్వరలోనే వస్తానుగా .... అప్పుడు తీసుకు వెళ్తా .... ఈలోగా గది అదీ కుదుర్చుకుని మళ్లీ వస్తాను" అని వెళ్లిపోయాడు.

ఇంతటి అమృతహృదయం గల తల్లి వాత్సల్యాన్ని బ్రతికుండగా దూరం చేసుకుని, పండుగ్గా మని వస్తూన్న సమయంలో కన్ను మూసిన రఘు దురదృష్టం తలుచుకుంటే రాజాకు విచారం వేసింది.

7

ఆ మర్నాడు 15 వ తారీఖు రానే వచ్చింది. రాజా ఆఫీసుకు సెలవు పెట్టాడు. [illegible] [illegible] వస్త్రాలు కంపెనీలో రెడిమేడ్ [illegible] [illegible] తీసుకున్నాడు. [illegible] [illegible] తలకి [illegible] పట్టాడు. [illegible] [illegible] [illegible] శాడు. కళ్లకు నల్ల కళ్ళజోడు పెట్టాడు. కాళ్లకు తను ఎప్పుడో కొన్న బూట్లు పాలిష్ చేయించి తొడిగాడు. తన పాత లెదర్ కేసుకి క్రొత్త కవరు కుట్టించాడు. ఉద్యోగంలో చేరేటప్పుడు కొన్న హోల్డాలులో పరుపూ గిరుపూ వేసి అట్టహాసంగా తయారుచేశాడు. సుబ్బమ్మగారికి బజారులో ఒక మంచి బనారస్ పట్టుచీర కొన్నాడు. రఘుగా అవతరించడానికి సిద్ధంగా ఉన్నాడు.

ఆ ఊరి పోస్టల్ ఇన్స్పెక్టరు గారికి రాజంటే అమితమైన అభిమానం. అతని నిజాయితీని, పనిని ఆయన చాలా అభిమానించేవారు. అతనిపై ఆయనకు పుత్రవాత్సల్యం ఉండేది. రాజాకు కూడా ఆయనంటే పితృభావం ఉండేది. నాలుగు రోజుల క్రితమే రాజా ఆయనింటికి వెళ్లి తనని 16 వ తారీఖుకల్లా విజయవాడ బదిలీ అయ్యేటట్టు చేయమని ప్రాధేయపడ్డాడు. ఆయనకు రాజా

అనుబంధం

చెబుతున్నది ఏమిటో అర్థం కాలేదు. రాజా వివరాలు మాత్రం చెప్పలేదు. అన్నీ వివరంగా చెబుతానని, తనకి తప్పక ఈ సహాయం చేయమనీ మరీ మరీ ప్రాధేయపడ్డాడు. ఇంకా గుచ్చిగుచ్చి అడిగేసరికి రాజాకి కళ్లనీళ్ల పర్యంతం అయింది. దాంతో ఇనస్పెక్టరుగారు "నీవు అన్నీ తెలిసినవాడివి. నీకు చెప్పేదిలేదు. నీకు విజయవాడ వెళ్లడం వలన మంచి జరుగుతే తప్పక నిన్ను బదిలీ చేయిస్తాను. నిన్ను వదులుకోవడం నాకు బాధగానే ఉంటుంది. కానీ నీ సౌలభ్యం కోసం ఈ సహాయం తప్పక చేస్తాను. 16 కల్లా నీకు బదిలీ అయ్యేటట్లు చూస్తాను. నీవు సిద్ధంగా ఉండవచ్చు. ఈలోగా ఒకవేళ నీవు నీ అభిప్రాయం మార్చుకునేటట్లయితే మాత్రం వెంటనే నాకు తెలియజేయి" అన్నారు.

కృతజ్ఞతతో రాజా కళ్ళు ఆర్ద్రపూరితాలయినాయి. రెండు చేతులూ ఎత్తి నమస్కారం పెట్టి భారంగా కదిలి వెళ్లిపోయాడు. అతని బాధ ఏమిటో అర్థంకాక ఇనస్పెక్టరుగారు అలాగే విచిత్రంగా అతను వెళ్లినవైపే చూస్తూండిపోయారు.

సాయంత్రం ఆరు గంటలయింది. శీతాకాలం ప్రొద్దేమో అప్పుడే చీకటి బాగా క్రమ్ముకుంటోంది. రఘు ఇంకా రాలేదేమా అని సుబ్బమ్మగారు అరుగుమీదే కూర్చుని ఆందోళనతో ఎదురు చూస్తోంది. రఘు వస్తాడుకదా చూద్దామని చుట్టుప్రక్కల అమ్మలక్కలు నలుగు రైదుగురు కూడా సుబ్బమ్మగారి దగ్గరే అరుగుమీద కూర్చున్నారు. అరయినా రాకపోయేసరికి వాళ్ళ వంటకి ఆలస్యం అయిపోతోందని అప్పుడే వెళ్లిపోయారు. సుబ్బమ్మగారు ఒక్కత్తే చూపు తక్కువ కళ్లను వేయి కళ్ళుగా చేసి, దిగులుగా అరుగుమీద కూర్చుని వచ్చే పోయే వారిని చూడడానికి వ్యర్థ ప్రయత్నం చేస్తోంది.

మరో పావు గంటలో సుబ్బమ్మగా రింటి ముందు ఒక సైకిల్‌రిక్షా ఆగింది. అందులోనించి రాజా దిగాడు వేషం మార్చి, "అమ్మా" అని కేకవేసి "సామాను లోపల పెట్టవోయి" అన్నాడు రిక్షావాలాతో.

ఈ స్వరం సుపరిచిత మయినదే సుబ్బమ్మగారికి. "ఎవరూ .... రాజా" అంది.

"కాదమ్మా .... నేను రఘుని .... వస్తున్నానమ్మా ...." అంటూ చేతులు చాస్తూ దగ్గరిగా వెళ్లాడు. చేస్తున్న మోసానికి కాళ్ళు వెనకాడాయి. కాని సంకల్పదీక్ష ముందుకు నెట్టింది.

"రఘూ" అంటూ ఒక్క ఉదుటున వచ్చి అతనిని పెనవేసుకుంది సుబ్బమ్మగారు. ఆపేక్షగా ముఖం, భుజాలు, చేతులూ తడిమివేస్తోంది. "వచ్చావా నాయనా. దురదృష్ట వంతురాలిని .... నిన్ను స్పష్టంగా చూడలేను .... పోనీలే నాయనా... భగవంతుడు ఈనాటికైనా నన్ను దయతలిచాడు.. ఎంత మారిపోయావు బాబూ .... అయ్యో .... కడుపు ఎంత లోతుకు పోయింది .... ఎప్పుడు తిన్న అన్నమో ఏమో .... లోపలికి పద నాయనా అన్నం తిని మాట్లాడుకుందాం." అంటూ ఆప్యాయత వర్షంలా కురిపించింది. ఇంకిపోయిన ఆమె కళ్లల్లో నుంచి ఊట బావిలోని నీరువలె సంతత ధారగా ఆనందబాష్పాలు కారడం మొదలుపెట్టాయి.

ఆ తల్లి ఆపేక్షను చూస్తుంటే రాజాకా దుఃఖం ఆగలేదు. గద్గదస్వరంతో "అమ్మా! నేను నిన్ను చాలా బాధలు పెట్టానమ్మా .... నన్ను క్షమించా వనమ్మా ...." అని వాపోయాడు.

"అవేం మాటలు నాయనా .... నీవు మాత్రం చేసింది ఏముంది ? ఎలా జరగాలో అలా జరిగింది. ముందు లోపలికి పద నాయనా" అంటూ చేయి పుచ్చుకుని లోపలికి తీసుకుపోయింది.

రాజా " అమ్మా .... నేను రాగానే "రాజా" అని పిలిచావు .... రాజా—తమ్ముడి గొంతు కూడా ఇలాగే ఉంటుందా అమ్మా" అని అడిగాడు లోపలికి వెళ్తూ.

ఆమె "అవును నాయనా .... ఇద్దరి గొంతులకూ ఏమీ తేడా లేదు. మనిషి కూడా ఎంత మంచివాడనుకున్నావు .... మనస్సు నవనీతం అనుకో .... వ్రేళ్లమీద లెక్కించవచ్చు అటువంటివాళ్లని .... అందుకే కాబోలు భగవంతుడు రాజాని నాకు రెండో కొడుకుగా పంపించాడు." అంది కూర్చున్న రాజా తల నిమురుతూ. కృతజ్ఞతతో రాజా హృదయం ఉప్పొంగి పోయింది. ఆనందబాష్పాలతో కళ్ళు మిలమిలా మెరిశాయి. అప్రయత్నంగా రెండు చేతులూ ఎత్తి నమస్కరించాడు.

రాజా "మరి రాజా రాలేదేమమ్మా .... అతని ఆఫీసు ఇంకా అవదా .... పోనీ నేను వాళ్ల ఆఫీసుకు వెళ్లి పిలుచుకురానా ?" అన్నాడు.

ఆమె బరువుగా నిట్టూర్చి "వద్దు నాయనా .. అతనికి అత్యవసరంగా నూజివీడుకి బదిలీ అయింది. వెళ్లడానికి ఎంతో బాధపడుతూ వెళ్లాడు. వెళ్లే ముందు సాధ్యమయినంత త్వరలో వచ్చి నిను చూస్తానని మాట ఇచ్చాడు" అంది.

రాజా "అయ్యో .... అలాగా .... నీవు వ్రాయించిన ఉత్తరాలు చూస్తుంటే రాజాని తలుచుకుని నాకు తమ్ముడు లేని లోటు తీరిందని తృప్తిపడేవాడిని. నేను దూరంగా ఉన్నా, నిన్ను కనిపెట్టడానికి అతను ఉన్నాడు కదా అని ధైర్యంగా ఉండేది. కానీలే అమ్మా .... త్వరలోనే అతన్ని కలుసుకునే ప్రయత్నం చేస్తాను" అన్నాడు.

ఆమె "అలాగే నాయనా .... లే. ముందు బట్టలు మార్చుకుని స్నానం చేయి. ఈలోగా భోజనాలు పని చూస్తాను" అంటూ లోపలికి వెళ్లింది.

రాజా కళ్ళు మూసుకునే "భగవంతుడా .... ఈ నిష్కల్మష మాతృమూర్తిని ఇంతవరకూ వమ్మించాను. ఈ నాటకం ఇకముందు కూడా సవ్యంగా సాగేటట్లు అనుగ్రహించు తండ్రీ ...." అని మనస్సులోనే ప్రణమిల్లాడు.

8

భోజనాలయి కబుర్లు చెప్పుకుంటూ తీరికగా కూర్చున్నారు ఇద్దరూ. రాజా "అమ్మా! చెప్పడం మరిచాను. విడుదల చేసిన సైనికులకు ప్రభుత్వం వారు ఉద్యోగాలు ఇచ్చారు. నాకు విజయవాడలో పోస్ట్‌మేన్ ఉద్యోగం ఇచ్చారు. మనకి దగ్గరైనా విజయవాడలో వేయించుకోడానికి చాలా కష్టపడవలసి వచ్చింది. రాజా—తమ్ముడిలాగానే నాకు కూడా పోస్టుమేన్ ఉద్యోగం దొరకడం ఎంత విచిత్రంగా

ఉంటావమ్మా —— ప్రశాంతంగా ఉంటుంది రాజు కూడా అక్కడే బదిలీ అయ్యేటట్లు చూస్తాను. ఇద్దరం కలిసే ఉండవచ్చు'' అన్నాడు.

ఆమె "అలాగా బాయనా .... బాగుంది .... అలాగే చేయి .... ఇప్పుడు వేరా అక్కడ'' అంది.

"రేపే వేరాలి అమ్మా .... చీకటితో బస్సుకి వెళ్ళిపోతా .... అక్కడ తెలిసిన స్నేహితుడు ఉంటే చిన్న భాగం మాట్లాడించా. ముందు అక్కడకు వెళ్ళాక నిన్ను తీసుకువెళ్ళే ఏర్పాటు చేస్తాను'' అన్నాడు రాజా.

ఆమె "వద్దు బాయనా వద్దు .... నేను కూడా నీతోనే వస్తా .... నిన్ను విడచి ఉండలేను. ఇల్లు తాళంపెట్టి పోదాం'' అంది.

"అలాగే. నీ ఇష్టం .... వెంటనే రావడానికి నీకు వీలవుతుందో అవదో అని అన్నాను .... సరే ... సామాను సర్దుకుని సిద్ధంగా ఉండు'' అన్నాడు రాజా. చుట్టుప్రక్కల నాలుగు ఇళ్లలో మాత్రం సుబ్బమ్మగారు తన కొడుకు వచ్చిన సంగతే, తాము వెళ్లిపోతూ విజయవాడ వెళ్లిపోతున్న సంగతీ చెప్పి వచ్చింది. రఘుని చూడాలనుకున్న ఆ చుట్టుపక్క జనానికి ఆశాభంగం అయింది.

తెల్లవారుఝామున సైకిలురిక్షాలో రాజా, సుబ్బమ్మగారూ బస్సు స్టాండుకు వెళ్లిపోయారు. ఇరుగుపొరుగు ఆడవాళ్ళు రఘుని చూడాలనే ఆత్రంతో అరుగులమీద నిలబడి చూశారే కాని వాళ్లకి కదలిపోతున్న ఒక పురుషుని, ఒక స్త్రీ యొక్క ఆకారాలు మాత్రమే కనిపించాయి. అతని ముఖం స్పష్టంగా చూడలేకపోయారు. నిరాశతో తిరిగి ఇళ్లల్లోకి వెళ్లిపోయారు.

ఆ వాడలో జనం ఎవ్వరూ తనని గుర్తుపట్ట కూడదనే రాజా జాగ్రత్తపడ్డాడు. అందుకే క్రితంరోజు సాయంత్రం చీకటిపడ్డాక వచ్చాడు. తెల్లవారకముందే ఊరు మార్చివేశాడు. ఈలోగా ఎవరైనా తనను గుర్తుపడితే తాను ఆడుతున్న నాటకానికి భరతవాక్యం పలుకవలసి వస్తుందని భయపడ్డాడు. అతని ప్రయత్నానికి భగవంతుడు సాయపడ్డాడు.

రాజా, సుబ్బమ్మగారు విజయవాడలో కాపురం పెట్టారు. బందరులో ఉన్న ఇల్లు ఖాళీచేసి సామాను విజయవాడకి తరలించేశారు. అక్కడ ఇల్లు అద్దెకిచ్చేశారు. అచిరకాలంలోనే ఆ వాడ జనం వాళ్లిద్దరినీ పరోక్షంగా, ప్రత్యేకంగా గుర్తించుకోడం మానేశారు.

విజయవాడ వచ్చిన వెంటనే సుబ్బమ్మగారు, రాజాకి ఆ విషయం వ్రాయమని చెప్పింది. రాజా అలాగేనని తాము అక్కడికి వచ్చిన సంగతీ, త్వరలో తమను కలుసుకోమని ఉత్తరం వ్రాశాడు. అది తన జేబులోనే వేసుకున్నాడు.

రాజా రఘుగా ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తూ వస్తున్నాడు. సుబ్బమ్మగారు రఘుని గూర్చి చెప్పిన అనేక విషయాలు అతనికి జ్ఞాపకం ఉన్నాయి. వాటిని ఆధారం చేసుకుని ఏవో కబుర్లు అల్లి చెప్పేవాడు. అవి విని ఆమె మురిసి పోయేది. సైన్యంలో తాను ఏవేవో చేసినట్లుగా కల్పించి చెప్పేవాడు. అన్నీ ఆశ్చర్యంతో నోరు తెరుచుకుని, చెవులు రిక్కించి వినేది ఆమె. రాజాకి తనకూ మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నట్లు లేఖలు సృష్టించేవాడు. ప్రతి ప్రత్యుత్తరంలోను రాజా ఏదో కారణంవల్ల రాలేకపోతున్నట్లు వ్రాసేవాడు.

ఆవిధంగా ఒక్క ఆరు నెలలు ఆమితానందంగా గడిచిపోయింది సుబ్బమ్మగారికి. ఈ ఆరు నెలల లోనూ ఆమెకి బాధ కలిగించింది రాజా ఒక్కసారి కూడా కన్పించకపోవడమే. చివరికి ఉండబట్టలేక రఘునే ఒకసారి రాజా దగ్గరికి వెళ్ళి చూసి తీసుకురమ్మనమని కోరింది. రాజా "అలాగే" అని ఒకరోజు సెలవు పెట్టి, ఊరికే గుంటూరు వెళ్ళి ఒకరోజు గడిపి తిరిగి వచ్చాడు.

"అమ్మా .... నూజివీడులో రాజాను కలిశానమ్మా .... ఎంత ఆప్యాయంగా మాట్లాడాడనుకున్నావు .... ముందు నేనెవరా అని కొంచెం ఆశ్చర్యపోయాడు. తర్వాత తెలిశాక గట్టిగా కౌగలించుకుని వదలలేదనుకో .... నీ గురించి ఎన్ని ప్రశ్నలు అడిగాడో ...." అన్నాడు నేర్పుగా కల్పించి చెబుతూ.

"మా బాయనే .... మా బాయనే .... మా రాజాకి నేనంటే అంతటి ఆపేక్ష .... మరింతకీ తను రాలేదే!'' అని అడిగింది ఆమె.

"ఈ నెల సెలుకాదుట .... వచ్చే నెలాఖరుకి తప్పక వస్తానన్నాడు .... వచ్చి నిన్ను తీసుకు వెళ్తాడుట ....'' అన్నాడు అతను. ఆమె కళ్ళు సంతోషంతో ఆర్ద్రం అయ్యాయి.

సుబ్బమ్మగారికి ఇప్పుడు ఏ బెంగా లేదు. ఉన్న బెంగల్లా రఘుకి ముందూ, ఆ తర్వాత రాజాకీ పెళ్లి చేయాలనే. ఆ విషయమై రఘుతో పోరుతుండేది. 'రఘూ' "ఇప్పుడు తొందరేముందమ్మా .... కాస్త డబ్బు వెనకేసుకోనీ .... నేనూ రాజా ఒక్కసారే పెళ్లాడుతాములే ...." అని కాలం జరిపేశేవాడు. సుబ్బమ్మగారు తనకి వచ్చే వయస్సే కాని పోయే వయస్సు కాదని, తా నుండగానే ఆ ఇద్దరి ముచ్చటా చూడాలనీ పట్టుబట్టేది. అప్పుడప్పుడు కోపం వచ్చి "ఇంక ఈ చేతులు కాల్చుకోవడం నా తరం కాదు బాబూ'' అని కేకలు వేసేది. 'చూద్దాంలే' అని తప్పించుకునేవాడు రాజా.

9

ఇలా ఒక్క ఏడాది గడిచింది. రోజులు ఎంతో సంతోషంగా గడిచిపోతున్నాయి. రాజాకి మాత్రం మనశ్శాంతి కరువయింది. ఆ నిష్కల్మష మాతృమూర్తిని ఎలా మోసం చేయడం? ఆమె అభిమానం చూస్తుంటే అందుకు తాను తగడు అనిపిస్తోంది. అదంతా రఘుకి చెందవలసింది. కాని ఆ ఆపేక్షను తాను దొంగిలిస్తున్నాడు. ఎన్నాళ్ళు ఈ నిజాన్ని కప్పిపెట్టడం? ఈ మానసిక సంఘర్షణలో సతమతమయిపోతున్నాడు రాజా. అందుకుతోడు సుబ్బమ్మగారికి రాజాని చూడాలనే కాంక్ష మితిమీరసాగింది. ఆవిడకి చివరికి రాజామీద కోపంకూడా రాసాగింది. "నేను బ్రతికి

...మే వాడు కావాలి. ఇంక వాడు వచ్చినా ముఖంకూడా చూపెట్టను" అంది ...ంతో. వ్యవహారం శృతిమించుతోందని ...జా "ఎందుకమ్మా...... రేపు ఆదివారం ...పుంగావెళ్ళి తీసుకువస్తాగా. నీవేమీ దిగులు ... రాజా చాలామంచివాడమ్మా. అతను రాకపోవ...దో బలీయమైన కారణం ఉండి ఉంటుంది" ...ం.

...దివారం రానేవచ్చింది. ఆ రోజు ప్రొద్దున్నే ... తీసుకువస్తానని వెళ్ళాడు. మరిఒక గంటలో ... అనుకూలంగా మార్చుకుని తిరిగి ఇంటికి ... "అమ్మా" అంటూ. "మళ్ళీ వచ్చావేం ..." అంటూ సుబ్బమ్మగారు సావిట్లోకి ...ది.

"...నమ్మా.... రాజాని.... నిన్ను చూడాలని ...మ్మా...." అన్నాడు దగ్గరికి వస్తూ.

"రాజా.... నా రాజా.... నువ్వా నాయనా...... ...య్యో ఎంత పనయింది! ఇంతకుముందే రఘూ నీకోసం ఊరెళ్ళాడు నాయనా" అంది ఆపేక్షగా అతని ముగ్గులు నిమురుతూ.

"అయ్యో.... అలాగా.... సాయంత్రంలోగా తిరిగివస్తాడేమోలే.... అదేమిటమ్మా.... అంత చిక్కిపోయావు" అన్నాడు రాజా.

"అవునులే.... నీకు ఇప్పటికైనా జ్ఞాపకాని కొచ్చాను" అంది నిష్ఠూరంగా

"లేదమ్మా.... ఎప్పటికప్పుడు వద్దామన్నా ఏదో అడ్డువచ్చేది. ఇప్పుడు నీవు పిలిస్తేనే వచ్చానా అమ్మా?" అన్నాడు ఆవేదన పడుతూ.

ఆరోజు సాయంత్రంవరకూ ఎంతో సంతోషంతో గడిచిపోయింది. సుబ్బమ్మగారు రాజాకి రఘునుగూర్చి కబుర్లు ఎన్నోచెప్పింది. రాజా సుబ్బమ్మగారికి ఒక మంచి చీర కొనిఇచ్చాడు. ఆ సాయంత్రం రాజా మర్నాడు మళ్ళీ డ్యూటీఉందని వెళ్ళిపోయాడు.

రాజా ఆ సాయంత్రం మొదటిఆట సినిమా చూసి తిరిగి రాత్రి ఇంటికి రఘూగా వచ్చాడు. రాజా వచ్చివెళ్ళిన సంగతి సుబ్బమ్మగారు చెప్పింది. అతను రాజాను కలుసుకోలేకపోయినందుకు విచారం నటించాడు.

10

రాజాలో మానసిక సంఘర్షణ రోజురోజుకీ అధికమవుతోంది. అది భరించలేక హృదయం పగిలిపోతుందా అని భయపడేవాడు. ఎన్నోమార్లు నిజం బయటపెట్టాలని ప్రయత్నించాడు. కాని పర్యవసానం ఆలోచించుకుని ఆ ప్రయత్నాన్ని విరమించేవాడు. అతనిలో అంతః సంఘర్షణమాత్రం నానా బీభత్సం చేస్తోంది.

అనుబంధం

సుబ్బమ్మగారికి ఆరోగ్యం బాగా క్షీణించిపోయింది. చివరికి మంచంమీదే ఉండవలసిన స్థితికివచ్చింది. అహర్నిశలూ రాజా ఆమెకు సేవచేస్తూనే ఉన్నాడు. అంత జ్వరంలోనూ ఆమె రాజాకూడా రావాలని కలవరిస్తోంది. ఆ కలవరింతలు రాజా హృదయంపై సుత్తిదెబ్బలు వేసేవి.

ఆ రాత్రి సుబ్బమ్మగారికి దగ్గూ, ఆయాసం మరీ ఎక్కువయాయి. రాత్రి గడవడం కష్టమని డాక్టరు చెప్పాడు. రాజాలో అణగిఉన్న తుఫాను భీకరాకారం దాల్చింది. ఆమె "రఘూ.... రాజాని రమ్మని వ్రాశావా.... నేనింక ఎలాగో ఉండనురా.... మీ ఇద్దరినీ కలిసి కళ్ళారా ఒక్కసారి చూసి కళ్ళుమూస్తానురా...." అంది బాధతో మూలుగుతూ.

రాజా హృదయంలో పిడుగుపడింది. ఆనకట్ట ఒక్కసారి బద్దలయింది. వెక్కివెక్కి ఏడ్చాడు. "అమ్మా! నన్ను క్షమించమ్మా.... నిన్ను మోసం చేశాను... నేను నీ రఘూని కాదమ్మా....రాజాని" అంటూ ఆమె హృదయంపై తల ఆన్చి వలవలా ఏడ్చాడు.

సుబ్బమ్మగారికి హృదయం బద్దలయింది. అతను ఏమంటున్నదీ ఆమెకు అర్థంకాలేదు. "ఏమిటి నాయనా నీ వంటున్నది" అనడిగింది హీనస్వరంతో.

రాజా "అవునమ్మా.... నీ రఘూ సైన్యంనుంచి తిరిగివస్తూ మలేరియావచ్చి మరణించాడు. ఆ వార్త రఘూ వస్తానన్న తేదీకి ముందుగా టెలిగ్రాంద్వారా వచ్చింది. కొడుకుకోసం వేయికళ్ళతో ఎదురు చూస్తున్న నీవు ఆ వార్తను భరించలేవని ఈ నాటకం ఆడానమ్మా.... ఇందులో నా స్వార్థం ఏమీ లేదమ్మా.." అంటూ జరిగినదంతా చెప్పాడు. నిజం బయటపెట్టగానే అతని మనస్సు, మెడమీదనుంచి మేరు పర్వతాన్ని దించినంత తేలికపడింది.

సుబ్బమ్మగారు బరువుగా ఒక్కనిట్టూర్పు విడిచింది. బాధతో ఒక్కసారి గట్టిగా కళ్ళుమూసుకుంది.

రాజా "అమ్మా నేను చేసిన మోసానికి నన్ను క్షమిస్తావా? నా ఈ పాపానికి నాకు నిష్కృతి ఉందా అమ్మా." అని వాపోయాడు.

సుబ్బమ్మగారు "రఘూ" అని పిలిచింది.

రాజా "కాదమ్మా.... నేను రాజాని," అన్నాడు.

ఆమె "కాదు.... నీవు నా రఘూవే....నా కన్నబిడ్డవే....కంటేనే బిడ్డలా? నా కన్న బిడ్డ నాకు ఏమి చేశాడు. దగ్గర ఉన్నంతకాలం నన్ను ఏడిపించాడు. చివరికి బుద్ధిమారింది అనుకున్నాము. ఆ అదృష్టం నాకు లేదుకాబోలు....భగవంతుడు వాడిని తీసుకుపోయాడు. వాడు వచ్చినామాత్రం నన్ను సుఖపెట్టేవాడని నమ్మకం ఏమిటి? పుట్టుకతో వచ్చిన బుద్ధి ఎలాగుండేదో....నీవు ఒక మాతృమూర్తి దుఃఖం చూడలేక నీ జీవితాన్నే నాకోసం త్యాగంచేశావు. అందుకు ఫలితంగా అనునిత్యమూ హృదయంలో రంపపుకోతకు గురయ్యావు. ఎందరు కన్నబిడ్డలు ఇంతటి త్యాగం చేయగలరు నాయనా? నీవే నా బిడ్డవు....రాజే నా బిడ్డ.... అంటూ అనంత విషాదాలు పట్టలేక, రాజాని కౌగలించుకుని బావురుమని ఏడ్చింది.

ప్రక్కనేఉన్న దీపం నిశ్చలంగా వెలుగుతోంది. సుబ్బమ్మగారి ముఖంలో ప్రశాంతత తాండవిస్తోంది. ఆనందబాష్పాలు ఆమె కనుకొలకుల నుండి జారుతున్నాయి. వెలుగులో అవి ముత్యాలలాగా మెరుస్తున్నాయి.

"రఘూ.... కాదు కాదు.... నా రాజా.... ఇలా దగ్గరికి రా నాయనా...." అంది ఆమె ఆయాసపడుతూ.

రాజా దగ్గరకు వచ్చాడు. ఆప్యాయంగా ఆమె అతని చేయి ఎడమచేత్తో పుచ్చుకుని కుడిచేత్తో తల నిమురుతోంది.

రాజా "బాధగా ఉందాఅమ్మా" అన్నాడు.

ఆమె "ఎందుకు నాయనా....నీలాంటి కొడుకు చేతిమీదుగా వెళ్ళిపోడంకంటే నాకు కలిగే ఆనందం అదృష్టం ఇంకేమి ఉంటాయి." అంటూండగానే దగ్గుతెర వచ్చి ఆమె మెలికచుట్టుకు పోయింది.

దీపం ఒక్కవెలుగు వెలిగి ఆరింది. "రాజా" అంటూ కన్నుమూసింది ఆ మాతృమూర్తి. ఆమె ముఖంలోమాత్రం ఎనలేని ప్రశాంతత గోచరిస్తోంది. "అమ్మా" అని కూలిపోయాడు రాజా.

మర్నాటి ఉదయం ఆ పవిత్రమాతృమూర్తిని కృష్ణాతీరంలో అగ్నిదేవునికి కానుకగా సమర్పించి, ఆమె చితా భస్మాన్ని పావన కృష్ణాతరంగాలలో కలిపి వచ్చాడు రాజా. సూర్యకిరణాలు దుర్గాలయ శిఖరంపై పడి మెరుస్తుంటే, కృష్ణమ్మ, సుబ్బమ్మ సాహచర్యంతో తన పవిత్రత హెచ్చినట్లు, పడి హెచ్చింపి పరుగులిడసాగింది. ★

నేనూ మా రాజుగారూ

24-వ పేజీ తరువాయి

"రాక్ పింజిల్" (మొనాకో మట్టానికి 1000 అడుగుల ఎత్తు)కు వెళ్తారు.

నిజంగా ఆ కొండ అంచున క్రిందకు సముద్రంలోనికి చూస్తూంటే ఆ చిన్ని "విల్లా" మీదను అనంతాకాశం దిగువను రమణీయమైన ప్రకృతి అంతా అదో స్వర్గంలా ఉంటుంది. ప్రేయసీ ప్రేమికులకు అనువైన స్థలమే అది! రాజా, రాణి మొదట్లో అక్కడకు తరచుగా వెళ్లేవారు.

సాధారణంగా రాణికి ఈ పర్వత గృహమే ఇష్టం. అక్కడ చాలా పనులు మామూలు గృహిణికి మల్లే ఆమె తానే చేస్తూంటుంది, పిల్లలకి నీళ్ళుపోయడం [illegible], వంట వండటం కూడా ఒక్కొసారి ఆమె చేస్తుంది. వంటవాళ్ళకు శలవొస్తే ఆమె ఈ పనులు చేస్తుంది.

రాణి ఈ పనులు చేస్తుందా? యిక అదే వేళల్లో రాజాగారు రైతు వేషం వేస్తాడు. ఒక ట్రాక్టర్‌తో "రాక్ పింజిల్" ను దున్నుతాడు. వారింకా మొక్కలూ అవీ నాటుతూ గడుపుతాడు.

గ్రేస్ సినిమాలు చూస్తుంది. కోటలోని [illegible] ఒక భాగం నుంచి సినిమాహాలుగా చక్కగా నిర్మించారు. శీతాకాలంలో అందులో సినిమాలు వేస్తారు.

రాజా రైనీర్‌కు అమెరికన్ ఫిల్ములు యిష్టమేనని చెబుతుంది రాణి.

ఆమె తన సినిమాలలో ఒక్క 'టు కాచ్ ఎ థీఫ్' అన్న సినిమాను మాత్రం ఈ సొంత థియేటర్‌లో రెండోసారి వేయించుకొంది.

• ఆమెకు స్వయంగా పిల్లలిద్దరూ వేసిన 16 మి. మి. ల రంగు సినిమాలంటే ఇష్టం. వాస్తవానికి ఆమెకు తనభర్తా, పిల్లలూ—ఇవే స్వర్గం—

• (అయిపోయింది)



దీపావళికి -

అందమంటేనే చేనేత

ఈ దీపావళికి పట్టువి అయినా నూలువి అయినా
చేనేత వస్త్రాలనే కొనండి



చిక్కని చక్కని రంగులు, సుందరమైన డిజైన్లు ... నమూనాలలో వుండే చేనేత వస్త్రాలు ... మిమ్మల్ని ఆకర్షిస్తాయి.
అవి చాలా చౌక అయినవి కూడా!
కంచి, ధర్మవరం, ఆరణి, వెంకటగిరి, కాశి, కాశ్మీర్, పశ్చిమ బెంగాల్, మరి అనేక ప్రాంతాలనుండి వచ్చినవి మా కౌంటర్లలో వున్నాయి!

అనేక రకముల బెడ్‌షీట్లు కూడా సరసమైన ధరలకు అందిస్తాం!

21-10-1962 నుండి 27-10-1962 వరకు ప్రతి రూపాయికి 6 నయాపైసల అదనపు రిబేటు. అంటే ఇది మామూలుగా వుండే 6 నయాపైసల రిబేటు కాక, మరో 6 నయాపైసల రిబేటు కూడా అన్నమాట.

హాండ్‌లూమ్ హౌస్

9, రటన్ బజార్, మద్రాసు-1 ఫోన్: [illegible]

మా ఇతర బ్రాంచీలు:

321, [illegible] రోడ్, [illegible]-1.
2, [illegible] స్ట్రీట్, కలకత్తా-16. 9-A, కన్నాట్ ప్లేస్, న్యూఢిల్లీ.

మా ఇతర [illegible] కూడా:

కొలంబో, సింగపూర్, [illegible], క్వాలాలంపూర్.

14-10-1962 నుండి 27-10-1962 వరకు ఆదివారాలలో కూడా ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల దాకా హాండ్‌లూమ్ హౌస్ తెరవబడి వుంటుంది.

హెడ్ ఆఫీసు:
ఆల్ ఇండియా హాండ్‌లూమ్ ఫాబ్రిక్స్ మార్కెటింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
[illegible] ఛేంబర్స్, ఫోర్ట్ స్ట్రీట్, బొంబాయి-1.

ఓం : తత్ : సత్ :



సుఖ జీవిత సేవ

సిద్ధ ఔషధ మహిమ

సిద్ధుల సాటిలేని మహిమకు ఒక తార్కాణము

కె. టి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి

“మేల్ మాయిల్ మంపు”

(Regd.)

దీర్ఘ కాల చర్మ రోగములకు చక్కని నివారిణి

తెల్ల రంగు, ఎఱ్ఱరంగు మచ్చలు, దద్దులు, పొట్లు, గజ్జి, (చర్మ సంబంధము) పొడలు గల చోట్లలో తిమ్మిర్లు, సూదితో పొడిచినప్పుడు నొప్పి లేకుండుట, నిప్పుపడి బొబ్బలు గలిగిన తెలియకుండుట, దుర్‌నీరు సర్వ అవయవములందు వ్యాపించి, రక్తములో కలిసి మత్తు కలుగజేయుట, (నరముల సంబంధము) చేతి వేళ్లు ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధనములు, పాదమునందు పల్లపు పుండ్లు ఏర్పడుట, కాలు చేతులు (వేళ్ళు) తెగుట, ముక్కు సొట్ట పడుట, చూచుటకు విసుగు పుట్టించు రణములు (అస్థి సంబంధము) వీటికి చక్కని నివారిణి.

1 మండలం నూనె, లేహ్యము 8 oz శ్రీ పరమాత్మస్నాన తైలం తపాల ఖర్చులతో రు. 12

పూర్తి వివరములకు వ్రాయండి :

సిద్ధ డాక్టర్ K. T. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్స్,
5/22, మేల్‌మాయిల్ P.O. (N. A. Dt.)

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press 6 & 7, Thambuchetty Stree
Madras-1. Chief Editor: S. Sambhu Prasad.